# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-10-2025 సంపుటి -3 అక్టోబర్ (దీపావళి ) సంచిక-8 రూ.25/-






# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)

**తెలుగు సాహితీ జగత్తులో**

**అనతి కాలంలోనే ధ్రువతారగా సుమతి ని నిలిపినందుకు**

**ధన్యవాదాలు తెలుపుతూ**

- ఎడిటోరియల్ బోర్డ్

## సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన

సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి

కవర్ పేజి కలర్ :రూ.5000/-

కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-


లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-

లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-

ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు

మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది.






# సుమతి

మాసపత్రిక

సంపుటి :3 సంచిక:8

అక్టోబర్ 2025

సంపాదకురాలు
అవుతు శ్రీవిద్య

సహ సంపాదకురాలు
జి .జ్ఞానిక

ముఖచిత్రం
మోక్ష

గ్రాఫిక్స్
జ్ఞానిక

చందా వివరాలు

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు

రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

ప్రచురణ
సుమతి పబ్లికేషన్స్
(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,గుంటూరు ,ఆంధ్రప్రదేశ్


## సంపాదకీయం

పైపైనె సంసార బంధముల కట్టేవు నా పలుకు చెల్లునా నారాయణా అని అన్నమయ్య పాటలో మాట విన్నప్పుడు... అన్నీ నువ్వే కట్టుకుని, ఆ బాధలో తప్పు నీదికాదని తప్పించుకోవటానికి ఎవడో కట్టాడని నిందించటమే జీవితమా? అనిపించేది. ఏమో మరి అన్నమయ్య ఏం చెప్పాలనుకున్నాడో నాకెప్పుడూ అర్థం కానట్టే ఉండేది.

బతికి ఏదో సాధించామనుకున్నవాళ్లలో అధికశాతం "ఆ సాధించింది ఏమిటీ?" అంటే... ఆస్తుల వివరాలనో, బధువులలో మంచిపేరో చెప్పటం మాత్రమే విన్నాను. సాధించినది...సంపాదించినదీ సమానమా? ఎట్లా ఈ రెండూ సమానమవుతాయి? ఎక్కడో వీళ్లంతా పొరపాటుపడుతున్నట్టుగా అనిపించేది.అవును సాధించింది ఎప్పుడు సంపాదించిన దానికన్నా ఎక్కువే

సుమతి

### సుమతి – సుభాషితాలు

మనం చేసిన పుణ్యం భార్యకు చెందుతుంది
పాపం బిడ్డలకు తగులుతుంది



# లోపలి పేజీలలో....

## ఈ నెల సాహితి సుమాలు...

### ఫీచర్స్ అందరి కోసం


5 ముఖచిత్ర కథ
7 ఈ నెల కవిత
10 నడుస్తున్న చరిత్ర
13 అంతర్నేత్రం
37 ధారావాహిక
60 నాలుగో కోతి
63 సెటైర్
68 యాత్ర
70 ఒకే ఒక తప్పు
73 జీవన చిత్రాలు
75 వ్యక్తి నుంచి వ్యవస్థదాక
84 వైరల్
86 నమ్మకాలూ –నిజాలు
90 కరెంట్ అఫైర్స్
92 అవగాహన
95 యువతా తెలుసుకో
97 భేతాళ భారతం
100 మన కథానాయకులు
103 కార్టూన్స్ పేజి
104 వార్తల్లో వ్యక్తి
117 చదవాల్సిన పుస్తకం
119 చూడాల్సిన సినిమా
122 క్రాస్ రోడ్స్ కబుర్లు
126 మన పురాణాలు
130 వాల్ పోస్టర్
132 వెబ్ పోస్టర్
149 ధర్మసందేహాలు
150 సైన్స్ కథలు
153 సృజన
154 పిల్లలు పిడుగులు
155 రాశి ఫలాలు


### సీరియల్స్


19 పంచవటి( కామెడి సీరియల్ )
41 రక్షకుడు (క్రైం సీరియల్ )
47 బాబా బాబా బ్లాక్ షీప్ ( సీరియల్ )
55 ఓడిన గెలుపు
108 ఆమె ఎవరు (క్రైం సీరియల్ )
134 పది లేచిన కెరటం



### కథలు


25 ఊరి కోసం
32 గాయపడిన మనసు
51 యూనివర్సిటీ కథలు
77 మెడికల్ రిపోర్ట్స్
82 పేస్ బుక్ మర్డర్స్
140 వాస్తవ కథలు


### కవితలు


23 మృత్యు ప్రస్తానం


★★★





# పండగ

## "దీపావళి"

భారతదేశ చరిత్రలో టపాకాయలు లేదా బాణాసంచా ప్రస్తావన ఉందా? ప్రాచీన గ్రంధాల్లో వీటి గురించి చెప్పారా? ఈ బాణాసంచాను కాల్చే సంప్రదాయం భారత్‌లోకి ఎలా వచ్చింది, ఎప్పుడు వచ్చింది?

దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం. దీపాల పండుగ అని కూడా పిలుస్తుంటారు. భారతదేశంలో ఈ పండుగ జరుపుకునే వారిలో టపాకాయలు కాల్చే వారికంటే దీపాలు పెట్టేవారే ఎక్కువ అనొచ్చు.'దివ్వి దివ్వి దీపావళి..' అని తెలుగులో పాడుతుంటారు. దీని అర్థం కూడా వెలుగుల దీపావళి అనే.దీపావళికి ఇళ్లలో దీపాలు వెలిగించినా, ఆ రోజున బాణాసంచా పేలుస్తారని ఎక్కడా ప్రస్తావించలేదు. నేతితో పెట్టిన దీపాలు వెలిగించేవారని మాత్రం చెప్పారు.

దీపావళి రోజున జనం టపాకాయలు కాల్చడం సంప్రదాయంగా మారింది. బాణాసంచా పేలుళ్లతో, శబ్దాలతో భయపెట్టేవారని, చెడు ఆత్మలను తరిమేసేవారని రుగ్వేదంలో గానీ, వేరే గ్రంథాల్లో గానీ ఎక్కడా రాయలేదు.అయితే, ఇలాంటి వాటి గురించి భారత్‌లో ప్రాచీన కాలం నుంచీ అవగాహన ఉంది.రెండు వేల ఏళ్ల క్రితమే ఇలాంటివి ఉన్నాయని ఇతిహాసాల్లో చెప్తున్నారు. కౌటిల్యుడి అర్థశాస్త్రంలో కూడా బాణాసంచాకు వాడే లాంటి చూర్ణాల గురించి వివరణలు ఉన్నాయి. అవి చాలా త్వరగా మండేవని చెప్పారు. ఆ చూర్ణం వల్ల మంటలు కూడా వచ్చేవని, దానిని ఒక గొట్టంలో నింపి బాణాసంచాలా ఉపయోగించేవారని వర్ణించారు. బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాకాలం తర్వాత ఎండిన భూమిపై ఒక ఉప్పు పొర లాంటిది లభిస్తుంది.ఈ ఉప్పును మండే పౌడర్‌లా




చేసేందుకు మెత్తగా నూరుతారు.సల్ఫర్, బొగ్గు నూరి దీనికి తగిన పాళ్లలో కలిపితే దాని మండే గుణం పెరుగుతుంది.ఉప్పు ఎక్కడా దొరకనప్పుడు ఒక ప్రత్యేక రకం కట్టెను కాల్చి బూడిద చేసి దానిని కడిగి అలా ఉపయోగిస్తారు.కొన్ని వ్యాధులు నయం చేయడానికి వైద్య రంగంలో కూడా ఈ ఉప్పును ఉపయోగిస్తారు.దాదాపు మొత్తం దేశమంతా ఈ చూర్ణాన్ని, దానితో తయారైన మందుగుండును (సల్ఫర్, బొగ్గు) ఉపయోగిస్తారు. కానీ అది టపాకాయల్లో ఉపయోగించినట్లు కనిపించడం లేదు.ఈ మందుగుండును శత్రువులకు వ్యతిరేకంగా మంటలు వచ్చేలా ఉపయోగించినట్లు కూడా చెప్పలేదు.మందుగుండును మొట్టమొదట సిరియా రసాయన శాస్త్రవేత్త 1920లో ప్రస్తావించారు.బాబర్ 1526లో ఢిల్లీపై దాడి చేసినప్పుడు, అతడు ఉపయోగించిన ఫిరంగుల శబ్దాలు భారత సైనికులు ఉలిక్కిపడేలా చేశాయని చరిత్రకారులు చెబుతారు.ఆలయాల్లో, నగరాల్లో బాణాసంచా పేల్చే సంప్రదాయం ఉంటే, బహుశా భారత సైనికులు అంత భయపడి ఉండేవారు కాదు.మొఘలుల తర్వాతే టపాసులు పేల్చడం మొదలైందని కొందరు చెబుతారు. దారా షికోహ్ వివాహ చిత్రాల్లో జనం బాణాసంచా పేలుస్తూ కనిపిస్తారు. కానీ మొఘలులు భారత్ రాకముందే ఇక్కడ టపాకాయలు పేల్చేవారు .ఫిరోజ్ షా సమయంలో కూడా చాలాసార్లు బాణాసంచా పేల్చిన సందర్భాలు ఉన్నాయి.తర్వాత గన్ పౌడర్ భారత్ చేరింది. కానీ, మొఘలులకు ముందే ఇక్కడ బాణాసంచా ఉందని కచ్చితంగా చెప్పొచ్చు. ఏనుగులను భయపెట్టి, దూరంగా తరిమేయడానికి, లేదా వేట కోసం వాటిని విస్తృతంగా ఉపయోగించేవారు.మొఘలుల కాలంలో వివాహాలు, ఇతర వేడుకల్లో కూడా టపాసులు పేల్చడం, బాణాసంచా మెరుపులు కనిపించేవని ఆయన చెప్పారు.

బాణాసంచా కాల్చడం వల్ల భారీగా కాలుష్యం వెలువడుతుంటంతో పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం కాలుష్య కారకాలైన టపాకాయలకు ప్రత్యామ్నాయంగా గ్రీన్ క్రాకర్స్ పేరు విస్తృతంగా వినిపిస్తోంది. నేషనల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అందించిన కొత్త ఐడియానే ఈ గ్రీన్ క్రాకర్స్.

తక్కువ కాలుష్యం కలిగించే ఈ బాణాసంచాలో బేరియం, అల్యూమినియం, పొటాషియం నైట్రేట్ వంటి కాలుష్యం కలిగించే రసాయనాలు ఉండవు. ఉన్నా అతి తక్కువ మోతాదులో ఉంటాయి.మాములు టపాసుల కంటే వీటితో దాదాపు 30% తక్కువ కాలుష్యం కలుగుతుంది. అంతేకాదు, శబ్ద కాలుష్యం కూడా తక్కువే. మాములు టపాసులు 160 డెసిబుల్స్ శబ్ధంచేస్తే, వీటితో 120 డెసిబుల్స్‌కి మించకుండా శబ్ధం వస్తుంది.

అయితే దీపావళి వస్తోందంటే ఢిల్లీ సహా పలు రాష్ట్రాలలో బాణసంచా వల్ల వచ్చే కాలుష్యంపై పెద్ద చర్చ నడుస్తుంటుంది. దీనిపై సుప్రీంకోర్టు తగిన ఆదేశాలు జారీచేస్తుంటుంది.

★★★★



# " మహా స్వప్న "
# గ్లానిర్భవతి భారత



యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత
అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానమ్ సృజామ్యహమ్
— గీత

కలియుగం రేడియోగ్రామ్ లో
గిరగిర తిరుగుతున్న క్రీ. శ. ఇరవయ్యో శతాబ్దం రికార్డు మీద పిన్నునై
మానవతా రెండు కళ్ళు మూసుకు పోయినప్పుడు
విప్పుకుంటున్న మూడో కన్నునై
కాలం వాయులీనం మీద కమానునై
చరిత్ర నిద్రా సముద్రం మీద తుఫానునై
నేను వస్తున్నాను దిగంబర కవిని
రాత్రి ఉదయిస్తున్న రవిని –
రంగులు పేలిపోయి
డైలాగులు జారిపోయి
దిక్కులు మార్మోగేట్లు గొల్లుమంటున్న స్వగతాల్లో
తెర పై టెక్నీషియన్ల అస్థిపంజరాల నటనల్లో
జగన్నాటకపు మట్టిపాత్రలు బీటలెత్తినప్పుడు
డైరెక్టర్ అంతర్ధానమైనప్పుడు



మానిషాద శోకంలోంచి వేదన వల్మీకం లోంచి
నేను వస్తున్నాను దిగంబర కవిని
రాత్రి ఉదయిస్తున్న రవిని
డాఫర్ మచ్చను మేకప్ చేసుకుని
వెన్నెల నేపథ్యగానంతో విలాసంగా చంద్రుడు ఆకాశాన్ని పాలిస్తున్నప్పుడు
క్షణక్షణానికి పోజులు మారుస్తున్న మబ్బులతో
ప్రదర్శన శాలల్ని అలంకరించేందుకు
చీకటికోసం తహతహలాడుతున్న తారలతో
నగరాన్ని చుంబిస్తున్న గగనంలోంచి
గగనం ప్రతి బింబిస్తున్న నగరంలోంచి
వస్తూన్నాన్నేను దిగంబర కవి ని
ఆరని దాహపు నాల్కల్లో
భూకంపాల ఆకలి ఆవలింతల్లో
కామాగ్ని పర్వతాలు పగిలి ఎగజిమ్ముతున్న లావాల్లో
పోటెత్తిన సముద్రాల తరంగాలు ఉవ్వెత్తున రేగి
చెలియలికట్టల్ని తెగద్రెంచుకుంటున్నప్పుడు
అసంపూర్ణ జ్ఞానుల అహంభావం సిద్ధాంతం అజ్ఞాన ప్రవాహాల్లో
ప్రమాదాల జలావర్తాల్లో
జనతా ఊపిరాడక ఉక్కిరి బిక్కిరి పోతున్నప్పుడు
కీర్తి కాముకులు, నియంతల, అహంతల దౌర్జన్య బాహువుల దురాక్రమణలో
దేశ దేశాల సుఖ వ్యాధి పుండ్లతో
చీడపురుగు నిండిన మేడి పండ్లతో
భూమి వెలయాలై , పతితయై, భ్రష్టయై పుచ్చి గబ్బు కొడుతున్నప్పుడు
నేను పుడుతున్నాను దిగంబర కవిని
విజ్ఞానం విరజిమ్ముతున్న విష పవనాల్లో
వేదికలు వెదజల్లుతున్న చీకటి పొగల్లో
పుస్తకాల పుటల బంజరు బీళ్ళలో
నాగరికత మత్తు ఇంజెక్షన్ లో సమాజం జీవచ్ఛవమైనప్పుడు
దీపాలు కొడిగట్టి
రక్త ధమనులు గడ్డకట్టి

జీవనదులింకి
మానవత మసిపాతలా మారిపోయినప్పుడు
మాసిపోయినప్పుడు
నేను వస్తున్నాను దిగంబర కవిని
స్తంభించిన కవితా స్తంభం బద్దలై పుట్టుకొస్తున్న ఉగ్రనగ్న నరకేసరిని
నాటేసిన చెట్లని నడిపించేందుకు
పాతేసిన రాళ్ళని పలికించేందుకు
గోరీల్లో శవాలకి పునరుత్థానం కలిగించేందుకు
వికృతాకారపు శిలల్ని మానవులుగా మలిచేందుకు
మరణించిన భగవంతుడికి ప్రాణం పోసేందుకు
నేను వస్తున్నాను దిగంబర కవిని –వాచవిని
రాత్రి ఉదయిస్తున్న ప్రతిభా రవిని
కలియుగం రేడియో గ్రామ్‌లో
గిరగిర తిరుగుతున్న క్రీ. శ. ఇరవయ్యో శతాబ్దం రికార్డు మీద పిన్నునై
మానవత రెండు కళ్ళూ మూసుకుపోయినప్పుడు
విప్పుకుంటున్న మూడో కన్నునై
కాలం వాయులీనం మీద కమానునై
చరిత్ర నిద్రా సముద్రం మీద తుఫానునై

★★★





# జపాన్ తొలి మహిళా ప్రధాని

జపాన్‌లో అధికారంలో ఉన్న కన్జర్వేటివ్ పార్టీ.. 64 ఏళ్ల సనాయె టకయిచీని తమ కొత్త నాయకురాలిగా ఎన్నుకుంది. దీంతో జపాన్ తొలి మహిళా ప్రధాన మంత్రిగా సనాయె టకయిచి నిలవనున్నారు.

అధికార పార్టీ సంప్రదాయ విధానాలకు బలమైన మద్దతుదారుల్లో టకయిచి ఒకరు. ఆమె గతంలో మంత్రిగా కూడా పనిచేశారు. టీవీ హోస్ట్, హెవీ మెటల్ డ్రమ్మర్ (భారీ డ్రమ్ములు వాయించేవారు) కూడా. జపాన్ రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తి. వివాదస్పదురాలిగా కూడా పేరుంది.

ఆర్థిక వ్యవస్థ మందగమనం, ద్రవ్యోల్బణం, చాలాకాలంగా పెరగని వేతనాల వంటి అనేక సవాళ్లను ఆమె ఎదుర్కోవాల్సి ఉంది.

డోనల్డ్ ట్రంప్ ప్రభుత్వంతో గత ప్రభుత్వం కుదుర్చుకున్న టారిఫ్ ఒప్పందం సహా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న అమెరికా – జపాన్ సంబంధాలను కూడా గాడిన పెట్టాల్సి ఉంటుంది.

ప్రధాన మంత్రిగా సనాయె టకయిచి పేరు ఆమోదం పొందితే.. కొన్నేళ్లుగా కుంభకోణాలు, అంతర్గత కుమ్ములాటలతో అల్లకల్లోలంగా తయారైన పార్టీని ఏకతాటిపై నడిపించడం

కూడా ఆమెకు ప్రధాన సవాల్ కానుంది.

జపాన్‌లో లిబరల్ డెమొక్రటిక్ పార్టీ (ఎల్‌డీపీ) నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం వరుస పరాజయాలతో పార్లమెంట్ ఉభయ సభల్లోనూ మెజార్టీ కోల్పోయింది. కేవలం ఏడాదికి మించి కొద్దికాలమే ప్రధాన మంత్రిగా ఉన్న షిగెరు ఇషిబా గత నెలలో పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.

టకయిచి బలమైన సంప్రదాయవాది. పెళ్లి తర్వాత మహిళలు తమ పుట్టింటి పేరును కొనసాగించేలా అనుమతించే చట్టాన్ని ఆమె చాలాకాలంగా వ్యతిరేకిస్తున్నారు. అలాగే స్వలింగ వివాహాలకూ ఆమె వ్యతిరేకం.

దివంగత నేత షింజో అబే శిష్యురాలైన టకయిచి, "అబెనామిక్స్"గా వ్యవహరించే ఆయన ఆర్థిక విధానాన్ని తిరిగి తీసుకొస్తానంటూ ప్రతిజ్ఞ చేశారు.


ఈ ఎల్‌డీపీ సీనియర్ నాయకురాలు భద్రతాపరమైన విషయాల్లో కఠిన వైఖరి కలిగిన వ్యక్తి. అలాగే, జపాన్ శాంతికాముక రాజ్యాంగాన్ని సవరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

జపాన్ యుద్ధంలో మరణించిన వారితో పాటు యుద్ధ నేరస్థులుగా శిక్షలు పడినవారి స్మారక చిహ్నమైన, వివాదాస్పద యసుకుని మందిరాన్ని ఆమె తరచూ సందర్శిస్తుంటారు.

టకయిచి నియామకానికి పార్లమెంట్ ఆమోదం లభించే అవకాశముంది, కాకపోతే అధికార పార్టీ ఇప్పుడు ఉభయ సభలలోనూ మెజారిటీ కోల్పోవడం వల్ల గత నాయకుల సమయంలో జరిగినంత సులభంగా ఈ ప్రక్రియ జరగకపోవచ్చు. ఎందుకంటే, ఆ పార్టీ ఇప్పుడు చాలా బలహీన స్థితిలో ఉంది.

★★★






# కాంతార: అసలేమిటీ భూతకోల

కాంతార సినిమా నేపథ్యంలో తెలుగు ప్రజల్లో భూతకోల ప్రక్రియపై చాలా ఆసక్తి నెలకొంది.ఇటీవల తిరుమల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాడవీధులలో కొందరు భూతకోలను పోలిన వేషం వేసుకు తిరగడం వివాదాస్పదమైంది.ఇంతకీ భూతకోల అంటే ఏంటి? అది దైవారాధనా లేక ఆత్మల ఆరాధనా? ఈ ఆరాధనను ఎవరు, ఎక్కడ, ఎందుకు చేస్తారు?

భూత కోల లేదా దైవ కోల ప్రధానంగా తుళునాడు ప్రాంత లేదా తుళు మాట్లాడే ప్రజల ఆచారం.దక్షిణ కర్ణాటక, ఉత్తర కేరళ సరిహద్దు ప్రాంతాల్లో ఇది కనిపిస్తుంది. పశ్చిమ కనుమలు, అరేబియా సముద్ర తీర ప్రాంతాలైన కర్ణాటకలోని దక్షిణ కన్నడ, ఉడుపి జిల్లాలతో పాటు కేరళలోని కసర్గోడ్ జిల్లాలో ఇది బాగా కనిపిస్తుంది.తుళు ప్రజలతో పాటు, కొందరు మలయాళీలు కూడా ఈ ఆచారాన్ని పాటిస్తుంటారు.కేరళ తెయ్యం కళారూపానికి భూత కోలతో దగ్గర సంబంధం ఉంది.కర్ణాటక యక్షగానంపై దీని ప్రభావం ఉంది.

కోల అంటే ప్రదర్శన, పండుగ, రూపం అనే అర్థాలు ఉండగా.. భూత అంటే తెలుగు, హిందీల్లో వాడే దెయ్యం అనే అర్థమే కాకుండా, సంస్కృతంలో ఆత్మ, పురాతన, దైవం, పంచ భూతాలు, శుద్ధమైనది, నిజమైన.. ఇలా ఎన్నో అర్థాలున్నాయి.



పూర్వీకుల ఆరాధన లేదా ప్రకృతి శక్తుల ఆరాధన లేదా దేవతల ఆరాధన.. ఇలా మూడు రకాలుగానూ దీన్ని చూడాలి.తుళు సంప్రదాయం ప్రకారం ఈ ప్రపంచం మూడు భాగాలు.

గ్రామ్యం అంటే సాగుభూములు. అరణ్యం అంటే అడవులు.. భూతం అంటే ఆరాధనీయంతోపాటు గ్రామాన్ని, అరణ్యాన్ని సమన్వయం చేసేది. అంతేకాదు స్థానిక గ్రామ పెద్ద లేదా పాలకుడి అధికారాన్ని కూడా ఈ భూతాలు, దైవాలు నిర్ధరిస్తాయి. గ్రామ సమస్యలు, వ్యక్తిగత వివాదాలు కూడా ఈ దేవుళ్లకు చెప్పుకుంటారు భక్తులు. భూత కోలలో వివాదాలపై తీర్పులు కూడా ఇస్తుండేవారు. ఈ ప్రక్రియ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుందని వారి విశ్వాసం.

మిగిలిన వారికి ఇదొక వేషంలా కనిపిస్తుంది కానీ, తుళు ప్రజలకు మాత్రం ఆ రూపం దైవం. అందుకే బయట ప్రాంతాల్లో దీన్ని ప్రదర్శించడానికి వారు ఇష్టపడరు. వేషంగా వేసుకుంటే సహించరు. భక్తితో పాటు భయం ఉంచడం కూడా లక్ష్యం అంటారు. భూత అనే శబ్దం చాలా మందికి భిన్న అర్థాలు కలిగిస్తున్నా, దైవారాధన అనే పదాన్నే వీరు ఎక్కువగా వాడుతున్నారు. సాధారణంగా నవంబరు నుంచి మే వరకూ భూతకోల జరుగుతుంది.ఈ ఆరాధనా ప్రక్రియలో పదుల సంఖ్యలో దైవాలున్నాయి. గ్రామాలకు, కొన్ని గ్రామాలను కలిపిన ప్రాంతాలకు, కులాలకు, కుటుంబాలకు కూడా ప్రత్యేక దైవాలు ఉంటాయి.

ఇందులో పిత్ర దేవతలున్నారు. జంతు దైవాలున్నాయి. గ్రామ దేవతల తరహా దైవాలూ ఉన్నాయి. వీరులు, చరిత్ర పురుషుల దైవాలున్నాయి. జైనులకు కూడా ఈ దైవారాధన ఉంది. అలాగే ప్రత్యేక రూపాలు అంటే మగవారి తల, ఆడవారి శరీరం, వరాహ రూపంలో తల, స్త్రీ శరీరం ఉండే దైవాలూ ఉంటాయి. పంటలు రక్షించే దైవాలు, సముద్ర దైవాలు, అరణ్య దైవాలు కూడా ఉంటాయి.

ఈ దైవాలకు ఇళ్లల్లో నిత్య పూజలు వంటివి ఉండవు. ఏడాదికోసారి జరిగే ఉత్సవాల్లో అందరూ కలసి ఆరాధిస్తారు. కాకపోతే ఆయా దైవాల వస్తువులు, ఆభరణాలు వంటి వాటికి మాత్రం నిత్య పూజ జరుగుతుంది.
ప్రకృతి శక్తులు, జంతు దేవతలు: ఉదా: పంజుర్లి, గుళిగ, మల్లరాయ, జుమాది
చారిత్రక, వీర పురుషులు, గిరిజన రక్ష దేవతలు: ఒకప్పుడు భూమిపై నివసించి అతీంద్రియ శక్తులు సంపాదించిన మనుషులు. శక్తిమంతులు, వీరులైన మనుషులు: ఉదా:



కొరగజ్జ, కొరడబ్బు, అణ్ణప్ప

పూర్వీకులు: చనిపోయిన పూర్వీకులునేరుగా హిందూ వైదిక, పురాణ సంప్రదాయాలకు సంబంధం లేకపోయినా, పలు దైవాల కథలు హిందూ పురాణాలతో మిళితమై ఉన్నాయి. ఉదాహరణకు పంజుర్లి అనే దైవాన్ని శివుడే భూమి మీదకు పంపాడని ఇక్కడి ప్రజల విశ్వాసం. పంజుర్లిది వరాహరూపం. అయితే, అది దశావతారాల్లోని వరాహ రూపం కాదు. దీని వెనక ఓ కథనం ఉంది.

శివుని కైలాసంలోని తోటలో ఉండే అడవి పంది చనిపోతే దాని పిల్లను పార్వతీ దేవి పెంచుతుంది. కానీ, ఆ పిల్ల పెరిగి, శివుని తోటలోని చెట్లు, మొక్కలను ధ్వంసం చేస్తుంది. దీంతో దాన్ని చంపేయాలని శివుడు నిర్ణయిస్తాడు.

పార్వతి ఆపి, క్షమించమని కోరుతుంది. దీంతో శివుడు ఆ అడవి పందిని తన గణాల కింద భూమి మీదకు పంపి, మనుషుల చేత కొలిచే, రక్షక దైవం హోదా ఇస్తాడు. అదే పంజుర్లి. ఈ పంజుర్లినే శివ సంభూత అని పిలుస్తారు. అడవి పందుల నుంచి పంటలను రక్షించేందుకు పంజుర్లిని ఆరాధిస్తారు.

ఇక్కడ పూర్వీకులను ఆరాధించడం వెనుక కూడా చాలా పెద్ద ప్రక్రియ ఉంది. కోరికలు తీరకుండా చనిపోయిన పూర్వీకుల కర్మకాండల తరువాత కొన్ని ప్రత్యేక ప్రక్రియలు చేస్తారు. దాదాపు 12 ఏళ్ల తరువాత ఆ పూర్వీకులు భూతగా మారతారు. తరువాత ప్రాచీన ధర్మ దేవతల సరసన చేరతారు. ఆ క్రమంలో కాలె, కులె ఇలా పేర్లుంటాయి. ఒక మాటలో చెప్పాలంటే ఇది తుళునాడు చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక సంక్లిష్టతలన్నీ కలగలిసిన ప్రక్రియ. ఈ ప్రక్రియ ఎప్పుడు మొదలైందో స్పష్టంగా ఎవరికీ తెలియదు. అయితే, 14వ శతాబ్ది అంటే సుమారు 700 ఏళ్ల నాటి శాసనంలో ఈ ప్రక్రియ ఆనవాలు దొరికింది. నలికె, పంబద, పరవ వంటి దళిత (ఎస్సీ) కులాల వారు ఈ ప్రక్రియలో ఉంటారు. ఆ ప్రాంతంలోని మిగిలిన అన్ని కులాల వారూ ఆ సమయంలో ఈ దైవాలను ఆరాధిస్తారు.

గ్రామాల్లో, స్థానిక గ్రామ దేవతల ఆలయాల్లో సాధారణంగా ఏడాదికోసారి ఈ ప్రక్రియ చేస్తారు.

వీరు రకరకాల వృత్తులు చేసుకుంటూనే ఈ పనిచేస్తారు ఇందులో . కూలీలు ఉన్నారు, ప్రభుత్వ ఉద్యోగులూ ఉన్నారు. అలాగే స్థానిక జమీందార్లు వీటికి ఖర్చు భరించే సంప్రదాయమూ ఉంది.

ఈ ప్రదర్శనకారులు తయారు అవుతుండగా ఆ కుటుంబం లేదా కులానికి చెందిన యువత వారికి సాయం చేస్తూ, చూసి నేర్చుకుంటారు. మరికొన్ని కులాల విషయంలో ఈ నిబంధనలు కొంత

# నడుస్తున్న చరిత్ర

మారవచ్చు. ఈ ప్రాంతంలోని కొన్ని కులాల్లో ప్రాచీన మాతృస్వామ్య వ్యవస్థ ఆనవాళ్లు కనిపిస్తాయి. కొన్ని అనువంశికాలు తండ్రి నుంచి కాకుండా మేనమామ నుంచి వస్తాయి.ఈ భూత కోల చేసే వ్యక్తికి ఖర్చు వేల రూపాయల్లో ఉంటుంది.



గగ్గరల కొనుగోలు, వస్త్రాలు, అలంకరణ ఖర్చు ఉంటుంది. కొన్నిచోట్ల తగినంత వస్తుంది, కొన్నిచోట్ల రాకపోయినా.. అంటే దారి ఖర్చులకు రాకపోయినా చేస్తారు.

రూపం ధరించే వ్యక్తి ముందుగా ఏ దైవారాధన చేయాలనుకుంటున్నారో ఆ ప్రాంతానికి లేదా గుడి దగ్గరకు వెళ్తారు. అక్కడ తుళు భాషలో ఆ దైవం లేదా భూత చరిత్ర గానం చేస్తారు. దాన్ని పాద్దన అంటారు. సాధారణంగా ఇవి చరిత్ర లేదా ఆ కథను చెప్పేలా ఉంటాయి. కొన్ని సందర్భాల్లో భూతకోల వ్యక్తే స్వయంగా చిన్న డప్పు కొడుతూ కాసేపు దీన్ని పాడి తరువాత రూపం ధరించడానికి వెళ్తాడు.

ఏ దైవ రూపం ధరిస్తున్నారో ఆ తరహా ముఖ కవచం లేదా అలంకరణ కోసం ప్రయత్నం చేస్తారు. ఉదాహరణకు రక్తేశ్వరి రూపం ధరించే వ్యక్తి మగవారైనా శరీరానికి చాలా చీరలు చుడతారు. తరువాత ఆ రూపం ధరిస్తారు.

అది చాలా ప్రత్యేకమైన ప్రక్రియ. ఆ రంగులను వారే స్వయంగా సిద్ధం చేసుకుంటారు. అవన్నీ సహజసిద్ధ పదార్థాలే. కొన్ని సందర్భాల్లో దైవానికి సంబంధించిన ఆభరణాలు వేసుకుంటారు. సాధారణంగా ఎర్రటి బట్టలు వేసుకుని, పసుపు రంగు ముఖానికి పూసుకుంటారు. చివరగా




కత్తి, కాగడా, గంట.. ఇలా అక్కడి సంప్రదాయాన్ని బట్టి చేతిలోకి అందిస్తారు. వెండి అలంకరణలు, కొబ్బరి లేదా తాటి ఆకులతో చేసిన అలంకరణలు కూడా ఉంటాయి. పోక చెట్ల పూలు, వెదురు కూడా వాడతారు.ఈ రూపం ధరించడానికి కొన్ని గంటల సమయం పడుతుంది. ముఖాలంకరణకే గంటన్నర వరకూ పడుతుంది. దైవాన్ని బట్టి వస్త్రధారణ, అలంకరణ మారుతుంది. దైవం ఆభరణాల్లో కాలికి పట్టీలా వేసుకునే గగ్గర అనేది చాలా ప్రదానమైనది. అది వేసుకున్న తరువాత ఆత్మ లేదా దైవం ఆవహిస్తుంది. రూప ధారణ అంతా పూర్తయ్యాక గగ్గర అతని చేతుల్లో పెడతారు. అప్పుడు తన కాలికి కట్టుకుంటారు.ఆ ప్రదర్శనకారుడు నృత్యం చేయడం మొదలుపెట్టాక దైవం లేదా భూతం ఆవహిస్తుందని వారి విశ్వాసం.

రెండుపక్కలా ఇద్దరు సహాయకులు ఉంటారు. నృత్యం తీవ్రత పెరుగుతూ పోతుంది. కొన్ని గంటల పాటు ఈ నృత్యం, కొన్ని మాటలు గట్టిగా చెప్పడం.. ఇవన్నీ జరుగుతాయి. పూనకం వచ్చినట్టుగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో మాంసం, కొన్ని సందర్భాల్లో మరమరాలు, కొబ్బరి ముక్కలు, అరటి పండ్లు, తమల పాకులు, పూలు... ఇలా రకరకాల వాటిని ఆ దైవానికి భక్తులు నివేదిస్తారు.

ఒక్కోసారి కొన్ని సెకన్లే తమపై దైవం ఆవహించినా మిగిలిన సమయం అంతా ఆ భావనతోనే ఉంటారు. గ్రామస్తులను, గ్రామ పెద్దను పట్టుకుని దైవం మాట్లాడుతుంది. తరువాత భక్తులు ఒక్కొక్కరూ వెళ్లి తమ సమస్యలు, వివాదాలు దైవాలకు చెప్పుకుంటారు. కొన్ని సందర్భాల్లో వివాదాలకు తీర్పులు కూడా దైవం ఇస్తుంది. సాయంత్రం మొదలై తెల్లవారుఝాము వరకూ ఇది కొనసాగుతుంది.

మంగళూరు ప్రాంత ప్రజల్లో కాంతార గురించి మిశ్రమ అభిప్రాయం ఉంది. ఆ సినిమా ద్వారా తమ ప్రాంత సంస్కృతి ప్రపంచం అంతా తెలిసినందుకు వారికి చాలా సంతోషంగా ఉంది. అదే సమయంలో టీవీ షోల్లో, ఇతర స్టేజీలపై భూతకోలను ఒక వేషంలా వేయడం, దానిపై రీల్స్ వంటివి చేయడంపై అక్కడి వారికి అసంతృప్తి ఉంది. భూతకోల ప్రదర్శన సమయంలో అక్కడ ఉన్న యువతను కాంతార గురించి ప్రశ్నించినప్పుడు, వారి అభిప్రాయం కూడా అదే.. దైవికం కాని వేదికలపై దీన్ని ప్రదర్శించకూడదని వారంటున్నారు.

★★★





# అంతర్నేత్రం





## మనసు అంటే ఏమిటి?

సంస్కృతంలో మనస్సు అనేది మనస్ అనే పదం. ఉపనిషత్తుల ప్రకారం, మనస్సు ఇంద్రియాలను సమన్వయం చేస్తుంది మరియు నిర్వహిస్తుంది, వాటి విధులను ఏకీకృతం చేస్తుంది. మనస్సు భౌతికమైనది; దాని శక్తి ఆహారంలోని సూక్ష్మమైన భాగం నుండి సృష్టించబడుతుంది. అయితే, దాని శక్తి స్వచ్ఛమైన ఆత్మ నుండి వస్తుంది. సాంఖ్య తత్వశాస్త్రం ప్రకారం, మనస్ సత్వగుణం ద్వారా ప్రభావితమవుతుంది, అది దానికి స్వచ్ఛమైన గుణాన్ని ఇస్తుంది.

మనస్సు అనేది పది ఇంద్రియాలను నియంత్రించే అంతర్గత అవయవం, ఇది అవగాహన. మనస్సు ద్వారా, మనం ఆనందం, బాధ మొదలైన వాటి యొక్క ఇంద్రియ అవగాహనలను అనుభవిస్తాము. మనస్సు అభిజ్ఞాత్మకమైనది, భావోద్వేగపూరితమైనది మరియు



సంభాషాత్మకమైనది. మనస్సు యొక్క ఈ విధుల ద్వారా, మనం ఆలోచిస్తాము, భావోద్వేగాలను అనుభవిస్తాము మరియు ఉద్దేశపూర్వక చర్యలను ప్రతిపాదిస్తాము. దీనికి ఇంద్రియ మరియు మోటారు లక్షణాలు ఉన్నందున, మనస్సు గుర్తిస్తుంది

ప్రతి ఇంద్రియాలతోనూ తనను తాను అనుసంధానించుకుంటుంది. ఇది అస్థిరమైనది మరియు శాశ్వతం కాని కాలం మరియు దూరంతో దాని సంబంధం ద్వారా గందరగోళంగా ఉంటుంది. దిగువ, నిర్దిష్ట మనస్సును నియంత్రించడం చాలా కష్టం.


శంకరాచార్య దిగువ మనస్సు యొక్క ఈ వివరణను దాటి వెళ్లాడు. ఇంద్రియ అవయవాలు నిర్దిష్ట ఇంద్రియాలతో సంబంధంలో పనిచేయనప్పుడు కూడా మనస్సు గ్రహించగలదని

ప్రతి ఇంద్రియాలతోనూ తనను తాను ుసంధానించుకుంటుంది. ఇది అస్థిరమైనది మరియు శాశ్వతం కాని కాలం మరియు దూరంతో దాని సంబంధం ద్వారా గందరగోళంగా ఉంటుంది. దిగువ, నిర్దిష్ట మనస్సును నియంత్రించడం చాలా కష్టం.

ఆయన పేర్కొన్నారు – అంధుడికి దృష్టి అవగాహన ఉన్నట్లు లేదా చెవిలేని పాము దాని నాలుక ద్వారా శబ్దాలను గ్రహించినట్లు. సముద్రపు అడుగుభాగంలో నివసించే చూపులేని, రంగులేని చేపలు కాంతిని ప్రవేశపెట్టినప్పుడు ప్రతిస్పందిస్తాయి, అయినప్పటికీ అవి ఇంతకు ముందు ఎప్పుడూ కాంతికి గురికాలేదు. ఇతర లోతైన సముద్ర నివాసులు చీకటి అగాధంలో తమ సొంత కాంతిని ఉత్పత్తి చేసుకుంటారు.

మనస్ అనేది ఆధ్యాత్మిక జీవితానికి సంబంధించి మన దృష్టికి తీసుకువచ్చే అత్యంత ప్రత్యేకమైన లక్షణం. ఉన్నత మనస్సుగా, ఇది ఏది ఖచ్చితమైనది మరియు అనిశ్చితం, ఏది నిజమైనది మరియు అవాస్తవం అనే దాని మధ్య వివక్ష చూపుతుంది. ఇది అన్ని ఇంద్రియాలకు "ప్రధానమంత్రి". అందువల్ల, స్వీయ-సాక్షాత్కార లక్ష్యానికి మనల్ని నడిపించడానికి ఇది మన ఏకైక మార్గం. దైవిక చైతన్యాన్ని ప్రతిబింబించే ఏకైక ఉద్దేశ్యంతో, ధ్యానం ద్వారా మనస్సు-పదార్థం (చిత్తం) యొక్క శుద్ధిని అద్వైత వేదాంతం సూచిస్తుంది. దిగువ మనస్సు యొక్క విధులను అర్థం చేసుకోవడం ద్వారా మనం దానిని నియంత్రించడం నేర్చుకోవాలి.

★★★★



కామెడి సీరియల్

# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి



అలేఖ్య

వర్లుగారికి కుడా హోమం లోనుంచి వస్తున్న పొగ వల్ల వచ్చే పరిమళం తగలటం మొదలు పెట్టింది .

ఆ వాసన పీలుస్తుంటే ఎదో అవుతున్నాట్టు ఉంది వార్లు గారికి ..వర్లు గారికి కుడా తన శరీరం త అధీనం లో నుంచి వెళ్లి పోతున్నట్లు అనిపిస్తోంది ...ఒక్కసారి తలను గట్టిగా విదిలించారు ...మళ్ళీ ఈ లోకం లోకి వచ్చినట్లు అనిపించింది

ఇంకా అక్కడే కూర్చుంటూ తను కుడా వాళ్ళ ఆధీనం లోకి వెళ్ళిపోవటం ఖాయం అనిపించి నెమ్మదిగా లేచారు

“ఎదురుగ ఉన్న ఇందాకటి స్వామి ..ఎక్కడికి వెళుతున్నావు కుర్చో అన్నట్టు సైగ చేసాదు

# కామెడి సీరియల్



**జరిగిన కథ**
ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లొ ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉండి ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . కోబ్రా పేరుతో కోసి నది పరివాహక ప్రాంతంలో కట్టిన ఇళ్ళను కులగొడతారు మాహానగర్ మునిసిపాలిటి వాళ్ళు .పేదవాళ్ళు శంకరం దగ్గరకొస్తారు కేసు వాదించమని . సి .ఎం స్వామిజి గురించి ఆరా తీస్తాడు .స్వామిజి సిటిలో పెద్ద సభకు ప్లాన్ చేస్తాడు .స్వామిజి హోమం జరిగే ప్రదేశం లోకి దొంగ చాటుగా ప్రవేశిస్తారు వర్లు ,తాతారావు లు .శంకరం కుడా వెనక నుంచి ప్రవేసిస్తాడు ..
**ఇక చదవండి**

చేసేది ఏమి లేక అక్కడ కూర్చున్నాడు ముక్కుకి గుడ్డ అడ్డం పెట్టుకుని ...

హోమం పుర్తవుతున్నాదని సంకేతంగా గణ గణ మని గంటలు మోగిస్తున్నారు స్వామీజీలు ...

అందరు లేచి నిలబడ్డారు ...హోమగుండంలో మిగిలిన వస్తువులన్నీ వేసి ..నమస్కారం చేసుకున్నారు .

హోమ పూర్తయ్యింది ..మహా ప్రసాదం పూజ్య స్వామిజి ప్రభుజి మహారాజ్ అందిస్తారు ...హోమం చేసిన వాళ్ళందరూ తమ తమ తోకేర్న్లు తీసుకుని ప్రధాన మందిరం దగ్గరకు రావాలి . స్వమిజీలు ఇందుకు సహాయం చెయ్యాలి అంటూ అనౌన్సు మెంట్ వచ్చింది .

అది విన్న అక్కడి స్వామీజీ లు హోమం చేసిన వాళ్ళందరిని తోడ్కొని ప్రధాన మందిరం వైపు నడవ సాగారు .

వారలు గారు మాత్రం మత్తులో అక్కడే కూర్చున్నారు . ఇంతలో తాతారవ్వు దగ్గర కొచ్చి .."ఏమిట్రా అందరు లేచి వెళుతుంటే నువ్వు ఇక్కడే కూర్చున్నావు .." అంటూ వారలు గారిని కదిపారు

వారలు గారి నుంచి ఏ సమాధానం రాక పోవటం తో , తథా రావు కిఒ ఏమి చెయ్యాలో పాలు పోలా .కొంప దీసి వీడు కాని పోయాడా ? మనకు వద్దురా ఈ ముదనష్టపు గోలల అంటే విన్నాడు కాదు ..అని మనసులో బాధపడి పోతు " అయినా ఇలా ఆసనం వేసుకుని కుర్చున్నదంటే మన లోకం లోనే ఉన్నాడు " అని తనలో థానే సర్ది చెప్పుకుని అక్కడ ఉన్న ఓ కొబ్బరికాయ పగల కొట్టి ఆ నీళ్ళను వారలు గారి మొఖాన చల్లాదు "నీళ్ళు మొఖాన తగలడం తో వారలు గారు మైక్కం లోనుంచి బయట పడి ,ఎదురుగా ఉన్నా తాతారవుని చూసి " ఏమిట్రా ఏమయ్యింది .." అన్నారు

# గిలిగింతలు పెట్టె హాస్య వల్లరి కడుపుబ్బా నవ్వించే కామెడి సీరియల్

" ఆ ఏమయ్యింది , హోమం పూర్తయ్యింది అదిగో అందరు వెళుతున్నారు .." అంటూ అందరు వెళుతున్న వైపు చూపించాడు

" అయితే మనము వెళ్దాం పదా " అన్నారు వారలు గారు

ఎక్కడికి వెళ్ళేది ..వాళ్ళ దగ్గర టోకెన్లు ఉన్నాయి ..మన దగ్గర ఏమి ఉన్నాయి ." కుదరదు అన్నట్టు అన్నాడు

★★

శంకరం ..ఎలా లోపలి వెళ్ళటం అని ఆలోచిస్తుంటే ..కాగల కార్యము గంధర్వులే తీర్చారు అన్నట్టు ..
ఓ స్వామిజి వచ్చి ..లోపల కరెంటు లేదు ...అర్జంటుగా చూడు అన్నాడు "

శంకరం మారు మాట్లాడకుండా ..అలాగే అంటూ అక్కడ ఉన్న యంత్రాలను కాసేపు అటు ఇటు పరిశీలించి , ఇక్కడ అంతా బాగానే ఉంది ..అక్కడే ఏదన్న అయ్యి ఉంటుంది "అన్నాడు

ఏమనుకున్నాడో ఏమో అతను ఎవరికో ఫోఇనే చేస్నాడు .ఓ నిమిషం తరువాత

సరే నాతో రా ..అంటూ శంకరాన్ని బయలుదేరా తీసాడు

బహుశా ఎలక్ట్రిసియన్ అనుకున్నారో ఏమో ..శంకరం మారు మాట్లాడకుండా ఒక్క నిమిషం అంటూ అక్కడ ఉన్న కొన్ని పరికరాలు తీసుకుని అతన్ని అనుసరించాడు

నేరుగా పెద్ద స్వామిజి ఉన్న మందిరం లోనికి తీసుకెళ్ళాడు

అంతా చీకటి గా ఉంది .. ఎవరో దీపాలను వెలిగిస్తున్నారు

ఆ వెలుగులో కనపడి కనపడ నట్లు స్వామిజి ..అయన వెనుక హోం మినిస్టర్ భాస్కరరావు ,భానుజి , హరీష్ ..మసక మసక గా కనపడ్డారు

అదిగో అక్కడ మెయిన్ ఉంది అని అతను అంతం తో ...మెయిన్ దగ్గరకు వెళ్లి చూసాడు ..అక్కడ లోడు ఎక్కువయ్యి ఎం సి బి పడిపోయింది అంతే ...
ఎం సి బి ని ఎత్తితే కరెంటు వస్తుంది ..కానీ తన పని అయిపోయిందని పంపిచే స్తారు ..ఇప్పుడు ఏమిటి చెయ్యటం అని ఆలోచనలో పడ్డాడు

ఏమిటి ఏమయ్యింది ..ఎవరిదో గొంతు



# కామెడి సీరియల్

సరే ఏద్దైతే అది అవుతుందని ఎం సి బి ని పైకి లేపాడు

కరెంటు వచ్చి నట్టే వచ్చి మల్లి పోయింది

చూస్తే మల్లి ఎం సి బి పది పోయింది

ఏమయ్యింది ..మల్లి అదే గొంతు
లోడు ఎక్కువయ్యింది
ఏ సి లు ఆపండి  అన్నాడు

అక్కడే ఉంటుంది ఎ సి స్విచ్ ..అదే గొంతు

ఒకే ...అంటూ శంకరం ఎసి స్విచ్ కోసం వెతికాడు ..అది కనపడటం తో దాని ఆపేసి మల్లి ఎం సి బి లేపాడు
ఈ సారి కరెంటు వచ్చింది కాని పోలేదు

ఇప్పుడు కరెంటు రావటం తో ఆ వెలుగులో అందరు స్పష్టంగా కనపడుతున్నారు శంక రానికి

★★

" ఏద్దైతే అది అవుతుంది ..మనం కుడా లోపలి వెళ్దాం పదా .. "అంటూ తాతారావుని తీసుకుని ముందుకు సాగారు వర్లు గారు

కరెక్టుగా వర్లుగారు తాతారావు ప్రధ్వాన ప్రాంగణం దగ్గరకు రాగానే కరెంటు పోయింది ఇదే స్నాడని ఆ చీకట్లో లోపలికి దూరిపోయారు వారలు గారు ..తాతారావు

లోపల అంతా చీకటిగా ఉంది ..కనపడి కనపడకుండా ఉంది చినగా ఓ మూలా పక్కకి జరిగి నిలబడ్డారు

కరెంటు ఒకటికి రెండు సార్లు వచ్చి పోయింది ..ఆ వెలుతురులో ఏమి జరుగుతుంది చూడాలని ప్రయత్నం చేసారు  వారలు గారు

అక్కడ ఇందాక హోమం చేయించిన వాళ్ళు వరసలో ఉన్నారు .ఒక్కొక్కరుగా ముందుకు వెళుతున్నారు .స్వామిజు పాదాలమీద పది మొక్కుతున్నారు స్వామిజి వాళ్ళ మొఖాన ఎదో రాసి చెవి లో ఎదో చెపుతున్నారు

వాళ్ళు అందరు మర బొమ్మల్లా తలకాయలు ఆడిస్తూ పక్కకు వెళ్లి ఏవో కాగితాల మీద సంతకాలు పెడుతున్నారు

(ఇంకా ఉంది )

## కవితలు

# "మృత్యు ప్రస్థానం "

ఈ శ్రీనివాస రెడ్డి

మరో సినిమా మరో హీరో
మరో పార్టీ మరో లీడర్
మరో దేవుడు పిలిచాడు
పదండి ముందుకు
పదండి తోసుకు
తొక్కుకుంటూ
కుక్కుకుంటూ
ఒకరినొకరు చంపుకుంటూ
పదండి పోదాం పై పైకి

గుండీలు విప్పుకుంటూ
బట్టలు చింపు కుంటూ
ఆవేశంగా అరుచుకుంటూ
పదండి పోదాం
వినపడలేదా
మరో దేవుడి కొత్త పిలుపు ?

దారి పొడుగునా నెత్తుటి మరకలే
అభిమానం పేరుతో
భుజాన పల్లకీలు మోస్తూ
అజ్ఞానం పేరుకుపోయి
అత్మార్పణలు చేస్తూ
కులాలు మతాలు
కుట్రలు కుతంత్రాలు
వర్గాలు వైషమ్యాలు
కొట్లాటలు కత్తిపోట్లు మనకి అడ్డంకా ?

పదండి ముందుకు
పదండి తోసుకు
పోదాం పోదాం పై పైకి
మెదళ్ళు కుళ్ళిన
రక్తం ఎండిన
పోకిరీల్లారా చావండి
చర్మవలిచి
చెప్పులు కట్టే
బానిసల్లరా చావండి
హీరో ! హీరో !హీరో!
సీ ఎం! సీ ఎం! సీ ఎం !
మా దైవం నీవే అని కలండి

మరో ప్రచారం
మరో ప్రీ రిలీజ్
సభాస్థలి అంత నిండింది
పదండి ముందుకు
పదండి తోసుకు
శవాల దిబ్బాలపై నడవండి
పసివాళ్ళను ముసలోళ్ళను
ఆడోళ్ళను తొక్కుకుంటూ
పదండి
పదండి
పదండి ముందుకు
కనపడలేదా మరో దేవుడు
బలిదానం కోరే రాక్షసుడు



ఎగిరి ఎగిరి పడుతున్నారు
ఎందుకు పనికిరాని ఎంగిలాకులు
అరిచి అరిచి అలసిపోతున్నారు
చదువు సంధ్యలు  లేని వెధవలు
తాగి తాగి ఉగుతున్నారు
 మైకం కమ్మిన మూర్ఖులు
జనం మెచ్చిన నడతా అది ? కాదది
ఉన్మాదపు జలాపాతం
ఉప్పొంగుతున్న అజ్ఞానం
హద్దులు ఎరుగని అవివేకం
ఉరకండి !ఉరకండి ! ముందుకు
పదండి ముందుకు
పదండి తోసుకు
మరో సినిమా ప్రచారానికి
మరో పార్టీ సమావేశానికి
విరామం ఎరుగక
విశ్రాంతి అడుగక

మన్ను తినే పాముల్లా
మంద వీడని గొర్రెల్లా
చీకట్లో తిరిగే  గబ్బిలాల్లా సాగండి
 కనపడలేదా నయా దేవుళ్ళ
సరికొత్త అవతారాలు
వినపడలేదా రేపటి పాలకుల
అలివికాని వాగ్దానాలు
ఎన్నటికి నిజం కాని అబద్ధాలు !
★★★



# ఊరి కోసం

వాణిశ్రీ

వాతావరణం మారినట్లనిపించి, రామరాజు ఆకాశం వైపు చూశాడు. మబ్బులు గుంపులు గుంపులుగా, నల్లటి అడవి ఏనుగుల మందల్లా వురికొస్తున్నాయి. అన్ని మబ్బులు కురిసేవి కావు. నిజమే కాని ఈ మబ్బులు కుంభ వర్షం కురిపించటానికి వురకలెత్తుతున్నట్లుగా అనిపించింది.

'ఇదేం ప్రకృతి వైపరీత్యం? ఇంత సడెన్‌గా వాతావరణం మారింది' అనుకుంటూ నడకలో వేగం పెంచాడు.

మబ్బులు కమ్మడం వలన తొందరగా చీకట్లు ముసురుకున్నాయి. ఊరు దూరంగా కనిపిస్తోంది.

గాలి రివ్వున వీస్తూ, కుక్కల ఏడుపులా చెవులకు సోకుతోంది. కారు మబ్బులు హఠాత్తుగా కిందకు దిగ్గి, తన నెత్తి మీదకు వాలుతున్నట్లనిపించి హడిలి పోతూ పరుగు లంకించుకున్నాడు.

టప... టప...

చిటపట చినుకులతో వాన మొదలైంది. వాన చినుకులు వడగళ్ళ మాదిరి ముఖానికి తగులుతున్నాయి. వర్షంలో తడవకముందే వూరు చేరాలనే హడావుడిలో కంకరరోడ్డు మీద పరుగు లంకించుకున్నాడు. వాన పెద్దదవుతోంది. ఊరు చేరేలోపు పూర్తిగా తడిచిపోవడం ఖాయం అనుకున్నాడు. ఎక్కడైనా షెల్టర్ దొరికితే ఆగాలని అటూ, ఇటూ చూస్తుండగా రోడ్డు పక్కన తోటకున్న చెక్కగేటు కొంచెం తెరుచుకుని కనిపించింది. గేటు దాటి గుబురుగా వున్న మామిడి చెట్టు కింద ఆగాడు. జోరున కురుస్తోంది వర్షం. ఆకాశంలో



మబ్బులు వురిమినప్పుడల్లా తీగ మెరుపులు ఎర్రటి వెలుగులు చిమ్ముతూ నిప్పు కణికల మాదిరి కనిపించి హడలెత్తిస్తున్నాయి. పిడుగులు పడినప్పుడల్లా, ఆ శబ్దానికి గుండె అదురుతోంది.

జేబులో నుంచి కర్చీఫ్ తీసి తడిసిన ముఖాన్ని తుడుచుకున్నాడు. మెరుపు కాంతిలో దూరంగా పాక కనిపించింది. కళ్ళు విప్పార్చి చూశాడు.

ఇంత సేపూ గమనించనే లేదు. హమ్మయ్య, తలదాచుకోవడానికి షెల్టర్ దొరికింది. అనుకుంటూ ఒక్క పరుగులో ఆ పాకని చేరుకుని తలుపు నెట్టి లోపలకు ప్రవేశించాడు. వెంటనే ముఖం మీద టార్చిలైట్ వెలుగుపడి, కళ్ళు బైర్లు కమ్మాయి.

"ఏయ్! ఎవర్నువ్వు?" వెలుగుతో పాటు బులెట్‌లా దూసుకొచ్చాయి మాటలు.

ముఖానికి చెయ్యి అడ్డం పెట్టుకుని, "ముందు లైటు ఆపు" అన్నాడు రామరాజు చిరాకు పడుతూ.

టార్చిలైటు వెలుగు అతని మీదనుంచి పాక కప్పు మీదకపోయింది. లోపల పరిసరాలు మసకగా కనిపిస్తున్నాయి. ఆమె ఎవరో? ఎదురుగా నిలబడి వుంది.

"ఎవర్నువ్వు? మాట్లాడవేం?' రెట్టించింది ఆమె.

ఆమె దబాయించి అడగడంతో, అతనిలో పురుషాహంకారం పడగ విప్పి బుస్సుమన్నది.

"నువ్వెవరు." ప్రశ్నకు సమాధానంగా ప్రశ్నించాడు.

"మా తోటలోకి వచ్చి, నన్నే నువ్వెవరని అడుగుతున్నావా? భలేవాడివే."

"ఇది మీ తోటా."

"ఔను."

"ఇది ఎవరి తోట?"

"మా తోట"

"మా తోట అంటే...? ఎవరితోట?"

"పిచ్చి పిచ్చిగా వుందా? మా తోట అంటుంటే...!" చిరాకు పడుతూ అన్నది ఆమె.

"మీకు పేరు లేదా?"

"ఆ పేరు చెప్తే, నువ్వు భయంతో గుండె ఆగి చస్తావ్?"

"అబ్బో! అంత భయంకరమైన పేరా?"

"ఔను. మా అన్నపేరు చెప్తే, పసి పిల్లలు పాలు తాగరు. చెట్టుమీద పిట్టలు కదలవు. ఎంతటి మొనగాళ్ళయినా వణికి చస్తారు."


"సినిమాలో విలన్ డైలాగులు ఎందుకులే? బడాయి చాలు గాని, ఆ భయంకరుడి పేరేంటో చెప్పు?"

"శివాజీ...!"

"ఓ... వాడి చెల్లెలివా గువ్వా? అందుకే వంటినిండా అంత పొగరు." అని నవ్వాడు రామరాజు.

"ఏయ్! మా అన్నను వాడు, వీడు అంటారేం? వళ్ళెలా వుంది?'

"ఇంకేమనాలి? వాడేం మహారాజా? రాజాధిరాజా! రాజ మార్తాండా! అని పిలవడానికి పోనీ స్టేట్ మినిష్టరా? గౌరవనీయమంత్రి వర్యులు శివాజీగారు అనడానికి...?"



అతని మాటల్లో వ్యంగ్యం ధ్వనించి ఆమె వుడుక్కుంది.

"ఏయ్! మర్యాదగా మాట్లాడు. మా అన్న ఈ వూరికి మహారాజే!"

"మహారాజు కాదు తరాజు. మహా మహా మహారాజులే రాజ్యాలు పోయి తల్లకిందులయ్యారు. వీడొక కొత్త మహారాజు పుట్టుకొచ్చాడా?" అని రామరాజు పగలబడి నవ్వాడు.

ఆమెకు వళ్ళుమండి పోయింది. అతని నిర్లక్ష్య ధోరణితో.

"మా అన్ననే లెక్కలేకుండా మాట్లాడుతున్నావే? నువ్వు వీరయ్య తాలూకా మనిషివా?" అనుమానంగా అడిగింది ఆమె.

"తాలూకా? జిల్లా ఏంటి? నేను వీరయ్య కొడుకునే రామరాజుని తెలిసిందా?" అన్నాడు.

"అర్థమైంది. ఊళ్ళో వుంటే మా అన్న చంపుతాడని భయపడి, మీ నాన్న నిన్ను బెజవాడ పంపించాడు." హేళనగా అన్నది.

"ఏడ్చాడు. బడాయి బసవయ్య వాడు. వాడికి నేను భయపడ్డం ఏంటి? బెజవాడలో చదువుకోవడానికి వెళ్ళాను. ఇప్పుడు హైదరాబాద్‌లో వుద్యోగం చేస్తున్నాను తెలుసుకో."

"ముందు నువ్వు ఇది తెలుసుకో! నువ్వు గాని ఒంటరిగా దొరికావంటే మా అన్న సఫా చేస్తాడు."

"ఎందుకో అంత విరోధం?"

"మా నాన్న చావుకి కారణం మీ వాళ్ళు. అందుకే మీ కుటుంబమంతా మాకు విరోధం" కసిగా చెప్పింది ఆమె.

"మీ నాన్న ట్రాక్టర్ యాక్సిడెంట్‌లో పోయాడు. నింద మా మీద వేశారు గిట్టనోళ్ళు. మీ అన్నకు పుర్రెకెక్కించారు. ఆ సంగతి తెలుసుకో."

"ఆ యాక్సిడెంట్ చేయించింది మీ వాళ్ళే!"

"చాల్లే! నోర్మూయ్యవే! అంతా చూసినట్టే చెప్తున్నావే! నిజం నీకేం తెలుసు."

"నాకంతా తెలుసు. ఇప్పుడు నా దగ్గర కత్తిగాని వుంటే నిన్నొక పోటు పొడిచి, నీ నోరుమూయించేదాన్ని...!" ఆవేశంగా అంది.

"ఆఁ.... నువ్వు కత్తితో పొడిచిన వాళ్ళంతా చచ్చి దెయ్యాలై చెట్లకి వేలాడుతున్నారు. బడాయి చాలుగాని, ఇక నోర్మూసుకో." తీవ్రంగా అన్నాడు రామరాజు.

మాటలతో యుద్ధం ఎందుకు? అనుకుందో ఏమో, ఆమె ఇక మారు మాట్లాడలేదు. మాటకు మాట తెగులు, వాటికి అంతుండదు. ఆమె వుక్రోశంతో పళ్ళు కొరుక్కుంటూ, విసవిసలాడుతూ వెళ్ళి ఒక మూలగా వున్న నులక మంచం మీద కూర్చుంది. ఆమె బరువుకి అది కిర్రుమని మూలిగింది.

బైట ఆగకుండా, ఆకాశానికి చిల్లు పడినట్లుగా కురుస్తోంది వాన. ఎవరో కళ్ళాపి జల్లుతున్నట్లుగా, వాన జల్లు లోపలకు చొచ్చుకొస్తోంది.



అతను తలుపులు మూసి లోపల గడియ పెట్టాడు.

వంటి మీద షర్టు తడిచి అతుక్కుపోయి చలి పుడుతుంటే, విడిచి పక్కన పడేశాడు. లోపల బనీను గూడా తడిచింది. అది గూడా విప్పేసి, బ్యాగ్ తెరిచాడు. అందులో నుంచి ఒక షర్టు తీసి తొడుక్కున్నాడు.అయినా చలిగానే వుంది.

పెన్ టార్చి ఆన్ చేసి నలువైపులా చూశాడు. ఆమె నులక మంచం మీద ముడుచుకుని వుంది. ఒక మూలగా కొన్ని పిడకలు, ఎండు కట్టెలు కనిపించాయి. వాటిని పాక మధ్యకు చేర్చి, లైటర్‌తో వెలిగించాడు. అవి నెమ్మదిగా రాజుకుని మంటను రేపాయి. పాక వెలుగుతో నిండిరది. అది చూసి ఆమె దిగ్గున లేచి కర్చుంది. అతని వైపు తీక్షణంగా చూసింది. ఏదో అనాలనుకుంది. కాని అనలేకపోయింది. చీకట్లో ముడుచుకుని పడుకోవడం కంటే, ఆ వెలుగులో వుండడం బాగానే వుంది.

ఇంతవరకు మసక వెలుగులో అస్పష్టంగా కనిపించిన ఆమె ఆకారం, ఇప్పుడు కనువిందు చేస్తోంది. ఆమె వైపు చిలిపిగా చూస్తూ, తన రెండు అరచేతులు మంట దగ్గరగా ఆనించి, రుద్దుకుంటూ తన సంతోషం ప్రకటిస్తున్నాడు. నిప్పుల సెగ అతనికి వేడినిస్తూ హాయి కలిగిస్తోంది. పాకలో చలిమాయమై వెచ్చటి వాతావరణం ఏర్పడిరది. ఆమె మంచం మీద కూర్చునే, విప్పారిన కళ్ళతో చూస్తోది.

“రా...! సీతాదేవీ ! ఇక్కడ వెచ్చగా వుంది. మొహమాటపడకు. నిన్ను గుర్తు పట్టాలే. చిన్నప్పుడు చీమిడి ముక్కేసుకుని, రెండు పిలకలతో తిరుగుతుండేదానివి కదూ!” అన్నాడు చిలిపిగా నవ్వుతూ.

ఆమె మూతి మూడు వంకరలు తిప్పింది. కాని రామరాజు తనను పేరు పెట్టి పిలవడం ఎంతో బాగున్నట్లనిపించింది. వీరయ్య కొడుకు తనకు తెలియకపోవడం ఏమిటి? ఐతే చూసి చాలా ఏళ్ళయింది. కుటుంబాల మధ్య విరోధం వలన రాక పోకలు లేవు.

“రా... ! సీతాదేవి.”

అతను పిలవగానే వెళ్ళడానికి, ఎందుకో అహం అడ్డొస్తోంది. తిరస్కారంగా మొహం పక్కకు తిప్పుకుంది.

పాకలో నెగడు మండుతోంది. రామరాజు మంట ఆరకుండా పుల్లలు ఎగదోస్తున్నాడు. కాలం కరుగుతోంది. వర్షం కుండపోతగా కురుస్తోనే వుంది. అతనికి ఆకలి మొదలైంది.

బ్యాగ్‌లో నుంచి బ్రెడ్, జామ్ బాటిల్, బిస్కెట్ ప్యాకెట్లు బైటకు తీశాడు. వాటర్ బాటిల్ పక్కన పెట్టుకున్నాడు. ఆమె అంతా గమనిస్తోంది.

“సీతా..! రా! ఆకలి వెయ్యడం లేదూ?” పిలిచాడు రామరాజు. ఆమె మౌనంగా వుంది. నిజానికి ఆమె కడుపులో ఎలుకలు పరిగెత్తుతున్నాయి. తన నుంచి రెస్పాన్స్ లేకపోయేసరికి అతనే లేచి

ఆమె దగ్గరికి వెళ్ళాడు.
"బ్రెడ్‌లో జామ్ కాంబినేషన్ బాగుంటుంది. నేనేం విషం కలపలేదులే." అంటూ నవ్వి, ఆమె చేతులు పట్టుకున్నాడు.

అతని కరస్పర్శకు ఆమె శరీరంలో విద్యుత్తు ప్రవహించినట్లయింది. క్షణాల్లో వళ్ళు వేడెక్కింది. హృదయం పులకరిస్తోంది. ఆ అనుభవం ఎంతో బాగా వుంది. బొమ్మలా లేచి నిల్చుని, గాలిలో తేలుతున్నట్లుగా అడుగులు వేస్తూ, అతన్ని అనుసరించింది.

నెగడు పక్కన ఈతాకు చాప మీద కూర్చున్నారు ఇద్దరూ. అతను బ్రెడ్ స్లైసెస్ మీద జామ్ పూసి ఆమెకు అందిస్తూంటే ఇష్టంగా తిన్నది. ఇద్దరికీ ఆకలి చల్లారింది కడుపులో. కాని మనసులో ఆకలి మొదలైంది.
"బాగుందా?" చెవి పక్కన పెదవులు ఆనించి అడిగాడు.
"ఊఁ..." అన్నది సీతాదేవి, చిగురాకులా వణుకుతూ.

జరుగుతున్నదంతా ఇంద్రజాలంలా, స్వప్నమేమో నన్న భ్రమ గొల్పుతూ, గమ్మత్తుగా వుంది ఆమెకు. ఇప్పుడు రామరాజు తమ విరోధి కుటుంబంలో వ్యక్తిలా అనిపించడం లేదు. ఆత్మీయుడిలా కనిపిస్తున్నాడు.

రామరాజు సీతాదేవి వైపు చూస్తున్నాడు. ఆమె ముఖంలో సౌందర్యం తొణికిసలాడుతోంది. ఆమె మీనాల్లాంటి తెల్లటి కళ్ళలో నెగడు మంట ప్రతిబింబిస్తూ, మెరుపులు కురిపిస్తున్నాయి. ఆమె బుగ్గలు సిమ్లా యాపిల్స్‌లా నిగనిగలాడుతున్నాయి. అప్పుడప్పుడూ విచ్చుకుంటున్న పెదవులు ఎర్రగులాబీ మొగ్గల్లా వున్నాయి.

లేత ఆకుపచ్చ చీరలో సౌందర్యరాశి అయిన వనదేవత సజీవంగా వచ్చి,తన పక్కన ఆసీనురాలైనట్లుగా వుంది. ఆమె నుంచి దృష్టి మళ్ళించుకోవడం అతనికి సాధ్యం కావడం లేదు. ఏకాంతంలో వెచ్చని వాతావరణం అతని మనసులో కోరికనే కార్చిచ్చు లేపింది.

ఫెళ ఫెళలాడుతూ పిడుగు పడిరది దగ్గర్లోనే. ఆ శబ్దానికి అతని గుండె అదిరింది. అప్రయత్నంగా ఆమె భుజాల మీద చేతులు వేశాడు.
"భయం వేసిందా." అని అడిగాడు.
సీతాదేవి పకపక నవ్వి, "భయం వేసింది నీకు" అన్నది.

అతను చిరునవ్వు నవ్వాడు. చొరవగా ఆమె నడుం వంపుని అరచేతితో తడిమాడు. మోహంతో అతని మొహం ఎర్రబడిరది. అతని చేతి స్పర్శ మృదువుగా, కోమలంగా వుంది అతని చేతి వేళ్ళలో నుంచి విద్యుత్ ప్రవహిస్తూ ఆమె శరీరాన్ని పులకరింపచేస్తోంది. హృదయం వికశించింది. ఏదో మత్తు ఆవరించి సీతాదేవి కళ్ళు మూతలు పడుతున్నాయి.

సీతాదేవిలో



వివేకం మేల్కొంది. తను అలాగే వూరుకుంటే అతను ఆమెను పూర్తిగా ఆక్రమించుకుంటాడని మనసు హెచ్చరించింది.

“ఏయ్...! వదులు...” అంటూ అతన్ని నెట్టేసింది.

రామరాజు ముసిముసి నవ్వులు నవ్వుతున్నాడు.

“ఔనూ! నువ్వు ఒంటరిగా తోటకొచ్చావేం?” అడిగాడు రామరాజు.

“కూరగాయలు కోసుకెళ్దామని వచ్చా! వాన తగులుకుంది. తోట కాపలాదారు వెంకన్న ఎటు పోయాడో? గొడుగు గూడా వాడి దగ్గరే వుంది...! ఇరుక్కుపోయాను.” చెప్పింది సీతాదేవి.

ఇంతలో తలుపు చప్పుడైంది. సీతాదేవి తలుపు తీసింది. ఎదురుగా వెంకన్న కనిపించాడు.

“ఎక్కడ చచ్చావురా ఇప్పటిదాకా?” అని తిట్టింది.

వెంకన్న మాట్లాడలేదు. వాడి చేతిలో గొడుగు వుంది.

“వాన తగ్గిందా?” అని అడిగింది.

“తగ్గిందమ్మాగోరూ!” అన్నాడు.

సీతాదేవి బైటికి వచ్చింది. ఆమె వెనుకే వచ్చిన రామరాజుని చూసి కళ్ళెగరేశాడు. జంటగా వెళ్తున్న వారివైపు నోరెళ్ళ బెట్టాడు. ఊళ్ళో రామరాజు కుటుంబానికి శివాజీ కుటుంబానికీ విరోదం వుంది. మరి వాళ్ళిద్దరూ ఇక్కడ తలుపు వేసుకుని...?

వెంకన్న బుర్ర చురుకుగా పనిచేసింది. రాత్రి తోటలోని పాకలో రామరాజు, సీతాదేవి గడిపారనే వార్త తన పెళ్ళాం రత్తాలు చెవిలో వేశాడు. పెదవి దాటితే పృధివి దాటుతుందని సామెతగా, ఆ వార్త వూరంతా తాటాకు మంటలా వ్యాపించింది.

రామరాజు హైదరాబాద్ వెళ్ళిపోయాడు. ఒకరోజు వీరయ్య కొడుక్కి ఫోన్ చేసి చెప్పాడు.

“నీకు పెళ్ళి కుదిరింది. వెంటనే బయల్దేరు.”

“నాకు పెళ్ళి కుదరడం ఏంటి? నేను పెళ్ళి చూపులు చూడకుండానేనాన..?” కొడుకుని మాట్లాడనీయకుండా అడ్డు తగిలి

“నువ్వు వెంటనే బయల్దేరిరా! అన్నీ తెలుస్తాయి...” అన్నాడు చిరాకుగా వీరయ్య.

రామరాజు హడావుడిగా వూరెళ్ళాడు. అసలు సంగతి తెలిసింది. ఆ వర్షం కురిసిన రాత్రి తను పాకలో సీతాదేవితో గడిపినట్టుగా పాలేరు వెంకన్న వూళ్ళో టాం, టాం వేశాడు. ఏం జరగలేదని సీతాదేవి ఏడ్చి మొత్తుకున్నా, ఆమె అన్న శివాజీ పరువు పోయినట్టు గొడవపడ్డాడు. ఊళ్ళో పెద్దలు కలుగ జేసుకుని రెండు కుటుంబాల మధ్య రాజీ చేశారు. రామరాజుకి, సీతాదేవికి పెళ్ళి కుదిర్చారు.

రెండు కుటుంబాల మధ్య విరోధం వల్ల, వూరు బాగుపడడం లేదనీ, చెరొక పార్టీల కొమ్ముకాయడం వల్ల అభివృద్ధి జరగడం లేదనీ, నచ్చ చెప్పారు. ఊళ్ళో పెద్దమనుషులు. శివాజీ,ఆమె తల్లి సుగుణమ్మ

ఇంటికి వచ్చి పిల్లనిస్తామని అడగడంతో వీరయ్య 'సరే' అని ఒప్పుకున్నాడు.
రామరాజు, సీతాదేవిల పెళ్ళి వైభవంగా జరిగింది. శోభనం రాత్రి రామరాజు చెప్పాడు.
''ఊరి కోసం పెళ్ళికి ఒప్పుకున్నాను...''
''అబ్బో గొప్ప...'' అని కిలకిలా నవ్వింది సీతాదేవి.

★★★★

!





కథ

# గాయపడిన మనసు

## జి వి శ్రీనివాస్

తెల్లవారి నుంచి తననే అంటి పెట్టుకొని తిరుగుతున్న సూర్యుడికి సంధ్య కిరణాల వీడ్కోలు కౌగిలింతతో సాగనంపుతూ, వెనక్కి తిరిగి వెన్నెల వలపులరేడుని రమ్మని చల్లని గాలుల వేలి కొసలతో ఆహ్వానిస్తోంది ఆకాశం. అక్కడక్కడ పల్చగా ఉన్నారు బీచ్ లో జనం . చీకటి తెర కప్పుకోవడానికి సిద్ధం అవుతుంది సాయంత్రం.

తలపైకెత్తి చూసాడు గోపి. నిర్మలమైన ఆకాశంతో పాటు, రాబోతున్న తారా సఖుని మించి అందంగా ఉన్న రాధ ముఖం కనిపించింది. పసిపాపల కళ్ళంతా స్వచ్ఛంగా విశాలమైన నిర్మల నయనాలు, సన్నని నాజూకైన నాసిక , రతీవల్లభుని చెరుకువిల్లు వంచి మధుకలశం పెట్టినట్లు పై పెదవి పలుచగా వంపు తిరిగి, ముచ్చటైన కింది పెదవికి అలంకారమయింది .

ఆడవాళ్ళ మెడను శంఖంతో ఎందుకు పోల్చుతారో రాధ మెడను చూస్తే అర్ధం అవుతుంది. నున్నని మెడ కిందుగా ఆ మసక చీకట్లో మెరుస్తూ సన్నని బంగారు గొలుసు ఆమెకు నిండుతనం తెస్తున్నాయి.

“ఎందుకలా చేసావ్?” తియ్యని ఆమె స్వరంలో కత్తి సర్రున దూసిన శబ్ధం.

ఏం చెప్పాలి ? ఎలా చెప్పాలో ? ఎక్కడ ప్రారంభించాలో తెలియక మౌనం వహించాడు. గోపి భయపడుతున్నట్లే ప్రశ్న వేసింది. ఆ చల్లగాలిలో కూడా రెండు చెమట చుక్కలు అతని మెడ వెనుక నుంచి వీపు మీదకు జారాయి. అతని ముక్కు పట్టి అటూఇటూ ఊపుతూ " చెప్పు, నన్నెందుకు పెళ్లి చేసుకోలేదో?" ఆమె ఒడిలో తల పెట్టుకొని పడుకొని ఆ అందాల మోమునే చూస్తున్న అతన్ని ప్రశ్నించింది.

ఆమె భావాలూ మసక చీకటి మాటున కనబడలేదు. కానీ గొంతులో తెచ్చిపెట్టుకున్న చిరునవ్వు వెనుక ఉన్న బడబాగ్ని ఆమె నిశ్వాసంతో అతని ముఖాన్ని తాకింది. వెంటనే ఏమీ సమాధానం చెప్పలేకపోయాడు .

★

★ ★

"నన్ను నమ్ము రాధ. ఈ మూడేళ్ళ మన ప్రేమపై ఒట్టు"
"ఛ , ఒట్టు ఎందుకేలే గోపి, నీపై నాకు నమ్మకం ఉంది"
"మరి, రెండ్రోజులు గోవా వెళ్ళి వద్దాం అంటే కాదంటున్నావ్"
"ఎంత వర్కింగ్ వుమెన్స్ హాస్టల్ లో ఉంటే మాత్రం అలా ఎలా రాగలను అనుకుంటున్నావ్?"
"ప్లీజ్ రా బుజ్జి! పెళ్లి అయ్యాక మనం వెళ్ళినా ఈ థ్రిల్ రాదు"
"అయినా నేను రాలేను"
"నాపై నమ్మకం లేదా ?" బాణం సూటిగానే తగిలింది.
"ఆహా, నమ్మకం లేకపోవడం ఏంటి ? నువ్వు నా ప్రాణానివి"
"మరి రావొచ్చుగా !"
"......"
"నాకు ఇప్పుడు అర్థం అయ్యింది, నాది హామీ. అటువంటివేవి ఉండవు సరేనా"
"నాకు తెలుసు, పెళ్లి తర్వాతనే నువ్వు నన్ను చేరుకునేది అంటావు, అంతేగా"
"అవును, ఆడపిల్లగా నా హద్దులు, భయాలు నాకుంటాయి"
"సరే, హామీ ఇస్తున్నాను, మన పెళ్లి తర్వాతనే అవన్నీ, సరదాగా గోవా తిరిగి వద్దాం పద" కోమల

హస్తం పై తన చేయి

భరోసా ఇచ్చాడు.
"కోతి వేషాలు

వేయనంటే సరే ”
“బాగా అలసిపోయాము కదా” హోటల్ గదిలోనికి రాగానే మంచంపై కూలబడిపోయాడు.
“అవును మరి, చాలా సేపు బీచ్ లో ఆడుకున్నాము, భలే మంచి ఎక్స్పరియన్స్”
“చూశావా! రాను ,రాను అన్నావు, వచ్చాక నువ్వే ఒప్పుకున్నావ్. అదే గోవా మంత్రజాలం”
“ఊ .. పెద్ద గొప్పేలే”
“ముందు నువ్వు స్నానం చేసి రా, ఈలోగా నేను డిన్నర్ ఆర్డర్ పెడతాను”
రాధ కదలి అలలా బాత్రూమ్ కి వెళ్ళింది.
“అదేంటి?” స్నానం చేసి, లోపలనే డ్రస్ మార్చుకొని బయటకు రాగానే టీపాయ్ మీద ఫుడ్ తో పాటు కనబడిన బాటిల్ చూస్తూ కోపంగా అడిగింది.
“బుజ్జి! ఒళ్ళంతా ఒకటే నొప్పులు. కొద్దిగా డ్రింక్ తాగి, తినేసి పడుకుంటే మార్నింగ్ కల్లా ఫ్రెష్ అయిపోతా. మరలా మధ్యాహ్నం రిటర్న్ జర్నీ కదా”
“నాకా వాసన పడదు అని చెప్పా కదా, అయినా లాస్ట్ ఇయరే మానేశాను అన్నావు”
“మానేశాను నిజంగానే. కానీ నొప్పులుకి, గోవా వచ్చినందుకూ కాస్తా సిప్ చేస్తాను. నువ్వు వద్దు అంటే ఇప్పుడే బాటిల్ బయట పడేసి వస్తా”
“ఏం వద్దులే, అఘోరించు”
కబుర్లు చెప్పుకుంటూ డిన్నర్ ముగించి, మధ్యలో తలగడ అడ్డం పెట్టి అటుతిరిగి పడుకుంది రాధ.
ఎందుకో అకస్మాత్తుగా మెలుకువ వచ్చి మంచం పక్కన ఉన్న సెల్ లో టైమ్ చూసింది.
పావు తక్కువ మూడు అయ్యింది. కప్పుకున్న బ్లాంకెట్ తీసి, బాత్రూమ్ కోసం మంచం దిగి, తుళ్ళి పడింది. నెత్తి మీద పిడుగు పడినట్లు అయ్యింది రాధకు. పూర్తి నగ్నంగా ఉంది. బెడ్ లైట్ వేసింది. తన పక్కనే మంచి నిద్రలో ఉన్నాడు నగ్న గోపి. ఒక్కసారిగా కూలబడిపోయింది రాధ. అలకిడికి లేచిన గోపి.. తమ పరిస్థితి చూసి
“సారీ రాధ, రాత్రి తాగిన మైకంలో ఏదో చేసి ఉంటాను. ఐ యామ్ వెరీ సారీ ”
లేచి రాధ పాదాల దగ్గర తలపెట్టి ఏడవసాగాడు.
“నిన్ను అని ఏం లాభం? నా బుద్ధి గడ్డి తిని నీతో గోవా వచ్చి, ఒకే రూమ్ లో, ఒకే మంచంపై పడుకున్నాను చూడు.

నన్ను నేను చెప్పుతో కొట్టుకోవాలి. అయినా నువ్వు అలా చేస్తుంటే నాకా మొద్దు నిద్ర ఏంటీ ?" లేచి గబగబా బట్టలు వేసుకుంది.

"నువ్వు తిట్టు.. కొట్టు, నావలనే ... క్షమించరాని తప్పే జరిగిపోయింది" మోకాల్లో తలపెట్టుకొని వెక్కి వెక్కి రోదిస్తున్న గోపీని చూడగానే అతని తలపై చెయ్యి వేసింది లాలనగా.

"మనం వెళ్ళిన వెంటనే పెళ్లి ఏర్పాట్లు చేసుకోవాలి" కన్నీళ్ళు తుడుచుకుంటూ స్థిరంగా అన్నాడు గోపి.

"రాధా! ఐ లవ్ యూ" బలంగా కౌగిలించుకున్నాడు. పట్టు విడిపిస్తున్న కొలది ఇద్దరి శరీరాల్లో రాపిడి మొదలయ్యింది.

"బుజ్జి! తప్పు ఒకసారి జరిగిన పదిసార్లు జరిగిన అదే తప్పు. ఎట్లాగూ వెళ్ళిన వెంటనే పెళ్లి చేసుకుంటాము. నిద్రలో మనకు తెలియకుండా జరిగినది ఎట్లాగూ మనకు తెలియదు. ఆ సుఖం ఇప్పుడు జుర్రుకుందాం" రాధ దాసోహం అయ్యింది.

"ఎన్నిసార్లు ఫోన్ చేసిన ఫోన్ తియ్యడం లేదేం? నీ రూమ్ కి వస్తే నువ్వు అక్కడ లేవని చెప్పారు?" వందసార్లు ప్రయత్నిస్తే ఫోన్ ఆన్సర్ చేసిన గోపీని కోపంగా అడిగింది రాధ.

"రాధ! నేనిప్పుడు మా వూర్లో ఉన్నాను. ఇంట్లో మన విషయం చెప్తే పెద్ద గొడవ జరిగింది"

"ఏమన్నారు?" ఆశ రాధ స్వరంలో.

"మా అమ్మా, నాన్న పురుగుల మందు తాగేసారు. ఇప్పుడు వాళ్ళతోనే హాస్పిటల్ లోనే ఉన్నాను"

"ఇప్పుడు ఎలా ఉంది? మీ వూరికి ఇప్పుడు రావాలంటే ఎలా ?" ఆదుర్దాగా అడిగింది.

"వద్దు వద్దు, నువ్వు వస్తే ఇంకా గొడవలు పెరిగిపోతాయి. ప్రమాదం ఏమి లేదని డాక్టర్ చెప్పారు. నేనే వీలు చూసుకొని సిటీకి వచ్చి నిన్ను కలుస్తాను. నేను ఫోన్ చేసేంతవరకు ఫోన్ కూడా చేయకు"

ఒడిలో పడుకొన్న గోపీని చూస్తూ "నీ నుంచి ఏ కబురు లేదు. మంచి సంబంధాలు వస్తున్నాయని ఇంట్లో తొందర పెడ్తున్నారు"

"...."

"సంవత్సరం



తర్వాతనా నువ్వు కనిపించేది, అది కూడా అనుకోకుండా కలిస్తేనే” నిష్ఠూరంగా అంది.

“రాధా! మై డార్లింగ్! దురదృష్టవంతుడిని నేను, ఇంకేమీ అడగకు. గాయాన్ని రేపకు” రాధ కళ్ళల్లో కళ్లుపెట్టి చూడసాగాడు.

ఇంతలో ఎవరో విసవిస తమ దగ్గరకు వస్తున్న అలికిడి విని, ఒడిలో పడుకొనే తలతిప్పి చూశాడు గోపి.

ఎదురుగా రుద్రనేత్రాల భామ.

ఒక్కసారిగా లేచి నిలబడ్డాడు కంగారుగా.

“యూ రాస్కెల్ ! నన్నే చీట్ చేస్తావా ? నిన్ను ఊచలు లెక్కపెట్టిస్తా” గోపి కాలర్ పట్టుకొని వూగిపోతుంది భామ.


“అదికాదు బుజ్జీ!..” ఏదో చెప్పబోతున్న గోపి దవడ పగిలిపోయింది భామ చెప్పు దెబ్బతో.

“ప్రేమన్నావు, పెళ్ళన్నావు? ఇదా నీ అసలు రంగు? మనం కలిసి తీసుకున్న ఫోటోలు చూపించి నన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నావని, మా లాయర్ అంకుల్ తో చెప్పి ఇప్పుడే కేస్ పెట్టి, నిన్ను బజారుకు ఈడుస్తా. ఖబడ్దార్” కాండ్రించి ముఖంపై ఉమ్మేసి వెళ్ళిపోయింది భామ.

నలుగురూ చుట్టూ చేరి తననే చూస్తుంటే తల తీసేసినట్లు అయ్యింది గోపీకి.

అంతవరకు దూరంగా జరిగి చోద్యం చూస్తున్న రాధ దగ్గరగా వచ్చి, మెల్లగా అతనికి వినపడేలా “ ఆరోజు గోవాలో నేను త్రాగేనీటిలో మత్తుమందు కలపడం నాకు ఈమధ్యే నీ తోక స్నేహితుడి ద్వారా తెలిసింది. నన్ను మోసం చేసి, ఇప్పుడు డబ్బున్న అమ్మాయికి ట్రాప్ చేస్తున్నావని వాడిని నాలుగు దులిపితే చెప్పాడు. స్కెచ్ వేయడం నీకే వచ్చా? అందుకే కావాలనే నీకు కనిపించి, బీచ్ కి తీసుకొచ్చి, భామకు విషయం తెలిసేలా కబురుపెట్టి ఇక్కడకు రప్పించాను. నాలాంటి మేకపిల్ల కాదు భామ, నీ పని జీవితాంతం జైలే” విసురుగా వెళ్లిపోతున్న రాధను బిక్కముఖంతో చూస్తున్న గోపి కళ్ళల్లో అప్పుడే వీచిన గాలికి ఇసుక పడింది.

★★★★





# ఆంజనేయులు -అమెరికా రిటర్న్

ధారావాహిక

## ఎపిసోడ్ –8 :"చిట్టి పొట్టి పికిల్స్ "

ఆంజనేయులు ఇండియా వెళ్ళిన ప్రతి సారి ఎదో ఒక అనర్థం జరగటం భారీగా నష్ట పోవటం జరుగుతోంది . ఆంజనేయులు ఏడాది అంతా నోరు కట్టుకుని సంపాదించింది మొత్తం తను తన కోతి గ్యాంగ్ చేసే తింగరి పనులకు ఊడ్చుకు పోతోంది . అందుకే ఈసారి ఇండియా వెళ్ళకుండా ఇక్కడే , అమెరకా లోనే ఎదో ఒక వ్యాపారం చేసి డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు .

ఆలోచించగా చించగా ..ఇండియా నుండి పచ్చళ్ళు తెప్పించి ఇక్కడ అమ్మితే తెగ అమ్ముడు పోతాయి అని అనుభవం ఉన్న ఒకరిద్దరు స్నేహితులు చెప్పటం తో , దానికే కట్టుబడి పోయాడు ఆంజనేయులు .తను కూడా ఇండియా నుంచి వచ్చిన కొత్తలో కేవలం పచ్చ డి తోనే కాలం గడిపిన రోజులు గుర్తుకు వచ్చాయి . తనే కాదు తనలా అమెరికాకు కొత్తగా వచ్చే ప్రతి ఒక్కళ్ళు తమతో బాటు పచ్చడి సీసాలు తెచ్చుకుని వాటితో రోజులు గడిపేస్తుంటారు, ఖర్చులు తగ్గించుకోటానికి .

ఇంకా చెప్పాలంటే 'అహ నా పెళ్ళంట' సినిమా లో చూపించి నట్టు , ఆంజనేయులుకి ఆవకాయ ముక్క తినకుండా , దాన్ని నాకి ఉత్త అన్నం తిన్న రోజులు కుడా ఉన్నాయి. అందుకే ఆన్జనేయులకి పచ్చడి విలువ బాగా తేఉలుసు




ఇండియాలో తన ఇంటిదగ్గర పచ్చళ్ళు పట్టించి అమ్మితే బాగానే డబ్బు మిగిలేటట్టు కనపడింది . ఇండియా లో పచ్చడి కిలో 500 రూపాయలకి కి అమ్మితే అమెరికా లో 1000 డాలర్లకి అమ్మవచ్చు .అంటే రవాణా ఖర్చులు ..టాక్సులు అన్ని పోను కిలో పచ్చడి మీద మూడు నాలుగు వేలు మిగిలే లా కనపడింది . కాని తన ఇంట్లో పచ్చడి అంటే అంతగా జనం ఇష్ట పడక పోవచ్చు , ఎందుకంటే ఎవరికీ తెలియదు కదా . అందుకని ఈపాటికే బాగా పేరుపడ్డ పచ్చడి కంపెని నుండి దిగులతి చేసుకుని అమ్మాలని నిర్ణయించు కున్నాడు .

అనుకున్నదే తడువుగా పచ్చళ్ళ తయారీలో పేరు మోసిన ఆచి ,ప్రియా , రుచి వంటి సంస్థలను అడిగి చూసాడు .కాని వాళ్ళెవరు ముందుకు రాలేదు ,ఎందుకంటే అప్పటికే వాళ్ళ బ్రాంచీలు అమెరికాలో ఉన్నాయి .

ఇప్పుడేమిటి చెయ్యటం , బాగా పేరు పొంది ..అమెరికా లో బ్రాంచ్ లేని పచ్చళ్ళ కంపెని కోసం అంతర్జాలం మొత్తం తెగ తిరిగాడు . చివరకు హైదరాబాదు లో " చిట్టి పొట్టి పికిల్స్ " అనే సంస్థ పచ్చళ్ళ వ్యాపారం లో బాగా పేరు పొందిందని తెలుసుకున్నాడు . ఆ సంస్థను గంగ , యమున, జమున అనే ముగ్గురు గడుగ్గాయి అక్కా చెల్లెళ్ళు నిర్వహిస్తున్నారు . నిజంగానే ఆంజనేయులు అనుకున్నట్టే ఆంధ్ర దేశం లో వాళ్ళ పచ్చళ్ళు బాగా ఫేమస్.దానికి వేరే కారణాలు ఉన్నాయి .

. నిజానికి పచ్చళ్ళ కంటే ఆ ముగ్గురు అక్కా చెల్లెళ్ళు మరింతగా ఫేమస్ ఆంధ్ర దేశం లో . ఎందుకంటే ఎమున్నగా వాళ్ళ ముగ్గురు చాల అందగత్తెలు . ఇంత కంటే అందమైన వాళ్ళు లేరా అని మీరు అడగ వచ్చు . కాని వాళ్ళందరూ గడప దాటి బయటకు రారు కదా .వీళ్ళు కుడా గడప దాటరు కాని వీళ్ళు అంతర్జాలపు గడప దాటి ముఖ పుస్తకం లో వేసే వేషాల వల్ల అందరికి బాగా సుపరిచితులయ్యారు . మరి ముఖ పుస్తకం లో అందాలు ఆరబోస్తే జనం ఉరికి ఉండరుగా .ఏవేవో కామెంట్లు పెట్టె వాళ్ళు .దానికి ప్రతిగా వీళ్ళ తిట్ల పురాణాలు .అలా వాళ్ళు పచ్చడిని అమ్మేదానికంటే ..వేసే వేషాలే ఎక్కువ. అందుకనే వాళ్ళ పచ్చడి బాగా ఫేమస్ .ఆ విషయం మన ఆంజనేయులుకి తెలియదు .

ఆంజనేయులు అతి కష్టం మీద వాళ్ళ ఫోన్ నెంబరు పట్టుకుని ..వాళ్ళతో మాట్లాడాడు . మొదట బెట్టు చేసినా ..ఇండియా లో అమ్మే రేటు కన్నా రెండింతలు ఎక్కువ ఇస్తానని ఆంజనేయులు చెప్పటం తో వాళ్ళు ఒప్పుకున్నారు . అలాగే జాడి కి వేరే రేటు, జాడి మీద



వాళ్ళ బొమ్మకు వేరే రేటు కుడా ఇస్తానని ఆంజనేయులు చెప్పటం తోడబ్బుకి డబ్బు .అమెరికాలో పేరుకి పేరు వస్తోందని  ఎగిరి గంతేసి ఒప్పుకున్నారు .అంతే మనవాడు ఓ వేయి కిలోల పచ్చడి కి ఆర్డరు ఇచ్చాడు . పంనిలో పనిగా అడ్వాన్సు కుడా అనలైన్ లో డబ్బు పంపేశాడు .

ఇంకే ముంది మనవాడు ఎగిరి గంతేసి ..అమెరికా లో  " చిట్టి  పొట్టి పికిల్స్ " అని ప్రచారం నిర్వహించాడు .పచ్కడి తో పాటుజాడి ఉచితం అని , జాడి  మీద గంగా , జమునా , యమునా బొమ్మలు వేయించాడు.కనీసం వాళ్ళను చుసైన్ కొంటారని .

చాల మంది దగ్గర నుండి ఆర్డర్లు వచ్చాయి ఆంజనేయులుకి . ఆ దెబ్బతో పచళ్ళ కోసం ఓ కార్గో విమానం మాట్లాడి అందులో ఇండియా నుండి పచ్చడి జాడిలను తీసుకు రావాలని అనుకున్నాడు. ఇంకా పచ్కాల్ల వ్యాపారం తో అమెరికాని దున్నెయ్య బోతున్నానని కాలు కన్నాడు .

ఇంకో పక్క  మన గంగా జమునా యమునలు రేపో ఎల్లుండో అమెరికాలో దిగబడి అక్కడ తమ కొట్టు తెరవ బోతున్నామని కనబడిన వాళ్ళకు కనబడని వాళ్ళకు చెవిలో ఇల్లు కట్టుకుని చెప్పటం మొదలు పెట్టారు .

★★★

భరత్ రష్యా తో దోస్తీ  వదులుకోవటం లేదని , అమరికా అధ్యక్షుడు టెంపరి ట్రంపు , భరత్ నుంచి దిగుమతి చేసుకునే ప్రతి వస్తువు పై 100 శాతం పన్ను విధిస్తున్నట్టు ప్రకటించాడు.

అంతే ఆ దెబ్బ  దెబ్బ సూటిగా వచ్చి మనవాడి పచ్చడి కి తగిలింది. ఇప్పుడ కనుక పచ్చడి దిగుమతి చేసుకుంటే వంద శాతం పన్ను కట్టాలి . దానితో పచ్చడి రేటు భారీగా పెంచాలి .అంత రేటుకు ఎవ్వరు కొనరు . ఇప్పుడు ఏమిటి చెయ్యటం అని ఆంజనేయులు తెగ ఆలోచించాడు ..చించాడు . ఇంకా వేరే దారిలేక  చిట్టి పొట్టి సిస్టర్స్ కి ఫోన్ చేసి ఆర్డర్ కాన్సిల్ అన్నాడు .

ఆ మాటకు విన్న వాళ్ళ కు ఎక్కడ లేని కోపం వచ్చింది . వాళ్ళ  అసలు రూపం మనవాడికి




తెలియదు కదా పాపం .తెల్లారి లేగవగానే ,. ఆ పుస్తకం ఈ పుస్తకం ఏమిటి ముఖపుస్తకం ఇంస్టా గ్రామ ..ఇలా ఒకటేమిటి ఏది దొరికితే అందులో మన ఆన్జనేయులి మార్ఫింగ్ ఫోటో పెట్టి ..అమ్మ నా బూతులు తిట్టటం ప్రారంభించారు .

వాటిని చుసిన ఆంజనేయులు ఒక్కసారిగా దడుచుకుని , ఏమి చెయ్యాలో తోచక వాళ్ళ మీద సైబర్ కేసు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాడు .కేసు అయితే పెట్టచ్చు కాని , వాళ్ళ తిట్ల పురాణం ఆగేలా కనిపించ లేదు .

అందుకని ఆంజనేయులు ,వాళ్ళకు చెల్లించాల్సి డబ్బు చెల్లించి , పచ్చడి జాడీలు మొత్తాన్ని తన ఊరికి పంపాడు లారీల్లో అక్కడ తన కోతిమూకకు ఫోన్ చేసి వాటిని ప్రస్తుతం ఏదన్న గోదాన్ లో ఉంచమని చెప్పాడు .
ఆంజనేయులు చెప్పినట్టే చేసింది కోతి మూక .
“కాని పచ్చడి మహా అయితే ఒక ఏడాది నిల్వ ఉంటుంది ఆపై పడిపోతుంది” అని ఓ కొండ ముచ్చు చెప్పటం తో ,
“ఏమి చేద్దాం మరి అంతకన్నా దారి లేదు . ఒక ఏడాదిలో ట్రంపు గారి పన్నులు తగ్గక పోతాయా ..అప్పటిదాకా వేచి ఉందాం పన్నులు తగ్గితే వాటినే పథ ఆవకాయ అని చెప్పి ఎక్కువకు అమ్మవచ్చు .
“ఒక వేళ తగ్గ కపోతే..అన్నాడు కొండ ముచ్చు

“ తగ్గక పోతే మీరే ఉళ్ళో అందరికి తల ఒక జాడి ఉచితంగా ఇవ్వండి నా పేరు చెప్పి “ అంటూ కోపంగా ఫోన్ పెట్టేసాడు .

★★★





సీరియల్

# రక్షకుడు



డా.సి.ఎస్.జి .కృష్ణమాచార్యులు

.

వెంకటరమణకి అర్థమైంది. పిలుపు వచ్చింది. ఆయన అతి కష్టమ్మీద నీహారిక చేయి, మాధవ్ చేతిలో వుంచి," అమ్మ దగ్గరకు" అంటూ కన్ను మూసాడు.
బాధను దిగమ్రింగుకుని, మాధవ్ తదుపరి కార్యక్రమానికి వుద్యుక్తుడయ్యాడు.
మొదట ఆయన మృత దేహాన్ని తీసుకెళ్ళవలసిన హాస్పిటలుకు తెలియ చేసాడు. ఆ తర్వాత, మైత్రేయికి , స్నేహితుడు రంగప్రసా దుకి, తన స్కాలర్లకి ఫోన్ చేసాడు. వారు డిపార్టుమెంటు సిబ్బందికి ఫోన్లు చేసి చెప్పారు.
ఒక్క అరగంట వ్యవధిలో అక్కడ పరిస్థితి మారిపోయింది. హాస్పిటలు సిబ్బంది వచ్చి దేహాన్ని భద్ర పరిచారు. అవసరమైన కాగితాలపై నీహారిక, మాధవ్ సంతకాలు తీసుకున్నారు. సందర్శకులకు అనువుగా దేహాన్ని వుంచారు. నీహారిక స్నేహితులు వచ్చి ఆమె ప్రక్కనే వుండి ఆమెను ఓదార్చారు.
మూడు రోజుల క్రితం పెళ్ళి హడావుడి. రెండు ఆత్మల పవిత్ర సంగమ ప్రక్రియ. ఇప్పుడు ఒక జీవి పరలోక యాత్ర. ఆత్మ పరమాత్మలో ఐక్యమయ్యే మహా ప్రస్థానం. ప్రతి జీవి స్త్రీ అని పరమాత్ముడొక్కడే పురుషుడని చెప్తారు. ఆ దృష్టిలో చూస్తే, ఇది కూడా వివాహ ప్రక్రియ లాంటిదే. అయినా, మనసు ఒప్పుకోదు. బాధతో మండుతుంది.
ముప్పై సంవత్సరాల పైగా ఆ యూనివర్సిటీలో పని చేసిన ఆయనకి



# క్రైం సీరియల్

**జరిగిన కథ:**
నీహారిక , మాధవ్ ను తన స్నేహితురాళ్ళకు పరిచయం చేస్తుంది .మాధవ్ తన గురువు గారి మాట కాదనలేక నిహారిక మెడలో తాళి కడతాడు . కాని నీహారికకకు ఆ పెళ్లి ఇష్టం ఉండదు,ఆక్షయ్ ని ప్రేమిస్తుంది .నీహారిక ఆస్తికి మాధవ్ రక్షుడిగా నియమిస్తాడు అతని మాస్టారు .నిహారిక తాను ప్రేమించిన ఆక్షయ్ స్వార్ధపరుడని తెలిసి అతన్ని వదిలేస్తుంది . నిహారిక మాధవ్ ణి పెళ్లి చేసుకోటానికి ఒప్పుకుంటుంది.

**ఇక చదవండి**

నివ్వాళులర్పించడానికి యూనివర్సిటీ మొత్తం కదిలి వచ్చింది. ఆయన శిక్షణ లో ఎదిగిన వారి కన్నీటికి అంతు లేదు. గొప్ప ప్రతిభా పాటవాలు వున్న వ్యక్తి, సౌజన్యం, సౌశీల్యం కల మానవతా వాది, ఎందరికో పితృసమానుడు, అజాత శత్రుడని, విభిన్న వ్యక్తులు ఒక్కటై ఆయన మీద ప్రశంసల వర్షం కురిపించారు.
ఇంతలో వైస్ చాన్సెలర్ భార్యా సమేతంగా వచ్చాడు. వారు మొదట, ఆయన పార్ధివ దేహం పై పుష్ప గుచ్ఛముంచి నివ్వాళులర్పించారు. ఆ తర్వాత, మాధవ్ ని, నీహారికని పరామర్శించారు. వైస్ చాన్సెలర్ భార్య నీహారిక చేయి పట్టుకుని,” మాధవ్! మీరిద్దరూ వివాహం చేసుకుని ఆయనకు సంతోషం కలిగించారు. మీరు అన్యోన్యంగా, కాపురం చేస్తే ఆయన మనసుకు శాంతి. అది గుర్తుంచుకుని, ప్రేమగా జీవించండి. మాధవ్, నువ్వు ఆయన వారసుడిగా గొప్ప పేరు తెచ్చుకోవాలి” అని మృదు స్వరంలో వుత్సాహ పరిచి వెళ్ళారు.
ఒక మనిషి జీవించి వున్నప్పుడు, అతని మనసుకు, దేహానికి సేవ చేస్తాం. ఆ వ్యక్తి చనిపోయాక మిగిలేది, ఆ వ్యక్తి మనసులో వేళ్ళాడిన ఆశలు. వాటిని తీర్చడం వారసుల కర్తవ్యం. అదే ఆమె గుర్తు చేసి వెళ్ళారు. సీనియర్ ప్రొఫెసర్లు మాధవ్ దగ్గరికి వచ్చి, “అందరూ వచ్చి వెళ్ళారు. ఇంక వారి దేహాన్ని, హాస్పి టల్ వారికి అందచేయండి” అని సలహా యిచ్చారు.
మాధవ్ ఆ విషయం నీహారికకు, రమణి, శేషగిరిలకు చెప్పాడు. వాళ్ళు ఒక్క సారి గొల్లుమన్నారు. మైత్రేయి నీహారిక చేయి పట్టుకుని, పార్ధివ దేహం దగ్గరికి తీసుకుని వెళ్ళింది. మాధవ్ ని పిలిచి, ఇద్దరూ కడ సారి జంటగా మ్రొక్కండి, అని ఆజ్ఞాపించింది. ఆ దంపతులిద్దరూ భక్తితో ఆయన పాదాలకు శిరసు వంచి నమస్కరించారు. రమణి, శేషగిరి కూడా ప్రణమిల్లారు. బ్రాహ్మణుల శాంతి మంత్రాల మధ్య

# క్రైం సీరియల్

మృతజీవిగా వెంకట రమణ వైద్య రంగానికి సేవ చేయడానికి వెళ్ళిపోయాడు. జీవించి వున్నంత కాలం విద్యా రంగానికి అంకిత భావంతో సేవలందించిన ఆ మహా మనీషి, తన జ్ఞానాన్ని, మూఢ సంప్రదాయాల అగ్నిహోత్రంలో దగ్ధం చేయలేదు. ఆత్మకి ఆకలిదప్పులు, వైతరిణీ నదీ లంఘనం, నరక శిక్షలు, ఇవన్నీ ఊహాగానాలే అన్నది ఆయన ప్రగాఢ విశ్వాసం. అలాగని ఆయన తన భార్య అరుంధతి విశ్వాసాలను తోసి రాజనలేదు. ఆమె చనిపోయినప్పుడు, సంప్రదాయాలను అనుసరించి, అన్ని సంస్కారాలను జరిపి దాన ధర్మాలు చేసాడు. ప్రేమ,సేవా భావం ఈ ప్రపంచానికి నడిపించే రెండు పాదాలని ఆయన నమ్మాడు. వాటికి సమగౌరవం యిచ్చి, భార్య అనురాగాన్ని, సమాజ గౌరవాన్ని ఇతోధికంగా పొందాడు.

వెంకట రమణ మృత దేహానికి వీడ్కోలు పలికిన ఆత్మీయులంతా, ఒక్కరొక్కరుగా వెళ్ళిపోయారు.

విషాదభరితమైన నిశ్శబ్దంలో నీహారిక సన్నగా రోదిస్తున్న శబ్దమొక్కటే వినబడుతోంది. మాధవ్ ఆమె పరిస్థితిని గమనించి, కల్యాణి ని ప్రక్కకు పిల్చి," నువ్వుండేది ప్రైవేట్ హాస్టలు కదా! నీహారికను నీతో తీసుకుని వెళ్ళు. రెండు రోజులు ఇంటికి దూరంగా వుంటే కాస్త కోలుకుంటుంది. ఇక్కడవుంటే ఆస్తుల విషయాలు వస్తాయి. తను బాధ పడుతుంది." అన్నాడు.

కల్యాణి సంతోషంగా ఒప్పుకుంది. ఆమె స్నేహితులకి ఈ విషయం చెప్పింది. వాళ్ళు నీహారికను ఒప్పించి, తమతో తీసుకుని వెళ్ళారు.

ఆ తర్వాత మాధవ్, రమణి తో," పిన్నీ, నీకు బస్ టికెట్ రిజర్వ్ చెయ్యనా? " అని అడిగాడు.

రమణికి ఏం చెప్పాలో పాలు పోలేదు. శేషగిరి బయటకి వెళ్ళి ఇంకా రాలేదు. ఆమె ఒక్క నిమిషం ఆలోచించి, ముసుగులో గుద్దులాటలెందుకు? అయినా మంచి దాన్ని అని అనిపించుకోవల్సిన అవసరం నాకేముంది? అని తర్కించుకుని, " వీలు నామా సంగతి ఎప్పుడు చూద్దాం?" అని అడిగింది.

" శేషగిరి మావయ్య లాయరు విశ్వనాథం గారిని కలవడానికి వెళ్ళాడు. ఒక అరగంటలో తిరిగి వస్తాడు. నాకు తెలిసీ, లాయరు గారు అమెరికా వెళ్ళారు. ఇంకా పది రోజులక్కడే వుంటారని అన్నారు." అని మాధవ్ తాపీగా చెప్పాడు.

లాయరు లేడని తెలిసి రమణి హతాశురాలైంది. ఇంతలో శేషగిరి హడావుడి గా వచ్చాడు.

" అక్కా! రెండు గంటల బస్సుకు టికెట్లు తీసుకున్నాను. ఏదో ఒకటి చెయ్యి, తినేసి వెళ్ళిపోదాం." అన్నాడు రమణితో.

" లాయర్ గారు వున్నారా మామయ్యా?"

మాధవ్ ప్రశ్నకు వులిక్కిపడ్డాడు శేషగిరి.

"లేరు. పది రోజుల్లో రావచ్చని చెప్పారు.."

# క్రైం సీరియల్



" మంచిది. అదే మాట నేను చెప్తే, మీకు నమ్మకం కలిగేది కాదు. పదమూడో రోజు బంధుమిత్రులందరికి భోజనాలు పెడతాం కదా. అప్పుడే ఆయనతో మాట్లాడవచ్చు. మీకో టీజర్ ఏమంటే, ఆస్థి మీకు గాని, నీహారికకు గాని దక్కదు." మాధవ్ గంభీరవదనంతో, స్పష్టంగా చెప్పిన ఆ మాటలకు వారి ముఖాలు వెలవెల పోయాయి. రమణి యేదో సమాధానం చెప్పే లోపు," అలాగే కానీ. ఆ ముచ్చటా చూస్తా" అని శేషగిరి నిర్లక్ష్యంగా, బదులిచ్చాడు.

@@@@

వెంకట రమణ పరమపదించి వారం రోజులైంది. నీహారిక కల్యాణికి అతిథిగా వుంటూ, యూనివర్సిటీకి వెళ్లి వస్తోంది. ఆమె తండ్రి చనిపోయిన విషయం తెలిసి, అక్షయ్ యెంతో సంతోషించాడు. అతను చకచకా ఇలా ఆలోచన చేసాడు. "ఇప్పుడు నీహారిక ఆస్థికి యజమాని అవుతుంది. ఆమెను పెళ్ళాడి ఆ ఆస్థిపైన అధికారం చెలాయించడం సుసాధ్యమవుతుంది. ఇందుకు వున్న ఒకే ఒక ఒక ఆటంకం మాధవ్. అతన్ని తొలగించడానికి నీహారిక మేనత్త, బాబాయిలు వున్నారు. వాళ్ళతో లాలూచి పడితే, గేం ఓవర్."

అతను కలిసి వచ్చిన అవకాశానికి ఉత్తేజితుడై, గత వారం రోజులుగా, నీహారికకు ప్రతి రాత్రి, ఫోన్ చేసి, తన సంతాపాన్ని, సానుభూతిని తెలియచేస్తున్నాడు. ఆమెకోసం పరితపిస్తున్నట్లు నమ్మ బలుకుతున్నాడు. అతను చూపిస్తున్న సానుభూతికి, ప్రేమకి నీహారిక పొంగిపోతూ, పీకలోతు ప్రేమలో మునిగిపోతోంది.

ఇదంతా గమనిస్తోన్న కల్యాణికి యేం చెయ్యాలో అర్థం కాలేదు. అక్షయది నటన అని నిరూపించే ఆధారం, ఒక్కటైనా లేకుండా ఆరోపణలు చేస్తే, మొదటికి మోసం వస్తుంది. నీహారిక దృష్టిలో తను విలనైపోతుంది. ఒక ప్రక్క ఆమెకు, తన స్నేహితురాలి అమాయకత్వం, గుడ్డిప్రేమ చికాకు పుట్టిస్తున్నాయి. మరొక ప్రక్క, నీ అతిధి ఇంకా యెన్నాళ్ళు వుంటుందని హాస్టల్ వార్డెన్, అడిగే ప్రశ్నలు విసుగు పుట్టిస్తున్నాయి. ఎవరి గోల వారిది. నీహారిక ఎక్కువ రోజులుంటే, రూము రెంటు రెట్టింపు చేసి, లాభం పొందాలన్న ఆశ ఆవిడది. ఏం చేస్తే బాగుంటుందని ఆమె ఆలోచిస్తూండగా, మాధవ్ ఫోన్ చేసి, "ఈ రోజు సాయంత్రం మీ స్నేహితులకు నేను చెప్పవలసిన మాటలు వున్నాయి. డిన్నర్ కి అకార్డ్ హోటలుకు రండి", అని ఆహ్వానించాడు. ఆ పిలుపుతో, కల్యాణికి నెత్తి మీద వున్న పెద్ద బరువుని దించేసిన ఆనందం కలిగింది.

@@@@

నీహారికలా వెంకటరమణ మరణానికి కన్నీరు

మున్నీరు అయిన వ్యక్తి కిరణ్మయి. ఆమెను ఆయన కూతురిలా ఆదరించాడు. తోటమాలి కూతురుగా పరిచయమై, ఆమె ఆప్తురాలిగా చేరువైన వైనం ఆయన అప్పుడప్పుడూ గుర్తుకు తెచ్చుకుని నవ్వుకునే వాడు.

అరుంధతి తండ్రికి వ్యవసాయమన్నా, తోటల పెంపకమన్నా ఎంతో యిష్టం. ఆయన అందువల్ల వ్యవసాయ యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి, తమిళనాడు ప్రభుత్వ అగ్రికల్చరల్ డిపార్టుమెంటులో పని చేసాడు. ఆయన పాండిచెర్రీలోని తమళనాడు భూభాగంలో పదెకరాల వ్యవసాయ భూమి కొనుగోలు చేసి, దానిని నాలుగు భాగాలు చేసాడు. మూడు భాగాలలో విడివిడిగా కొబ్బరి చెట్లు, అరటి చెట్లు, మామిడి చెట్లు, పెంచాడు. నాలుగో భాగాన్ని పూల నర్సరీగా అభివృద్ధి చేసాడు. ఆ భాగంలోనే, తన నివాసానికి, ఒక ఇల్లు కట్టుకున్నాడు. అల్లుడికి పాండిచ్చెరీ యూనివర్సిటీలో వుద్యోగం కాబట్టి, ఆ తోటని కూతురు అరంధతికి వివాహ కానుకగా యిచ్చాడు. ఆ తోట కాలక్రమేణా వెంకట రమణకు ఎంతో యిష్టమైన విశ్రాంతి స్థలంగా మారింది. ప్రతి శనివారం అక్కడకు రావడం, తోట పని చేసి అలసిపోవడం ఆయనకి, అరుంధతికి ఒక హాబీగా మారింది.

అక్కడే ఆయనకు పదహారేళ్ళ కిరణ్మయి చేరువైంది. ఆమెను ఆట పట్టించడం ఆయనకు సరదాగా వుండేది. కొంటెతనం, పొగరు కలబోసిన మాటలతో ఆయన మాటలు త్రిప్పి కొడుతూ, ఆమె ఆయనకు స్నేహితురాలైంది. మమతాభిమానాలతో కూతురైంది.

ఒక రోజు వెంకట రమణ, చనువుగా, " ఏయ్ కోడలు పిల్లా! ఇలా వచ్చి మావగారి సేవచేసుకో, కాళ్ళు నొప్పి పెడుతున్నాయ్. వచ్చి నొక్కు" అని పిలిచాడు.

" వయసయిపోతోంది నీకు. ఒక రోజు వీపు గోకమంటవు. మరో రోజు చేతులు నొప్పి అంటావు. వచ్చి ఆ పడక్కుర్చీలో పడుకోక నీకీ తోట పనెందుకు, ఈ ఆర్త నాదాలెందుకు?" అని కిరణ్మయి మూతి మూడు వంకర్లుగా తిప్పింది.

"మావగారిని ఎంత మాట పడితే అంత మాట అంటావే" '

"ఆ ! గొప్ప మావగారు దిగొచ్చారు. కొడుకుని కనని నీకు కోడలెక్కడిది?"

"పోనీ, నన్ను మనువాడు. రాజా రాణీలా వుందాం"

" చాలానే వుంది ఆశ! పోనీ ముచ్చట పడ్డావుగా. చెప్తా విను. నేను వరించాలంటే, నువ్వు మైదానంలా వున్న నీ ముఖాన్ని అడవిలా పెంచాలి. వంకర తిరిగిన మీసం, పిల్లి గెడ్డం, మెట్లు మెట్లుగా జుత్తు, దుద్దుల చెవులు, మెడలో హారం, కుడి చేయికి కంకణం, మోకాలి దాకా వుండే



పాంట్, టీ షర్ట్, అలా వస్తే నీ మెడలో తాళి కడతా !"

"చూసావా అరుంధతి, ఈ పిల్ల అహంకారం."

" అది మాటల సరస్వతి. మీరు నెగ్గలేరు గాని, దానికి కాలేజీలో సీటు సంగతి ఆలోచన చేయండి." అంది అరుంధతి నవ్వుతూ.

చదువు అనగానే కిరణ్మయి పరుగున వచ్చి "నన్ను చదివిస్తారా" అని ఆశగా అడిగింది,

" నీ నాన్న, మేమూ నీ కిచ్చే ఆస్తి, చదువేనమ్మా! నీ చదువు నా బాధ్యత," అన్నాడు వెంకటరమణ. కిరణ్మయి ఆ రోజు నుంచి పరిణతి చెందిన యువతిగా మారిపోయింది.

నీహారిక తర్వాత కిరణ్మయి ఆయనకు మరో కూతురైంది. ఆయనకు నచ్చినవి వండి పెడుతూ, ఆయన ఆరోగ్యంపట్ల శ్రద్ధ చూపుతూ , ఆయన విశ్రాంతి పొందేందుకు సంగీత చికిత్సలు వంటివి చేస్తూ, ఆయన ప్రేమ చూరగొంది.

బీకాం చేసి ఆ తర్వాత సియే చేసి, ఒక కంపనీలో వుద్యోగం సాధించింది.


అరుంధతి మరణం, ఆ బాధతో వెంకట రమణ, బలహీనపడడం ఆమెకు వేదన కలిగించాయి. వెంకట రమణ మరణ వార్తని అమె జీర్ణించుకోలేక పోయింది. ఒక్క రోజు ముందుగా తోటకు వచ్చి ఆశీర్వదించింది ఇలా వెళ్ళిపోవడానికా అని ఆమె అశ్రువులు చిందించింది.

ఆమె భర్త జగన్ కి ఆమె బాధ తెలుసు. అందుకే అతడామెను, వెంకట రమణ అంతిమ దర్శనానికి తీసుకుని వెళ్ళాడు. అక్కడ రమణి, కిరణ్మయి గురించి చెడుగా గుసగుసలాడడం గమనించాడు. అతనికి ఈ సభ్య సమాజం వెనక్కు పోతోందా అని బాధ కలిగింది. ఈ సారి మాధవ్ వచ్చినప్పుడు ఆ మాటలు అతనికి తెలియ చెయ్యాలనుకున్నాడు. కానీ మాధవ్ నగదు ఆస్తుల బదలాయింపుల్లో తీరిక లేకుండా వున్నాడని తెలిసి, కిరణ్మయిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని అతనికి ఫోన్ ద్వారా తెలియ చేసాడు.

మాధవ్ అతనికి సూటిగా యిలా బదులిచ్చాడు.

" ధనదాహం వున్నవారికి ప్రేమ తత్వం బోధపడదు. నీహారికకి అర్థమైతే చాలు. ఎవరేమనుకున్నా, అది కుక్కల సందడిగా కొట్టి వేయవచ్చు. కొంతకాలం ఆగితే అన్నీ సర్దుకుంటాయి. ఈలోగా కిరణ్మయికి ఈ విషయాలేవీ తెలియనివ్వవద్దు."

(ఇంకా ఉంది )



# గాండీవి

సీరియల్



## బాబా ..బాబా ...బ్లాక్ షీప్

బాబా అప్పటికే అమెరికా లోని ఒరెగన్ లో దాదాపు 64 వేల ఎకరాల స్థలం కొనటం జరిగింది . ఈ స్థలం చాలా పెద్ద మొత్తంలో ఉండటం వల్ల దీనికి "సుఖాశ్రం " అని పేరు పెట్టారు. ఒక సంవత్సరం తరవాత ఈ ప్రదేశానికి భోగ పురం అని పేరు పెట్టారు. విమానంలోని అన్ని మొదటి తరగతి టిక్కెట్లు తన కోసం, తన సన్నిహితుల కోసం బుక్ చేశారు. ఆయనతోపాటు ఆశ్రమానికి చెందిన 2,500 మంది కూడా అమెరికాకు బయల్దేరారు. వీరిలో ప్రసిద్ధ సినీనటులు కూడా ఉన్నారు. కానీ ఇక్కడి నుంచే ఆయనకు చెడ్డరోజులు మొదలయ్యాయి. ఆయన అమెరికా కల పేకమేడలా కుప్పకూలిపోయింది.

ఈ భోగ పురం లో ఎలాంటి రకాలైన ఆంక్షలు ఉండేవి కావు. ఎవరికీ నచ్చినట్లు వారు ఉండవచ్చు, ఎవరితో నైనా సంభందాలు పెట్టుకోవచ్చు. చివరకి బాబా స్వయంగా తన శిష్యుల తో సంబంధాలు నెరిపేవారు .

ఇదంతా ఇలా ఉండగా బాబా మాత్రం తన గర్ల్ ఫ్రెండ్ ఊర్వశి తో ఏకాంతంలో గడిపేవారు. ఖరీదైన కార్లు , అమ్మాయిలు ..వాళ్ళతో షికార్లు ..ఇదే బాబా నిత్య జీవితం . వివాహ వ్యవస్థను త్యజించమని తెలిపి, సహ జీవనాన్ని ప్రోత్సహించి, అంతు లేని

# సీరియల్



**జరిగిన కథ:**

సుఖ్ భోగ బాబా అసలు పేరు చంద్ర చంద్ర మోహన్ . చిన్న తనం లోనే తల్లి తండ్రులను కొల్పోవటం తో , అనాధ ఆశ్రమం లో పెరుగుతాడు . చిన్నతనం నుండే ధ్యానం యోగా వంటివి నేర్చుకుని తనదైనా దారిలో బతకటం నేర్చుకున్నాడు . బాబా తన కూతుళ్ళను కిడ్నాప్ చేసాడని ప్రొ గంగాధర్ ప్రెస్ మీట్ పెడతాడు.పోలీసులు బాబా ఆశ్రమాన్ని తనిఖి చేస్తారు . ప్రొఫెసర్ కూతుళ్ళు తమంతట తామే వచ్చామని చెప్పటం తో చేసేది ఏమి లేక వేనుతిరుగుతారు .బాబా భక్తులకు ప్రసాదం లో మత్తు మంది కలిపి ఇచ్చి వాళ్ళను తన బానిసలుగా చేసుకుంటాడు .బాబా బోధలు గిట్టని వాళ్ళు ఆయన మీద దాడులు చేస్తారు .బాబా బారత దేశం వదిలి అమెరికా వెళతాడు

**ఇక చదవండి**

ప్రేమను రుచి చూడమని తెలిపాడు. తన సమూహం లో సంతానం కలుగకుండా గర్భనిరోధక సాధనాలను, అబార్షన్ వంటి వాటిని అవలంబించవలసిందిగా తెలిపాడు. లైంగిక సుఖవాదం పై నమ్మకాలు కలిగించటంతో పలువురు రజినీష్ పట్ల ఆకర్షితులు అయ్యారు.

ఆధ్యాత్మికతతో మొదలైన రజినీష్ ఉద్యమం పలు వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించింది. ఆ వ్యాపారాలు ఎక్కువగా మాదక ద్రవ్యాలు , ఆయుధాలు దొంగ చాటుగా అమ్మకం మీదే ఆధార పడేవి . అవి క్రమేణా బలపడటంతో ఆశ్రమం లోకి నిధులు కుప్పలు తెప్పలుగా వచ్చి పడసాగాయి . భోగ పురం స్థాపించిన తరవాత ఒరెగన్ లో ఉంటున్న ఇతర అమెరికా జాతీయులు అభ్యంతరం తెలపటం మొదలుపెట్టారు. అక్కడి ప్రజలు కోర్టు ను , ప్రభుత్వాన్ని ఆశ్రయించారు, అక్కడ నుంచి ఆశ్రమాన్ని తీసెయ్యాలని .అమెరికా వాసులకే అసహ్యం వేసిందంటే , ఎంత విచ్చల విడిగా బాబా , వాళ్ళ శిష్యులు ప్రవర్తించే వారో అర్ధం చేసుకోవచ్చు ..

ప్రశాంత తపోవనంగా ఉండవలసిన భోగ పురం గతి తప్పింది. ఏ ప్రాంతంలో అయితే భోగ పురం నిర్మించారో, వాస్తవానికి అది ప్రభుత్వం చే వ్యవసాయానికి కేటాయించబడ్డది. చట్ట ప్రకారం ఇటువంటి భూమిలో కేవలం పదిమంది జీవించటానికి మాత్రమే అనుమతి ఉంది. అయితే కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్న భక్తుల తాకిడి తట్టుకోలేక స్థానికులు బాబాను వ్యతిరేకిస్తూ తమ గోడును ప్రభుత్వానికి చెప్పుకొన్నారు. వ్యవసాయేతర ప్రయోజనాలకు వేరే ప్రదేశాన్ని వాడుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులను


జారీ చేసింది. అప్పటికే చాలా మంది పౌరులు బాబాకు వ్యతిరేకంగా అయిపోవటంతో భోగ పురాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి వేయాలన్న స్థానికుల గొడవ ఎక్కువ అయ్యింది . అంతే గాకుండా బాబా స్థానిక రాజకీయ నాయకులతో సంభందాలు ఏర్పరుచుకుని , ఎన్నికల్లో కర్మాలకు తెరెల లేపారు .తన సిషుల చేత దొంగ ఓట్లు వేయించే వాళ్ళు . ఊర్వశి తన బృందంతో కలిసి స్థానికులను బెదిరించేవారు. చివరికి తమకు అడ్డుగా నిలుస్తున్న కొంత మంది ప్రభుత్వ అధికారులను హత్య చేయాలని కూడా వ్యూహం పన్నారు.

అక్కడ ఎన్నికల్లో రిగ్గింగ్ చేసే ప్రయత్నంలో ఆశ్రమ సన్యాసినులు సలాడ్‌లో విషాన్ని కలిపారు. దాని కారణంగా వందల మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.

దురాక్రమణ, హత్య, మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా, ఎన్నికలలో అక్రమాలు వంటి నేరారోపణలు ఎదుర్కోవటంతో బాబా శిష్యులు అతణ్ణి వదిలేసి వెళ్ళిపోయారు.

నిబంధనలను అతిక్రమించారని ఆయనపై కేసు పెట్టారు. ఆయన అమెరికా జైలులో చాలా రోజులు గడపాల్సి వచ్చింది. జైలు నుంచి విడుదలయ్యాక అమెరికాను వదిలిపెట్టేందుకు ఆయన అంగీకరించారు. దీని తరువాత ఆయన అనేక దేశాలలో ఆశ్రయం పొందాలని చూశారు కానీ, చాలా దేశాలలు తిరస్కరించాయి. తిరిగి మళ్ళీ భారత దేశం రాక తప్పలేదు .

(ఇంకా ఉంది )








'మన వాళ్లకు లాజిక్‌లకంటే మ్యాజిక్‌లే కావాలి. అందుకే సర్ మన దేశంలో సైంటిస్టుల కంటే బాబాలే ఫేమస్'... అని ఓ సినిమాలో హీరో చెప్పిన డైలాగును అక్షర సత్యం చేస్తూ.. నిరూపించిన ఘటనలు ఎన్నో.. శాస్త్రవేత్తలకు, డాక్టర్లకు అందని లాజిక్‌లు సైతం వీరి సొంతం. అందుకే బాబాల దగ్గర జనాల క్యూ మామూలుగా ఉండదు. రూ. వేలు, లక్షలు సైతం ధారపోసి.. తమ సమస్యలు తీర్చాలని వేడుకుంటారు. అలాగే ఓ యువతి సైతం ఓ బాబా దగ్గరికి వెళ్లింది. చివరికి ఆస్పత్రి పాలైంది. అసలేమైందంటే..

భూత వైద్యుడి నిర్వాకంతో ఓ యువతి ఆస్పత్రి పాలైంది. వికారాబాద్ జిల్లా పరిగి మండలం నస్కల్‌లో ఓ దొంగ బాబా నిర్వాకం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భూతవైద్యం పేరుతో దెయ్యాలను వదిలిస్తానని అమాయకులను రూ. లక్షలు దుండుకుంటున్నాడు రఫీ అనే నకిలీ బాబా. ఇటీవల ఓ యువతి(18) ఆరోగ్యం బాగోలేకపోవడంతో.. తెలిసిన వారి ద్వారా ఓ భూతవైద్యుడిని సంప్రదించారు తల్లిదండ్రులు. తాను చెప్పింది చేస్తే దెయ్యం వదులుతుందని చెప్పిన ఆ దొంగ బాబా.. మొదటగా యువతికి కడియం వేశాడు. ఆ తర్వాత గత శుక్రవారం మళ్లీ బాబా దగ్గరకు వెళ్లారు. యువతికి విబూది రాస్తానని చెప్పిన అతను.. ఆ యువతి కాళ్లు, చేతులను నిప్పులపై పెట్టించాడు. దీంతో సదరు యువతి రెండు కాళ్లు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి. ఊహించని పరిణామానికి తల్లిదండ్రులు లబోదిబోమంటూ.. తమ కూతురిని వికారాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు





ధారావాహిక

పాంచజన్య

# యూనివర్సిటీ కథలు –3

## “ఉత్తుత్తి డాక్టరేట్లు “

ప్రతి విశ్వవిద్యాలయం లో విశ్వ విద్యాలయం స్థాపించిన రోజుని ఘనంగా నిర్వహించటం పరిపాటి . ఆ రోజున విశ్వ విద్యాలయం లో పనిచేసే వారిని సత్కరించటం జరుగుతూ ఉంటుంది .కొన్ని విశ్వ విద్యాలయాల్లో ఒక అడుగు ముందుకు వేసి ఆ రోజున కొంతమంది కవులను , కళా కారులను , సామజిక సేవకులను ప్రతిభా పురస్కారాలతో సన్మా నించటం పరిపాటిగా వస్తు ఉన్నదే .

ఓ ప్రముఖ విశ్వ విద్యాలయం కులపతి గారు ఇంకో నాలుగడుగులు ముందుకేసి , ఆ రోజున కొంతమందికి గౌరవ డాక్టరేట్లు ఇవ్వాలని నిర్ణయించారు .

దానికి విశ్వ విద్యాలయం లోని సీనియర్ అధ్యాపకులు అభ్యంతరం వ్యక్తం చేసారు .కేవలం స్నాతకోత్సవం రోజే ఒకరికో ఇద్దరికో అటువంటి గౌరవ డాక్టరేట్లు ఇస్తారని చెప్పారు .

ఆ విషయం తెలియక కాదు కులపతి గారు ‘దూరా’లోచించింది . అంగట్లో అన్నీ అమ్మబడతాయి. మరి గౌరవ డార్టరేటు ఎందుకు అమ్మకూడదు అనుకున్నారో ఏమో, గౌరవ డాక్టరేట్ పేరుతో కొంతమంది దగ్గర అప్పటికే డబ్బులు వాసులు చేసారు కులపతి గారి ఆంతరంగిక శిష్యులు .

ఎటు స్నాతకోత్సవం రోజు ఇస్తే వాళ్ళ బండారం బయట పడుతుంది , అందుకనే స్థాపక దినం రోజు ఇస్తే పెద్దగా ఎవరు పట్టించు కోరని ఆలోచన చేసారు .కాని ఇలా అడ్డుపడతారనుకోలేదు .అందుకనే ఓ కళా సమితిని సృష్టించి వాళ్ళ చేత డాక్టరేట్లు

ఇప్పించాలని యోచన చేసారు .కేవలం కాళ్ళ సమితికి విశ్వవిద్యాలయం లో వేదికను ఇస్తున్నాం అని చెప్పి తప్పించుకున్నారు .

కులపతి గారి ఆలోచన పసికట్టిన కొంతమంది విశ్వవిద్యాలయ అధికారులు ఇదే సందని , తమకు, తమ వాళ్ళకు , గౌరవ డాక్టరేట్లు , ప్రతిభా పురస్కారాలు ఇవ్వాలని ఆయన ముందు అభ్యర్ధనలు పెట్టారు.
అయన ఎటు ఒప్పుకుంటారని తెలుసు .ఒప్పుకో పోతే ఏమి చెయ్యాలో కుడా వాళ్లకు తెలుసు .
ఈ గొడవలు అన్ని ఎందుకని కులపతి గారు ఒప్పుకోవటం తో ఎవరికీ కావాల్సిన వాళ్ళ వాళ్ళ పేర్లు రాసిచ్చారు .ఆ పేర్లు చూస్తే కులపతి గారికి కళ్ళు తిరిగాయి .అసలు ఉరు పేరు లేని వాళ్ళకు కుడా ప్రతిభా పురస్కారాలు ఇవ్వాలని పట్టుబట్టారు. యదా రాజా తధా ప్రజా అన్నట్టు .

చేసేది ఏమి లేక కులపతిగారు సరే నన్నారు

ఆయన అలా అనకపోతే అసలుకే మోసం వచ్చేలా ఉంది . అందుకని పనిలో పని మిగిలిన పురస్కారాలకు కుడా ఎంతో కొంత వసూలు చెయ్యమని తన నమ్మిన బంట్లను పురమాయించారు.

ఇంకేముంది దాని కోసమే వేచి చూస్తున్న వాళ్ళు ప్రతి దానికి ఓ రేటు పెట్టి అడిగిన వాడికి అడగని వాడికి ఎడాపెడా పురస్కారాలు ఇస్తామని చెప్పి బాగానే సొమ్ము చేసుకున్నారు .

★★

పురస్కారాల గ్రహీతల పేర్లు ముందే ప్రకటించటం ఆనవాయితి .ఎవరికీ వాళ్ళు తమకు తెలిసిన న్యూస్ పేపర్లలో (డబ్బులు ఇచ్చి )తమ గురించి ఘనగా రాయించుకున్నారు . పేపరు వాళ్ళు కుడా ..ఇదేమిటి ఇన్ని పురస్కారాలు ఇస్తున్నారు ...అసలు వీళ్ళకి ఏమి అర్హత ఉంది అని ప్రశ్నిస్తే ఒట్టు .అక్షరాలూ రానివాడికి సాహిత్య పురస్కారం . పిచ్చి గీతాలు గీసేవాడికి లలిత కళా పురస్కారం ,కనసిం ఎప్పుడు నోరు తెరవని వాడికి సంగీత పురస్కారం ..ఇలా చెప్పుకుంటూ పోతే చాల ఉంటుంది .కాని ,అంత డబ్బు మహిమ.. ఒక్కరు కుడా ఇదేమిటి అని ప్రశ్నించిన పాపాన పోలేదు .అది తెలుసు కాబట్టే కులపతి ఆటల సాగుతున్నాయి .

ఇటువంటి కార్యక్రమాలకు గవర్నర్ని అతిధిగా పిలుస్తూ ఉంటారు .అసలు విషయం తెలిసిందో ఏమో గవర్నర్ ని కార్య క్రమానికి ఆహ్వానిస్తే రానని మొఖం చాటేశారు . చివరికి కులపతి గారే ముఖ్య తిది పత్రలో పురస్కారాలు ఇవ్వాలని నిర్ణయించారు .

పురస్కారాలు ప్రదానం చేసే రోజు రానే వచ్చింది .హాలునిండా ఇసక వేస్తే

రాలనంత జనం .ఏమిటి ఇంత మంది అని చూస్తే .పురస్కారాలు అందుకునే వారి సంఖ్య వందలు దాటింది . వాళ్ళు వాళ్ళ బంధువులను , స్నేహితలను తెలిసిన వాళ్ళను తీసుకురావటం తో హాలు మొత్తం ఓ రాజకీయ సభలా మారి పోయింది .

మొదట పురస్కారాలు ఇచ్చేవారి గురించి వివరంగా మాట్లాడి అప్పుడు పురస్కారం ప్రదానం చేద్దామని అనుకున్నా , సమయా భావం వాళ్ళ ఆ కార్యక్రమాన్ని వాయిదా వేసారు .

త్వర త్వరగా ఒక్కోకర్ని స్టేజి మీదకు పిలిచి శా లువా కప్పి , చేతిలో మోమెంటో పెట్టి సాగనంపారు . పురస్కారం తీసుకున్న వాళ్ళు వేదిక మీద నుండి కిందకొచ్చి అక్కడే అందరి ముందు బంధువులు , స్నేహితులతో ఫోటోలు దిఒగతం మొదలు పెట్టారు .

పైన పురస్కారాల ప్రదానం , కింద ఫోటో ల ప్రహసనం వెరసి అక్కడ అసలు ఏమి జరుగుతుందో ఎవ్వరికి అర్థం కాకుండా పోయింది .

కార్యక్రమం అయ్యింది అంటే అయ్యింది అనిపించి , ముగింపు ఉపన్యాసానికి కులపతి గారు సమాయుత్తం అవుతుంటే కింద ప్రేక్షకుల్లో నుంచి పెడగా అరుపులు వినపడ్డాయి .ఎమిటా అని చూస్తే ఒకరిద్దరికి పురస్కారాలు అందలేదట . డబ్బులు తీసుకుని మోసం చేస్తారా అని అరుస్తున్నారు వాళ్ళు .

వాళ్ళతో గొడవెందుకు పైకి పిలిచి శాలువా కప్పండి అన్నారు కులపతి గారు ..

అప్పటికే తెచ్చిన మోమెంటో లు శాలువాలు అయి పోవటం బిక్కం మొఖం వేసి నిలబడ్డారు నిర్వాహకులు .

అప్పటికే పురస్కారాలు అందుకున్న కొంతమంది తమకు తెలిసిన వాళ్ళ దగ్గర శా లువాలు తీసుకొచ్చి , వాళ్ళను సన్మానం చేసి పంపారు .

హమ్మయయా అని ఉపిరి పీల్చుకున్నారు కులపతి గారు .

కులపతి గారు ఉపన్యాసం ప్రారంభించినా వినేవాళ్ళు ఎవ్వరు లేరు .

ఎవరికీ వాళ్ళు ఫోటోలు దిగతమే సరిపోయింది . ఒకళ్ళ తరువాత ఒకళ్ళు ఫోటోలు దిగితే ఏ గొడవా ఉండేది కాదు .కాని ఇద్దరు ముగ్గురు ఒకేసారి ఫోటోలు దిగాలని చూసే సరికి ..తోపులాట ఎక్కువయ్యి ఒకరి మీద ఒకరు పడి కొట్టు కోవటం మొదలు పెట్టారు ..

ఈ గోదావాంత్ చూసి కులపతి గారు ఉపన్యాసం ఆపివేసి చల్లగా జారుకున్నారు .

అలా ముగిసింది స్థాపక దినోత్సవం .



తెల్లవారి తెలిసిందే కదా
...అన్ని పేపర్లలో రస
భాసగాస్థా పకోత్సవం
...అర్హత లేనివాళ్ళకు
అందలాలు ..ఇలా తల ఒకటి
రాసి పారేశారు.

వాటి మీద వివరణ ఇవ్వమని
గవర్నరు గారి నుంచి తాఖీదు
అందుకున్నారు కులపతి
గారు .

ఇప్పుడు వాటికి వివరణ
రాస్తూ ఉండి ఉంటారు
కులపతి గారు .


★★

మన వ్యవస్థలో ఓ పెద్ద
లోపం ఏమిటంటే , తప్పు
జరుగుతుంది అని తెలిసి
అందరం మౌనంగా
ఉంటాము ..తప్పు జరిగిన
తరువాత గొంతు చించుకుని
అరుస్తాము .

న్యూస్ పేపర్ వాళ్ళు
ముందుగానే జరుగుతున్న
తతంగం గురించి రాసి
ఉంటె గవర్నర్ దాక వెళ్ళేది,
అప్పుడు వాళ్ళు చర్యలు
తీసుకునే వాళ్ళు .గవర్నరు
క్కూడా ముందుగా తెలిసి
ముఖ్య తిదిగా రానని
ముఖం చాటెయ్యటమే
కాకుండా కులపతిని నుంచి
పురస్కారాలు అందుకునే
వారి పేర్లను పరిశీలించి
దిద్దుబాటు చేసుంటే ఇంత
గొడవ జరిగేది కాదు .

అందరు ఎదుటివాడు
ఎప్పుడు తప్పు చేస్తాడా
...అని కాచుకు కుర్చోబట్టే
ఇన్ని అనర్థాలు సమాజం లో
జరుగుతున్నాయి .

★★★★★





# ఓడిన గెలుపు

వాడపల్లి పూర్ణ కామేశ్వరి

“గోవర్ధన్ కు కాళ్ళూ చేతులూ ఆడలేదు. నిక్షేపల్లా వున్న అమ్మకు ఇంతటి ప్రమాదం వచ్చి పడిందేంటోనని బాధ పడిపోయాడు. ఎప్పుడూ ఒక్క నాడు కూడా ఓ తల నెప్పి అనో, జ్వరమనో పడుక్కుని ఎరుగదు అమ్మ. ఇప్పుడు ఇంతటి పెద్ద ఆపరేషనుకి ఎలా తట్టుకుంటుందో. ఐనా చేయగలిగిందేముంది అనుకుని బాధ పడ్డాడు.

శస్త్ర చికిత్సకు రమారమి లక్షన్నర ఖర్చవుతుందన్నారు. డబ్బు ఎర్పరచడానికి కొంత సమయం పడుతుంది. కానీ ఆ సమయం కూడా వృధా చేయడం ఇష్టం లేదు గోవర్ధన్ కు. వెంటనే ఆపరేషన్ జరిగిపోవాలి. కొద్దిగా ఆలస్యం చేసినా ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందో తెలియదని డాక్టర్లు చెప్పనే చెప్పారు.

“అమ్మకు సుస్తీగా వుంది అన్నయ్యా” నిన్ననగా ఆసుపత్రికి తీసుకు వచ్చీ రాగానే ఫోను చేసి చెప్పినా ఇంతవరకూ రానే లేదు. ఎలా వుందీ అని కంగారు కానీ, ఆదుర్దా కానీ చూపి అడగనూ లేదు.


“ఇప్పుడు అపరేషన్ చేయాలంటున్నారు అంటే మాత్రం ఎలాంటి స్పందన వస్తుందో తెలియదు. ఐనా సరే చెప్పడం నా బాధ్యత. ఆ పై వాడి ఇష్టం” మనసు చిక్కపరచుకుని

# సీరియల్

**జరిగిన కథ:**
హరిత బ్రిగేడియర్ జనరల్ మనస్విని దగ్గర పి ఏ గా పనిచేస్తూ ఉంటుంది.హిమ మనస్విని ఇంట్లో అన్ని పనులు చుసుకోటానికి హిమ చేరుతుంది .మనస్విని తల్లి డా అమృత మరణిస్తుంది . పలకరించటానికి హరిత వెళుతుంది .

**ఇక చదవండి**

ఫోన్ చేశాడు గోవర్ధన్. "అన్నయ్యా, అమ్మకు పెద్ద ఆపరేషనే చేయాలంటున్నారు. నాకేమి తోచట్లేదు" కంగారు పడూతూనే రాఘవతో అన్నాడు.
"అవునా. మా ఆఫీస్ లో ఇన్స్పెక్షన్ అవుతోంది. నాకు ఇప్పుడు సెలవు దొరకదు. ఆదివారం నాడు వస్తాలే" తేలికగా చెప్పి పెట్టాశాడు రాఘవ.
అమ్మ. తనను అమ్మను చేసిన వాడని, మొదటి సంతానమనీ ఎంతో అల్లారు ముద్దుగా పెంచిన కొడుకు వాడు. ఇంత కాఠిన్యంగా ఎలా మారగలిగాడో. ఇంక ఆలోచనలు అనవసరం. కిం కర్తవ్యం. ఇప్పుడు అమ్మ శస్త్ర చికిత్స గురించి తప్ప మరే విషయం గురించీ ఆలోచించకూడదు. వెంటనే ఆఫీసుకి ఫోను చేశాడు. తనకేమైనా లోను ఎర్పాటు చేయగలరేమో అడగడానికి. ఇద్దరు ముగ్గురు స్నేహితులకు వెంటవెంటనే ఫోన్లు చేసాడు. ఆఫీసు వారు వెంటనే కొంత డబ్బు లోను గా ఇప్పించగలమని విని మనసు కాస్త కుదుట పడింది.
"ఒరేయ్. మొన్ననే మా అన్నయ్య కూతురి పెళ్ళికంటూ నా దగ్గరున్న యాభైవేలు అన్నయ్యకు పంపాను. ఇప్పుడు నీ అవసరానికి ఆదుకోలేని పరిస్థితిలో వున్నందుకు బాధగా వుందిరా" ప్రాణ స్నేహితుడు సుందరం అన్నాడు. "మరేం, పర్వాలేదు రా. అంత మాట అన్నావు చాలు. మనం మాత్రం ఇది ఎదురు చూసింది కాదు కదా. అయినా, శుభ కార్యానికే ఇచ్చావుగా. అదీ సంతోషకరమైన విషయమే కదా" అంటూ చెప్పి ఫోను పెట్టేసాడు.
ఆపరేషనుకు డబ్బు సిద్ధం చేయాలి. ఆ ప్రయత్నాలు మొదలు పెట్టాడు.
జీవితాన్ని క్రమబద్ధతతో నడిపించుకునే అతడూ ఎప్పుడూ అప్పు చేసి ఎరుగడు. ఉన్నదాంట్లో పొందిగ్గా సంసారాన్ని గడుపునే వారు ఒక్క సారి లక్షన్నర తీసుకు రావడం అంటే అంత తేలికైన విషయం కాదు. పెళ్ళి, పెల్లలు పుట్టడం. ఇంత



వరకూ
చేతికొచ్చిందీ ఖర్చులూ సరిగ్గా సరిపోతూ వస్తున్నాయి. జీతం పెరిగింది కనుక ఇకపై దాచాలి అనుకుంటూ వుండగా ఇప్పుడు ఇంతటి పెద్ద అవసరం వచ్చింది. అమ్మను కాపాడుకోవడానికి ఏం చేసైనా వెంటనే డబ్బు ఏర్పాటు చేయాలి. అనేక ఆలోచనలతో మనసు సంఘర్షిస్తోంది.
అమ్మ ప్రాణాల విలువ ఒక్క రెండు లక్షలా. నాన్నగారితో కలిసి ఇటుక ఇటుకా పేర్చి కట్టిన లక్షలు ఖరీదు చేసే ఇల్లు ఆమెకి వుంది. ఐనా ఈరోజు ఆసుపత్రి మంచం మీద పడుకుని చికిత్స కోసం ఎదురు చూస్తోంది. ఎమిటీ వైపరీత్యం. ఎందుకు అమ్మకు ఇంతటి స్థితి. ఆలోచనలు మనసును పిండేస్తున్నాయి. “నా వాటా ఇల్లు కానీ, కొంత భాగానికి అద్దె కానీ నేను ఎన్నడూ అడగలేదు. అసలు అది మా నాన్నగారి ఇల్లు. ఉమ్మడి ఆస్తి అన్న ఆలోచన కూడా నాకెన్నడూ కలుగలేదు. అందులో భాగానికి కానీ ఎలాంటి పోటీకి కాని నేనెప్పుడూ వెళ్ళలేదు. ఇప్పుడు అమ్మకు ఒంట్లో బాగాలేదని ఫోన్ చేసిన సమయంలో కూడా, ఏమిటి? ఎలావుందీ? అన్న కంగారూ కనపరచలేదు. ఆదుర్దా పడి పరుగులు తీసి రానూలేదు. రాలేదు సరికదా చాలా నిర్లిప్తంగా “ఆదివారం వీలు చూసుకుని వస్తాను అని పెట్టేసాడు” మనసులో కుమిలిపోతున్న గోవర్ధన్ కి దిక్కు తోచలేదు.
“ఇప్పుడు నేను ఎక్కడికి వెళ్ళేది, ఎలా అమ్మను కాపాడుకునేది” తల్లడిల్లిపోతున్నాడు.
“ఏవండీ. ఇవి అమ్మేసి డబ్బు తెండి. ఈ రోజు కౌంటరులో క్యాష్ కడితే కానీ రేపు ఆపరేషనుకు సిద్ధం చెయ్యలేరు. పుస్తెలతాడు, చేతి గాజులు ఇచ్చింది హిమ. తల్లి బంగారం అంటూ, సీమంతం రోజున చీర–రవిక తో వాళ్ళ నాన్న ఇచ్చిన కానుక అది. వాళ్ళ అమ్మ జ్ఞాపకంగా ఆమెకు మిగిలినవి అవే. అలాంటిది ఇప్పుడు నేను నోరు తెరిచి ఒక్క సారి కూడా అడగకుండానే ఇవి తెచ్చి ఇచ్చింది. మనసులోనే ఆమెని తన ఇంటి ఇలవేలుపుగా కొలుచుకున్నాడు.
“బిందూ, ఇవి కేవలం మీ అమ్మ నగలే కాదు. ఆమె జ్ఞాపకాలు కూడాను. చిన్న నాడే అమ్మను పోగొట్టుకున్న నీకు మీ నాన్నగారు ఆమె జ్ఞాపకాలన్నిటినీ మూటకట్టి ఇచ్చిన ఆమె చివరి గురుతులు. ఇవి కూడా ఇచ్చేస్తే, నీకు ఆమెను స్మరించుకుందుకు ఇంకేమీ మిగలవు. అలాంటిదీ” ఇంకా మాట్లాడడానికి నోట మాట పెకలలేదు.
“నువ్వు నేను చేసుకున్న అదృష్ట ఫలితంగా లభించిన నా జీవిత భాగస్వామివి” మాటలతో పలకకుండానే ఆమెను గుండెలకు హత్తుకున్నాడు. ధారాపాతమైన గోవర్ధన్ కళ్ళను తుడుస్తూ,


"అదేంటండీ, అత్తయ్య నాకు మాత్రం అమ్మ కాదా. మా అమ్మను అత్తయ్యలో నేను చూసుకుంటున్నప్పుడు అమ్మే కళ్లెదుట వున్నప్పుడు అమ్మ జ్ఞాపకాలు అంటూ ఈ నగలు ఎందుకు. ఈ నగలు నాకెంతో అపురూపమైనవి. మా అమ్మ గురుతులు. అలాగని, అత్తయ్య నాకు కనిపిస్తున్న అమ్మ. ఆమె ప్రాణాలు మరింత అపురూపం. అవి కాపాడు కోవడానికి ఈ గురుతులు చెదిరినా పరవాలేదు నిలువెత్తు నీడ మనకు మిగులుతుంది. అత్తయ్య మళ్ళీ ఆరోగ్యంతో నట్టింట తిరుగుతుంటే అంతకంటే కావలసింది మనకేముంటుంది. మీరింకేమీ ఆలోచించ కుండా వెళ్లి రండి" ఆప్యాయంగా చెప్పి పంపింది హిమ. ఆఫీసు వారు ఆమెదించిన లోను, బిందు ఇచ్చిన బంగారం అమ్మగా వచ్చిన డబ్బుతో ఎట్టకేలకు ఆపరేషనుకు డబ్బు కట్టాడు గోవర్ధన్. ఆఘ–మేఘాలుగా శస్త్రచికిత్సకు అన్నీ సిద్ధం చేసారు.

పోలేరమ్మ గుడికి వెళ్లి దణ్ణం పెట్టుకు వచ్చింది హిమ. కుందనను చంకన ఎత్తుకుని, కారుణ్యను నడిపించుకుంటూ మరో చేత్తో భర్తకు భోజనం పట్టుకు వచ్చింది హిమ. అలసి పోయిన హిమను చూసి జాలి పడ్డాడు గోవర్ధన్. కార్యేషు దాసిగా అమ్మకు సేవలు చేస్తోంది. కరణేషు మంత్రిగా నాకు సలహాలు ఇచ్చి వెన్ను తట్టి ధైర్యం చెపుతోంది. రూపేసు లక్ష్మి. ఇంత అలసినప్పుడు కూడా సాక్షాత్తూ మహాలక్ష్మి కళ ఉట్టుపడుతోంది. నా బిందు నాకు లభించడం నేను చేసుకున్న పుణ్యఫలమే అనుకున్నాడు గోవర్ధన్. ఎన్నో సార్లు ఉద్యోగం చేస్తానని ప్రాధేయ పడింది బిందు. వేన్నీళ్ళకు చన్నీళ్లా అని అమ్మా కూడా నచ్చ చెప్పింది. అప్పుడేదో బిందూని నేను సుఖపెడుతున్నానని అనుకున్నానే కానీ, విషయంలో లోతు ఇప్పుడర్థమవుతోంది.

ప్రతీ వ్యక్తికీ ఆత్మనిర్భర జీవితం చాలా అవసరం. ఆలుమగల మధ్యనైనా సరే, మరొకరి పై ఆధారపడుతున్నాను అనే భావన కలుగకుండా బ్రతక గలగడం చాలా అవసరం. అది మనిషి ఆత్మస్థైర్యాన్ని పెంచుతుంది. తనమీద తనకు నమ్మకాన్ని కలిగిస్తుంది. ఈ హడావిడి అంతా అయ్యాకా తప్పక బిందూ నేనూ పని చేస్తూ ఈ సంసారం అనే బండికి రెండు చక్రాలై సాగిపోవాలి. తనకు నచ్చిన ఉద్యోగానికి వెళ్ళమని బిందుకి నేనే చెపుతాను. అన్ని పనులూ కలిసి చేసుకుంటాము. మనసు బలంగా తీర్మానించుకున్నాడు గోవర్ధన్. బిందు తెచ్చిన అన్నం తింటూ, వద్దంటున్నా ఆమె నోట్లో ముద్దలు పెట్టాడు. ఇబ్బందుల్లోనూ, కష్టాలు వచ్చినప్పుడూ మనుషులు మరింత చేరువవుతారు అన్నది

నూటికు నూరు పాళ్ళూ
నిజమైన మాట. వీరిని
చూస్తే అది ప్రత్యక్షంగా
కనిపిస్తోంది.
"ఈ జెన్మకు ఇది చాలు"
మురిసిపోయింది హిమ.
ఈ ప్రేమానురాగాలే తాను
కోరుకున్న సిరి సంపదలు.
అవి మెండుగా వున్నాయి.
డబ్బూ దస్కం, పేరు–
ప్రతిష్టలూ, ఆస్త–పాస్తులూ
సంతోషాలు కావు.
ఒంట్లో వ్యాధీ మనసులో
వేదనా లేని జీవితమే
నిజమైన సంతోషకరమైన
జీవితం. ఆ భగవంతుడు
నాకది ప్రసాదించాడు.
నాకంతకంటే కావలసిందేదీ
లేదు అనుకుంది.
"ఆపరేషన్ సక్సెస్. ఆమెకు
ఇక ఎటువంటి ప్రమాదమూ
లేదు. కానీ ఇది చాలా
క్లిష్టమైన ఆపరేషన్. శరీర
అవయవాలకు వెళ్ళే
నరాలకు అతి చేరువగా
వున్న ఆ ట్యూమరుని
అవేవీ దెబ్బ తినకుండా
తీయడమైనది. తృటిలో
ప్రమాదం తప్పింది. లేకుంటే
జీవితాంతం కోమాలోకి
జారుకునే ప్రమాదం
వుంది. ఇక మీద కొన్నాళ్లు
ఆమెకు రక్తపోటు రాకుండా
చూసుకోవలి. లేకుంటే
ఇంటర్నెల్ హెమరేజ్ జరిగే
అవకాశం వుంది. కనుక
పూర్తిగా కోలుకుని, లోపలి
గాయం మానేవరకూ
ఆమెను చంటి పాపలా
చూసుకోవాల్సి వస్తుంది.
భగవంతుడి దయతో
మళ్ళీ మామూలు మనిషి
అవుతుందని ఆశిస్తున్నాము"
అన్నారు డాక్టర్ గారు.
"మూడవ రోజు నుంచి
ఆమెకు చిన్న చిన్న
ఎక్సర్సైజులు నేర్పుతారు.
రోజుకో గంట పాటు అవి
దగ్గరుండి చేయిస్తే త్వరగా
కోలుకుంటారు. వేళకు
మందులు వేయడం.
వ్యాయామాలు చేయించడం,
మంచి ఆహారంతో ఆమె
త్వరగా కోలుకోవడం ఇక మీ
చేతుల్లోనే వుంది" నవ్వుతూ
అన్నారు డాక్టర్ మిశ్రా.
అలాగే అన్నట్టు తల ఊపాడు
గోవర్ధన్.
"అవన్నీ నేను
చూసుకుంటాను. మీకు
పనికి వేళైంది త్వరగా
తెంవలండి. టిఫిను రెడీ.
పదండి. అసలే కొత్త
బ్రాంచీ కూడాను. మిమ్మల్ని
నమ్మి అంతటి బాధ్యతను
మీకు అప్పగించినందుకు
మీరు విజయం సాధించి
చూపించవద్దూ"
ప్రోత్సహిస్తూనే హామీ
ఇచ్చింది హిమ.
అన్నీ అమర్చి గోవర్ధన్
ను ఆఫీసుకి పంపిస్తూ,
"అత్తయ్య పనులన్నీ నేను
జాగ్రత్తగా చూసుకుంటాను,
మరేమీ బెంగ పడకండి.
ఇక్కడి విషయాలు మరచి
నిశ్చింతగా ఆఫీసు పనులు
చూసుకోండి", ఆశ్వాసన
కలిగిస్తూ అంది.
ఎంతో తృప్తిగానే కాక
ఆనందంగా ఆఫీసుకి
వెళ్ళాడు గోవర్ధన్.
(ఇంకా ఉంది)





# వ్యక్తిగతం ...నేడు బహిర్గతం

ఒకప్పుడు, వ్యక్తి గత గోప్యతకు మన సమాజం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చేది. తిన్నా, తినకపోయినా, ఎన్ని కష్టాలు ,నష్టాలు వచ్చినా, కన్నీళ్ళు రాలినా అన్నీ నాలుగు గోడల మధ్యనే జరిగి పోయేవి .ఏ ఒక్క విషయము గడప దాటి బయేటకు పోయేది కాదు. ఒక వేళ బయట వాళ్ళకు తెలిస్తే,తమ కుటుంబ గౌరవానికి, పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లి నట్లు బాధపడేవారు " స్నేహితులైనా, హితులైనా, ఆపులైనా ఎంతవరకు మాట్లాడాలో అంత వరకే మాట్లాడి పంపించే వాళ్ళు. ఇంటి పక్క అమ్మ లక్కలు, ఉప్పుకో, పప్పుకో వచ్చి తొంగిచూపి కుపి లాగాలని చూసే వాళ్ళు, కాని అది సాధ్యపడక మూతి తిప్పుకుంటూ వెమతిరిగే వాళ్ళు కానీ నేటి అంతర్జాల యుగంలో, డిజిటల్ సాంకేతికతలో వచ్చిన పెను మార్పుల వల్ల మనది అంటూ ఏ ఒక్క రహస్యం కూడా మిగలకుండా పోతుంది. వ్యక్తిగత గోప్యత కోసం మనం మన చుట్టూ కట్టు కున్న గోడలు బద్దలౌతున్నాయి. మనం తినే తిండి దగ్గరనుంచి, మన ఇష్టా ఇష్టాలు, , వ్యాపకాలు, స్నేహాలు, భావాలు , మన అభిరుచులు, ఇలా ఒకటేమిటి అన్నీబహిర్గతం అయిపోతున్నాయి. ఏపని చేయకుండా మౌనంగా మిగిలి పోయినా దానిని నేడు పర్యవేక్షించే వాళ్ళువున్నారు. ఒకప్పుడు ఏవైతే వ్యక్తి గతం అనుకున్నామో, ఇప్పుడవన్నీ బహర్గతం అవుతున్నాయి. కేవలం బహిర్గతం అవ్వట మేకాదు, వాటిని ప్రభావితం చేయగల ఏఐ సాంకేతికత నేడు అందు బాటులో వుంది. మనమందరం ఏఐ సాంకేతికను వాడు కుంటున్నాము అని సంతోషపడుతున్నాము. కాని నిజానికి ఏఐ.. ఏ మనలని వాడుకుంటోంది .ఇప్పుడు ఏఐ సాంకేతికతకు ముడి సరుకు మనుషులు వాళ్ళ అలవాట్లే . నిజానికి నిశ్శబ్దానికి కూడా మాటలు నేర్పే కాలంలో మన వున్నాము. మనమందరం స్వేచ్ఛగా మనగలు గుతున్నాము అనుకుంటున్నాము కాని అది వట్టి భ్రమే. అందరూ ఆ దేవుడు ఆడించే తోలు బొమ్మలు అనుకుంట ఎపోరపాటే .ఇప్పుడు అందరం ఆ ఏ ఐ ఆడించే తోలుబోమ్మలం , ఏ ఐ ఆధారిత అనువర్తనాలు ఆడిస్తున్నట్లు ఆడతున్నారు అందరు .

# నాలుగో కోతి

ఇప్పుడు
మన ఆలోచనలు
మనవి కావు , మన
నిర్ణయాలు మనవికావు.
మన మనోఫలకం
మీద ఎవరో ముందుగా
వ్రాసేశారు మనం ఎలా
మసులుకోవాలో .
కేవలం మనం వాటిని
అనుసరిస్తున్నాము అంతే
. అంతర్జాల వేదిక లైన
ముఖపుస్తకం, వాట్స్ ప్
వంటి వాటిల్లో మనకు ఖాతా
వుంటే చాలు .. మనలని
మనం అమ్ముకున్నట్టే .
మనకు తెలియకుండానే
మనల్ని ఎవరో పల్లకీల్లో
ఊరేగిస్తుంటారు, మనకు
తెలియకుండానే మనల్ని
అమ్మేస్తుంటారు, మనల్ని
మనకు తెలియ కుండానే
చంపేస్తుంటారు.
మనచుట్టూ మనకు
తెలియకుండానే ఎఐ
అనువర్తనాల నిఘా
వ్యవస్థలు సాలె గూడులా
అల్లుకు పోయివున్నాయి.
పొరపాటున గనుక
మనం, అంతర్జాలంలోని
అనువర్తనాల ద్వారా
ఏదన్నా వస్తువు కొనాలని
చూసినా, ఏదైనా, ఇష్టమైన
తిండి తినాలన్నా, ఏవన్నా
వార్తలు చదవాలన్నా ,
చూడాలన్నా.... చీమ
చిటుక్కుమన్నా, మన
సమాచారం మొత్తం
సేకరించి, మనకు
భవిష్యత్తులో ఏమికావాలో
, ఏమి తినాలో, ఏ
సినిమా చూడాలో,
ఏమిచదవాలో కూడా అవే
నిర్దేశిస్తున్నాయి. ఇన్నాళ్ళు
ఏఐ సాంకేతికత మనకు
మార్గ దర్శకత్వం చేస్తున్నది
అనుకుంటున్నాము, కాని,
అవి మనల్ని నియంత్రి
స్తున్నాయి అని గ్రహించ లేక
పోతున్నాము .
వీటివల్ల కేవలం వ్యక్తి
గోప్యతకు మాత్రమే
భంగం వాటిల్లటమే
కాదు , సమాజం
స్వేచ్ఛగా ఆలోచించే
మెదళ్ళను, స్వతంత్రంగా
నిర్ణయాలు తీసుకునే
గుండెలను కోల్పోతోంది
. ప్రజల భావోద్వేగాలను
నియంత్రించే ఏఐ ఆధారిత
వ్యవస్థలు నేడు సమాజంలో
చొచ్చుకుపోతున్నాయి..
ప్రజల ఆలోచనలను,
అభిప్రాయాలను,
నిర్ణయాలను తారు మారు
చేయగల శక్తి వీటికి వుంది.
వీటి ముందు మరబొమ్మలా
మారిపోతున్నారు మనషులు
. మనుషుల ఆలోచనలు,
శ్రద్ధాసక్తులు, భావోద్వేగా
లు , కోరికలు... అన్నీ
ఇప్పుడు ఈ వ్యవస్థలకు
ముడి సరుకులే. మన
బాధలు,అవసరాలు వీటి
అమ్మకపు అవకాశాలకు
తెరతీస్తే, మన ఆనందాలు
వాటికి లాభాలు చేకూర్చి
పెడుతున్నాయి. మన
అంతరాత్మలిప్పుడు వాటికి
వలస రాజ్యాలు. ఒకప్పుడు
బ్రిటిష్ వాళ్ళు మనల్ని
ఎలా అయితే బానిసలుగా
చేసుకుని పరిపాలించాయో,
ఇప్పుడు కంటి కనపడని
కృత్రిమ మేధ పాలెగాళ్ళు
మనల్ని బానిసలుగా మార్చి,
దోచుకుంటున్నాయి.
కొంతమంది, నీ దగ్గర
రహస్యాలు ఏమి లేనప్పుడు
ఒకరికి భయపడాల్సిన
అవసరం ఏముంది అని
వాదించ వచ్చు. ఈవాదన
అర్థరహితం. గోప్యత అనేది




రహస్యాల గురించి కాదు
. గోప్యత అనేది  మన
జీవనంపైనా మనకుండే
స్వేచ్ఛ ను తెలియచేస్తుంది .
దానిపైన నియంత్రణ మనకే
వుండాలి. కాని కాలక్రమేణా
మనకు  తెలియకుండా
మనమే నియంత్రణ
కోల్పుతున్నాము. గోప్యత
లేని ప్రపంచంలో  మనకు
గౌరవ మర్యాదలు వుండవు.
అటువంటి సమాజంలో
వ్యక్తి సేచ్ఛ అడుగంటి
పోతుంది. మనలో
మానవత్వం హరించుకు
పోయి, మార్కెట్లకు అణు
గుణంగా బతకటానికి
అలవాటుపడతాము.
మన వేదాల్లో “అహం..
బ్రహ్మాస్మి” అని వుంటుంది.
అంటే.. అంతా నువ్వే అని
అర్థం. మానవత్వానికి,
మనిషి తత్వానికి పెద్ద పీట
వేశారు ఆరోజుల్లోనే. కాని
నేటి ఏఐ యుగం అంతటా
విస్తరించిన మనిషిని, ఓ
మరగుజ్జు ముడిసరుకుగా
,ఇంకా చెప్పాలంటే  ఓ
సమాచార బిందువుగా
పరిగణించటం సాంకేతిక
అభివృద్ధి అనాలా?లేక నైతిక
తప్పిదం అనాలా ? గోప్యతను
కాపాడుకోవటం అనేది కేవలం
నేటి సాంకేతిక సమస్య కాదు,
మన నైతిక, సాంస్కృతిక
,ఆధ్యాత్మిక వారసత్వ బాధ్యత.
ఇందుకోసం అందరం బాధ్యత
తీసుకుని, మరొకరి గోప్యతకు
భంగం, వాటిల్లె పనులకు స్వస్తి
చెప్పాలి .విద్యా విధానంలో
కూడా కేవలం ఆధునిక
సాంకేతికను చొప్పించడమే
కాక, నైతిక, మానవతా
విలువలను ఇమిడ్చినప్పుడే
రేపటి తరానికి జీవితపు విలువ
తెలిసివస్తుంది .

★★★★

## సెటైర్

**నెట్టింటి రామాయణం**





# పెళ్ళికి మంత్రాలు అవసరమా !

**ఈ. సాయి అలేఖ్య**

మా ఫ్రెండ్ పెళ్ళి... ఉదయం ముహూర్తం సమయానికి వరుడు, మూడు ముళ్ళు వేసి తాళి కట్టాడు వధువుకు, తరువాత ఇరువురు ఏడు అడుగులు నడిచారు...

అదేంటో మూడు బ్యాడ్ నంబర్, ముగ్గురుపోతే పని కాదనీ చెప్తారు, అట్లనే ఏడు బ్యాడ్, ఏడుస్తా ఏడు ఎందుకు అని కొలతలు వేసేప్పుడు ఆరున్నొకటి అంటారు.. మరి ఎందుకో పెళ్ళి పీటలపైన మూడు ముళ్ళే వేయిస్తారు, ఏడడుగులే నడిపిస్తారు. ఈ ఆచారాలు, మూఢనమ్మకాలు ఏంటో మనకు అర్థం కావు.

అంత దాక ఎందుకు కృష్ణుడు పుట్టింది అమావాస్య రోజు ,శ్రీరాముడు జన్మించింది నవమి రోజు .. కాని అమావాస్య మంచిది కాదంటారు, అష్టమి నవమి వద్దంటారు . భగవంతుడు పుట్టిన రోజులు మంచివి కావా ? అయినా మన పిచ్చికాని మంచిపనులు చెయ్యటానికి మంచిరోజులేమిటి .

సరే అసలు విషయానికి వద్దాం..పెళ్లి అయిన .తర్వాత పురోహితుడు అదేదో ఆచారం ప్రకారం వారిరువురికి అరుంధతి నక్షత్రాన్ని చూపడం జరుగుతుంది కదా...

పెళ్ళికొడుకు కాలు ఫ్రాక్చర్ అయినా ఏదో ఏడు అడుగులు కాబట్టి కుంటుతూనే



# నెట్టింటి రామాయణం

నడిచినాడు, కానీ బయటకు దూరం నడవలేని పరిస్థితిలో వున్న అతన్ని పిల్చుకొనిపోయి ఇప్పుడు స్వామి అరుంధతి ని ఎలా చూపిస్తాడో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నా..

వివాహ వేదిక పైనే వధూవరులను ఇద్దరినీ తమ కుడిచేతి చూపుడు వేళ్ళను కల్యాణమంటపం లోపలే సీలింగ్ వైపు చూపిస్తూ అరుంధతి నక్షత్రం కనపడలేదని చెప్పకండి, కనపడిందని చెప్పండి అంటున్నాడు స్వామి.

అక్కడే వున్న నేను స్వామి తెలివికి ఆశ్చర్యపోయి "కాదు స్వామీ పైన సీలింగు కు ఉండే ఫ్యాన్లు కనపడతాయి కానీ ఆకాశములో ఉండే అరుంధతి ఎట్ల కనపడుతుంది" అన్నాను నవ్వుతూ.

"అరుంధతి అర్ధరాత్రి కానీ, తెల్లవారు ఝామున కానీ కనపడుతుంది.. ఇప్పుడు ఉదయం పదకొండున్నర అయింది, ఎండ తీక్షణంగా వుంది, బయటకు పోయినా కనపడదు కదా. అందుకే పెళ్ళికొడుక్కు ఇబ్బంది లేకుండా ఇక్కడే చూపిస్తున్నా"అన్నాడు నవ్వుతూ స్వామి.

"మరి కనపడని నక్షత్రాన్ని చూపించడం ఎందుకో స్వామీ"అన్నాను.

"ఇదేదో యుగయుగాలగా ఆచారంగా వస్తూంది.. పరమ పతివ్రత అయిన అరుంధతి నక్షత్రాన్ని చూస్తే అరుంధతి వశిష్టుని దాంపత్యములా వీరి దాంపత్య జీవితం కూడా అన్యోన్యంగా, సుఖసంతోషాలతో గడుస్తుందనే నమ్మకం" అన్నాడు.

"'అదెంత వరకూ నిజమో తెలీదు కానీ,ఎండలో కళ్ళు తెరిచి చూసినా కనపడని అరుంధతిని , కళ్ళు మూసుకొని కనపడిందని మీరు చెప్పమంటే గుడ్డిగా నవ్వుతూ అబద్ధం చెప్పాల్సిందేనా స్వామి "అన్నాను.

"చెప్పాల్సిందే.. సత్యహరిశ్చంద్రుడైనా ఈ విషయములో అబద్ధం చెప్పక తప్పదు" అన్నాడు స్వామి.

"అంతేలెండి రాజులనైనా మీరే శాసించినారు కదా. ఏమైనా ఇది నూతన దంపతులు చెప్పే మొదటి అబద్ధమేమో, ఇక నుంచి అబద్ధాలు చెప్పడం అలవాటు చెయ్యడానికేనేమో ఈ ఆచారాన్ని కొనసాగిస్తున్నారు" అన్నాను నవ్వుతూ.

"అంతే కదా ఈ రోజుల్లో నిజజీవితములో మనసు చంపుకొని వ్యాపారములో నైనా, ఉద్యోగములో నైనా,

## సెటైర్

రాజకీయాల్లో నైనా, కోర్ట్ వ్యవహారాల్లో అయినా నిత్యం అబద్ధాలు చెప్పకపోతే ఎవ్వరూ బతకలేరు కదా"అన్నాడు స్వామి నవ్వుతూ.

" నిజమే స్వామి. మీరు కూడా మాకు అర్ధం కాని మంత్రాల పేరుతో అబద్ధాలు చెప్తూనే జీవనం సాగిస్తున్నారు కదా"అన్నాను నవ్వుతూ.

"తప్పదు కూటి కోసం కోటి విద్యలు కదా. మాకు ఆస్తిపాస్తులు లేవు, ఇదే మా బతుకు తెరువు కదా" అన్నాడు స్వామి నవ్వుతూ.

"అంతే లేండి. ఇంతవరకు కలలో కూడా అబద్ధాలు చెప్పని వాడు కూడా పెళ్ళి చేసుకున్న మరు క్షణములోనే తప్పనిసరిగా అబద్ధం చెప్పాలిసిందే కదా"అన్నాను.

"అవును చెప్పక తప్పదు అన్నాను కదా. అట్లా ఒకరికొకరు అబద్ధాలు చెప్పుకుంటేనే ఆలు,మొగలు అయినా కలిసివుంటారు."అన్నాడు స్వామి.

" స్వామీ అదేమో కానీ మీరు ఎంత మంచి ముహూర్తంలో పెళ్ళి చేసినా,బహుశా ఇట్ల పెళ్ళి అయిన వెంటనే అబద్ధం చెప్పించడం వల్లే నేమో ఎక్కువ పెళ్లిళ్లు కులవుతున్నాయ్"అన్నాను నవ్వుతూ

దానికి పూజారి గారు మొహం మాడ్చు కున్నారు

అందరు ఇలా చేస్తారని కాదు, నిజానికి ఆ రోజు పూజారి గారు ఎందుకు అరుంధతి నక్షత్రాన్ని చూడాలో వివరంగా చెప్పి ఉంటె అంతగా ఆ అప్రస్తుత ప్రసంగం జరిగేది కాదు .

మన పెళ్ళిలో చదివే వేద మంత్రాలలో ఎంతో నిగూఢమైన అర్ధం దాగి ఉంది .కాని దాని ఎవ్వరు విప్పి చెప్పారు .

ఈ మధ్య ఓ పల్లెటూరిలో పెళ్ళికి వెళ్ళా .పెళ్లి రాములవారి గుడిలో .పెళ్లి చేయించేది కూడా ఆ గుడిలో పుజారిగారే .ఆయన పేరు రమణయ్య పంతులు . అక్కడి స్కూల్ లో పనిచేస్తారట .ఉద్యోగం భుక్తి కోసం , సద్యోగం భక్తి కోసం అంటారు అయాన .

మాములుగా అయితే పెళ్లి తతంగం అంతా గంటా గంటన్నరలో ముగించి వెళ్ళిపోతున్నారు పూజార్లు . కాని రమణయ్య గారు మాత్రం ముందు ఓ అరగంట అసలు పెళ్లి మంత్రాలలో అర్ధం ఏమిటో వివరంగా అందరికి చెప్పాడు ఎలాగైనా స్కూల్ టీచర్ కదా . పెళ్ళికి వచ్చిన ముసలి ముతక కుడా నోరు అప్పగించి విన్నారు ఎందుకంటే .వాళ్ళకు కుడా తెలియదు ఆ మంత్రాలకు అర్ధం .

నిజం గానే మనం అందరం పెళ్ళికి వెళతాము , ఎంత సేపటికి భోజనాల మీదనే ధ్యాస

## సెటైర్



ఉంటుంది తప్ప అసలు పెళ్లి మంత్రాలకు అర్థం ఏమిటో తెలుసుకోవాలని ఎవ్వరికి ఉండదు .ఆ అర్థం తెలుసుకుంటే ఇన్ని జంటలు కోర్టు మెట్లు ఎక్కవు .

రమణయ్య గారు ఓ అరగంట మంత్రాలు చదివి , వధూవరుల చేత జీలకర్ర బెల్లం పెట్టించి ..అందరిని ఆశీర్వదించమని చెప్పి తను కాస్త విశ్రాంతి తీసుకున్నారు . అంటే ఇంటర్వెల్ అన్న మాట .

వధువరులను బట్టలు మార్చుకోమని చెప్పి ఈ లోపు , భంధువులందరికీ జీల కర్ర బెల్లం అసలు ఎందుకు పెడతారు అందులో దాగిన మర్మం ఏమిటో వివరంగా చెప్పారు .

జీలకర్ర: జీర దండం (జీలకర్ర) అంటే జీవనానికి ఆధారం అని అర్థం. ఇది జీవనానికి అవసరమైన ప్రేమ, స్నేహం మరియు ఐక్యతను సూచిస్తుంది.

బెల్లం: గుడం (బెల్లం) అంటే నిద్ర, మత్తు, లేదా పరవశం అని అర్థం. ఇది దాంపత్య జీవితంలో వచ్చే ప్రేమ, ఆనందం మరియు సంతోషాలను సూచిస్తుంది.

సాంకేతిక /ఆరోగ్య కారణం: జీలకర్ర బెల్లం మిశ్రమం యొక్క భౌతిక స్వభావం, అది కలిసిపోవడానికి మరియు ఒకరికొకరు తోడుగా ఉండడానికి సూచిస్తుంది.

పారమార్థిక కారణం: జీలకర్ర బెల్లం పెట్టినప్పుడు, వధూవరులు ఒకరికొకరు చూసుకోవడానికి తెరను తొలగిస్తారు. ఇది ఒకరి జీవితంలోకి ఒకరు అడుగుపెట్టి, జీవితాంతం ఒకరికొకరు తోడుగా నిలుస్తామని ఇచ్చిన వాగ్దానానికి ప్రతీక.

ఓ అరగంట తరువాత వధువరులను పిలిచి మళ్ళీ పెళ్లి తంతు కొనసాగించారు .పెళ్లి కొడుకు చేత తాళి కట్టించి మూడుముళ్ళు ఎందుకు వేస్తారో వివరించారు .

పెళ్లిలో మంగళసూత్రానికి మూడు ముళ్లు వేయడం అనేది మూడు శరీరాలకు (అంతర్, బాహ్య, కారక) ప్రతీకగా ఉంటుంది. మూడు శరీరాల కలయిక: ఒక్కో ముడి ఒక్కో శరీరానికి సూచికగా పరిగణించబడుతుంది:

అంతర్ శరీరం (ఆత్మ): ఇది ఆత్మను సూచిస్తుంది.

బాహ్య శరీరం: ఇది భౌతిక శరీరాన్ని సూచిస్తుంది.

కారక శరీరం: ఇది ఆత్మకు సంబంధించిన శారీరక చర్యలు మరియు జీవితాన్ని సూచిస్తుంది.

ఆ తరువాత ఇద్దరి చేత ఏడడుగులు వేయించారు .ఒక్కో అడుగు వేసేటప్పుడు ఇద్దరిచేత ప్రమాణం చేయిస్తు దానికియా దం చెప్పారు .

మొదటి అడుగు: ఆహారం, పోషణ: భార్యాభర్తలుగా ఒకరికొకరు ఆహారం, పోషణను అందిస్తామని, ఇంటి

బాధ్యతలను సమానంగా పంచుకుంటామని ప్రమాణం చేస్తారు.

రెండవ అడుగు: శక్తి, సమృద్ధి: శారీరక, మానసిక బలాన్ని పెంచుకోవడానికి ఒకరికొకరు సహకరించుకుంటామని, జీవితంలో సవాళ్లను కలిసి ఎదుర్కొంటామని ప్రమాణం చేస్తారు.

మూడవ అడుగు: సంపద, శ్రేయస్సు: ధన సంపద, ఆధ్యాత్మిక శ్రేయస్సు కోసం కలిసి కృషి చేస్తామని ప్రమాణం చేస్తారు.

నాల్గవ అడుగు: కుటుంబం, సామరస్యం: కుటుంబానికి, ఇంటికి అంకితభావంతో ఉంటామని, కుటుంబ విలువలను గౌరవిస్తామని ప్రమాణం చేస్తారు.

ఐదవ అడుగు: సంతానం, వారసత్వం: సత్సంతానాన్ని పొంది, వారిని సన్మార్గంలో నడిపిస్తామని ప్రమాణం చేస్తారు.

ఆరవ అడుగు: ఆరోగ్యం, సుదీర్ఘ జీవితం: జీవితాంతం ఒకరికొకరు తోడుగా ఉంటామని, సుదీర్ఘమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతామని ప్రమాణం చేస్తారు.

ఏడవ అడుగు: స్నేహం, సహజీవనం: వైవాహిక బంధం స్నేహం, పరస్పర అవగాహనతో కొనసాగేలా చూసుకుంటామని, ఎల్లప్పుడూ నిజమైన స్నేహితులుగా ఉంటామని ప్రమాణం చేస్తారు.

ఆ తరువాత మళ్ళీ ఓ అరగంట బ్రేక్ ఇచ్చి తలంబ్రాల కార్యక్రమ మొదలు పెట్టారు .అసలు తలంబ్రాలు ఎందుకు పోసుకోవాలి అని అక్కడ ఉన్న వాళ్ళను అడిగారు .ఎవ్వరు సమాధానం చెప్పలేదు . మొదట తలంబ్రాలను కొబ్బరి కుడకలో పోసి, నేతిలో ప్రోక్షించి వధూవరులకు అందిస్తూ 'కపిల గోవులను స్మరించి, దానం, పుణ్యం చేయాలని, శాంతి, పుష్టి, తుష్టి వృద్ధి కలగాలని, విఘ్నాలు తొలగి ఆయుష్మ, ఆరోగ్యం, క్షేమం, మంగళం కలగాలని, సత్కర్మలు వృద్ధి చెందాలని, నక్షత్రాలు, సోముని వల్ల దాంపత్యం సజావుగా సాగి, సుఖశాంతులు కలగాలని' మంత్ర పఠనం చేస్తారు

ఇలా దాదాపు 4 గంటల పైన సాగింది పెళ్లి .ఈరోజుల్లో ఎవరు ఇలా చేసుకుంటున్నారు ఇలా .అందుకనే నాలుగు రోజులకే గొడవలు మొదలవుతున్నాయి .అర్ధం తెలిసి పెళ్లి చేసుకుంటే ..ఆ బంధాన్ని ఎన్నటికి వీడం , ఇద్దరి మధ్య గొడవలు ఎన్నటికి రావు .

ఉంటా మరి ...

★★★





# శని శింగనాపూర్

. శని దేవుని ప్రస్తావన వచ్చినప్పుడల్లా మనలో చాలా మందికి మహారాష్ట్రలోని శని సింగ్నాపూర్ పేరే గుర్తుకొస్తుంది. ఈ ప్రసిద్ధ శని దేవాలయం మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లాలోని శింగనాపూర్ గ్రామంలో ఉంది. ఈ ఆలయానికి దేశంలోని నలుమూలల నుంచి శని దేవుని అనుగ్రహం కోసం వస్తారు. ఈ ఆలయంలోని విశేషాలు ఏమిటంటే ఇక్కడ శని దేవుడిని దర్శించుకోవడం వల్ల ఒక్కరోజులో శని దోషాలన్నీ తొలగిపోతాయి. ఈ ఊళ్లో ఏ ఇంటికి తలుపులు ఉండవు. ఒకవేళ ఉన్నా వాటికి తాళాలే వేయరు. ఎందుకంటే న్యాయాధిపతి అయిన శనిదేవుని మహిమ వల్ల ఇక్కడ దొంగతనాలు జరగవని అక్కడ ప్రజల నమ్మకం. శని దేవుడికి భయపడి దొంగలు ఇక్కడ ఎలాంటి చెడు పనులు చేయరని చాలా మంది చెబుతారు.

దేశ రాజధాని ఢిల్లీలోని ఛతర్ పూర్‌లో మరో ప్రసిద్ధ శని ధామ్ దేవాలయం ఉంది. ఇక్కడ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన శని దేవుడి విగ్రహాన్ని మనం చూడొచ్చు. శని దేవుడిని ఆరాధించేందుకు సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు ఇక్కడికి వస్తుంటారు. ఈ ఆలయాన్ని సందర్శిస్తే శని దోషం తొలగిపోతుందని చాలా మంది నమ్ముతారు. ఈ ఆలయ ప్రాంగణంలో పురుషులు స్నానం చేసి దేవుడికి ఆవాల నూనె సమర్పిస్తారు. ఈ దేవాలయం



దేవాలయం ఉంది.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మధుర జిల్లాలోని క్రిష్ణా నగర్‌లో ఉంది. కోసిలోని ఈ శని దేవాలయాన్ని కోకిలావనంగా పిలుస్తారు. ఈ ఆలయంలో ఏడు శనివారాలు శనీశ్వరుడికి ఆవాల నూనె నైవేద్యంగా సమర్పిస్తే శని దోషం తొలగిపోతుందని చాలా మంది నమ్ముతారు. కేవలం తైలం సమర్పించినా కొన్ని రకాల దోషాలు తొలగిపోతాయి. పురాణాల ప్రకారం, ఈ ప్రాంతంలో శ్రీక్రిష్ణుడు కోకిల రూపంలో శనికి దర్శనమిచ్చినందున ఈ ఆలయాన్ని కోకిల వనం అని పిలుస్తారు.

ఈ శని దేవుని ఆలయం తమిళనాడు రాష్ట్రంలోని తంజావూర్ జిల్లాలో ఉంది. రెండు నదుల మధ్య ఉన్న ఈ ఆలయంలో శనితో పాటు శివుడిని పూజిస్తే శని దోషం తొలగిపోతుందని చాలా మంది నమ్ముతారు. శని దేవుని స్థానం మారినప్పుడు ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.


కర్నాటక రాష్ట్రంలోని తుమ్‌కూర్ జిల్లాలో ఈ దేవాలయం ఉంది. ఈ ఆలయం ప్రత్యేకత ఏమిటంటే శని దేవుడు కాకిపై కూర్చుని ఉంటాడు. శాస్త్రాల ప్రకారం, శని దోషం ఉండేవారు శని జయంతి వేళ శనీశ్వరుడిని పూజిస్తే సమస్యలన్నీ దూరమవుతాయి. ఈ నమ్మకంతో శని దేవుని దర్శనం కోసం పెద్ద సంఖ్యలో ప్రజలందరూ వెళ్తుంటారు.

★★★



# ఒకే ఒక తప్పు






ఒకప్పుడు మొబైల్ ఫోన్ కు పర్యాయ పదంగా మారింది నోకియా మొబైల్ ఫోన్.మొబైల్ ఫోన్‌లపై సర్వే కోసం 2000ల ప్రారంభంలో ఆదరణ పొందిన ఒక్కసారిగా ఎందుకు విఫలమైంది..? స్మార్ట్‌ఫోన్ మార్కెట్ లో కేవలం 1శాతం వాటాతో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతోంది నోకియా కంపెనీ. పదేళ్ల క్రితం మొబైల్ ఫోన్‌ల పదానికి దాదాపు పర్యాయపదంగా ఉండేది. అవును నోకియా అంత పెద్దగా హిట్ అయింది మరి. ఒక దశాబ్దంలో అత్యధికంగా అమ్ముడైన బ్రాండ్ గా మారింది నోకియా. తక్కువ ధరలకే డిఫరెంట్ మోడల్స్ ను రూపొందించడం ద్వారా ఇది మార్కెట్ లోని అన్ని వర్గాలకు సేవలందించగలిగింది. ప్రస్తుతం నోకియా దీన స్థితికి పడిపోయింది. ఒకప్పుడు ఎంతో బాగా విజయవంత మైన నోకియా సంస్థ ఎలా? ఎందుకు విఫలమైంది ? అసలు నోకియా వైఫల్యానికి దారితీసిన కారణాలు ఏమిటి? అనేది తెలుసుకుందాం.

పల్ప్ మిల్ నుంచి టెలికాం దిగ్గజం వరకు నోకియా తన విజయ పరంపరను కొనసాగించింది. మరే ఇతర మొబైల్ కంపెనీ లేనివిధంగా నోకియా రాణించింది. నోకియా ప్రపంచం లోని మొట్టమొదటి మొబైల్స్ ఫర్ గ్లోబల్ సిస్టమ్ (GSM) ఫోన్‌ను1992లో ప్రారంభించింది.1998లో నోకియా 1011 మోడల్ ఫోన్ ను మార్కెట్ లోకి ప్రవేశపెట్టింది. అనతి కాలంలోనే నోకియా కంపెనీ మోటరోలాను అధిగమించి అత్యధికంగా అమ్ముడైన మొబైల్ ఫోన్ కంపెనీగా అవతరించింది. 2007లో Nokia ప్రపంచవ్యాప్త మార్కెట్ లో 49.4శాతం వాటా ఉంది, ఇది ప్రపంచంలోనే అత్యధికం.

# ఒకే ఒక తప్పు

ఇది మొబైల్ పరిశ్రమను అర్థం చేసుకుంది. మళ్ళీ ఈ రోజు వరకు ఏ కంపెనీ కూడా ఇంతటి విజయాన్ని సాధించలేక పోయింది.

Nokia పతనం 2007కి ముందే ప్రారంభమైంది. ఇది కేవలం మేనేజ్ మెంట్ తప్పిదమే. నోకియా వైఫల్యానికి అదే కారణమైంది. లో మార్పు 2006లో, జోర్మా ఒల్లిలా స్థానంలో ఒల్లి-పెక్కా కల్లాస్వువో CEOగా నియమితులయ్యారు. కొత్త నిర్వహణ Nokia స్మార్ట్‌ఫోన్‌లు, ప్రాథమిక ఫోన్ కార్యకలాపాలను విలీనం చేసింది, వారు కొత్త సాంకేతికతతో ప్రయోగాలు చేయడం కంటే సాంప్రదాయ ఫోన్‌లపై తగ్గాయి. నోకియా మొబైల్‌లు 2G టెక్నాలజీ 3G టెక్నాలజీతో రన్ అవుతుండగా Apple సరికొత్త అప్ డేటెడ్ వెర్షన్ ను తీసుకొచ్చింది. 2008లో గూగుల్ ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ (OS) ని ప్రారంభించింది. ఈ సమయానికి ఆపిల్ iOS




ఒక దశాబ్దానికి పైగా మొబైల్ పరిశ్రమపై ఆధిపత్యం చెలాయించిన తరువాత అమ్మకా లు బాగా తగ్గాయి. ఇది అంతర్గత నిర్ణయాలు, మార్కెట్ ట్రెండ్స్ రెండింటి ఫలితంగా తీవ్రంగా ప్రభావం పడింది. ది టాప్ మేనేజ్‌మెంట్ ఎక్కువ దృష్టి పెట్టారు. ఆపిల్ సంస్థ స్మార్ట్‌ఫోన్ మాన్యుఫ్యాక్చరింగ్ లోకి అడుగుపెట్టింది. ఐకానిక్ ఐఫోన్‌ను విడుదల చేసింది. దీంతో Nokia ఫోన్ల అమ్మకాలు గణనీయంగా ప్రజాదరణ తో దాని అమ్మకాలు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. ముప్పును పరిష్కరించడానికి, నోకియా ఆండ్రాయిడ్‌కి మారాలి, కానీ అది చేయలేదు,

## ఒకే ఒక తప్పు



పాత Symbian OSతో ఫోన్‌లను తయారు చేయడం కొనసాగించింది. కొత్త ఫోన్‌ల విడుదలలో జాప్యం: 2010లో, నోకియా N97ని ప్రకటించింది, కానీ విడుదల ఆలస్యమైంది. అదే సమయంలో మార్కెట్ ట్రెండ్ తో పోటీ పడడంలో విఫలమైంది.

2010లో ఒల్లి పెక్కాను CEO స్థానం నుంచి తొలగించారు. మైక్రోసాఫ్ట్ నుంచి స్టీఫెన్ ఎలోప్ అతని స్థానంలో చేరారు.మైక్రోసాఫ్ట్‌తో భాగస్వామ్యం: 2011లో, క్షీణిస్తున్న మార్కెట్ వాటాను ఎదుర్కోవడానికి నోకియా విండోస్ ఫోన్‌ను తయారు చేసేందుకు మైక్రోసాఫ్ట్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది, సింబియన్ , మీగో వంటి పాత OSలను వదిలివేసింది. 2012లో Windows ఫోన్ ప్రారంభమైనప్ప టికీ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌పై ప్రభావం చూపడంలో విఫలమైంది. గూగుల్ ప్లేస్టోర్ , యాపిల్ స్టోర్‌లతో పోలిస్తే విండోస్ స్టోర్‌లో కొన్ని అప్లికేషన్‌లు ఉండటం దీని వెనుక ప్రధాన కారణం. మైక్రోసాఫ్ట్ కొనుగోలు: 2014లో నోకియా దివాలా తీయడానికి సిద్ధమైంది. నోకియా వైఫల్యానికి దారితీసిన అనేక కారణాలు చాలానే ఉన్నాయి. వాటిలో కొన్ని ప్రధాన కారణాలు ఉన్నాయి. అవేంటంటే లేటెస్ట్ టెక్నాలజీ ని అడాప్ట్ చేసుకోవడంలో విఫలమైంది. హార్డ్‌వేర్ కంటే సాఫ్ట్‌వేర్‌కు ఎక్కువ డిమాండ్ ఉందని తెలిసినప్పటికీ, నోకియా వారి పాత మార్గాలకే కట్టుబడి ఉంది. మారుతున్న మార్కెట్ ట్రెండ్స్ కు అనుగుణంగా లేదు. నోకియా తమ తప్పును గుర్తించినప్ప టికే వినియోగదారులు ఆండ్రాయిడ్ , ఆపిల్ ఫోన్‌లకు మారి పోయారు. ఇలా పలు కారణాల వల్ల చివరికి నోకియా ఫెయిల్ అయ్యింది.

★★★



## “తన చావును తాను చూడాలని “

కొన్ని విచిత్రాలను మనం నమ్మలేము. నమ్మకపోయినా అవివిచిత్రాలే. వింత మనస్తత్వాలే. కొద్దీ మందికి మాత్రమే ఉన్న కోరికలాగే ఓ రిటైర్డ్ మిలటరీ అధికారికి ఒక కోరిక కలిగింది. తను చనిపోతే ఎంతమంది తనను చూసేందుకు వస్తారు అని తెలుసుకోవాలని ఆసక్తి కలిగింది. ఎంతమంది తనకు నివాళులర్పిస్తారు ..? తన బంధువుల్లో ఎంతమంది తనను చూసి కన్నీరు పెడతారు ..? చనిపోయాక తన గురించి ఏమనుకుంటారో తెలుసుకోవాలని ఆత్రుత పడ్డాడు. ఆతృత పడడమే తరువాయి ఇంట్లో కొన్ని కీలక ప్రదేశాల్లో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకున్నాడు. జరిగేదంతా మాటలతో సహా రికార్డ్ చేసుకోవాలని, ఆ తర్వాత చూసుకోవాలనేది అతడి కోరిక.

ఈ విచిత్రమైన కోరిక ఎక్కడిదో కాదు, మన దేశంలోనే జరిగింది. బీహార్ రాష్ట్రంలోని గయలో 74 ఏళ్ల రిటైర్డ్ మిలటరీ అధికారి ఈ విచిత్రమైన సాహసానికి పాల్పడ్డాడు. తాను చనిపోయినట్టు తనే అందరికీ సమాచారాలు పంపించి అంత్యక్రియలకు కావలసిన ఏర్పాట్లు అన్నీ కూడా ముందుగానే చేసుకున్నాడు. ఈ వార్త తెలిస్తే ఎవరు తన గురించి బాధపడతారు, ఎవరు తనను చూసేదానికి వస్తారు, వచ్చినప్పుడు ఏమి తెస్తారు, తనకి ఎలా శ్రద్ధాంజలి ఘటించారు అని చూసుకోవాలని అతని కోరిక. మోహన్లాల్ అనే ఈ రిటైర్డ్ మిలటరీ అధికారి శవపేటికలో పడుకుని తెల్ల గుడ్డ కప్పేసుకున్నాడు. అక్కడి నుంచి సీక్రెట్




గా కొన్ని రంధ్రాల ఏర్పాటు చేసుకొని తన అంతిమయాత్ర సాగుతున్నప్పుడు కూడా వీధుల నుంచి పోతున్నప్పుడు ఎవరెవరు తనను చూస్తున్నారు ఇవన్నీ కూడా గమనిస్తూ ఉన్నాడు.

ఆ తర్వాత స్మశాన వాటిక వద్దకు వెళ్ళిన తర్వాత లేచికూర్చున్నాడు. తను చనిపోలేదని తను చనిపోయిన తర్వాత తను చూసేందుకు ఎవరు వస్తారు ఒకసారి చూసుకుందామని ఇలా నాటకం ఆడినని చెప్పాడు. తాను దేశం కోసం జీవితాన్ని అర్పించానని జీవితాంతం సైన్యంలో పనిచేశానని, ఇప్పుడు దేశం కోసం పని చేసిన తనను చూసేందుకు ఎవరు వస్తారో చూసుకోవాలి అన్న కోరిక కలిగిందని ఇది కొంతమందికి విచిత్రము వికృతమే అనిపించినప్పటికీ, తనకు సమంజసం అని మోహన్లాల్ చెబుతున్నాడు. వృద్ధాప్యం వచ్చిన తర్వాత కొంతమందిని బంధువులు మిత్రులు సన్నిహితులు లేదా తన దగ్గర సహాయం పొందిన వారు కూడా మర్చిపోతారని, కనీసం మృతదేహాన్ని చూసి నివాళులర్పించేందుకు కూడా రారని అలాంటి పరిస్థితులు తనకు ఉన్నాయా లేదా అని తెలుసుకునేందుకే ఇలాంటి పని చేశానని చెప్పాడు.

★★★





## వ్యక్తి నుంచి ..వ్యవస్థగా



# "విజ్ఞాన్ రత్తయ్య "

ఆయన స్థాపించిన విద్యాసంస్థ 'విజ్ఞాన్'– ఎంతగా ప్రాచుర్యం పొందిందంటే లావు రత్తయ్య పేరు విజ్ఞాన్ రత్తయ్యగా మారిపోయింది. ఇదంతా 32 సంవత్సరాల వయసుకే! లెక్చరర్ ఉద్యోగం ఇవ్వటానికి నిరాకరించిన పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మరో ఇరవై ఏళ్ళ తర్వాత ఆయనను సాదరంగా ఆహ్వానించింది. సెక్రటరీ స్థానంలో కూర్చోబెట్టింది. అపురూపమైన ఈ అనుభవాన్నీ, ఊహించని మలుపులనూ, సాధించిన విజయాలనూ నెమరువేసుకోవటంతో మొదలవుతుంది ఈ రచన.

ఆ రకంగా ఇది ఒక గెలుపు గాథ కూడా! సాధారణ అధ్యాపకునిగా జీవితం ఆరంభించి... విద్యారంగంలో పెనుమార్పులకు కారకుడై... విశ్వవిద్యాలయ ఛైర్మన్ గా ఎదగడం చిన్నవిషయమేమీ కాదు. 'వ్యక్తే వ్యవస్థగా మారిన అద్భుతమిది' అంటారు సినీ గేయ రచయిత భువనచంద్ర తన ముందుమాటలో.

పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు తమ ఆదాయంలో అత్యధిక భాగం వెచ్చించటం మనకిప్పుడు తెలుసు. కానీ మూడు దశాబ్దాల క్రితం తెలుగునాట ఇలాంటి భావన పాదుకొల్పటానికి కారకులైనవారిలో రత్తయ్య పేరును ప్రముఖంగా చెప్పుకోవాలి. పిల్లలు చదువుకుంటే తమ సామాజిక ఆర్థిక స్థితిగతుల్లో మార్పు వస్తుందని మధ్యతరగతి తల్లిదండ్రులు స్పష్టంగా గుర్తించారు. అందుకే... 'ఆంధ్రప్రదేశ్ లో విద్యారంగం చరిత్ర నమోదయితే గనక కనీసం ఒక అధ్యాయం నాకు కేటాయించవలసిందేనని నాకో దృఢ నమ్మకం. ఇది గర్వం అని పాఠకులెవరైనా అనుకోవచ్చు. కానీ అది గర్వం కాదు– నేను చేసిన కృషిపై నాకున్న నమ్మకం' అంటారాయన.

1977 ప్రాంతాల్లో ఎంసెట్ కోచింగ్ కు గుంటూరు 'రవి కళాశాల' అధినేత సీవీఎన్ ధన్ (చెన్నావఝుల విశ్వనాథన్) కు విపరీతమైన పేరు. రాష్ట్రం నలుమూలల నుంచీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో అక్కడికి వచ్చేవారు. దానికి పోటీగా మరో కేంద్రం స్థాపించాలనే ఆలోచన కూడా దుస్సాహసం అనుకునే పరిస్థితి. అలాంటిది పాతికేళ్ళ





## వ్యక్తి నుంచి ..వ్యవస్థగా

వయసులో చేతిలో వెయ్యి రూపాయిలైనా లేని రత్తయ్య ఎంసెట్ కోచింగ్ సెంటర్ మొదలుపెట్టారు! అలా విజ్ఞాన్ సంస్థ పుట్టింది. కాన్సెప్టులు క్షుణ్ణంగా చెప్పడం, విద్యార్థుల లెర్నింగ్ లకు పెద్దపీట వేయటం చేశారు. ధన్ ను ఏకే 47తో, తనను చెక్క తుపాకీతో పోల్చుకున్న రత్తయ్య తన చెక్క తుపాకీ గురితప్పలేదని చమత్కరిస్తారు. వరుస విజయాలతో ఇక వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. తర్వాతి కాలంలో రవి కళాశాల ప్రాభవం అడుగంటి ధన్ ఒంటరిగా మిగిలిపోయారు. ఆయన అలా డీలాపడిపోవటం చూడలేని రత్తయ్య ఉదాత్తంగా స్పందించిన తీరు ప్రత్యేకంగా ప్రస్తావించదగ్గది. ముందుగా చెప్పకుండా ఆయనకు ఘన సన్మానం ఏర్పాటు చేసి అమితంగా సంతోషపెట్టారు.

నాగార్జునసాగర్ ఏపీఆర్ జేసీ ప్రేరణతో 1983లో రత్తయ్య తొలి ప్రైవేటు రెసిడెన్షియల్ కళాశాలను స్థాపించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకూ ప్రాధాన్యమిచ్చి విద్యార్థులు ఒత్తిడి బారిన పడకుండా, ఆనందంగా చదువుకుని, మెరుగైన ర్యాంకులు సాధించేలా తీర్చిదిద్దారు. ఈ పరిణామం రాష్ట్రంలోని విద్యావ్యవస్థ తీరుతెన్నులనే మార్చేసింది. అయితే కాలక్రమంలో కార్పొరేట్ కళాశాలల్లో విద్య ఇరుకిరుకు భవనాల్లో సాగుతూ, ర్యాంకుల కోసం రుబ్బుడు కార్యక్రమాలు మొదలయ్యాయి. ఈ వ్యవస్థకు ఆద్యుడిగా రత్తయ్యకు ఈ దుష్పరిణామాలపై ఆవేదన ఉంది. అన్యాయాలు చేయకుండా, ఇతరులకు ఉపయోగపడే పనిచేస్తూనే మనం కూడా ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థానాలకు ఎదగొచ్చు అని చెప్పడానికి తన జీవితం వంద శాతం కాకున్నా చాలావరకు ఉదాహరణగా నిలబడుతుందంటారు.

★★★★





# మెడికల్ రిపోర్ట్స్

వెంపరాల దుర్గా ప్రసాద్

శ్రీనివాసరావు కి కంగారు ఎక్కువ. ఏ విషయం అవతలి వాళ్ళు పూర్తిగా చెప్పే దాక వినడు. ఈ లోపలే సమాధానం ఇచ్చేస్తూ ఉంటాడు. ఈ విషయం లో భార్య అలివేలుతో తరచూ గొడవలు కూడా అవుతూ ఉంటాయి.

రెండు రోజులుగా అతనిలో హుషారు కరువయింది. పరధ్యానం గా ఉంటున్నాడు. అలివేలుకి కూడా చాలా బాధ గా వుంది. మొగుడిని ఆవిడ ఎప్పుడూ అలా చూడలేదు. అతను అలా ఉండడానికి కారణం వుంది లెండి. అందుకే అలివేలుకి కూడా టెన్షన్ గా వుంది.

అలివేలు కి అప్పుడప్పుడు షుగర్ పెరిగి, బీ పీ. రైజ్ అయ్యి, నీరసం, కళ్ళు తిరగడం లాంటి సమస్యలు రావడం, డాక్టర్ దగ్గరకు పరుగెడుతుండడం అలవాటే. కానీ, శ్రీనివాసరావు కి ఏ ఆరోగ్య సమస్యలు లేవని హాయిగా ఊపిరి పీల్చుకునేది. నిజానికి శ్రీనివాసరావు కి ఏ ఆరోగ్య సమస్యలు లేవు కానీ, ఏడాదికి ఒక సారి ఫుల్ బాడీ చెక్ అప్ చేయించుకోవడం అలవాటు.

ఆమెకి కొద్దిగా అనారోగ్య సమస్యలు ఉండడం తో తరచూ బీపీ, షుగర్ టెస్టులు చేయిస్తూ ఉంటాడు. ఈ మధ్య తన కొలీగ్ ఒకతను హార్ట్ ఎటాక్ తో పోవడం తో శ్రీనివాసరావు కొద్దిగా షాక్ అయిన మాట వాస్తవం. ప్రతి చిన్న బాధ పెద్దదిగా కనపడుతోంది.

ఓ వారం రోజులుగా గుండెల్లో ఏదో పొడుస్తున్నట్లు, ఎడమ చెయ్యి లాగుతున్నట్లు ఫీల్ అవుతున్నాడు. అదే విషయం అలివేలు తో చెప్పేడు.

మొగుడి ఆరోగ్యం మీద నమ్మక మున్న అలివేలు పెద్దగా పట్టించుకోలేదు.

" ఈ మధ్య వరసగా పెళ్ళిళ్ళకి వెళ్లి వచ్చేరు, గృహప్రవేశాలకి వెళ్ళేరు, ఆ భోజనాలకి మీకు గ్యాస్ పట్టి ఉంటుంది. అంతకంటే ఏమీ ఉండదు లెండి. మళ్ళీ నెలలో డాక్టర్ పీ.వీ.రావు గారు ఫారెన్ నుండి వస్తారుట, మా అన్నయ్య చెప్పేడు. అప్పుడు జనరల్ చెక్ అప్ చేయించుకుందురు గాని".. అంది.

డాక్టర్ . పీ.వీ.రావు విశాఖపట్నం లో పేరు మోసిన కార్డియాలిజిస్టు. ఒక పెద్ద కార్పొరేట్ హాస్పిటల్ లో పనిచేస్తాడు. రెండు వీధుల తర్వాత వుండే అలివేలు అన్న, వదిన అయన దగ్గర చూపించుకుంటారు. అందుకని అలివేలు కి ఆ డాక్టర్ మీద బాగా నమ్మకం.

కానీ కంగారుగా వున్న శ్రీనివాసరావు కి ఆ మాటలు రుచించలేదు.

" పిచ్చి మొహమా.. డాక్టర్ వచ్చేదాకా జబ్బులు ఆగుతాయా?"

రెండు రోజుల నుండీ గుండె దడగా ఉన్నట్లు వుంది . ఎందుకయినా మంచిది, నేను మన దగ్గర లో వున్న లాబరేటరీ వెళ్లి కొన్ని పరీక్షలు చేయిస్తాను.. అన్నాడు.

మనసులో అనుమానం పెరిగితే, కొత్త జబ్బులు కూడా అనిపిస్తూ ఉంటాయి. అది మానవ నైజం.

అలివేలు కి అర్ధం అయింది.. " మొగుడికి కంగారుగా వుంది, ఇంక తన మాట వినడు " అని.

ఇంకేమీ చేయలేక, సరే అంది.

దాంతో పరగడుపున అన్ని టెస్టులు చేయించుకుని వచ్చేడు దగ్గర లోని లాబరేటరీ లో. ఇంటికి వచ్చేసరికి 11 గంటలు అయింది. నీరసంగా వున్నాడు. ఆఫీస్ కి సెలవు కూడా పెట్టేసేడు.

గబా గబా కాఫీ ఇచ్చి, స్నానానికి వేణ్ణీళ్ళు పెట్టింది. భోజనం అయ్యేక ఓ గంట పడుకున్నాడు. ఫోన్ లో KGH దగ్గర ఓ హాస్పటిల్ లో జనరల్ ఫిజీషియన్ దగ్గర అపోయింట్మెంట్ కూడా తీసుకున్నాడు. ఈ రోజు సాయంత్రం 6 గంటల కి అపోయింట్మెంట్ దొరికింది.

రిపోర్ట్స్ ఎన్నింటికి వస్తాయి? అని అడిగింది అలివేలు.

సాయంత్రం 4 గంటలు కి రమ్మన్నాడు.. అన్నాడు. 4 కి పది నిముషాల ముందే ల్యాబ్ దగ్గరికి వెళ్ళిపోయాడు. సాయంత్రం 6 గంటలకు.. అంటే అతను 5.30 కల్లా హాస్పిటల్ కి వెళ్ళాలి కదా..అదీ శ్రీనివాసరావు కంగారు.

ల్యాబ్ తలుపులు తీసి వున్నాయి.

ఎప్పుడూ చూసే టెక్నీషియన్ సింహాచలం కనపడలేదు. ఆ ల్యాబ్ కి, తరచూ భార్య టెస్టుల కోసం వెళ్లడం అలవాటు

అతనికి. ఒక్కోసారి టెక్నీషియన్ డోర్ సర్వీస్ కోసం వెళ్లి వస్తూ ఉంటాడు. రెసెప్షనిస్ట్ శ్రీ లేఖ మొబైల్ లో చాలా బిజీ బిజీ గా వుంది. అది శ్రీనివాసరావు కి తెలిసిన విషయమే.. ఆ అమ్మాయి వుద్యోగం కంటే మొబైల్ లో ఎక్కువ ఉంటుంది అనుకుంటూ వుంటాడతను.

ఈ రోజు శ్రీలేఖ కుర్చీలో కూడా కూర్చోకుండా, పక్కన వున్న కిటికీ దగ్గర నిలబడి సీరియస్ గా మాట్లాడుతోంది. ఒక విధంగా తెగేలా కనపడుట లేదు ఆ సంభాషణ. ఓ 15నిముషాలు చూసాడు. టెక్నీషియన్ సింహాచలం ఏ డి ? అని అడుగుదామనుకున్నాడు. కానీ ఆ పిల్ల ఇటు తిరగదే.. ఫోన్ లో ఎవరితోనో వాదిస్తోంది.

శ్రీనివాసరావు కి చిర్రెత్తుకొచ్చింది. అసలే అతనికి సహనం తక్కువ. టేబుల్ మీద పేర్చిన ఫైల్స్ చూసాడు. రిపోర్ట్స్ డెలివరీ కోసం టేబుల్ మీద పేర్చి వున్నాయి. పై నుండి 3 వ ఫైల్ తనదే.

" అమ్మయ్య, రిపోర్ట్స్ అయి పోయాయన్నమాట" అనుకున్నాడు. రిపోర్ట్స్ కూడా ఎక్కువ పేజీలు వున్నాయి. ఫైల్ కూడా బరువు గా వుంది. ఇంక ఆగలేక పోయాడు.

ఫైల్ తీసుకుని, శ్రీలేఖ వైపు చూసి ఫైల్ తీసుకెళ్తున్నట్లు సైగ చేస్తూ, చెయ్యి ఊపాడు. ఆ అమ్మాయికి కూడా శ్రీనివాసరావు తెలిసినవాడు అవ్వడం, ఫోన్ లోంచి బయటికి రానక్కర లేదు అనుకుందేమో..., " సరే " అని తల ఊపింది. డబ్బులు ముందే కట్టించుకుంటారు కాబట్టి, బాకీ ఏమీ ఉండదని, వదిలేసింది.

ఇంటికి పరుగున వచ్చి, సంచి లో వాటర్ బాటిల్ పెట్టుకుని, పాత స్కూటర్ వేసుకుని హాస్పిటల్ కి వెళ్లి పోయాడు.

డాక్టర్ గారు రిపోర్ట్స్ చూసేడు. " నేను మిమ్మల్ని ఈ రిపోర్ట్స్ తీయించుకోమని చెప్పేనా?" అన్నాడు ఆయన పరధ్యానంగా రిపోర్ట్స్ చూస్తూ.

తన తెలివితేటలకు తెగ ముచ్చట పడిపోయి, "ఎలాగూ అడుగుతారు కదా అని ముందు జాగ్రత్తగా అన్ని టెస్టులు చేయించుకుని మీ దగ్గరకి వచ్చేను డాక్టర్ " అన్నాడు శ్రీనివాసరావు.

డాక్టర్ గారి మొహం సీరియస్ గా మారిపోయింది . " మీకు బీ పీ ఎక్కువ వుంది, షుగర్ అబ్నార్మల్, CHOLES-TRAL హై గా వుంది. ఈసీజీ కూడా తేడాగానే వుంది. " ఏం మందులు వాడుతున్నారు? " అన్నాడు.

తెల్లబోయాడు శ్రీనివాసరావు.

" అంటే అన్నీ ఒక్క సారే వచ్చేసాయా? అందుకేనా ఈ మధ్య అలా ఉంటోంది.." అని మనసులో అనుకుని, "నాకు సమస్యలు ఏమీ లేవు కదా అని మందులు ఏవీ వాడడం లేదు డాక్టర్ " అని నసిగాడు అతను.

డాక్టర్ కి వాళ్ళు మండిపోయింది. " తానా లేక శ్రీనివాసరావా డాక్టర్?"

" రిపోర్ట్స్ క్లియర్ గా చూపిస్తున్నాయి కదా..



మీరు ఉప్పు తగ్గించాలి, స్వీట్స్ మానెయ్యండి, కాఫీ లో షుగర్ వేసుకోకండి, CHOLESTROL కి రెగ్యులర్ గా మందులు వాడాలి. ఎందుకయినా మంచిది, బ్లడ్ తిన్నెర్ కూడా రాసి ఇస్తాను, వేసుకోండి..". అని ఆగేడు.

" తెలిసిన CARDIOL-OGIST కి రిఫర్ చేస్తాను. ఆయన్ని కలవండి. ఆరోగ్యం అశ్రద్ధ చేయకండి. హెల్త్ PROBLEMS రాకుండానే మందులు వాడు కోవడం మంచిది " అని పెద్ద క్లాస్ పీకాడు.

శ్రీనివాసరావు కేసి జాలి గా చూస్తూ, ఇంత పొడుగు మందుల చీటీ రాసి, ఫీజు బాగా గుంజేసి పంపేసేడు.

శ్రీనివాసరావు కి పైన ప్రాణం పైనే పోయింది. దిగాలుగా ఇంటికి వచ్చేడు. అలివేలు కి విషయం చెప్పేడు. అలివేలు కి కూడా నీరసం వచ్చేసింది. " ఇన్నాళ్లూ తనకి బాగులేక పోయినా ఈయన ఆరోగ్యం బేషుగ్గా వుంది అనుకుంది.

ఇప్పుడు ఈయనకి కూడా బాగులేక పోతే, ఇద్దరూ మంచం పడితే, చేసే వాళ్ళు ఎవరూ? " అని మనసులో కుమిలిపోయింది.

అసలే కంగారు మనిషి, తనకు ధైర్యం చెప్పక పోతే, మరీ డీలా పడిపోతాడని , " పర్వాలేదు లెండి, ఈ రోజుల్లో బీ.పీ లు, షుగర్ లు అందరికీ ఉండేవే. మీరు శ్రద్ధగా మందులు వేసుకుంటూ వుండండి. మళ్ళీ నెలలో డాక్టర్ పీ.వీ. రావు గారు అమెరికా నుండి వచ్చేస్తారు. అయన దగ్గర ఒక సారి మళ్ళీ చూపించుకుందురు గాని " అంది.

కానీ అతనికి ఆందోళన తగ్గడం లేదు. అప్పటి దాకా ఆగుతాడా?

" ఏంటీ! పీ వీ రావు గారు అమెరికా నుండి వచ్చే దాకా ఆగాలా?

రేపు రాత్రి కైలాసరావు M.D. దగ్గర అప్పాయింట్మెంట్ ప్రయత్నం చేస్తున్నాను అన్నాడు.

" ఆయనెవరండీ ? అంది అలివేలు.

"నేను వెళ్లి వచ్చిన డాక్టర్ గారికి స్నేహితుడు. మంచి CARDIOLOGIST ఈ వూళ్ళో". అన్నాడు.

" అప్పుడే అంత తొందర ఎందుకు ? ఓ సారి మా అన్నయ తో రేపు మాట్లాడి నిర్ణయం తీసుకుందాము.." అంది ఆమె.

" నీ మొహం మీ అన్నయ్య ఏమయినా డాక్టరా?" అని విసుక్కున్నాడు శ్రీనివాసరావు.

అతనికి దిగులు ఎక్కువ అయింది. ఇన్నాళ్లూ అలివేలుని వేళాకోళం ఆడేవాడిని.." నువ్వు , మీ అన్న వదినలు రోగిష్టి వాళ్ళు, నేను చూడు 60 ఏళ్ళు దగ్గర పడుతున్నా యెంత ఆరోగ్యం గా ఉన్నానో".. అని దెప్పి పొడిచేవాడిని. ఇప్పుడు వాళ్ళని అన్నందుకు,

నేను కూడా వాళ్ళ బ్యాచ్ లో చేరిపోయినట్లు అయింది. అని మనసులో అనుకున్నాడు.

ఏదో రాత్రి భోజనం అయింది అని పించేడు కానీ, మనసు నిండా ఆలోచనలు. రేపు ఆ CARDIOLOGIST తన రిపోర్ట్స్ చూసి ఏమి అంటాడా అని ఆలోచిస్తున్నాడు.

ఇంతలో కాలింగ్ బెల్ మోగింది.

శ్రీనివాసరావు కి అనుమానం వచ్చింది. రాత్రి 9 గంటల కి బెల్ కొట్టేరు అంటే, కచ్చితంగా, బావమరిది సుబ్బారావ్ అయి ఉంటాడు. ఈ పిచ్చి అలివేలు తన అన్నయ్యని పిలిపించి ఉంటుంది. అని అనుకుంటూ ముందు గదిలోకి వచ్చేడు.

వంటింట్లో పని ముగించుకుని, పడుకుందామని బెడ్ రూమ్ లోకి వస్తున్న అలివేలు కూడా కాలింగ్ బెల్ సౌండ్ కి హాల్ లోకి వచ్చింది.

ఈ లోగా తలుపు తీసేడు శ్రీనివాసరావు.

ఎదురుగా ల్యాబ్ టెక్నీషియన్ సింహాచలం కనపడ్డాడు. ఆశ్చర్య పోయేడు. " ఇదేంటి ఈ వేళప్పుడు ఇలా వచ్చేవు? అన్నాడు.

" రాక ఏం చేస్తాను సార్, మీరు ఇంకో శ్రీనివాసరావు రిపోర్ట్ ఫైల్ పట్టుకుని వచ్చేసేరు" అన్నాడు.

" లేదే, నా రిపోర్ట్స్ ఫైల్ మాత్రమే తెచ్చేను. దాని మీద బి.శ్రీనివాసరావు అని చూసి మరీ తెచ్చాను.". అన్నాడు.

" లేదు సర్, సరిగా చూసుకోండి. మీ పేరు బి.శ్రీనివాసరావు S/O సూర్య రావు. మీరు తెచ్చిన ఫైల్ బి.శ్రీనివాసరావు S/O సుందర్ రావు" .. అన్నాడు సింహాచలం విసుగ్గా.

అప్పుడు బెడ్ రూమ్ లో ఉంచిన ఫైల్ తెచ్చేడు.

" మీరు భలే వారు సార్, ఆ శ్రీనివాసరావు గారు వచ్చి నా మీద చిందులేస్తున్నారు. .. ఫైళ్లు మారిపోయాయని.. .". అన్నాడు.

" ఆ శ్రీలేఖ ఒకటీ, ఏదీ గమనించుకోదు..." అంటూ ఆ ఫైల్ తీసుకుని, వేరే ఫైల్ శ్రీనివాసరావు చేతిలో పెట్టి వెళ్లి పోయాడు సింహాచలం. శ్రీ లేఖ మొబైల్ ధ్యాస లో తప్పుగా ఫైల్ ఇచ్చింది అని అతను అనుకుంటున్నాడు.

గతుక్కుమన్నాడు శ్రీనివాసరావు. అయితే నా ఫైల్ లో రిపోర్ట్స్ నార్మల్ గానే ఉన్నాయా అనుకుంటూ ఫైల్ తిరగేయడం మొదలు పెట్టేడు.

" అన్నింట్లోనూ మీ కంగారు పోనిచ్చుకున్నారు కాదు.. అంటూ మళ్ళీ సాధించడం మొదలు పెట్టింది అలివేలు. మా అన్నయ్యకి కూడా ఫోన్ చేసి కంగారు పెట్టేసేను"... అని నసిగింది.

శ్రీనివాసరావు కి ఏమీ వినపడ్డం లేదు.. ఫైల్ పరిశీలిస్తున్నాడు అతను.




# ఫేస్ బుక్ ముర్డర్స్



## ఉసురు తీసిన ఉన్మాదం ...

. ఇన్స్టాగ్రామ్ ఓ కుటుంబాన్ని చిదిమేసింది. ఇందులో పరిచయమైన వ్యక్తితో భార్య వెళ్లి పోవడంతో భర్త ఉన్మాదిగా మారాడు. తన ముగ్గు రు పిల్లల్ని గొంతు కోసి చంపేసి ఆపై పోలీసులకు లొంగిపోయాడు. ఈ ఘటన తమిళనాడులోని తం జావూరు జిల్లా పట్టుకోట్టైలో శనివారం వెలుగు చూసింది. ఈ ప్రాంతంలోని కోయిల్ సముద్రం గ్రామానికి చెందిన వినోద్ కుమార్ , నిత్య కు పన్నెండేళ్ల క్రితం వివాహమైంది. తొలుత వినోద్ కుమార్ సొంతంగా వ్యాపారం చేయగా.. నష్టాలు రావడంతో ఫొటోగ్రాఫర్గా మారి ఆపై ఓ హోటల్లో పనికిచేరాడు.

ఈ దంపతులకు కుమా ర్తెలు ఓవియ(11), కీర్తి(8), కుమారుడు ఈశ్వర్(5) ఉన్నారు. ఆర్థికంగా నష్టపోవడంతో ఆ కుటుంబాని కి సమస్యలు ప్రారంభమయ్యాయి. అదే సమయం లో నిత్య ఇన్స్టాగ్రామ్లో పోస్టులు పెట్టడం మొద లుపెట్టింది. వాటికి ఆకర్షితుడైన మన్నార్గుడికి చెం దిన ఓ యువకుడు ఆమెను బుట్టలో వేసుకున్నాడు. ఆమె ఆర్థిక కష్టాలను గుర్తించి ఆ ఇంటికి కావాల్సిన వస్తువులను కొనిస్తూ ఆమెకు దగ్గరయ్యాడు, వీరిద్దరూ సన్నిహితంగా మెలగుతుండటాన్ని గుర్తిం చిన వినోద్కుమార్.. నిత్యను మందలించాడు. దీం తో తనకు విలాసవంతమైన జీవితం కావాలంటూ ఆ యువకుడితో నిత్య ఇటీవల వెళ్లిపోయింది.



# ఫేస్ బుక్ మర్డర్స్

ఆమెను బతిమిలాడినా తిరిగి రాకపోవడంతో విజయ్ కుమార్ మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో పెద్ద కుమార్తె ఓవియ బడి మానేసి తన చెల్లి, తమ్ముడి లాలన చూసుకునేది. క్రమంగా వినోద్కుమార్ మానసికంగా కుంగిపోతూ ఉన్మాదిగా మారాడు.

ఒక రోజు రాత్రి పకోడీని తన తమ్ముడు, చెల్లికి ఓవియ తినిపిస్తుండగా, మద్యం మత్తులో వచ్చిన వినోద్కుమార్ ఓవియ. ఈశ్వర్ ను బయటకు పంపించాడు. మరో కుమార్తె కీర్తిని తన ఒడిలో పెట్టుకుని లాలిస్తూ, క్షణాల్లో కత్తితో ఆమె గొంతు కోసేశాడు. కీర్తి



పెడుతున్న కేకలతో ఓవియ, ఈశ్వర్ ఇంట్లోకి పరుగులు తీశారు. క్షణాల్లో మిగిలిన ఇద్దరినీ గొంతుకోసి చంపేశాడు. రక్తపు మడుగులో మరణించిన పిల్ల లను చూసి ఏడుస్తూ, తన భార్యకు గుణపాఠం చెప్పేశానంటూ తాను పనిచేస్తున్న హోటల్ కు వెళ్లి ఈ విషయాన్ని చెప్పాడు. అక్కడి నుంచి మదుక్కూర్ పోలీసు స్టేషన్కి వెళ్లి లొంగిపోయాడు.

★★★






దేశవ్యాప్తంగా ఎన్నో ఆలయాలు ఉన్నాయి. అవి చారిత్రక ప్రాధాన్యం వల్లనో, స్థలపురాణ ప్రాశస్త్యం వల్లనో, వాస్తుకళ ఆకర్షణీయంగా ఉండటంతోనో ఏదో ఒక విధంగా ప్రాచుర్యం చెందుతుంటాయి. అయితే చాలా అరుదుగా కొన్ని ఆలయాలు మాత్రం వీటన్నింటితో పాటు సినిమా షుటింగుల పరంగానో, పెళ్లిళ్లు బాగా జరగడం వల్లనో బాగా ప్రాచుర్యం పొందుతాయి.. భక్తుల ఆదరణను చూరగొంటాయి.

ఇదంతా ఎందుకంటే ఇప్పుడు మనం చెప్పుకోబోయే శంషాబాద్ ( Shamshabad ) సమీపంలోని అమ్మపల్లి సీతారామచంద్ర స్వామి ఆలయం కూడా ఇదే కోవకు చెందుతుంది. ఈ ఆలయం హైదరాబాద్ ( Hyder-abad ) నుంచి 30 కి.మీ దూరంలో శంషాబాద్ బస్ స్టాప్ నుంచి 5 కి.మీ దూరంలో ఉన్న అమ్మపల్లిలో ఉంటుంది. ఇది చాలా చాలా పురాతనమైన దేవాలయం. ఈ ఆలయాన్ని 13వ శతాబ్దంలో వేంగి రాజులు నిర్మించారట. ఈ ఆలయంలోని శ్రీరాముడి విగ్రహం సుమారు 1000 ఏళ్ల క్రితం నాటిదని చెబుతారు. 7 అంతస్థుల పెద్ద గోపురంతో ఈ ఆలయం ఉంటుంది. ఈ గోపురం ద్వారం పైన విష్ణువు నిద్రిస్తున్న భంగిమలో ఉన్న పెద్ద విగ్రహం (శేషతల్పసాయి) ఉంటుంది. ఆలయం చుట్టూ పెద్ద కారిడార్.. మకర తోరణంతో కలిసి ఉన్న సీతారామ లక్ష్మణుల విగ్రహాలు ఉంటాయి. ఇక్కడ మరో ఆసక్తికర

విషయం ఏంటంటే.. సాధారంగా మనం గమనిస్తే శ్రీరాముడితో పాటు ఆంజనేయుడు గర్భగుడిలో కొలువై ఉంటాడు. కానీ ఈ గుడిలో మాత్రం గర్భగుడిలో కాకుండా శ్రీరాముడికి ఎదురుగా ఉన్న ధ్వజస్తంభం దగ్గర ఆంజనేయ స్వామి మనకు




దర్శనమిస్తాడు. ఇక ఈ దేవాలయంలో ఉన్న చాలా పురాతనమైన కోనేరు, కొబ్బరి చెట్లతో ఎటు చూసినా పచ్చదనంతో ఎంతో ఆహ్లాదంగా, అందంగా ఉంటుంది. అంతే కాకుండా పొడవాటి ప్రాకారాలు, ఎత్తయిన రాజ గోపురం కలిగి సుమారు 9 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయం ఉంటుంది. సీతమ్మవారు ఇక్కడ కొలువు తీరడంతో ఆ ఊరికి అమ్మపల్లి (Ammapally) అని పేరు వచ్చిందట. ఆలయంలోని రాములవారు కళ్యాణ రాముడు గానూ సీతమ్మవారు సంతాన ప్రదాయిని గానూ భక్తుల నుంచి పూజలు అందుకుంటున్నారు. మరో విశేషం ఏమిటంటే.. పెళ్లి కావాలనుకునే వాళ్లూ సంతానం కోసం ఎదురుచూసే వాళ్లూ ఇక్కడి సీతారాముల్ని దర్శించుకుంటే కోరికలు తీరుతాయని ప్రతీతి సినిమా గుడి.. ఇక్కడ ఒక్క షాట్ తీసినా సినిమా హిట్.. 1000 ఏళ్ల నాటి ఈ ఆలయంలో అన్నీ ప్రత్యేకతలే!

★★★★



# నమ్మకాలు- నిజాలు



## కన్ను అదిరితే ఏంటి?

ఆడవాళ్లకు ఎడమకన్ను, మగవాళ్లకు కుడికన్ను అదిరితే మంచిదని, అందుకు భిన్నంగా అదిరితే దురదృష్టమని అంటారు.

ఎడమ, కుడి, కళ్లు అదరడం, ఆడ, మగ ఇవన్నీ వాస్తవాలు, అదృష్టం, దురదృష్టం మిథ్యా పదాలు. వాటికి అర్థంపర్థం లేదు. కష్టం, లాభం, సామాజికపుటంశాలు. సంబంధం, సహేతుకం, అస్తిత్వంపరంగా వైవిధ్యం ఉండే పలు అంశాల్ని ఒకే గాటనగట్టి కలగాపులగంగా కలపడం అవివేకం. ఎక్కడో కొన్ని కోట్ల కిలోమీటర్ల దూరంలో ధూమకేతువు (తోకచుక్క (comet)) కనిపిస్తే అది గ్రామానికో, దేశానికో అశుభ సూచకం అని నమ్మేరోజులు పాతకాలంలోవి. అయినా తోకచుక్కలకు, అర్థంపర్థంలేని అశుభం, శుభాలకు లంకె పెట్టే మూఢనమ్మకం నేటికీ ప్రజల్లో కొనసాగుతోంది. అలాగే ఎన్నో వందల కాంతి సంవత్సరాల దూరం (కాంతి సెకనుకు సుమారు 3 లక్షల

కి.మీ. వేగంతో వెళితే ఒక సంవత్సరంలో కాంతి ప్రయాణించే దూరాన్ని ఓ కాంతి సంవత్సరం, light year, అంటారు.) లో ఉన్న నక్షత్రరాశుల భంగిమకు, ఇక్కడ భూమ్మీద ఉన్న మనుషుల కష్టనష్టాలకు, ఉద్యోగసద్యోగాలకు, పెళ్లిళ్లు పెటాకులకు, విదేశీ ప్రయాణాలకు లింకుపెట్టే జ్యోతిష్యశ్శాస్త్రము ఓ కుహనా శాస్త్రమే అయినా ప్రజల్లో చాలామంది వేలం వెర్రిగా రాశిఫలాలను నమ్ముతున్నారు. ఎందరో మేధో సోమరులు ఆ మూఢనమ్మకాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. అంతకన్నా ఘోరమైన విషయం ఈ ఎడమకన్ను, కుడి కన్ను అదరడాలను ఆడామగా లైంగికత్వపు లక్షణాలతో కలగలిపి, వాస్తవదూరాలైనా అదృష్ట దురదృష్ట మసాలాలను దట్టించి, ప్రజల కష్టాలనెత్తిన పులమడం.


బాగా నిద్రపోయి, సరైన విశ్రాంతి తీసుకుంటే కన్ను అదరడాలు ఉండవు. పరీక్షల మూలానో, ఇంట్లో కార్యక్రమాల వల్లనో, మరేదైనా వృత్తిపరమైన వత్తిళ్ల వల్లనో అడపదడపా మనకు సరిపడా నిద్ర లభించకపోవచ్చు. అంటే కంటి రెప్పల్ని అదే పనిగా తెరిచే ఉంచాల్సిన అగత్యం లేదా కంటికి విశ్రాంతినివ్వకుండా కనురెప్పల్ని పదేపదే ఆర్పాల్సిన అవసరం పరిమితిని మించిన స్థితి తటస్థ పడిందన్నమాట. లేదా పరీక్షల కోసం అదేపనిగా చదువుతుండడం వల్లనో, కంప్యూటర్ మానిటర్ దగ్గర ఎక్కువసేపు పనిచేయడం వల్లనో, సన్నని అక్షరాలను కష్టపడి చదవవలసిన పరిస్థితి రావడంవల్లనో కంటికి శ్రమ అధికం కావచ్చును. అటువంటి పరిస్థితుల్లో కంటి కదలికలను కలిగించే కండరాలను నియంత్రించే మెదడు భాగాలు బాగా అలసిపోయి ఇబ్బందిపడతాయి. దీన్నే ఫ్యాటిగ్ (fa-tigue) అంటారు. ఇలాంటి పరిస్థితుల్లో కంటి కండరాలను నియంత్రించే మెదడు యంత్రాంగం కొద్దిగా గతి తప్పి, లయ తప్పిన సంకేతాల (arrtythe-matic impulses) ను కండరాలకు అందిస్తుంది. ఆ సమయంలో కంటి కండరాలు స్వల్పంగా అదరడం సంభవిస్తుంది. ఇది కేవలం అరుదైన, అసాధారణమైన విషయం కాబట్టి, ఏదో ఒక కన్ను కండరాలు మాత్రమే కదుల్తాయి. ఒకోసారి ఈ పరిస్థితి కుడికన్నుకు రావచ్చును. మరోసారి ఎడమకన్నుకు కలగవచ్చును. అలసిపోవడం, మెదడు పనిచేసే విధానం, కంటిచూపు యంత్రాంగం, కంటి కదలికల యంత్రాంగం లైంగిక భేదాలకు సంబంధించిన అంశం కాదు. కాబట్టి



ఆడవారికైనా, మగవారికైనా కన్ను అదరడం మామూలే. ఒక్కోసారి నరాల బలహీనత ఉన్నవారికి, మెదడులో ఏదైనా సమస్యలు ఉన్నవారికి కూడా తరచూ కన్ను అదరడం సాధారణం. కాబట్టి కన్ను అదరడం అన్న విషయం పూర్తిగా జీవ భౌతిక చర్య (physio-logical action). కేవలం X, Y క్రోమోజోముల ప్రభావంతో దేహంలో కలిగే లైంగిక అంశాలైన వక్షం, గడ్డం, మీసం, గొంతు ధ్వని, జననాంగాలు (gene-talia), మొదలైనవాటిని మినహాయిస్తే మిగిలిన జీవప్రక్రియలన్నింటినీ (కన్ను అదరడంతో పాటు) స్త్రీపురుషులిరువురిలోనూ ఒకే విధమైన యంత్రాంగం నిర్దేశిస్తుంది. కాబట్టి ప్రాథమికంగా చూసినా కుడికన్ను మగవారికి, ఎడమకన్ను ఆడవారికి అదరడాన్ని లైంగికపుటంశంగా పరిగణించడం అశాస్త్రీయం. అసంబద్ధం. నిర్హేతుకం; కన్ను అదరడం ప్రమాదంలేని అవాంఛనీయమైన నాడీ ప్రక్రియ కాబట్టి లింగమేదైనా (ఆడైనా, మగైనా) అది కుడికన్నయినా, ఎడమకన్నయినా యంత్రాంగం ఒకటే. ఒకవేళ కన్ను అదరడం మంచిది కాదనుకుంటే అది ఏ కన్ను అదిరినా మంచిది కాదు. ఎడమ కన్ను అదిరితే ఆమోదయోగ్యంగానూ, కుడికన్ను అదిరితే ఆమోదరహితంగానూ లెక్కగట్టకూడదు. కన్ను అదరడం మంచిది కాదనుకుంటే ఆడవారికి అదిరినా, మగవారికి అదిరినా ఒకే విధమైన దృక్కోణంతో చూడాలి.

శుభము, అశుభము, అదృష్టము, దురదృష్టము కేవలం కాల్పనిక మిథ్యార్థ (abstract) పదాలు. ఒకవేళ వాటిని మనం ఆనవాయితీగా కష్టంలేని పరిస్థితులను శు భం లేదా అదృష్టం అనీ, కష్టమైన పరిస్థితుల్ని అశుభం లేదా దురదృష్టము అని సర్దుకున్నా వాటికి సాపేక్షత (relative) ను ఆపాదించి చూస్తాము. కోట్లు దండుకొనే పెట్టుబడిదారుడికి ఓరోజు ఉన్నట్టుండి తాత్కాలికంగా ఓ లక్షరూపాయలు నష్టం కలిగితే అతనికి కష్టం వచ్చినట్లు, అతనికి అశుభం జరిగినట్లు వాళ్ల ఇంటిల్లిపాదీ భావిస్తారు. 'గరకునేలపై గురకలు వినరా' అంటూ ప్లాట్ఫారం మీద పడుకొని నిద్రించే పేదవాడి చితికిన బతుకుల్ని అదృష్టంగా చలామణీ చేసిన చాతుర్యం గల కవులకు ధనికుల ఇళ్లలో పరిమిత లాభాలే నష్టాలుగా కన్పిస్తాయి. 'కుడి కన్ను అదిరింది కుర్రోడా' అంటూ అశాస్త్రీయపుటంశాలను వల్లెవేస్తూ సామాజిక కర్తవ్యాలను విస్మరించే నేపథ్యరంగాల నేపథ్యంలో కళ్లు అదిరిపోయే కుళ్లు ఉంటుంది. ఇప్పటికీ భ్రూణ హత్యలు, గృహహింస, ఆర్థిక వివక్ష, విద్యా వివక్ష, పాలనా వివక్ష, సామాజిక

## మేలుకొలుపు



వివక్ష, సాంస్కృతిక
వివక్ష మొదలైన ఎన్నో
వివక్షలకు లోనవుతున్న
మహిళల కన్ను అదరడాల్లో
కూడా మగవారితో
సారూప్యత లేకుండా
వివక్ష చూపుతున్నారు.
ఆడవారికి కుడికన్ను
అదిరితే అశుభమట. ఉత్తుత్తి
అంశాల్లో కూడా ఆడవారికి
తక్కువ హోదా (ఎడమవైపు)
ఉంటేనే మంచిదట. ఎక్కువ
హోదా (కుడివైపు) ఉన్నవన్నీ
మగవారికే మంచివట.

మీ కన్ను అదరడానికి,
మీకు అనుభవంలోకి
వచ్చిన శుభాఅశుభాలకు
లంకె పెట్టడం పైవిధంగా
చూస్తే అశాస్త్రీయం. నాకు
జ్వరమొచ్చినప్పుడు రోడ్డు
మీద ఆగి ఉన్న ఆర్టీసీ
బస్సులో నల్లప్యాంట్ వ్యక్తి
బస్సెక్కాడనుకుందాం.
ఇక దానర్థం రోడ్డు మీద
ఆర్టీసీ బస్సులో నల్లప్యాంట్
వాడు ఎక్కితే ఇంట్లో ఉన్న
నాకు జ్వరమొచ్చిందని
అనుకోవడం ఎంత
అశాస్త్రీయమో మీ కన్ను
అదరడానికీ మీకు
కలిగిన శుభాఅశుభాలకు
లింకు పెట్టడం కూడా
అంతే అశాస్త్రీయం.
ప్రజల కష్టనష్టాలకు కళ్లు
అదరడానికి ఏమాత్రం
శాస్త్రీయ ఆధారం లేదు.
అలా ఉందనుకోడం పూర్తిగా
అవాస్తవం.

★★★



## కరెంట్ అఫైర్స్




# "వెట్ వేర్" అంటే ఏమిటి ?

ఇది కాల్పనిక సైన్స్‌నుంచి పుట్టి ఉండొచ్చు. కానీ జీవకణాలతో పనిచేసే కంప్యూటర్లను సృష్టించే పనిలో కొంతమంది శాస్త్రవేత్తలు పురోగతి సాధిస్తున్నారు.విలక్షణమైన బయోకంప్యూటింగ్ రంగానికి స్వాగతం.ఈ రంగంలో స్విట్జర్లాండ్‌ని కొందరు శాస్త్రవేత్తలు ముందున్నారు.ఏదో ఒకనాడుజీవకణాలతో పనిచేసే సర్వర్లతో నిండిన డేటా సెంటర్లు కనిపిస్తాయన్న ఆశను వారు వ్యక్తం చేస్తున్నారు. ఇవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేర్చుకునే విధానాన్ని అనుకరించగలవు. ప్రస్తుత పద్ధతులతో పోలిస్తే చాలా తక్కువ విద్యుత్‌ను వినియోగిస్తాయి.డాక్టర్ ఫ్రెడ్ జోర్డాన్ దూరదృష్టి అది. ఆయన ఫైనల్‌స్పార్క్ లాబ్ సహ వ్యవస్థాపకులు.

మనం ప్రస్తుతం ఉపయోగిస్తున్న కంప్యూటర్లలో హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ వంటి పదాలు మనందరికీ పరిచితమైనవే. అయితే, ఈ కొత్త రంగంలో పనిచేస్తున్న డాక్టర్ జోర్డన్ ఇతరులు తాము అభివృద్ధి చేస్తున్న వ్యవస్థను "వెట్‌వేర్" అని పిలుస్తున్నారు.

మొదట న్యూరాన్లను సృష్టిస్తారు. ఆ తర్వాత వాటిని "ఆర్గనాయిడ్స్" అనే క్లస్టర్లుగా అభివృద్ధి చేస్తారు. ఈ ఆర్గనాయిడ్స్‌ను ఎలక్ట్రోడ్స్‌కు అనుసంధానించిన వెంటనే, వాటిని చిన్న కంప్యూటర్లలా ఉపయోగించాలన్న ప్రయత్నం ప్రారంభమవుతుంది. సులభంగా



చెప్పాలంటే, ఇది మనిషి మెదడు కణాలతో పనిచేసే ఓ వినూత్న కంప్యూటర్ టెక్నాలజీ.

ఫైనల్‌స్పార్క్ ల్యాబ్‌లో మనిషి చర్మ కణాల నుంచి తీసుకున్న స్టెమ్ సెల్స్ ద్వారా ఈ ప్రక్రియ మొదలవుతోంది. వారు జపాన్‌లోని క్లినిక్ నుంచి వీటిని కొన్నారు. ఆ కణాలు ఎవరివన్న విషయాలు గోప్యంగా ఉంచుతారు. చాలా నెలలుగా సాగుతున్న ప్రయోగాల తర్వాత ఆర్గనాయిడ్లు ఎలక్ట్రోడ్లకు అనుసంధాకావడానికి సిద్ధమవుతాయి. తరువాత వీటిని తేలికైన కీబోర్డు కమాండ్లకు ప్రతిస్పందించమని ప్రేరేపిస్తారు. దీని ద్వారా ఎలక్ట్రికల్ సంకేతాలను పంపడం, తీసుకోవడం సాధ్యమవుతుంది.. సిస్టమ్‌కు అనుసంధానించిన సాధారణ కంప్యూటర్‌లో వీటి ఫలితాలు రికార్డవుతాయి.

బయోకంప్యూటింగ్ రంగంలో ఫైనల్‌స్పార్క్ మాత్రమే కాదు ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది శాస్త్రవేత్తలు పనిచేస్తున్నారు.

ఆర్టిఫీషియల్ న్యూరాన్లు కంప్యూటర్ల తొలికాలంలోని పాంగ్ గేమ్ ఆడేలా చేయగలిగామని ఆస్ట్రేలియా సంస్థ కోర్టికల్ ల్యాబ్స్ 2022లో ప్రకటించింది.

అమెరికాలోని జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ పరిశోధకులు కూడా అవి సమాచారాన్ని ఎలా ప్రాసెస్ చేస్తాయో తెలుసుకునేందుకు మినీ బ్రెయిన్లు అభివృద్ధి చేస్తున్నారు. అల్జీమర్స్, ఆటిజం వంటి న్యూరోలాజికల్ వ్యాధులకు ఔషధాలు కనుక్కొనేందుకు వారు ఈ ప్రయోగాలు చేస్తున్నారు.


ఈ రంగానికి భవిష్యత్తులో ఏఐ ఎంతో కీలకమవుతుందని భావిస్తున్నారు.

వెట్‌వేర్ శాస్త్రీయంగా ఎంతో ఆసక్తికరమైనదని, కానీ ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నామని జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్సిటీలో పరిశోధనకు నేతృత్వం వహిస్తున్న డాక్టర్ లెనా స్మిర్నోవా చెప్పారు.

కంప్యూటర్ చిప్స్‌కు ప్రస్తుతం ఉపయోగిస్తున్న ప్రధాన మెటీరియల్ స్థానంలో దీన్ని పయోగించగలమనడానికి ప్రస్తుతం కొంతమేరే అవకాశముంది.

★★★★

# స్నానం ఉదయం చేస్తే మంచిదా, రాత్రి చేయడం మంచిదా ?





కొంతమంది ఉదయం పూట స్నానం చేయడానికి ఇష్టపడతారు, మరికొందరు రాత్రి పూట చేయడానికి ప్రాధాన్యమిస్తారు. మరి ఈ రెండింటిలో ఏది మంచిది?

ఇంతకూ మీరు ఉదయం పూట స్నానం చేస్తారా, రాత్రి పూట చేస్తారా? లేదంటే.. అమెరికాలాంటి దేశాలలో అసలు రోజంతా స్నానం చేయని 34 శాతం మందిలో మీరు ఒకరా?

మీరు ఇందులో ఏ వర్గానికి చెందినవారైనా కావచ్చు. కానీ, మీ ఆప్షన్ మీ ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందో తెలిస్తే మాత్రం ఆశ్చర్యపోతారు.

మనలో చాలామందికి ఉదయం లేచిన తర్వాత చేసే మొదటి పని స్నానమే. వేడినీటి జల్లులో పది నిమిషాల పాటు నిలబడటం వల్ల రోజును నూతనోత్తేజంతో ప్రారంభించడానికి సిద్ధమవుతామని వాదిస్తారు.

అయితే రాత్రిపూట స్నానం చేసేవారు, తాము పడుకునే ముందు స్నానం చేయడం వల్ల పగటిపూట పట్టిన మురికి తొలగిపోయి సుఖనిద్రలోకి జారుకుంటామని వాదిస్తారు.

స్నానం చేయడం వల్ల మన చర్మం నుంచి మురికి, చెమట, జిడ్డు తొలగిపోతాయి.

రోజంతా కాలుష్య కారకాలు, దుమ్ముతో పాటు పర్యావరణం నుంచి వ్యర్థాలు చర్మంపై పేరుకుపోతున్నాయి.

పడుకునే ముందు స్నానం చేయకపోతే, ఈ వ్యర్థాలు మీ దుప్పట్లు, దిండుకవర్‌పై పేరుకుపోతాయి.

రాత్రిపూట వేడినీటి స్నానం చేసిన తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరగడం, తగ్గడం కొంతమంది సులభంగా నిద్రపోవడానికి సహాయపడుతుంది.


అంతేకాదు, చర్మం సూక్ష్మజీవులతో నిండి ఉంటుంది. చర్మంపై ఎక్కడైనా జూమ్ చేయండి. చదరపు సెంటీమీటరు విస్తీర్ణంలో అక్కడ నివసించే 10,000 నుంచి పది లక్షల వరకూ బ్యాక్టీరియాను మీరు చూడవచ్చు. అవి మీ స్వేద గ్రంథుల నుంచి స్రవించే నూనెను పీల్చుకుంటాయి. చెమట వాసన వెదజల్లకపోయినా, స్టెఫిలోకాకస్ వంటి బ్యాక్టీరియా ఉత్పత్తి చేసే సల్ఫరస్ సమ్మేళనాలు కచ్చితంగా వాసన వెదజల్లుతాయి. పడుకునే ముందు స్నానం చేసినప్పటికీ చెమటతో కూడిన మైక్రో-ఎన్విరాన్‌మెంట్ క్రియేటవుతుంది. దాన్ని మీ చర్మంపై ఉండే బ్యాక్టీరియా తిని స్వల్ప స్థాయి శరీర దుర్వాసనకు కారణమవుతాయి. కాబట్టి మీరు రాత్రి స్నానం చేసినా ఉదయం మేల్కొన్నప్పుడు ఇంకా కొద్దిగా దుర్వాసనతో ఉంటారు. రాత్రిపూట స్నానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు కూడా మీరు మీ బెడ్ లినెన్‌ను క్రమం తప్పకుండా ఉతికితేనే వర్తిస్తాయి. బాక్టీరియా దుప్పట్లు, బెడ్ షీట్లు, దిండులపై వారాల పాటు జీవించగలదు. దుమ్ము పురుగులు కూడా క్రమేపీ పేరుకుపోతాయి. ముఖ్యంగా మీ దిండ్లు వంటి తేమతో కూడిన ప్రదేశాలలో శిలీంధ్రాలు కూడా పేరుకుపోతాయి. పూర్తిగా పనిచేసే రోగ నిరోధకశక్తి ఉన్నవారు ఈ సూక్ష్మ జీవుల దాడిని తట్టుకోగలిగినప్పటికీ, తీవ్రమైన ఉబ్బసం ఉన్నవారు శిలీంధ్ర జాతుల అలెర్జీ కలిగి ఉంటారు. టీబీ లేదా ధూమపాన సంబంధిత ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నవారు ఎప్స్యామిగాటస్‌కి గురైతే దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి వస్తుంది.

కాబట్టి పడుకునే ముందు స్నానం చేయడం మరింత పరిశుభ్రమైన ఎంపికగా అనిపించవచ్చు. అయితే ఎప్పటిలాగే నిజం దానికంటే చాలా క్లిష్టంగా ఉంటుంది. అయితే, రాత్రిపూట స్నానం బాగా నిద్రపోవడానికి సహాయపడుతుందని కొందరు ప్రతిపాదకులు వాదిస్తున్నారు. తమ వాదనకు తగిన ఆధారాలు ఉన్నాయంటున్నారు.

ఉదాహరణకు, 13
అధ్యయనాల ఫలితాలను
సరిపోల్చిన మెటా విశ్లేషణ
ప్రకారం.. నిద్రవేళకు ఒకటీ
లేదా రెండు గంటల ముందు
10 నిమిషాల పాటు వేడి
నీళ్లతో షవర్ కింద స్నానం
చేయడం వల్ల నిద్రపోవడానికి
పట్టే సమయం గణనీయంగా
తగ్గుతుందని తేలింది.


శరీర ఉష్ణోగ్రతను మళ్లీ
చల్లబరచడానికి ముందు
పెంచడం అనేది మన శరీరాన్ని
నిద్రకు సిద్ధం కావాలని చెప్పే
సిర్కాడియన్ సిగ్నల్‌గా
పనిచేస్తుంది. అయితే, దీన్ని
నిర్ధరించడానికి మరిన్ని
పరిశోధనలు అవసరం.

★★★



## వ్యక్తిత వికాసం

# యువత తెలుసుకో నిన్ను నువ్వు మలుచుకో



## సక్సెస్ అయ్యేవారి సీక్రెట్స్ ఏంటో తెలుసా?

లైఫ్‌లో ఎక్కువగా సాధించిన వారు ఉదయాన్నే ఓ 5 విషయాల్ని తప్పకుండా ఫాలో అవుతారట. వాటి ద్వారా ఎక్కువా కాన్సంట్రేట్‌గా మరింత ప్రొడక్టివ్‌గా రోజుని ప్లాన్ చేసుకుంటారని వీటి వల్ల లైఫ్‌లో సక్సెస్ అవుతారని కొంతమంది ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. వారు వీటిని ఫాలో అవ్వడం వల్లే లైఫ్‌లో సక్సెస్ అయినట్లుగా చెబుతున్నారు. అయితే, కేవలం మార్నింగ్ రొటీన్ ఫాలో అవ్వడం మాత్రమే కాదు, వాటితో పాటు సక్సెస్ అయ్యేందుకు ఏం చేస్తున్నామనేవి కూడా ముఖ్యమే. వీటి కారణంగానే లైఫ్‌లో చాలా వరకూ సక్సెస్‌ని చూసినట్లుగా చెబుతున్నారు. మరి ఆ అలవాట్లు ఏంటో తెలుసుకోండి.

మనలో చాలా మంది సక్సెస్ అవ్వాలనుకుంటారు. దానికోసం మార్గాలను అన్వేషిస్తారు. మొదట్లో వాటిపై సీరియస్‌గా వర్క్ చేస్తారు. కానీ, రాను రాను అంతగా పట్టించుకోరు. కానీ, సక్సెస్ అవ్వాలంటే కొన్ని సరైన విధాలు ఫాలో అవ్వాలి. సక్సెస్ అవ్వడానికి ఒక్కొక్కరు ఒక్కోలా ప్రయత్నాలు చేస్తారు. కానీ, చాలా మంది సక్సెస్ అయిన వారిలో కామన్‌గా ఫాలో అయ్యేవి ఉదయాన్నే చేసే కొన్ని పనులు. అవును, మనం రోజుని ఏ విధంగా స్టార్ట్ చేస్తామో అది ఆ రోజుకి మాత్రమే కాదు, లైఫ్ మొత్తానికి ఎఫెక్ట్ చూపిస్తాయి.

సక్సెస్ అయినవారు ఉదయాన్నే ధ్యానం చేస్తారు. ఈ మెడిటేషన్ కారణగా వారి మైండ్ చాలా వరకూ రిలాక్స్ అవుతుంది. దీంతో రోజులో ఎలాంటి టెన్షన్ లేకుండా ప్లాన్



చేసుకోగలుగుతారు. ఎప్పుడైతే మనం స్ట్రెస్‌ని పెంచుకుంటామో అప్పుడే ఆ ఎఫెక్ట్ మన రోజులోని డేపై పడుతుంది. దీంతో కాన్సంట్రేట్‌గా వర్క్ చేయలేం. ఏ పని కూడా ప్రోడక్టివ్‌గా ఉండదు. అందుకే, ఒత్తిడిని అధిగమించడానికి కనీసం ఓ 10 నిమిషాలైనా మెడిటేషన్ చేయండి. ఇది మీ రోజుని ప్రశాంతంగా, ప్రతీ పనిని ఆస్వాదించేలా చేస్తుంది.

సక్సెస్‌కి, ఎక్సర్‌సైజ్‌కి లింకేంటి అనుకోవద్దు. మనం హెల్దీగా ఉంటేనే ఏదైనా సాధించగలం. వర్కౌట్ చేయడం వల్ల మన బాడీ, మైండ్ రెండూ కూడా యాక్టివ్ అవుతాయి. చెమట రూపంలో ట్యాక్సిన్స్ బయటికి వెళ్లిపోతాయి. దీంతో చాలా వరకూ రోజుని సరిగ్గా ప్లాన్ చేయగలుగుతాం కూడా. అందుకే, సరైన విధంగా మంచి వర్కౌట్ చేయండి. వర్కౌట్స్ చేయడం వల్ల చాలా వరకూ బాడీతో పాటు మైండ్ కూడా స్ట్రాంగ్‌గా మారుతుంది.

మనలో చాలా మంది దీనిని పట్టించుకోరు. కానీ, ఇది కూడా చాలా ముఖ్యం. రోజులో ఓ ఐదు నిమిషాలు ఆరోజు ఏం చేయాలో ముందుగా డెయిరీలో రాస్తే దేనిని కూడా మర్చిపోకుండా చేయగలుగుతాం. దీంతో మనం ఏ పనిని కూడా నిర్లక్ష్యం చేయలేం. కాబట్టి, జర్నలింగ్‌కి ఓ 5 నిమిషాలు కేటాయించండి. ఏ పనులు చేయాలో ఓ లిస్ట్ రాసుకుని దాని ప్రకారం అన్ని పనులు కూడా చేయండి.

దీని కోసం మీరు న్యూస్ వినాలి. ప్రపంచంలో ఎక్కడ ఏం జరుగుతుంది. ఏ విషయాలు ఎలా ఉన్నాయి. బడ్జెట్స్, ఎవరెవరు కొత్తగా పదవుల్లోకి వచ్చారు. ఏ దేశంలో ఏం జరుగుతుందనే విషయాలని ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది. దీని వల్ల ప్రతీ విషయంలోనూ అప్‌డేట్ అవుతారు. ఎప్పటికప్పుడు మిమ్మల్ని మీరు అప్‌డేట్ చేసుకోవడానికి వార్తలు తెలుసుకోవడం కూడా ముఖ్యమే.

మనం తినే తిండికి, దీనికి సంబంధం ఏంటి అనుకోవద్దు. మనం ఉదయాన్నే హెల్దీ బ్రేక్‌ఫాస్ట్ అందులో ప్రోటీన్, తాజా పండ్ల లాంటివి ఉంటే మన కడుపు నిండుగా ఉండి సరైన విధంగా వర్క్ చేయగలుగుతారు. మధ్యలో జంక్‌ఫుడ్ తినాలనే క్రేవింగ్స్ రావు. జంక్ తినరు. దీంతో రోజంతా కూడా యాక్టివ్‌గా ఉంటారు. కాబట్టి, హెల్దీ బ్రేక్‌ఫాస్ట్ చేయండి.

★★★★

# ఊడలమర్రి ఉపన్యాసాలు

## మారు వేషాలు



విక్రమార్కుడు యధా విధిగా శ్మశానం చేరుకు నేసరికి, శ్మశానం మొత్తం నిశ్శబ్దంగా వుంది .ఊడల మర్రి కింద, భేతాళుడు పద్మాసనం వేసుకుని కూర్చుని, కళ్ళు మూసుకుని ధ్యానం చేస్తున్నాడు.

ఎదురుగా దెయ్యాలన్ని అలాగే కూర్చుని కళ్ళు మూసుకుని ధ్యానం చేస్తున్నాయి.

వాటన్నిటినీ చూసిన విక్రమార్కుడు “ ఏమిటి... దెయ్యలన్నీ ఇలా ప్రశాంతంగా కూర్చుని ధ్యానం చేస్తున్నాయి. ఈ పాటికి అన్నీగోల గోల చేస్తూ అందర్నీ భయపెడుతూ వుండాలే “అని మనసులో అనుకుంటా, అక్కడే ఓ అరుగు మీద కూర్చున్నాడు.

ఎటూ వచ్చాను కదా అని తను కళ్ళు మూసుకుని ధానం ప్రారంభించాడు.

ఓ పదినిమిషాల తరువాత, భేతాళుడే ‘విక్ర మారకా ఏమిటి.. ధ్యానం చేస్తున్నావు “ అని అడిగితే... కళ్ళు తెరిచిన విక్రమార్కుడు

“మీరెందుకు చేస్తున్నారో నేనూ అందుకే “ అన్నాడు.

“మేమంటే దెయ్యాలం కాబట్టి రాక్షసత్వం మా నుండి దూరమవ్వటానికి, శాంతంగా



వుండటానికి, మావాళ్ళు అందరికి ధ్యానం నేర్పిస్తున్నా"

తను చేస్తున్న పనికి కారణం చెప్పుకొచ్చాడు భేతాళుడు

" భేతాళా మనషుల్లో మాత్రం ౦ రాక్ష సత్వం లేదా?నేను అనేక యుద్దాలు చేసి అనేకమందిని చంపాను ..అది రాక్షసత్వం కాదా ? అందుకనే... "నేను కుడా ప్రశాంతత కోసం ధ్యానం చేస్తున్నా " అన్నాడ విక్రమార్కుడు

"అవును... విక ) మార్క మేమంటే పుట్టుకతో రాక్షసులం.. ఆ గుణాలు పోగొట్టు కోవటానికి కష్ట పడుతుంటే .. మీరేమో మనుషులుగా పుట్టి కూడా రాక్షసుల్లా మారుతున్నారు" అంటూ విచారం వ్యక్తం చేసాడు

అవును భేతాళా ..స్వార్ధం .. ఎవ్వడికి వాడు పక్క వాడిని దోచు కోవాలనే తాపత్రయం. ఒకరి మీద మరొకరు ఆధిపత్యం చెయ్యాలనీ, అందరూ తన చెప్పు కింద బతకాలనే రాక్షసత్వం "

"అవునవును... చూస్తూనె వున్నాముగా యుద్ధాలు ఎలా జరుగుతున్నాయో.

" ఇప్పుడు కాస్త తగ్గాయిలే .. ట్రంపుకు నోబెల్ పిచ్చి పట్టిన దగ్గరనుంచి, అందరినీ యుద్దాలు ఆపమని లేక పోతే యుద్ధం చేస్తాము అంటు , అందరికీ హెచ్చరికలు జారీ చేస్తున్నాడు.

" యుద్దాలు ఆపక పోతే యుద్ధమా ఇదెక్కడి చోద్యం " అంటు ముక్కు మీద వేలేసుకున్నాడు భేతాళుడు

చోద్యమే మరి ... యుద్దాలు ప్రకటించేది అతనే .ఇప్పుడు యుద్దాలు ఆపేది అతడే పైగా నోబెల్ బహుమతి కావాలట"

"నోటెల్ బహమతా ... అంటే "అర్ధం కాక అడిగాడు భేతాళుడు

"ప్రపంచంలో శాంతి స్థాపనకు, మానవాళి అభ్యుదయానికి కృషి చేసే వాళ్ళ కు ఆ బహమతి ఇస్తారు"


" ఒహో .. మరి యుద్ధం ఆపు తున్నాడుగా.. అతనికి ఇవ్వవచ్చుగా.. .

'అదేగా నేను అనేది.. యుద్ధాన్ని సృష్టించేది అతడే ..".

"సరే సృష్టిస్తే సృష్టించాడు... ఇప్పుడు ఆపుతున్నాడుగా ..."

మళ్ళీ అదేమాట మాట్లాడతావు భేతాళ ,ఇద్దరు కొట్టుకుంటూ వుంటే, వాళ్ళను కొట్టు కోకుండా ఆపిన మూడో వ్యక్తికి ఇస్తారు కాని, కొట్టు కునే వాళ్ళు మేము కొట్టు కోవటం ఆపేశాము మాకివ్వండి అంటే ఇస్తారా?

" అంతేగా మరి ..విక్రమార్కా ఆ నోబెల్ బహుమతి ఏదో మాకు కుడా ఇస్తారా .." అనుమానం



వ్యక్తం చేసాడు భేతాళుడు

“ ఎందుకు ఇవ్వరు ..ఇస్తారు ..కాని మీరు కుడా శాంతి స్థాపన చెయ్యాలి ..”

“ అదెలాగో నువ్వే చెప్పు …”

“ ఎలాగో ఏముంది ఇక నుంచి మనుషు లని భయపెట్టకండి ..”

“ అదెలా కుదుర్తుంది విక్రమార్కా ..మేమున్నాము ..అనే కదా మనుషులు భయపడి పాడు పనులు చెయ్యటం లేదు ..మేము ఏమి చెయ్యం అని తెలిస్తే ఇంకేమైనా ఉందా ..మా మీద పడి ..మమ్మల్ని కొట్టి మా శ్మశానాన్ని కుడా ఆక్రమించుకుంటారు ..”

“ చూసావా ..అందుకనే ఎవరి పని వాళ్ళు చెయ్యాలి ..అంతేగాని బహుమతులకోసం మన పనులు మనం మాన కూడదు

బహుమతులు , పురస్కారాలు అనేవి వతంతాట్ అవే రావాలి తప్ప నాకివ్వండి అంటూ పరిగెత్తకూడదు ..పరిగెడితే అదిగో మా ట్రాంప్ లా అవుతుంది ..’అన్నాడు

“ఇవ్వన్ని ఎందుకులే విక్రమార్కా ..హాయిగా ధ్యానం చేసుకుంటా “ అంటూ మళ్ళి ధ్యానం లోకి వెళ్లి పోయాడు భేతాళుడు


నేను ఉంటా అంటూ అక్కడ నుంచి నిష్క్రమించాడు విక్రమార్కుడు

:

★★★








# “అరుణ “

అరుణ' చలం రాసిన ఆరో నవల. ఈ నవలని చలం 1935లో రాశాడు. చలం రాసిన అన్ని నవలల్లానే ఇది ఒక చిన్న నవలే. ఈ నవలని కూడా చలం ఉత్తమ పురుష (ఫస్ట్ పర్సన్) లో రాయడం జరిగింది. కథ చెబుతున్న పాత్ర పేరు పీటర్. “అరుణ” రాసినప్పుడే లేదా రాస్తున్న కాలంలోనే చలం బహుశా అరుణాచలం వైపు దృష్టి సారించాడేమో అనిపిస్తుంది. అందుకు సంబంధించిన హింట్ మనకి ఈ నవల ముగింపులో కనిపిస్తుంది. స్త్రీ పురుష సంబంధానికి సంబంధించిన సున్నితమైన, తడియారని, హృదయాన్ని మురిపించే అందమైన, అద్భుతమైన భావోద్వేగాలకు గొప్ప అక్షర రూపం ఈ నవలలో మనకి కనిపిస్తుంది. అంత మహాద్భుతమైన చిత్రణ మనకి మరో చోట దొరకదు కాక దొరకదు.

ఈ నవల మొత్తం ఒకట్రెండు రోజుల కాలంలో జరిగే సంఘటనల సమాహారం. కథగా చూస్తే చాలా చిన్నది. చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. ఒక స్త్రీ తన “సోల్ మేట్” కోసం చేసే ఒక విఫల, నిష్ఫల ప్రయాణంగా చెప్పొచ్చు. ఆమె అనిశ్చితి నుండి, అశాంతి నుండి, అసంతృప్తి నుండి డెస్పరేట్ గా బైటికొచ్చి శాంతి కోసం, ప్రేమ కోసం అన్వేషణ చేసేదాన్లా వుంటుంది. ఆ ప్రయాణంలో ఆమె సౌందర్యం వల్ల ఆకర్షితులైన ప్రేమికుల వంటి ఆరాధకులు, ఆమెని అర్థం చేసుకొని, ఆమె వ్యక్తిత్వాన్ని గౌరవించినా

చివరికి సమాజానికి, దాని కట్టుబాట్లకి తలవంచే కథానాయకుడు...మనకి ఈ నవలలో కనిపిస్తారు. వారితో ఆమె ఇంటరాక్షనే ఈ నవల సారాంశం. ఆమె అరుణ.

అరుణ వంటి వ్యక్తి నిజంగా వుంటుందా? లేక చలం అరుణ ద్వారా తాను కోరుకున్న స్త్రీని ఒక పాత్రగా సృష్టించాడా అనే సందేహం కలిగింది నాకైతే! ప్రేమామృతమయమైన హృదయం కలిగిన ఓ స్త్రీ నిజంగా తాను కోరుకున్న ప్రేమని పొందగలదా? ప్రేమిస్తున్నామనుకునేవారు, ఉన్నతమైన సంస్కారం తమకి వున్నదనుకునే వారు ప్రేమ తాలూకు సర్వ సమగ్ర సంపూర్ణ అనుభవాన్ని ఇవ్వగలరా? లేదూ అలా ఇస్తే తీసుకోగలరా? ఆ స్థాయి వున్నవారెవరైనా వుంటారా వాస్తవానికి? చివరిలో తాను నిష్క్రమించే ముందు అరుణ పీటర్ తో ఇలా అంటుంది – "నీతో ఒక రహస్యం చెబుతా. నేనింతవరకు ఎవరినీ ప్రేమించలేదు. ఇప్పుడు తలుచుకు చూసుకుంటే! నా హృదయంలో గొప్ప ప్రేమ వుంది. ప్రేమించాలనే ఆశ అపారంగా వుంది. అందువల్లనే యివన్నీ. కానీ నా ఆదర్శమే అతి వున్నతం. నా పురుషుడు ఒక్కడే. నా కలల్లో బతుకుతున్నాడు. నిరంతరం నాకేసి చేతులు జాస్తో. ఈ మనుషుల్ని చూస్తే, వాళ్ల లోపాలు, దేహ లోపాలూ, గుణ లోపాలూ అన్నీ కనబడతాయి."

కథానాయకికి అరుణ అనే పేరు పెట్టడంలోనే ఒక ప్రతీకాత్మకత కనిపిస్తుంది. అరుణ అంటే ఎరుపు. అది ఆశకి, ఆకాశానికి, వెలుగుకి, మార్పుకి సంకేతం. ఈ నవలలో ముఖ్యపాత్రలైన పీటర్, బీస్ట్, నాగన్ (అమీరుద్దీన్)లకి అరుణ అంటే కేవలం ఇష్టమే కాదు. వారు ఆమెని తమ జీవితంలో ఎంతో ముఖ్యమైన వ్యక్తిగా భావిస్తుంటారు. ఆమె సాంగత్యాన్ని బలంగా కాంక్షిస్తుంటారు. ఆమె వ్యక్తిత్వాన్ని అమితంగా గౌరవిస్తుంటారు. మన శరీరం మీద ప్రసరించే తొలి అరుణ కిరణం మనల్ని కోరుకోకుండానే భూమిని తాకబోయే సెకనులో లక్షోవంతు ముందుగా మన శరీరాన్ని తాకుతుంది. ఈ అరుణ కూడా అంతే. అరుణ కిరణ లక్ష్యం భూమి కాగా మన కథానాయకి లక్ష్యం ప్రేమ. గమ్యం మధ్యలో ఆమె ప్రేమ అచ్చు అరుణ కిరణంలానే ఎవరో ఒకరిని తాకుతుంటుంది. ఎవరూ పూర్తిగా ప్రేమించదగ్గ స్థాయిలో ఎదురవరు కనుక తాను మాత్రం తామరాకు మీది నీటిబొట్టులా మిగిలిపోతుంటుంది. ఒక్క పీటర్ని మాత్రం ఎంతోకొంత ప్రేమిస్తుంది. అది కూడా దోబూచులాటగానే వుంటుంది. ఆమె ప్రేమాకాంక్షలకి అతను కొంత దగ్గరగా వస్తాడు.




అతనంటేను కూడా వల్లమాలిన మోహం ఏమీ లేదు ఆమెకు. కానీ అదో నమ్మకం అతను తన మనిషిగా వుండగలిగే స్థాయిఎంతో కొంత వున్నవాడని! అతను మాత్రం ఆమెని "అపురూపంగా దొడ్లో నిమ్మ చెట్టు మీద రెండు నిమిషాలు వాలే అడవిపిట్ట" అనుకుంటాడు. ఆమె సౌందర్యం గురించి చెబుతూ పీటర్ "ఒక్కొక్క స్త్రీ రతీ దేవి నించి ఒక్కొక్క వరం పొంది పుడుతుంది. కానీ అరుణ మాత్రం పది వరాలు తెచ్చుకుంది" అంటాడు.

చలం రచనలు అనుభవ ప్రధానమైనవి. అనుభూతి ప్రధానమైనవి. మానవ హృదయ ప్రధానమైనవి. చలం మార్క్సిస్టు కాకపోవచ్చు కానీ ఖచ్చితంగా దోపిడీని బలంగా వ్యతిరేకించిన వాడు. అందుకే మార్క్సిస్టులెవ్వరూ ఆలోచించ లేనంత ఎత్తులకు చేరి స్త్రీల గురించి ఆలోచించి రాశాడు. "అరుణ" నవలలో ఇది స్పష్టంగా కనబడుతుంది. నిజమైన ప్రేమ మూర్తి ఐన ఒక స్త్రీని దక్కించుకునే అర్హత లేని "మొగవాళ్ల క్లబ్బు" ఐన పురుష సమాజాన్ని ఈసడిస్తూ ఈ నవల రాశాడనిపిస్తుంది. నిజమైన ప్రేమ మనుషుల్లో దొరకదని, దాన్ని కేవలం ఆధ్యాత్మిక మార్గంలోనే సాధించుకోవాలనేది బహుశా చలం అభిప్రాయం అయుండొచ్చు. అదే ఈ నవల ముగింపులో కనిపిస్తుంది.


చదవండి "అరుణ" నవలని. చలం సాహిత్యంలో శిఖరాయమానమైన రచన ఇది. మనుషుల మనసుల్లో, రక్తంలో ఇంకిపోయి మాటల్లో, చూపుల్లో, కదలికల్లో అసంకల్పితంగా లేదా ఒక వ్యసనంగా బైటపడి, అన్ని రకాల స్వేచ్ఛా భావనల్ని, వ్యక్తిత్వ ఆకాంక్షల్ని, న్యాయమైన కోర్కెల్ని అణగదొక్కే ఆధిపత్యం, అధికారానికి సంబంధించిన పురాతన భావజాలాల పునాదుల మీద లేచిన మన కుటుంబ వ్యవస్థ అర్ధమౌతుంది.

★★★



## కార్టూన్ పేజి

# నవ్వండి ప్లీజ్







శ్రీనివాస్ కార్టూన్లు


**నవ్వటం ఒక యోగం ,**

**నవ్వలేక పోవటం ఒక రోగం ,**

**తరువాత మీ ఇష్టం**







నోబెల్ శాంతి బహుమతి:

# మరియా కోరీనా మచాదో

వెనెజ్వెలా ప్రతిపక్ష నాయకురాలు, ప్రజాస్వామ్య అనుకూల కార్యకర్త మరియా కొరీనా మచాదో 2025 సంవత్సరానికిగానూ నోబెల్ శాంతి బహుమతి లభించింది.ఇటీవలి కాలంలో లాటిన్ అమెరికాలో అసాధారణ ధైర్యసాహసాలకు ఉదాహరణగా మచాదో నిలిచారని నోబెల్ కమిటీ ప్రశంసించింది. వెనెజ్వెలా ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం మచాదో అవిశ్రాంతంగా పోరాడుతున్నారని కొనియాడింది.వెనెజ్వెలా అధ్యక్షుడు నికోలస్ మదురో మొరోస్‌కు వ్యతిరేకంగా మచాదో ఏళ్ల తరబడి పోరాడుతున్నారు. మదురో 12ఏళ్ల పాలనను చాలా దేశాలు చట్టవిరుద్ధమైనదిగా చూస్తాయి.నికోలస్ మదురో పాలనను చావిస్టా పాలనగా పిలుస్తారు. దశాబ్దాలుగా వెనెజ్వెలా ఈ పాలనలోనే ఉంది. ఈ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రతిపక్షాలకు 58 ఏళ్ల మచాదో ప్రధాన గొంతుకగా నిలిచారు.

నికోలస్ మదురో వెనెజ్వెలా మాజీ అధ్యక్షుడు హ్యూగో చావెజ్‌ను అనుసరిస్తారు. ఆయన సామాజిక, రాజకీయ సిద్ధాంతాన్ని సింపుల్‌గా చావిస్మోగా పిలుస్తారు. మచాదోను అధికారపార్టీకి ప్రధాన శత్రువుగా చూస్తారు. చావిస్మో బలంగా ఉన్న కాలంలో సైతం ఆమె హ్యూగోచావెజ్‌ను, ఆయన ప్రభుత్వ వ్యవస్థను తీవ్రంగా తప్పుపడుతూ బలమైన ప్రతిపక్షనాయకురాలిగా నిలిచారు.ఆ క్రమంలో ఆమెపై అధికారులు ఆంక్షలు పెంచారు.

ఆమె దేశం విడిచి వెళ్లకుండా నిషేధం విధించారు. జాతీయ అసెంబ్లీ నుంచి ఆమెను తొలగించారు. ఏ ప్రభుత్వ పదవిని స్వీకరించకుండా నిషేధించారు. అమెరికా సామ్రాజ్యవాదశక్తులతో ఆమెకు సంబంధాలున్నాయని ఆరోపించారు.

అయినా మచాదో వెనకడుగు వేయలేదు. తన రాజకీయ కార్యక్రమాలు కొనసాగిస్తూ అంతిమంగా వెనెజ్వెలాలో బలమైన, తిరుగులేని ప్రతిపక్ష నాయకురాలిగా ఎదిగారు. రోడ్ల దిగ్బంధనాలు, విమానాలు రద్దు, ఆమె కారు మీద జంతువుల రక్తం చల్లడం వంటివి చేసినా చలించకుండా, 2023,2024 మధ్యన ఆమె రెండుసార్లు వెనెజ్వెలా అంతటా ప్రయాణించారు. 2024 చివర్లో ఆమెపై అరెస్టు వారెంట్ జారీ అయింది.ఆమె పర్యటనలో వీధుల నిండా జనం పోటెత్తేవారు. పెద్దసంఖ్యలో ప్రజలు ఆమెకు జపమాలలిచ్చారు. వాటిని పేర్లు, స్థలాలు, డేట్లు వంటి లేబుళ్లను తగిలించి తన మెడచుట్టూ ధరించేవారు.భారీ ర్యాలీల్లో ఆమె దాదాపు 10 జపమాలలు వేసుకుని కనిపించేవారు.

అంతర్జాతీయ సమాజం నుంచి డిమాండ్లు ఉన్నప్పటికీ ప్రభుత్వ అనుకూల ఎన్నికల సంస్థ అయిన జాతీయ ఎన్నికల కౌన్సిల్(సీఎన్ఈ) మదురో విజయానికి సంబంధించిన ఫలితాలను ఎప్పుడూ బయటపెట్టలేదు.మదురో ఎన్నికల్లో గెలిచినట్టు సీఎన్ఈ ప్రకటించిన గంటలోపే తన అభ్యర్థి ఎడ్మండో గోంజాలెజ్ ఉర్రుతియా ఎన్నికల్లో విజయం సాధించినట్టు మచాదో ప్రకటించారు. ఈ విజయాన్ని నిరూపించడానికి తన దగ్గర ఆధారాలున్నాయన్నారు.ఎన్నికల పరిశీలనా సంస్థల్లో పనిచేయడం ద్వారా తన రాజకీయ కెరీర్‌ను ఆరంభించిన మచాదో ఈ సారి ఇతర ప్రతిపక్షనేతలతో కలిసి ఓటింగ్ వ్యవస్థను పర్యవేక్షించారు.దీనివల్ల తమ సాక్షుల సహాయంతో భద్రంగా ఉంచిన అధికారిక డాక్యుమెంట్ల ఆధారంగా, ప్రత్యామ్నాయంగా ఓట్లను లెక్కించుకునే అవకాశం వారికి కలిగింది.మదురో అక్రమాలకు పాల్పడ్డారని దీని ఆధారంగా ప్రతిపక్షం ఆరోపించింది. భారీగా ఉన్న ఈ సాక్ష్యాల ఆధారంగా అమెరికా వంటి దేశాలు గోంజాలెజ్ ఉర్రుతియాను విజేతగా గుర్తించాయి.

మరియా కొరీనా మచాదో పారిస్కాకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. నలుగురు అక్కా చెల్లెళ్లలో ఆమె పెద్దవారు.మచాదో తండ్రి స్టీల్ పరిశ్రమలో పేరుగాంచిన వ్యాపారవేత్త. ఆయన కంపెనీలను మాడురోకు ముందున్న హ్యూగో చావెజ్ ప్రభుత్వం జాతీయం చేసింది. ఆమె తల్లి ప్రసిద్ధ మానసిక వైద్యురాలు, టెన్నిస్ క్రీడాకారిణి.మరియా కొరీనా ఇండస్ట్రీయల్ ఇంజినీరింగ్ చదివారు. ఫైనాన్స్‌లో స్పెషలైజేషన్ చేశారు. వ్యాపార రంగంలో కొన్నిరోజులు పనిచేశాక, కొన్ని సామాజిక సంస్థలలో పనిచేశారు.



తరువాత ఆమె అమెరికాలో ఉంటూ అక్కడి రిపబ్లికన్ పార్టీకి దగ్గరయ్యారు. ఆమె ఆ రాజకీయ సంబంధాలు కొనసాగిస్తున్నారు.చావిస్మో (చావెజ్ వర్గం) ఆమెను ఎప్పుడూ "సామ్రాజ్యవాదుల మద్దతుతో జరిగే కుట్రలకు సాయపడే వ్యక్తిగా'' చూసింది.అమెరికన్ ఫౌండేషన్ల నుంచి చట్టవిరుద్ధంగా నిధులు పొందారని ఆమెపై అభియోగాలు మోపారు. దీనివల్ల విదేశీప్రయాణాలు చేయకుండా ఆమెపై మూడేళ్లపాటు నిషేధం విధించారు. మచాదో 2010లో స్వతంత్ర ప్రతినిధిగా జాతీయ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆమె కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ప్రజల ముందుకు వచ్చారు. 2012లో ప్రతిపక్ష అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం జరిగిన ప్రాథమిక ఎన్నికల్లో హెంక్ కాప్రిల్స్ చేతిలో ఓడిపోయారు.

తనపై విధించిన ఆంక్షల కారణంగా, ఎటువంటి పదవీ లేకుండానే పదేళ్ల నుంచి ఆమె విపక్షవాణిని వినిపిస్తున్నారు. 'మదురోను తొలగించాలి' అనే ఉద్యమాన్ని 2014లో ఆమె లియోపోల్డో లోపెజ్‌తో కలిసి ప్రారంభించారు. ఆ తర్వాత 2017, 2019లలో జరిగిన ప్రజాపోరాటాల్లో ఆమె కీలక పాత్ర పోషించారు. మదురో ప్రభుత్వాన్ని ''నిరంకుశపాలన''అని తొలిసారి అభివర్ణించిన వ్యక్తి మచాదోనే. మదురోను తొలగించాలనే తన వాదనను గట్టిగా కొనసాగించారు. ఆమె, ఇతర ప్రధాన ప్రతిపక్షాలను కూడా విమర్శించారు. "ఇవన్నీ అధికార పక్షానికి సహకరిస్తున్న పార్టీలే'' అని ఆరోపించారు.అరెస్ట్ అవుతారనే భయాలు ఉన్నా ఆమె తొణకకుండా దేశంలోనే ఉండటంతోపాటు, బహుశా ఆమె కుటుంబానికి ఉన్న స్టీలు పరిశ్రమను దృష్టిలో పెట్టుకుని ఆమెను 'ఐరన్‌లేడీ' అని పిలుస్తుంటారు.కాప్రిలెస్, లోపెజ్, గుయాడో లాంటి నేతల ప్రభావం తగ్గుతుండగా, మాదురోను నిజంగా ఎదుర్కొనే చివరి ఆశగా మచాదో ఎదిగారు. అమెరికాలోని సంస్థల నుంచి నిధులు అక్రమంగా స్వీకరించారన్నది చానిస్టా ప్రభుత్వం ఆమెపై పెట్టిన మొదటి కేసు. అలానే, ఆమె 2005లో అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌ను కలిశారనే విషయం కూడా అప్పట్లో విమర్శలకు తావిచ్చింది. వెనెజ్వెలా రాజకీయాలను పరిశీలించే వారు, అక్కడి ప్రజలలో కౌడిలిస్టా సంస్కృతి బలంగా ఉందని నమ్ముతారు. శక్తిమంతమైన నాయకునిపై గాఢమైన నమ్మకం, అన్నింటికీ ఆయనే మార్గదర్శి అనే రాజకీయ భావనను కౌడిలిస్టా సంస్కృతి అంటారు.ఈ ధోరణి సిమోన్ బొలీవార్ కాలం నుంచే కనిపిస్తుంది. 19వ, 20వ శతాబ్దాల్లో వ్యక్తిగతారాధన, నాయకుడిని తండ్రి పాత్రలోచూసే భావజాలాలు రాజకీయాలపై ప్రభావం చూపించాయి. వెనెజ్వెలా రాజకీయాలను పరిశీలించే వారు, అక్కడి ప్రజలలో కౌడిలిస్టా సంస్కృతి బలంగా ఉందని నమ్ముతారు. శక్తిమంతమైన నాయకునిపై గాఢమైన నమ్మకం, అన్నింటికీ ఆయనే మార్గదర్శి అనే రాజకీయ భావనను కౌడిలిస్టా సంస్కృతి అంటారు.

ఈ ధోరణి సిమోన్ బొలివార్ కాలం నుంచే కనిపిస్తుంది. ఈ సంస్కృతికి మూలాలు అంతకు ముందే ఉన్నా, చమురు అన్వేషణ, తదుపరి జరిగిన జాతీయీకరణ దీనికి మరింత బలాన్నిచ్చినట్లు భావిస్తారు. ప్రభుత్వమే అన్నింటినీ చూసుకోగలదనే 'మ్యాజికల్ స్టేట్' భావన ప్రజలలో బలంగా నాటుకుపోవడానికి ఈ ధోరణే కారణం. హ్యూగో చావెజ్ తనదైన కారణాలతో దానిని మరింతగా కొనసాగించారు.ఇప్పుడు హ్యూగో చావెజ్‌కు రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న మరియా కొరీనా మచాదో ఈ ధోరణిని కొత్తపద్ధతిలో వినియోగించుకుని ప్రజలతో ఓ ప్రత్యేకమైన అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు.ఆమె 2024లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఇది స్పష్టంగా కనిపించింది. ఊరూవాడా ఆమెపేరు మారుమోగింది. అన్ని సామాజిక వర్గాలలోని మహిళలు, పురుషులు, పిల్లలు ఆమెను తమ మనిషిగా చూశారు. ఆమెను ఆలింగనం చేసుకుని, ఆమె చేతులు, మోహాన్ని ఆప్యాయంగా ముద్దాడారు. ఆమెను ఓ కూతురిలా, ఓ తల్లిలా,బామ్మలానూ చూశారు. ఆమెపై దేవుడి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.ధైర్యంగానూ, స్థిరంగానూ ఉండే ఆమెపై అగ్గిబరాటా అంటూ ప్రేమ, గౌరవాన్ని చూపుతున్నారు.ఇదంతా చూస్తే, మరియా కొరీనా ప్రజలతో బంధం కల్పించుకున్న తీరు, ఆ దేశ రాజకీయ సంస్కృతిలో ఓ కొత్త అధ్యాయం లాంటిదిగా చెప్పుకోవచ్చు.వెనెజ్వేలా అధ్యక్షుడు హ్యూగో చావెజ్ 2012 జనవరి 13న జాతీయ అసెంబ్లీ ఎదుట దేశ స్థితిగతులపై తన వార్షిక ప్రసంగం చేస్తున్న రోజు.ప్రజా ప్రతినిధులు ప్రశ్నల పరంపర సంధిస్తున్న వేళ 44 ఏళ్ల వయసున్న ప్రతిపక్ష సభ్యురాలు ఒకరు, గట్టిగా, నిర్భయంగా ఓ ప్రశ్న సంధించించారు. "ప్రైవేట్ రంగాన్ని గౌరవించాలని మాట్లాడుతున్నారు , కానీ మీరు చేసింది అన్నీ స్వాధీనం చేసుకోవడమే కదా, దానిని 'దొంగతనం' అంటారు" అని నిలదీశారు మరియా కోరీనా మచాదో.దీనిపై చావెజ్ కొద్దిసేపు నిశ్శబ్దంగా ఉండిపోయారు. తరువాత అధికారపక్షం నుంచి అరుపులు కేకలు వినిపిస్తుండగా ఆయన మాట్లాడుతూ ''ముందు మీరు ఎన్నికల్లో గెలవండి. మీరు నాతో వాదించే స్థాయిలో లేరు'' అన్నారు. అయినా ''గద్దలు ఈగలను వేటాడవు'' అని చావెజ్ అన్నారు.పన్నెండేళ్ల తరువాత మరియా కొరీనా మచాదో ప్రతిపక్ష ప్రాథమిక ఎన్నికల్లో 95 శాతం ఓట్లతో ఘన విజయాన్ని సాధించారు. ఆ తర్వాత గోంజాలెజ్ ఉరుతియా తో కలసి ఏర్పాటైన కూటమి ద్వారా అధ్యక్ష ఎన్నికల్లోనూ 70 శాతం ఓట్లు పొందారు. ఇవి ఆమె ప్రపంచం ముందు ఉంచిన అధికారిక గణాంకాలు. "వెనెజ్వేలా ప్రజల విముక్తి కోసం ఏళ్లతరబడి అంకితభావంతో పోరాడినందుకు" ఆమెకు నార్వే నోబెల్ కమిటీ శాంతి పురస్కారాన్ని ప్రకటించింది.ఒకనాటి ఈగ నేడు గద్దగా మారింది. ఇప్పుడామె ఎక్కువమంది వెనెజ్వేలా ప్రజల గుండెల్లో ఉన్నారు.★★★

కొత్త సీరియల్

క్రైం సీరియల్

# ఆమె ఎవరు?



## జరిగిన కధ:

మేఘమాల కళ్ళు తెరిచే టప్పటికి ,తను ఉన్న ప్రదేశం కొత్తగా అనిపిస్తుంది .తన గదిలోకి ఓ అపరిచిత స్త్రీ వచ్చి మేఘమాలా లండన్ లో ని తన సొంత ఇంట్లో ఉన్నదని చెపుతుంది .మేఘమాలకి ఏమి అర్ధం కాదు.విశాల్ కేంద్ర మంత్రి కి మాఫియా సంబంధాల ను పత్రికలో ప్రచురించాలని చూస్తాడు .ఎడిటర్ అడ్డుకోవటం తో నిరాశపడుతున్న విశాల్ ను  స్మిత ఓదారుస్తుంది .హోం మినిస్టరుచిదమబరం కూతురు తప్పిపోతుంది .ఆమె ఆచూకి కోసం పోలీసులు ప్రయత్నం చేస్తుంటారు .ఆమెలాగే మేఘమాలా ఉండటం తో ఆశ్చర్యపోతారు .విశాల్ మేఘమాల విషయం కనుగొనాలని ప్రయత్నిస్తుంటాడు .మంత్రి పి ఏ ని చంపేస్తారు శత్రువులు .లండన్లో  ఉన్న మేఘమాల హోం మినిస్టర్ కూతుర్ ఒక్కరేనా అని నిరుపించాతానికి బయలుదేరతాడు విశాల్

**ఇక  చదవండి**



కొండగుంట వెంకటేష్.

గదిలో అటుఇటు పచార్లు చేస్తున్నాడు అధినేత. ఆయన మొహం అస్తమిస్తున్న సూర్యుడిలా ఎర్రగా ఉంది. ఎదురుగా బెర్లీ టోని చేతులు కట్టుకుని నిలబడిఉన్నారు. వాళ్ళ మొహాలు కాంతివిహీనంగా ఉన్నాయి..

“ఇద్దరు ఏం చేస్తున్నారు. గాడిదలు కాస్తున్నారా. ఎంతో నమ్మకంతో మీకు అప్పగించాను. కావల్సిన దానికంటే ఎక్కవ డబ్బు ఇచ్చాను. అయిన నిర్లక్ష్యంగా ప్రవర్తించారు. అమ్మాయిని పట్టించుకోకుండ విడిచిపెట్టారు”అన్నాడు  అధినేత.

“నిన్న రాత్రి వరకు అమ్మాయి గదిలోనే ఉంది. ఉదయం కాఫీ తీసుకువచ్చేసరికి లేదు. ఇల్లంతా వెతికాను. ఎక్కడ కనిపించలేదు. ఎక్కడికి వెళ్ళిందో తెలియటం లేదు”అంది బేలగా బెర్లీ.

“నేను వచ్చేసరికి తలుపులు తెరిచిఉన్నాయి. రాత్రి పడుకునే ముందు తలుపులు

వెయ్యటం మరిచిపోయారని అనుకున్నాను. లోపలికి వెళ్ళిన తరువాత కాని అసలు విషయం తెలియలేదు"అన్నాడు టోని.

"అమ్మాయికి ఎవరైన స్నేహితులు కాని ఉన్నారా."

"మాకు తెలిసినంతవరకు ఎవరు లేరు. అభిమానులు మాత్రం చాల మంది ఉన్నారు"అంది బెర్లీ.

"వాళ్ళలో ఎవరైన ప్రత్యేకంగా నీకు కనిపించారా."

"లేదు సార్"

అధినేత జేబులోంచి విశాల్ ఫోటో తీసి చూపించాడు.

"ఈ ఫోటోలో ఉన్న మనిషి పేరు విశాల్. వీడు ఎప్పుడైన మేఘమాలను కలుసుకున్నాడా. మాట్లాడుకున్నారా"అడిగాడు అధినేత.

"లేదు. అమ్మాయి ఫోన్ లో మాట్లాడే అవకాశం లేదు. అమ్మాయి ఫోన్ నా దగ్గరే ఉంది."

అప్పుడే అధినేత పర్సనల్ ఫోన్ రింగ్ అయింది.

"సార్ ఆ జర్నలిస్ట్ లండన్ లో లేడు సార్ వెళ్ళిపోయాడు. ఒకటి రెండు సార్లు ఇండియన్ ఎంబసికి వెళ్ళాడు. ఆఫీసర్ ను కలుసుకుని మాట్లాడాడు. తరువాత తన ఇంటిని ఖాళీ చేశాడు. ఇప్పుడు సిటిలో లేడని ఖచ్చితంగా తెలుస్తోంది."

"ఇంకేం ఇద్దరు కలిసి పారిపోయిఉంటారు. వెంటనే మనవాళ్ళను అలర్ట్ చెయ్యి. వాళ్ళ ఫోటోలను అందరికి వాట్స్ ప్ చెయ్యండి. వాళ్ళ ఆచూకి చెప్పినవాళ్ళకు పట్టుకున్నవాళ్ళకు కోటిరుపాయలు ఇస్తానని చెప్పు. అన్ని ఏయిర్ పోర్ట్ లో మనవాళ్ళను పంపించి ఆరా తియ్యమను"అన్నాడు అధినేత.

తరువాత అధినేత మేఘమాల గదిలోకి వెళ్ళాడు. ఏదైన దొరుకుతుందేమో అని గదంతా వెతికాడు. పక్క కింద విశాల్ ఇచ్చిన సెల్ ఫోన్ కనిపించింది. అందులో ఒకే ఒక నెంబర్ కనిపించింది. ఆ నెంబర్ కు తరుచు కాల్స్ చేసింది మేఘమాల.

వెంటనే అధినేత ఒక నెంబర్ కు కాల్ చేసి సెల్ నెంబర్ ఇచ్చాడు. అది విశాల్ నెంబర్. ఆ సెల్ లోకేషన్ ఎక్కడఉందో తెలుసుకోమని అడిగాడు.

గంటతరువాత అతనికి ఆ సెల్ కాట్మండులో ఉన్నట్టు సమచారాం వచ్చింది.

XXXX

"ఇదే డాక్టర్ బహదూర్ ఇల్లు కమ్ క్లినిక్"అన్నాడు విశాల్.

ఇద్దరు క్యాబ్ దిగారు. విశాల్ ఫేర్ చెల్లించి తలుపు దగ్గరకు వెళ్ళాడు. కాలింగ్ బజార్ నొక్కాడు. లోపల బెల్ మోగుతున్న చప్పుడు లీలగా వినిపించింది. క్షణం తరువాత తలుపులు

తెరుచుకున్నాయి. లావుగా పొట్టిగా ఉన్న వ్యక్తి కనిపించాడు. మెడలో స్కెతస్ స్కోప్ కనిపించింది. అతనే డాక్టర్ బహదూర్ అయిఉంటాడు.

విశాల్ పక్కన ఉన్న మేఘమాలను చూసి అతను షాక్ తో బిగుసుకుపోయాడు. ఇద్దరు ఎందుకు వచ్చారో అతనికి అర్ధమైంది. వెంటనే తలుపులు మూయ్యబోయాడు. ఈ లోగా విశాల్ తేరుకుని తలుపుకు మద్యలో తన కాలు అడ్డంపెట్టాడు.

ఇక తప్పదనుకుని తలుపులు తెరిచాడు. ముగ్గురు లోపలికి వెళ్ళారు.

"ఈ అమ్మాయిను గుర్తుపట్టావనుకుంటాను. పేరుమేఘమాల. కొన్ని నెలలకు ముందు ఆమెను నీ దగ్గరకు ఎవరో తీసుకువచ్చారు. వాళ్ళు ఏం చెప్పారో నాకు తెలియదు. కాని నువ్వు ఆమెకు బ్రెయిన్ వాష్ చేశావు. గతం మరిచిపోయేలా ట్రీట్ మెంట్ ఇచ్చావు. ఆ పని ఎలా చేశావో నేను అడగను. అది నాకు అనవసరం. నాకు కావల్సింది ఆమె తిరిగి మాములు మనిషి కావటం. దానికి నీ సహాయం కావాలి. మళ్ళి ట్రీట్ చేసి ఆమెను మాములు మనిషిని చెయ్యి."అన్నాడు విశాల్.

వెంటనే తుపాకి తీసి అతనికి గురిపెట్టాడు విశాల్. తుపాకిని చూడగానే భయపడ్డాడు బహదూర్.

"అలాగే చేస్తాను. నన్ను ఏం చెయ్యకండి"అన్నాడు భయపడుతూ.

తరువాత మేఘమాలను ఒక గదిలోకి తీసుకువెళ్ళాడు. అది అతని కన్సల్టింగ్ రూమ్. ఆ తరువాత కార్యక్రమం వేగంగా జరిగింది. ముందు మేఘమాలను కుర్చిలో కూర్చోపెట్టాడు. తరువాత ఆమెను ట్రాన్స్ లోకి తీసుకువెళ్ళాడు. ఆమె సహకరించింది కనుక ఈ పని బహదూర్ కు చాల తేలికఅయింది.

ట్రాన్స్ లోకి తీసుకువెళ్ళిన తరువాత ఆమెకు సజెషన్స్ ఇవ్వటం మొదలుపెట్టాడు. దాన్ని హిప్నోధెరపి అంటారు. దీనితో ఆ వ్యక్తి మనస్సులో అత్మవిశ్వాసం పెంపొందిస్తారు. సబ్ కాన్షియస్ మైండ్ ను తట్టి గతం గుర్తుకుతెచ్చేలా చేస్తారు. ఇది చాల కష్టమైన పని. ఒక అనుభవజ్ఞుడైన హిప్రోధెరపి మాత్రమే ఇలా చెయ్యగలడు. పదినిమిషాలు అయిన తరువాత ఉన్నట్టుండి మేఘమాల "A LIE IF REPEATED 100 TIMES BE-COMES ." అంది. ఇలా ఒక సారి కాదు పదిసార్లు అంది.

విశాల్ అర్ధంకానట్టుగా చూశాడు.

"ఆ వాక్యం తరువాత పదం చెపితే ఆమెకు అంతా గుర్తుకువస్తుంది"అన్నాడు బహదూర్. తరువాత మెంటనే ట్రూ అన్నాడు. ఈ వాక్యాలు హిట్లర్ అన్నట్టుగా చెప్తారు.

నాజీ సైనికులు యుద్ధంలో ఓడిపోతున్నప్పుడు వాళ్ళను ఉత్సాహపరచటానికి ఆత్మవిశ్వాసం కలిగించటానికి ఈ పదం హిట్లర్ పదేపదే వాడేవాడు అని ఎక్కడో చదివాడు విశాల్.

తరువాత మౌనంగా ఉండిపోయింది మేఘమాల. అయిదు నిమిషాల తరువాత ఆమె కళ్ళుతెరిచింది. బహదూర్ ను విశాల్ ను ఆశ్చర్యంగా మార్చీమార్చీ చూసింది. వాళ్ళను ఆమెగుర్తుపట్టటం లేదు.

"మీరు ఎవరు? నేను ఇక్కడికి ఎలావచ్చాను"అంది ఆశ్చర్యంగా.

జరిగినదంతా ఓపికగా చెప్పాడు విశాల్.

"మైగాడ్ నేను ఇన్ని నెలలు గతం మరిచిపోయానన్న మాట"అంది.

"సారీ మిస్టర్ విశాల్. డబ్బుకోసం ఆశపడి ఈ పని చేశాను. అంతేకాని మేఘమాలతో నాకు వ్యక్తిగతంగా ఎలాంటిశత్రుత్వం లేదు"అన్నాడు అపాలజటిక్ గా.

"ఒక సహాయం మాత్రం చెయ్యండి చాలు"అన్నాడు విశాల్.

"ఏమిటి?

"మేము ఇక్కడికి వచ్చినట్టు ఎవరికి చెప్పకండి. ఈ పాటికి మా శత్రువులు మా కోసం వెతకటం మొదలుపెట్టిఉంటారు. ఒక వేళ వాళ్ళు ఇక్కడికి వస్తే రాలేదని చెప్పండి. ఈ సహాయం చెయ్యండి చాలు. మీరు చేసిన తప్పును మరిచిపోతాం"అన్నాడు విశాల్.

అలాగే అని మాట ఇచ్చాడు బహదూర్. వెంటనే ఇద్దరు ఆటోలోహోటల్ కు చేరుకున్నారు. లోపలకు వెళ్ళకుండ గేటుదగ్గర ఆటోను ఆపేశారు. ఫేర్ చెల్లించి లోపలికి వెళ్ళబోయారు. రిసప్షన్ కౌంటర్ దగ్గర ఇద్దరు వ్యక్తులు కనిపించారు. వాళ్ళు మాములుగా లేరు. రౌడీల్లా ఉన్నారు. ఇద్దరిలో ఒకడిని వెంటనే గుర్తుపట్టాడు విశాల్. అతను టోని. ఇద్దరు ఫోటోచూపించి ఏదో అడుగుతున్నారు.

ఈ పరిణామం ఎదురవుతుందని విశాల్ కు తెలుసు. అందుకే రిసప్షనిస్ట్ కు కొంచం డబ్బు ఇచ్చి లోబరుచుకున్నాడు. ఎవరు వచ్చిఅడిగిన చెప్పవదని చెప్పాడు. ఇప్పుడు రిసప్షనిస్ట్ అదే చెప్పినట్టున్నాడు. నిరాశతో ఇద్దరు బయటకు వచ్చారు. వెంటనే మేఘమాల మొహం మీద బురఖా కప్పేశాడు విశాల్. ఇప్పుడు ఆమెపూర్తిగా ముస్లిం అమ్మాయిలా ఉంది. విశాల్ మాత్రం ఇంకోవైపు తిరిగి నిలబడ్డాడు. వాళ్ళు వెళ్ళగానే ఇద్దరు లోపలికి వెళ్ళారు. గదిలోకి వెళ్ళి గబగబ బట్టలు మార్చుకున్నారు. తన సెల్ తీసి ఒక నెంబర్ కు కాల్ చేశాడు. అవతలవైపు



నుంచి వెంటనే రెస్పాన్స్ వచ్చింది.

“మీ కోసం కారు హోటల్ పార్కింగ్ స్పేస్ లో ఉంది. లైటెస్ట్ మోడల్ ఇన్నోవా. తాళం చెవులు కారులోనే ఉన్నాయి. కారు నెంబర్ రంగు మిగత వివరాలు చెప్పాడు. అతనికి థ్యాంక్స్ చెప్పి బ్యాగ్ లు సర్దుకున్నారు. గదికి తాళం వేసి కిందికి దిగారు. డబ్బు ఇచ్చి పార్కింగ్ స్పేస్ లో దగ్గరకు వెళ్ళారు. ఆ వ్యక్తి చెప్పినట్టుగానే కారు కనిపించింది. ఇద్దరు కూర్చున్నతరువాత కారు స్టార్ట్ చేశాడు విశాల్.

ఆ కారు కూడా పొలిటికల్ అటాచి ఏర్పాటుచేశాడు. ముందు కాట్మండునుంచి న్యూఢిల్లీ కి విమానంలో వెళ్ళాలని అనుకున్నాడు విశాల్. కాని అది ప్రమాధంగా తోచింది అతనికి. అందుకే తనకు ఒక కారు ఏర్పాటు చెయ్యమని పొలిటికల్ అటాచిని అడిగాడు. ఆయన కాట్మండులో తన ఇన్ ఫార్మర్ కు చెప్పి కారు ఏర్పాటుచేశాడు. విమనంలో వెళితే శత్రువులకు తేలికగా తెలిసిపోతుంది. వాళ్ళ మనుష్యులు ఏయిర్ పోర్ట్ లో సిద్దంగా ఉంటారు. అందుకే రోడ్డు మీద ప్రయాణం చెయ్యాలని తీర్మానించుకున్నాడు విశాల్.

కాట్మండు నుంచి న్యూఢిల్లీ దాదాపు వెయ్యి కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఎంత వేగంగా వెళ్ళిన పద్నాలుగు గంటలు పడుతుంది. గోరఖ్ పూర్, కాన్పూర్, గ్వాలియర్ గజీయాబాద్ నగరాలను దాటుకుని ఢిల్లీ చేరుకోవాలి. ముఖ్యంగా శత్రువులను దాటుకుని వెళ్ళాలి. అది అంత తేలికకాదు. ఒక్కడే అయితే విశాల్ భయపడేవాడు కాడు. కాని వెంట మేఘమాల ఉంది. ఆమెకు ఏదైన అయితే తట్టుకోలేడు. పడిన కష్టం అంతా వృధా అవుతుంది. అందుకే కొంచం ఆందోళనపడుతున్నాడు.

కారు వేగంగా ఎక్స్ ప్రెస్ హైవే మీద దూసుకుపోతుంది. బ్యాగ్ లో తగినంత తిండి నీళ్ళు ఉన్నాయి. అవసరం అయితే ఏదైన హోటల్ లో భోజనం చేస్తారు. దాదాపు గంటన్నర ప్రయాణం చేసిన తరువాత కారును ఒక చోట ఆపాడు. రోడ్డుకు పక్కగా ఆపలేదు అతను. ఇంకా లోపలికి వెళ్ళి ఆపాడు. అదంతా దట్టమైన అడవి ప్రాంతం. చుట్టు ఏపుగా పెరిగిన చెట్లు గుబురుపొదలు కనిపిస్తున్నాయి. వాటి వెనుక కారును ఎవరు తొందరగా తెలుసుకోలేరు.

కారు దిగి ఒళ్ళు విరుచుకున్నాడు విశాల్. మేఘమాల కూడా దిగి రిలాక్స్ అయింది. ఇద్దరు కొన్ని సాండ్ విచ్ స్నాక్స్ తిన్నారు. మంచి నీళ్ళు తాగి కూర్చున్నారు.

“తొందరలో అడగలేదు. ఇప్పుడు చెప్పు. అసలు ఆరోజు ఏం జరిగింది”అన్నాడు విశాల్.
“

“నేను లండన్ లో ఆక్స్ ఫర్డ్

యూనివర్సిటిలో బిజినెస్ మ్యానేజిమెంట్ కోర్సు చదువుకున్నాను. నాకు రాజకీయాలమీద అంతగా ఇంట్రస్ట్ లేదు. మాకు రెండు మూడు పెద్ద వ్యాపారాలు ఉన్నాయి. వాటిని నాన్నగారే చూసుకుంటున్నారు. కాని ఎప్పుడైతే ఆయన కేంద్రహోంమంత్రి అయ్యాడో చాల బిజీ అయిపోయారు. ఒకపక్క "రాజకీయాలు ఇంకో పక్క బిజినెస్ చూసుకోవటం కష్టమైంది. అందుకే చదువు అయిన వెంటనే ఆ వ్యాపారాలను నేను చూసుకోవాలని అనుకున్నాను. దానికి ఆయన మూహూర్తం కూడా నిర్ణయించారు. ఆ రోజు జనవరి పదవతారీఖు. ఆఖరిపరీక్ష రాసి నేను ఇంటికి చేరుకున్నాను. నాతో పాటు నా స్నేహితులు చాల మంది నాతో చదువుకున్నారు. వాళ్ళంతా ఇండియాలో ఉంటున్నారు. కాని వేరే వేరే సిటిలో ఉంటున్నారు. రెండు రోజులలో ఎవరి ఇంటికి వాళ్ళు వెళ్ళిపోతారు. అందుకే చివరిసారి అందరం కలిసి సిమ్లా టూర్ కు వెళదామని అనుకున్నాం.

అక్కడ మాకు రెండు గెస్ట్ హవుస్ లు ఉన్నాయి. ఒకటి నాన్నగారు అప్పుడప్పుడు ఉపయోగించుకునేవారు. రెండోది నాది. నా స్నేహితులు మాత్రం హోటల్స్ లో రూమ్ తీసుకున్నారు. "

"ఆనందంగా అందరం సిమ్లా చేరుకున్నాం. రెండు రోజులు బాగా ఎంజాయ్ చేశాం. చూడవలసిన ప్రదేశాలు చూశాం. మంచులో కూడా కొన్ని గంటలు గడిపాం. తరువాత అందరం ఒక పెద్ద హోటల్ లో భోజనం చేశాం. రాత్రిపదిగంటలకు మా ప్రోగ్రాం ముగిసింది. తరువాత అందరం బయలుదేరాం. నా స్నేహితులు హోటల్ ముందు దిగిపోయారు. నేను ఒక్కదాన్ని కారు డ్రైవ్ చేసుకుంటు నా గెస్ట్ హవుస్ చేరుకున్నాను."

" నా గెస్ట్ హవుస్ ముందు రెండు కార్లు పార్క్ చేసి ఉన్నాయి. లోపల ఇంకా లైట్లు వెలుగుతున్నాయి. ఇంత రాత్రి వేళ ఎవరు వచ్చారా అనుకుంటు కారు పార్క్ చేసి లోపలికి వెళ్ళారు. హాలులో దాదాపు ఇరవైమంది కూర్చున్నారు. వాళ్ళలోకొంతమంది నాకు తెలియదు. ఇంతకుముందు ఎప్పుడు చూడలేదు. కొంతమందిని మాత్రం నేను చూశాను. వాళ్ళు తరుచు నాన్నగారిని కలుసుకోవటానికి వచ్చే అధికారులు."

"నేను గుమ్మం దగ్గర ఉండటం వాళ్ళుచూడలేదు. చాల సీరియస్ గా మాట్లాడుకుంటున్నారు. వాళ్ళు దేనిగురించి చర్చిస్తున్నారో నాకు తెలియదు. అప్పుడే ఒక వ్యక్తిలేచి మాట్లాడటం



మొదలుపెట్టాడు.

“సరిగ్గా ఆగస్ట్ నెల పదిహేనవ తారీఖున మన ప్లాన్ ను అమలుచెయ్యాలి. దేశంలో ఒకేసారి అరాచకం మొదలుకావాలి. మనం కనిపెట్టిన ప్రాణాంతకమైన మందును ఒకేసారి అన్ని నగరాలలో విడుదలచెయ్యాలి. ఆ మందు కరోన కంటే భయంకరమైంది. అది తేలికగా గాలిలో కలిసిపోతుంది. ఆ గాలిని పీల్చినవాళ్ళు చనిపోతారు. కొన్ని గంటలలో లక్షలమంది తమ ప్రాణాలు కోల్పోతారు. దాంతో దేశంలో అరాచకం మొదలవుతుంది. ప్రజలు ప్రభుత్వాన్ని దుయ్యబడతారు. ప్రతిపక్షాలు అధికారపార్టీని ఇష్టంవచ్చినట్టు విమర్శిస్తారు. అన్నిచోట్ల ఆందోళన మొదలవుతాయి. కాని మనకు మాత్రం ఏం కాదు. ఆ మందుకు యాంటి డోస్ మన దగ్గర ఉంటుంది. ఈ మందు ప్రభావం కేవలం రెండు గంటలు మాత్రమే ఉంటుంది. తరువాత దాని ప్రభావం ఉండదు. గాలి పీల్చిన ఎవరికి ఏం కాదు.”

“కాని ఈ లోగా జరగవలసిన నష్టం జరిగిపోతుంది. కొన్ని లక్షల మంది చనిపోతారు. ఇదే టైంలో మనకు అనుకూలంగా ఉన్న అధికారులు దేశప్రధానమంత్రిని, మంత్రులను పట్టుకుని జైలులో పెడతారు. ఇలా ప్రతి నగరంలో ముఖ్యమంత్రులను మంత్రులను అరెస్ట్ చేసి జైలులో పెడతాం. తరువాత దేశాన్ని మనం హస్తగతం చేసుకుంటాం. ఇప్పుడు ఉన్న చట్టాలు రూల్స్ ను తొలగిస్తాం. మనం నిర్ణయించిన చట్టాలను అమలుచేస్తాం. కొత్త చట్టాలప్రకారం ఎవరికి పూర్తి స్వేఛ ఉండదు. కొంచం మాత్రం ఉంటుంది. అంతా ప్రభుత్వ ఆధినంలో ఉంటాయి. అన్ని నిర్ణయాలు ప్రభుత్వమే తీసుకుంటుంది. లంచాలకు బంధుప్రీతికి తావు ఉండదు. సమర్థతను బట్టి పని ఉంటుంది. ఎవరికి ఇష్టమైన వృత్తిని వాళ్ళు ఎన్నుకోవచ్చు. ఆ వృత్తిని ఎన్నుకున్నవాళ్ళకు ప్రభుత్వమే తగిన తర్ఫీదు ఇస్తుంది. పుస్తకాల నాలెడ్జి కంటే ప్రాక్టికల్ నాలేడ్జికే ఎక్కువ ప్రాముఖ్యత ఉంటుంది. ఇంకా చాల ఉన్నాయి. అవి మన అధినేత గారు వివరిస్తారు” అని కూర్చున్నాడు.

“వెంటనే లోపలగదిలోంచి ఒక వ్యక్తి బయటకు వచ్చాడు. ఆయనను చూసి నేను షాక్ తో బిగుసుకుపోయాను. నేను చూస్తుంది కలో నిజమో కూడా అర్ధంకాలేదు. ఆతను మా నాన్నగారు. ఈ దేశానికి హోంమంత్రి. నాకు నోట్లోంచి మాట రాలేదు. గొంతుకు ఏదో అడ్డం పడినట్టు ఫీలయ్యాను. “

“కదలటానికి కూడా శక్తి లేనట్టు అచేతనంగా ఉండిపోయాను. అప్పుడే నాన్నగారు నన్ను చూశారు. జరిగింది ఆయనకు అర్ధమైంది. ఆయనతో పాటు మిగత సభ్యులు కూడా చూశారు. నిజానికి ఈ పరిణామం ఆయన ఎంత మాత్రం

ఊహించలేదు. దానికి కారణం నేను ఆ రాత్రి గెస్ట్ హవుస్ కు రానని చెప్పాను. నా స్నేహితులతో హోటల్ లోనే పడుకుంటానని అన్నాను. కాని తరువాత మనస్సు మార్చుకుని గెస్ట్ హవుస్ కు వచ్చాను. వినకూడని మాటలు విన్నాను. చూడకూడని దృశ్యం చూశాను. "

"ఈ పరిణామం నేను ఎంత మాత్రం ఊహించలేదు. దానికి తోడు ఈ దేశద్రోహులకు మా నాన్నగారు నాయకుడు. అధినేత పేరుతో చలామణి అవుతున్నాడు ఆయన. నేను చూడటం నాన్నగారు గమనించారు. ఆయన కూడా నా లాగే షాక్ అయ్యారు. అందుకే ఏం మాట్లాడలేకపోయారు. ఈ లోగా మెంబర్స్ లో ఒకడు వేగంగా నా దగ్గరకు వచ్చాడు. నన్ను పట్టుకుని ముక్కుదగ్గర మత్తుమందు వాసన పెట్టాడు. రెండు నిమిషాలు గిలగిల కొట్టుకున్నను. తరువాత స్పృహతప్పాను. ఆ తరువాత ఏమైందో నాకు తెలియదు."

"తిరిగి కళ్ళు తెరిచేసరికి నేను ఒక వ్యాన్ లో ఉన్నాను. నాతో పాటు మరో ఇద్దరు ఉన్నారు. వాళ్ళిద్దరు చాల డిసెంట్ గా కనిపించారు. నన్ను ఎక్కడికి తీసుకువెళ్తున్నారని అడిగాను. వాళ్ళు ఏం మాట్లాడలేదు. వినిపించనట్టుగా ఉండిపోయారు. చాల గంటలు ప్రయాణం చేసిన తరువాత మేము కాట్మండు చేరుకున్నాం. డాక్టర్ బహదూర్ నన్ను తీసుకుని గదిలోకి వెళ్ళాడు. ఏదో టాబ్లెట్ ఇచ్చాడు. నాకు వెంటనే మత్తుగా నిద్రవచ్చింది. లేచిన తరువాత నాకు ఏం గుర్తులేదు. మైండ్ అంతా బ్లాంక్ అయిపోయినట్టుగా ఫీలయ్యాను. తరువాత వాళ్ళు నన్ను లండన్ తీసుకువెళ్ళారు. మిగతాది నేను చెప్పవలసిన అవసరం లేదు. నీకు తెలుసు"అని ముగించింది మేఘమాల.

"నీకు ఇచ్చిన డ్రగ్ పేరు ఫర్ గెట్ అనే డ్రగ్. ఈ మధ్యనే ఆ మందును కనిపెట్టారు. ఇప్పుడిప్పుడే మార్కెట్ లోకి విడుదలచేస్తున్నారు. ఆ డ్రగ్ తీసకుంటే నీకు గతం గుర్తుఉండదు. అది ఇచ్చి హిప్నాటిస్ట్ హిప్నోథెరపిస్ట్ నిన్ను ట్రాన్స్ లోకి తీసుకువెళ్ళి మరికొన్ని సజెషన్స్ ఇస్తాడు. దాంతో నువ్వు గతం పూర్తిగా మరిచిపోతావు. నిజానికి ఈ డ్రగ్ విపరీతమైన వత్తిడిలో ఉండేవాళ్ళకోసం కనిపెట్టబడింది. కొంతమంది గతం తలుచుకుని విపరీతంగా బాధపడిపోతుంటారు. అలాంటివాళ్ళు ఈ డ్రగ్ తీసుకుంటే కొంచం ఉపశమనం దొరుకుతుంది. కాని మీ నాన్న ఆ మందును నీ మీద వాడాడు."అన్నాడు విశాల్.

"మా నాన్నఇంత దుర్మార్గుడని అనుకోలేదు. దేశద్రోహి మాత్రమే కాకుండ కన్నకూతురిని కూడా విడిచిపెట్టలేదు. తన



అధికారదాహం కోసం నాకు బ్రెయిన్ వాష్ చేసి లండన్ లో పెట్టాడు. ఇలాంటిమనిషిని తండ్రి అని చెప్పుకోవటానికి సిగ్గుగా ఉంది”అంది.

ఆ చివరి మాటలు అని పూర్తిగా కదిలిపోయింది మేఘమాల. గట్టిగా ఏడుస్తూ విశాల్ ను చుట్టుకుపోయింది. తన రెండు చేతులు ఆమె చుట్టు వేశాడు. ఇద్దరు ఒకరి స్పర్శను ఒకరు అనుభవిస్తూ అలాగే ఉండిపోయారు. ఆ స్పర్శలో కామం లేదు కోరిక లేదు. కేవలం ప్రేమ మాత్రమే ఉంది.

ముందుగా విశాల్ తేరుకున్నాడు. పద బయలుదేరుదాం అన్నాడు.

కారు తిరిగి బయలుదేరింది. రివ్యు మిర్రర్ లోకి చూశాడు. దూరంగా ఏదో కారు వేగంగా వస్తోంది. విశాల్ కు అనుమానంవేసింది. బలంగా యాక్సిలేటర్ ను అదిమాడు. కారు వేగం అందుకుంది. వెనుక వస్తున్న కారు కూడా అదే వేగంతో వెనుక వస్తోంది.

రెండు కార్లు రేసుగుర్రంలా రోడ్డు మీద పరుగులుతీస్తున్నాయి. వెనుక వస్తున్న కారు చాల పెద్ద కారు. విదేశీ కారు. దాదాపు ఎనిమిది మంది కూర్చుని ప్రయాణం చెయ్యవచ్చు. అందులో ఎంతమంది ఉన్నారో తెలియటం లేదు. కాని ముగ్గురు మాత్రం విశాల్ కు కనిపించారు. డాష్ బోర్డ్ తెరిచి అందులోంచి తుపాకి తీసి పట్టుకున్నాడు.

తలుచుకుంటే వెనుక కారు అతన్ని ఓవర్ టేక్ చెయ్యవచ్చు. కాని అలా చెయ్యలేదు. విశాల్ కారు వెనుకే వస్తోంది. హోంమంత్రి ఎంత చెడ్డవాడైన అంతో ఇంతో కూతురి మీద ప్రేమ ఉంటుంది. కనుక ఆమెకు కొంచం కూడా హాని చెయ్యడు. అవసరమైతే విశాల్ ను కాల్చి నిర్వీర్యుడిని చేస్తాడు. అలా జరిగే అవకాశం ఉంది.

విశాల్ వేగం పెంచితే ఆ కారు వేగం కూడా పెరుగుతోంది. రెండు కార్లు దొంగపోలీసు ఆటఆడుకుంటు చాల దూరం ప్రయాణం చేశాయి.

ఒక చోట విశాల్ కు ఎడంవైపు ఒక కచ్చా రోడ్డు కనిపించింది. అది ఎక్కడికి దారితీస్తుందో తెలియదు. ఉన్నట్టుండి కారుని ఆ వైపు తిప్పాడు. ఇది చాల సడన్ గా జరిగింది. అందుకే వెనుక కారు ఊహించలేకపోయింది. అదే వేగంతో అది ముందుకు దూసుకుపోయింది. ఆ లోగా విశాల్ తన కారును వేగంగా ముందుకు పోనిచ్చాడు.



# చదవాల్సిన పుస్తకం




## అమరావతి కథలు

అమరావతి కథలు సత్యం శంకరమంచి రచించిన తెలుగు కథాసంపుటి . అమరావతి గ్రామం, అక్కడి ప్రజలు ఇతివృత్తంగా రచించిన ఈ 100 కథలు మొదట ఆంధ్రజ్యోతి వారపత్రికలో సుమారు రెండు సంవత్సరాలు 1975–77 మధ్య ప్రచురించబడ్డాయి. ఏ కథా కూడా ఒక పేజి కంటే ఎక్కువ ఉండేది కాదు. అప్పట్లో ముద్రణ కాగితం కరువు ఉండేది. ఆ కారణాన, ఆంధ్రజ్యోతి పత్రిక ప్రస్తుతపు వారపత్రిక సైజులో కాకుండా అందులో సగం సైజులో అంటే చందమామ మాసపత్రిక సైజులో కొన్నాళ్ళు వచ్చింది. కారణమేమయినా, కథలన్నీ కూడా రచయిత చక్కగా కుదించి వ్రాశారు. అంత చిన్నకథలో కూడా ఎంతో కథా శిల్పాన్ని ప్రదర్శించిన రచయిత సత్యం శంకరమంచి అభినందనీయులు. శంకరమంచి సత్యంచక్కని తేట తెలుగులో, సరళమైన భాషలో గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించుతూ, ప్రజల వేషభాషలు, ఆచారవ్యవహారాలు, కష్టసుఖాలు, జీవన విధానం గురించి విపులం వ్రాసాడు .

ఈ కథలలోని పాత్రలు రాజులున్నారు, స్వాములవార్లు ఉన్నారు, దొంగలు, భక్తులు, నాస్తికులు, దాతలు, లోభులు ఒకరేమిటి మనకు సామాన్యంగా ప్రతిరోజు తారసపడే వారందరూ ఈ కథలలో పాత్రలే. కథలన్నీ కూడా చాలా చిన్న చిన్నవి. మరింత ఉంటే బాగుండునేమో అనిపించేవే. ఎంతటి సామాన్య ప్రజలను పాత్రలు చేసి కథలు వ్రాసినా, కథాంశం మనిషిలోని ఔన్నత్యాన్ని మాత్రం వదిలి పెట్టదు .




# చదవాల్సిన పుస్తకం

ఇవన్నీ కేవలం కథలే
కావు. .. అతి క్లుప్తమైన
పరిధిలో చాలా పెద్ద
చరిత్ర చెప్పినవి ఉన్నాయి.
.. శబ్దాలలో అద్భుత
చమత్కారాన్ని చూపిన
ఇంద్రజాలాలున్నాయి. వేమన
పద్యాల నిరాడంబరత,
సూటిదనం ఉన్నాయి.
వాడితనం, పనివాడితనం
కలబోసిన అపురూప
శిల్పాలు ఎన్నో ఉన్నాయి....
కృష్ణానదీ జలాలమీద కథల
కెరటాలు మలచారు. ..
కొన్ని చోట్ల ఒక్కమాటతో,
ఒక్క అక్షరంతో ఓ కథకు
ప్రాణప్రతిష్ఠ చేశారు ..
అమరావతి కథలు తెలుగు
సాహిత్య పీఠంలో కలకాలం
నిలబడి గౌరవం, ఆదరణ
పొందే ఒక మహోజ్వల సృష్టి.
ఎన్నటికీ ఆరని అఖండ జ్యోతి.
పాఠకులకూ, కళాకారులకూ
ఎన్నిసార్లు ఆస్వాదించినా
తనివి తీరని అమృత కలశం.
అక్షయమైన అక్షరపాత్ర.
శిల్ప సౌందర్యానికి
పరమావధి. ప్రపంచ
సాహితీ వీధిలో తెలుగువారు
సగర్వంగా ఎగురవేయగల
మహాపతాకం

ఈ కథా సంపుటికి 1979వ
సంవత్సరానికి ఆంధ్ర
రాష్ట్ర సాహిత్య అకాడమీ
బహుమతి లభించింది.
సినీ దర్శకులు శ్యామ్
బెనగళ్ ఈ కథలను
హిందీలో ధారావాహికగా
చిత్రీకరించారు. ఈ
ధారావాహిక 1994–
1995 లో జాతీయ
దూరదర్శన్ నెట్వర్క్ లో
ప్రసారం అయ్యి ఈ కథా
సంపుటి ప్రాచుర్యం మరింత
పెంచింది. ఈ ధారావాహిక
అమరావతిలోనే
చిత్రీకరించబడటం
విశేషం. తెలుగులో తరంగ
సుబ్రమణ్యం తరంగ ఫిల్మ్స్
బేనర్ పై ధారావాహికగా
చిత్రీకరించాడు. ఇది
రాష్ట్ర దూరదర్శన్ లో
ప్రసారమైంది.


★★★

**చూడాల్సిన సినిమా**



ఆణిముత్యాలు

# విశ్వనాధ నాయకుడు






**ఈదర శ్రీవిద్య**

దాసరి నారాయణ రావు దర్శకత్వంలో తన ఆస్థాన ప్రొడ్యూసర్ వడ్డే రమేష్ విజయ మాధవి పిక్చర్స్ బ్యానర్ పై శివాజీ గణేషన్ సూపర్ స్టార్ కృష్ణ– రెబల్ స్టార్ కృష్ణంరాజు హీరోలుగా నిర్మించిన భారీ చారిత్రాత్మకచిత్రం “విశ్వనాధ నాయకుడు”ఇది కృష్ణ నటించిన 250వచిత్రం ఇది...
అల్లూరి సీతారామరాజు తర్వాత సూపర్ స్టార్ కృష్ణ నటించిన చారిత్రక చిత్రం ‘విశ్వనాథ నాయకుడు’. సూపర్ స్టార్ కృష్ణ టైటిల్ రోల్ ‘విశ్వనాథ నాయకుడు’ పాత్రలో నటించారు. ఇక రెబల్ స్టార్ కృష్ణంరాజు శ్రీకృష్ణదేవరాయులుగా NTR తర్వాత వెండితెరపై శ్రీకృష్ణదేవరాయులుగా కృష్ణంరాజు అద్భుత నటన కనబరిచారు. తమిళనటుడు నడిగర తిలకం శివాజీ గణేషణ్ శ్రీకృష్ణదేవరాయులు సైన్యాధిపతి విశ్వనాథ నాయకుడు తండ్రి నాగమ నాయుడు పాత్రలో నటించారు.

విశ్వనాథ నాయకుడు చిత్ర కథకు వస్తే.. బలిజ నాయక వంశ రాజ్య పాలనకు ఆద్యుడు

## చూడాల్సిన సినిమా

విశ్వనాధనాయకుడు.
శ్రీకృష్ణదేవరాయల సర్వసేనాని
నాగమనాయకుని కుమారుడు
విశ్వనాధ నాయకుడు.
నాగమనాయకునికి చాలా
కాలం సంతానం కలగలేదు.
భార్యతో కాశీ యాత్ర చేసిన
తరువాత కుమారుడు
కలిగేడు. విశ్వనాధుని
దయతో కలిగినాడని
విశ్వనాధనాయకుడని
నామకరణం చేసేడు
నాగమనాయకుడు.
నాగమనాయకుడు ప్రభుభక్తి
పరాయణునిగా కీర్తి గాంచేడు.
శ్రీ కృష్ణదేవరాయలకు అత్యంత
ఆప్తులలో, ఆంతరంగికులలో
ఒకడు నాగమనాయకుడు.
తండ్రి పలుకుబడితో ప్రమేయం
లేకుండా స్వయంప్రతిభతో
శ్రీ కృష్ణదేవరాయలి
అంగరక్షకునిగా
నియమితుడైనాడు విశ్వనాధ
నాయకుడు.

మధురనేలుతున్న పాండ్య
రాజు, తంజావూరు పాలకుడు
చోళ రాజు శ్రీకృష్ణదేవరాయల
సామంతులు. చోళరాజు
పాండ్యుని పై దండయాత్ర చేసి
పాండ్యరాజుని రాజ్యభ్రష్టుని
చేసేడు. పాండ్యరాజు
శ్రీకృష్ణదేవరాయలితో
మొర పెట్టుకున్నాడు.
శ్రీకృష్ణదేవరాయలు
చోళ రాజుని శిక్షించి,
పాండ్యరాజుని తిరిగి
సింహాసనం పై
పునఃప్రతిష్ఠ వలిసిందిగా
నాగమనాయకుని
ఆదేశిస్తాడు.
నాగమనాయకుడు
చోళుని ఓడించి రాజ్యాన్ని
హస్తగతం చేసుకుంటాడు.
కానీ రాజాజ్ఞను ధిక్కరించి
తనను స్వతంత్ర రాజుగా
ప్రకటించుకుంటాడు.
ఊహించని ఈ
పరిణామానికి
శ్రీకృష్ణదేవరాయలు
విస్తుపోతాడు.
నాగమనాయకుని పట్టి
బంధించగల వారెవరని
నిండు సభలో ప్రశ్నిస్తాడు
శ్రీకృష్ణదేవరాయలు..
ఎవరూ ముందుకు రారు.



విశ్వనాధ నాయకుడు తండ్రి నెదుర్కొనడానికి ముందుకొస్తాడు. విశ్వనాధనాయకుడి తల్లి ఈ పరిణామానికి తల్లడిల్లుతుంది. ఎవరికి ఆపద జరిగినా తనకు తీరని దుఃఖం కలుగుతుందని కలవరపడుతుంది.. తండ్రి ద్వారా సంక్రమించిన కళంకాన్ని చెరపవలసిన బాధ్యత తనదే అని తల్లిని ఒప్పించి, శ్రీకృష్ణదేవరాయల, మహామంత్రి ఆశీస్సులతో దాడికి వెడలుతాడు విశ్వనాధనాయకుడు. నాగమనాయకుని కుమారుని తనతో కలవమంటాడు.. విశ్వనాధుని భవిష్యత్తు కై తానీ నిర్ణయం తీసుకున్నానని నచ్చచెప్ప బోతాడు. శ్రీకృష్ణదేవరాయల వారి మన్నింపు కోరి రాజాజ్ఞ పాటించమంటాడు విశ్వనాధనాయకుడు. తండ్రికొడుకుల మధ్య యుద్ధం అనివార్యమవుతుంది. యుద్ధంలో తండ్రిని ఎదిరించి, ఓడించి, బంధించి ప్రభువు ముందు నిలుపుతాడు విశ్వనాధనాయకుడు. నాగమనాయకుని మన్నించి విశ్వనాధనాయకుని పాండ్యరాజ్యానికి రాజుగా ప్రకటిస్తాడు శ్రీకృష్ణదేవరాయలు. పాండ్యరాజుకు విజయనగరంలో ఆశ్రయం కల్పిస్తాడు శ్రీకృష్ణదేవరాయలు.

ఈ పాత్రలో కృష్ణ మంచి అభినయాన్ని కనబరిచారు. నటన కే నడకలు నేర్పిన నేర్పరి శివాజిగణేషన్ జీవించారని చెప్పొచ్చు. కృష్ణ సరసన జయప్రద – కృష్ణంరాజు సరసన సుమలత, ప్రభ – శివాజీ గణేషణ్ సరసన కే.ఆర్. విజయ నటించారు.

ఆరుద్ర సి.నారాయణరెడ్డి రాసిన పాటలకు జె. వి రాఘవులు చక్కని సంగీతం అందించారు. భారీ వ్యయ తారాగణముతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఈ సినిమా ఆశించినంత విజయం సాధించలేకపోయింది. 1987సంవత్సరపు నంది బహుమతుల విజేతలుగా... ఉత్తమ గాయనిగా పి సుశీల ఉత్తమ ఛాయాగ్రాహకునిగా... వి.ఎస్.ఆర్ స్వామి ఉత్తమ కళాదర్శకులుగా..... భాస్కరరాజు... గెలుచుకున్న ఈ చిత్రములో రామకృష్ణ –శరత్ బాబు –ధూళిపాళ్ళ –రంగనాథ్ కాంతారావు – గిరిబాబు – పద్మనాభం – జె.వి. సోమయాజులు రావి కొండలరావు – రాళ్లబండి కామేశ్వరరావు – మల్లాది – జీవా సి.హెచ్. కృష్ణమూర్తి – మదన్ మోహన – భీమరాజు –మహారాజు నిర్మల–రాజసులోచన తదితరులు నటించిన ఈచిత్రం youtube లో ఉంది. చరిత్రపై ఆసక్తి, ముగ్గురు హీరోల నట విశ్వరూపం చూడాలనుకునే వారందరికీ ఈ సినిమా నచ్చితీరుతుంది.





# “ స్వయం మోహితులు “

ఆమధ్య నేను పనిచేసే విశ్వ విద్యాలయానికి కొత్తగా కులపతిగారు నియమితులయ్యారు .ఆయన పదవి స్వీకారోత్సవం సందర్భంగా అందారు ఆయన్ని సన్మానించ టానికి ఎవరి తాహతుకు తగ్గట్టు వాళ్ళు , శాలువాలు ,బొకేలు , పళ్ళు గట్రా తీసుకొచ్చి అభినందించా సాగారు .

కాని ఆయన గారు మాత్రం “ నాకు ఇలాంటి సన్మానాలు ..సత్కారాలు వద్దు నేను వాటికి దూరం ..ఇహనుంచి వీటిని తీసుకురాకండి ..ఒక వేళ అంతగా తేవాలి అనుకుంటే పుస్తకాలు పెన్నులు తెండి ..వాటిని బీద విద్యార్థులకు ఇద్దాం ..” అంటూ అక్కడున్న వాళ్ళందరికీ క్లాసు పీకారు .కులపతిగారి మంచితనం ..ఆదర్శాలు చూసి అక్కడి వాళ్ళందరూ ఆయన్ని పొగడకుండా ఉండ లేక పోయారు .

అప్పటి నుండి ఆయన దర్శనార్థం వచ్చే వాళ్ళందరూ వట్టి చేతులతో రాసాగారు .ఒకవేళ ఎవరన్నా తెస్తే ఎ నోటు పుస్తకమో లేక బాల్ పాయింట్ పెన్నో తీసుకొచ్చి ఇచ్చేవాళ్ళు ..

నాకు స్వతహాగా ఎవరి దగ్గరకన్నా పనిమీద వెళ్ళాలి అంటే నేను రాసిన పుస్తకాలను వాళ్ళకు బహుమతిగా ఇస్తాను లేదా ఓ మంచి తెలుగు నవలో లేక కదల పుస్తకమో తీసుకెళ్ళి ఇస్తాను .అలా అన్న మన తెలుగు పుస్తకాలను చదువుతారని నా తాపత్రయం .

అదే అలవాటుతో కులపతి గారితో పని పడి  ఆయనను కలవటానికి వెళుతూ నా రచనలు నాలుగు పుస్తకాలు తీసుకుని వెళ్లాను ..

బహుశాఏ మేఇత్న్నలోనో బాగా బిజీ గా ఉన్నారేమో బయట ఉన్న పీ  ఏ  కాసేపు ఆగండి అంటే  ..అక్కడే ఉన్న సోఫాలో కూలబడ్డాను.

ఇంతలో ఇద్దరు ముగ్గురు ప్రైవేటు కాలేజి యాజమాన్యాల వాళ్ళు పెద్ద పెద్ద బహుమతులు చాంతాడంత దండలు తీసుకుని వచ్చారు ఆయనను కలవటానికి .

అవన్నీ చూడగానే నాకు స్చర్యం వేసింది .. అదేమిటండి కులపతి గారు ఇవేవి అంగీకరించారు కదా అన్నా ..అమాయకంగా

ఇంతలో కులపతి గారి పీ ఏ ..” సార్ ..మీరు ఉండండి ...మీరు లోపలికి వెళ్ళండి “ అంటూ వాళ్ళను లోపలి పంపించాడు

ఇందాకటి నుంచి నేను బయట వేచి ఉంటె నన్ను పంప కుండా వీళ్ళను పంపటం నాకేమి నచ్చలా ..అందులో నేను స్టాఫ్ ని ..అదేమాటా పీ ఏ ని అడిగేసా

దానికి అతగాడు ఓ వంకర నవ్వుతూ మీరు ఇక్కడ ఉండే వాళ్ళే కదా సార్ ..అంటూ సాగ దీసాడు

అంటే “బహుమతులు తెచ్చే వాళ్ళను ముందు పంపిస్తారన్నమాట ..అని పైకే అనేసా.”

“అంతే గదా  సార్  దేవుడి కైనా ..పత్రం తోయం ఫలం పుష్పం అన్నారు మరి “ అంటూ అసలు విషయం బయటకు కక్కాడు

నాకు ఎక్కడి ల్లేని కోపం ముంచుకు వచ్చింది ...తమాయించుకుని కూర్చున్నా అవసరం నాది కదా

ఇంతలో లోపలి వెళ్ళిన వాళ్ళు బయటకు రావటం తో  ..నేను ఈసారి పీ ఏ ని అడక్కుండానే లోపలి వెళ్ళా ..నా వంక గుర్రుగా పీ ఏ చూడటం నా దృష్టి నుంచి తప్పి పోలేదు

లోపల కులపతి గారి బల్ల మీద పులా దండలు ..బోకేలు..స్వీట్ పాకెట్లు గుట్టలుగా పడేసి ఉన్నాయి

వాటినన్నిటిని చూడగానే నేను  నా మనసులోని ఆవేశాన్ని ఆపుకోలేక

“ ఏమిటి సార్ మీరు వచ్చిన కొత్తలో ఇవేవి వద్దన్నారు ..మరి ఇవాళ ..”అంటూ ఆగాను

“ నాకు ఇష్టం లేదోయ్ కాని నేను వాటిని వద్దని చెప్పటం వల్ల ఉళ్ళో  పులదండాల్ వాళ్ళ వ్యాపారం , బొకేలు కట్టే వాళ్ళు , శాలువాలు అమ్మే వాళ్ళు వ్యాపారం లేక నన్ను తిట్టు కుంటున్నారట ..వాళ్ళ ఉసురు నాకెందుకని ..ఒప్పుకోక తప్ప లేదు ..” అంటూ చెప్పుకొచ్చారు చాల తెలివిగా

ఆయన మాటలు విన్న నాకు నోట మాట రాలెదు..

# కబుర్లు ...ఉత్తినే



“ఎంతైనా కులపతులుగాదా
..దేనికిన్ సంర్దులే “
అనుకుంటూ బయటపడ్డా

★★★

ఆ మధ్య నేను విశాలాంధ్ర బుక్ హౌస్ కి వెళ్లి పెద్దబోల్డు ఖర్చు పెట్టి పుస్తకాలు కొనుక్కోని వస్తున్నా . దార్లో నాకు ఓ మిత్రుడు తారసపడ్డాడు. ఏమిటా మూట అన్నాడు .

పుస్తకాలు అన్నాను

ఎందుకు కొన్నావన్నాడు .


చిరిగిన చొక్కా అయినా వేసుకో కానీ పుస్తకం అంటూ గొప్పగా చెప్పా బోయాను

వెంటనే”బయ్యింగ్ బుక్స్ ఈజ్ వరస్ట్ దేన్ సెల్లింగ్ గాల్స్ అన్నాడు .

ఆశ్చర్యపడిపోయేను .
అదేంటన్నాను.
పుస్తకాలు కొనడం
అమ్మాయిలను అమ్ముకోవడం
కన్నా హీనమైన పాపం
దారుణం పుస్తకాలు కొనడం
వల్ల జరిగే అనర్థాల గురించి
ముళ్లపూడి వెంకటరమణ
నెత్తి నోరు కొట్టుకుని చెప్పాడు
కదా... అయినా ఈ జనాలకు
అర్థం కాలేదు అంటూ
మొదలెట్టాడు ...
ఇప్పుడు పెతోడూ ఎగబడి
పుస్తకాలు కొనడం మొదలెడితే
... బుక్కిండస్ట్రీ పెరిగిపోతుంది.
అలా పెరిగిపోయిన తర్వాత
అసలే మన తెలుగు ప్రాంతాల్లో
ప్రతి రెండో వాడూ కవి.

దీంతో ప్రతి మొదటి వాడూ
రచయిత అయిపోతాడు.
ఇలా కొంత కాలం అద్భుతంగా ...
సాగిపోతుంది.
ఆ తర్వాత ఎవుడు రాసిన
చెత్త చదవడానికి వాడికే
సమయం దొరకని పరిస్థితి
ఏర్పడిపోయి ...
బయ్యర్స్ లేక
ఇండస్ట్రీ ఒక్కసారి
కుప్పకూలిపోతుంది.
అంచేత ...
పుస్తకాలు కొనేసి
నువ్వేదో ఉద్ధరించేశానని
అనుకోవద్దు.
దాని వల్ల బుక్కిండస్ట్రీ
నాశనం అయ్యిపోతుంది.
అంచేత నీకంతగా పుస్తకాలు
చదివేడవాలనే దుగ్ధ ఏడిస్తే
...
ఎవడ్నైనా ముష్టెత్తు, లేదా
అరువడుగు ...
ఇవి రెండూ కుదరని





పరిస్థితుల్లో లేపేయ్ . . .
అంతే తప్ప
పుస్తకాలు కొని చదవడం అనే తప్పు మాత్రం చేయకు అని క్లాసు పీకాడు

. ★★★

ఇంకో సందర్భం లో మరో మిత్రుడు ..స్వతహాగా ..పుట్టుకతో శాఖా హారి ..

ఎవరన్నా మాంసాహారం తినటం చూస్తే చాలు జంతు హింస గురించి గంటల కొద్ది వాళ్ళకు క్లాసులు పీకుతాడు .అసలు మాంసాహరం తినటం వల్ల ఎటువంటి జబ్బులు వస్తాయి , వాటి వల్ల ఆరోగ్యంఎలా క్షీనిస్తుందో వివరంగా చెప్పుకు పోతూ ఉంటాడు . ఆ దెబ్బ తో మాంసం తినే వాళ్ళు కుడా అప్పటికప్పుడు తినేపళ్ళాన్ని గిరాటేసి పోతారు.

చివరికి కోడి గుడ్డు తినే వాళ్ళకు కుడా విరక్తి పుట్టేటట్టు లెక్చర్ లు ఇస్తుంటాడు .

అటు వృబ్టి వాడు ఒకరోజు నేను మార్కెట్ నుంచి వస్తుంటే, మాంసం దుకాణం ఎదురుగా కనపడ్డాడు . నేనేమన్నా పొరబడ్డానా అని ఒకటికీ రెండుసార్లు చూస్తే వాడే .

వాడేమిటి ..మాంసం కొట్టు దగ్గరేమిటి కొంప దీసి శాఖాహారం గొప్పతనం గురించి ..మాంసా హారం వల్ల నష్టాల గురించి అక్కడి వాళ్ళకు క్లాసు పీకుతున్నాడా అని అనుమానం వచ్చి దగ్గర కెళ్ళి చూసా

వాడుకుడా ఓ కిలో మటన్ కొట్టించు కుంటున్నాడు

“ అరె నువ్వేమిటి ..ఇలా మాంసం కొనటం ఏమిటి ..”అంటూ అడిగాను

నన్ను చూడగానే కాసేపు తడబడ్డాడు ..కానీ అంతలోనే తమాయించుకుని ..


“ఏమి లేదురా ..నేను మాంసం తినక పోతే ..కోళ్ళు ..మేకలు ..గొర్రెలు పెరిగి పోయి ..మానవ జాతి మీద దాడి చేస్తాయి . మనకంటే కుటుంబ నియంత్రణ ఉంది కాని వాటికి లేదు కదా ..మనం ఇద్దర్ని కనే లోపు అవి పదిమందిని కంటున్నాయి ..అంటే రాన్నున్న కాలం లో మనకంటే వాటి సంఖ్యే ఎక్కువ అవుతుంది ...దానితో అవి మన మీద పడి మనల్నే తింటాయి ....అందుకని నేనుకూడా మాంసా హారం అలవాటు చేసుకునా ..”అంటూ చెప్పు కొచ్చాడు

వాడి మాటలు విన్న నాకు నోట మాట రాలేదు .ఇలాంటి వాళ్ళను చుూసి జాలి పడటం తప్ప చెయ్యగలిగింది ఏమి లేదు .వాళ్ళ వల్లే ఈ ప్రపంచం మనగాలుగుతోందని వాళ్ళ గట్టి నమ్మకం . మనం ఎంత చెప్పినా వాళ్ళ ధోరణి వాళ్ళదే .వాళ్ళని అలా వదిలెయ్యటమే శ్రేయస్కరం ..

★★★★



## మన పురాణాలు



# భీష్ముడు చెప్పిన కథలు


# నాడీజంఘోపాఖ్యానం



ఆచార్య ఇరపని మాధవి

పూర్వం ఒక బ్రాహ్మణుడు తన తాతముత్తాతల నాటి నుండి వస్తున్న కులవృత్తి గౌరవాన్ని వదిలి ఒక బోయస్త్రీని పెళ్లి చేసుకున్నాడు. బోయలతో కలిసి వేటాడేవాడు, మాంసం తినేవాడు. పాపాలపుట్టలాగా మారిన అతడు సుఖాలకు మరిగాడు. కొందరు వర్తకులు వ్యాపారం కోసం వేరే దేశం వెళుతుండగా డబ్బు సంపాదించటం కోసం తానూ వారితో వ్యాపారం కోసం వేరే దేశం వెళుతుండగా డబ్బు సంపాదించటం కోసం తానూ వారితో కలిసి వెళ్లాడు. అలా కొండల్లో కోనల్లో వెళుతున్న సమయంలో ఒక అడవి ఏనుగు ఆ వర్తక సమూహం మీదపడి పిచ్చెత్తినట్లు వారిని నేల మీద పడేసి కాలితో తొక్కి చంపటం మొదలుపెట్టింది. ఆ గుంపంతా బెదిరిపోయి తలా దిక్కూ చెల్లాచెదురయ్యారు.

ఆ బ్రాహ్మణుడు భయంకొలదీ దిక్కుతోచక పరుగెత్తాడు. ఉత్తరం వైపుగా చాలా దూరం పరుగెత్తి ఒక దారి చూశాడు. ఆ దారిలో వెళ్లగా కొంతదూరంలో ఎత్తుగా గుబురుగా గుండ్రంగా ఉన్న అందమైన ఒక మర్రిచెట్టును చూశాడు. ఆ చెట్టు క్రింద కాసేపు నిలబడాలనిపించి ఆ చెట్టుక్రిందకు పోగా అడవిపూల వాసనతో కూడిన గాలి అతడి అలసటను కొంత పోగొట్టింది. ఆ బ్రాహ్మణుడు తనివితీరా ఆ చెట్టు నీడలో కూర్చున్నాడు. అంతలో అక్కడకు అందంగా నడుస్తూ ఒక కొంగ వచ్చింది. ఆ కొంగ బ్రహ్మ దయను పొందింది. నాడీజంఘుడు, రాజధర్ముడు అనేవి ఆ కొంగ పేర్లు. ఆ మర్రిచెట్టు దాని ఆవాసం.



ఆ కొంగ ఆ బ్రాహ్మణుడిని అతిథిగా భావించి ఆదరించింది. ఆ బ్రాహ్మణుడి గురించి అడుగగా అతడు తన పేరు గౌతముడని చెప్పి తన వృత్తాంతమంతా తెలియజేశాడు. దానికి కొంగ నీ బీదరికాన్ని పోగొడతాను, బాధపడకు అని చెప్పి ఆతిథ్యమిచ్చింది. మంచి రుచికరమైన గంగానదిలోని చేపలను కాల్చి తెచ్చింది. తీయటి అడవి పండ్లు పెట్టింది. అతిథి తృప్తి పడేటట్లు భోజనం పెట్టింది. పొద్దు పోవటంతో చిగురుటాకులతో, పూలతో మెత్తగా పక్క సిద్ధం చేసింది. ఆ కొంగలరాజు, ఆ బ్రాహ్మణుడు ముచ్చటలతో, మంచి నిద్రతో ఆ రాత్రి గడిపారు.

తెల్లవారగానే ఆ బ్రాహ్మణుడితో కొంగ “ మనిషి పేదరికం పోవటానికి స్నేహితుడు, వెండి, బంగారం, ఆలోచన అనే నాలుగింటిని కారణాలుగా బృహస్పతి చెప్పాడు. వీటన్నిటిలో మిత్రుడు గొప్పవాడు. కశ్యపుడి సంతానంలోని వాడనైన నేను నీతో చెలిమి చేస్తూ ఉంటే అంతులేని సిరిసంపదలకు యోగ్యుడివి కాకుండా పోతావా? నాకు మధువ్రజానికి రాజైన విరూపాక్షుడు స్నేహితుడు. ఇక్కడకు మూడామడల దూరంలో ఉన్న మధువ్రజంలో ఆ రాక్షస రాజుని కలువు. నేను పంపించినట్లు చెప్పు. అతడు ఎంతో సంతోషించి బంగారం, మణులూ ఇచ్చి నిన్ను సత్కరిస్తాడు” అంటూ వెళ్లే దారి చెప్పాడు.

ఆ దారి వెంట వెళ్లి ఆ బ్రాహ్మణుడు విరూపాక్షుడిని చూచాడు. తాను వచ్చిన విషయం చెప్పాడు. ఆ బ్రాహ్మణుడిని తేరిపార చూచి ఇతడు దుష్టుడిలాగా ఉన్నాడనుకొని, ఆ విషయాన్ని అతడు చెప్పిన అతడి వృత్తాంతం ద్వారా ధృవపరచుకొన్నాడు. అయినప్పటికీ “ ఈ బ్రాహ్మణుడు ఎలాంటివాడైతే ఏమిలే, నాడీజంఘుడితో స్నేహమే ఈ బ్రాహ్మణుడి యోగ్యతను తెలుపుతుంది. కాబట్టి ఇతడికి కరువుతీరా ధనం ఇస్తాను” అని నిర్ణయించుకొని ఆ బ్రాహ్మణుడికి ఆతిథ్యమిచ్చి గొప్ప మనసుతో ఎన్నో సేవలు చేశాడు. మొయ్యలేనంత బంగారం, రత్నాలు ఇచ్చి, ఆ బ్రాహ్మణుడు తిన్న బంగారపు పళ్లాన్ని కూడా మనసారా ఇచ్చాడు.


మొయ్యలేనంత సంపదను ఎంతో కష్టమైనప్పటికీ ఇష్టంగా మోసుకుంటూ నాడీజంఘుడున్న మర్రిచెట్టును చేరాడు. అతడిని చూచి కొంగ సంతోషించింది. దొప్పలలాంటి తన రెండు రెక్కలతో మెల్లగా విసరి అతడి బడలిక పోగొట్టింది. ఆకలి తీర్చింది. రాత్రి అయింది. ఆదమరచి నిద్రపోతుండగా ఆ బ్రాహ్మణుడు మర్నాటి ప్రయాణంలో తిండిని గురించి ఆలోచించాడు. ఈ కొంగ ఒళ్లు బాగా కొవ్వి కండపట్టి ఉన్నది.



ఇది ఒళ్లు తెలియకుండా నిద్రపోతున్నది. దీన్ని చంపి మాంసాన్ని ముక్కలు ముక్కలుగా చేసి పట్టుకుపోవాలని దుర్మార్గంగా ఆలోచించాడు. బట్టను లాగి బిగించి కట్టుకొని రెండు చేతులతోనూ కర్రను బాగా గట్టిగా పట్టుకొని అప్పటికప్పుడే మెడమీదా తలమీదా దబదబా చితకబాదాడు. ప్రాణం పోయిందని రూఢి చేసికొన్నాడు. ఈకలన్నీ పెరికాడు. పీకను చీల్చాడు. పేగులు బయటకు లాగి మాంసాన్ని పొందికగా మూటకట్టుకున్నాడు .

తెల్లవారిన తర్వాత విరూపాక్షుడు నిద్ర నుండి లేచి "మాంసం కంపు కొడుతుంది, ఏం ముంచుకొస్తుందో ఏమో! మనసులో కలతగా ఉంది" అని తన వారితో చెబుతూ భయంతో వణకిపోతున్నాడు. జాము పొద్దెక్కగా రాజధర్ముడిని గుర్తుకు తెచ్చుకొని " నా మిత్రుడు ప్రతినిత్యం పొద్దున్నే వచ్చేవాడు. ఇవాళ ఎందుకు రాలేదో ఏమో! బ్రాహ్మణుడు నీచుడని అపుడే అనుకొన్నాను. ఈ తుచ్ఛుడు ఏం తలపెట్టాడో ఏమో? అయ్యో! దైవమా! నాడీజంఘుడు ఏం కానున్నాడో ఏమో? ఏమీ కల్మషం ఎరగనివాడు. అందరినీ నమ్ముతాడు" అని లోతుగా ఆలోచించాడు. తన పరివారానికి కొంగను వెదకండని పురమాయించాడు. ఆ పరిజనం వెళ్లి వెదకి, కొంగ డొక్కను గుర్తుపట్టి వెంటనే ఆ సంగతి రాజుకు కబురు పంపి, ఆ బ్రాహ్మణుడు ఎటువైపుగా వెళ్లాడో ఏమిటో తెలిసికొని వేగంగా పరుగెత్తి ఆ బ్రాహ్మణుడిని వెదకి పట్టుకొన్నారు. వెంటనే రెక్కలు విరిచికట్టి రాజు ముందుకు తెచ్చారు. విరూపాక్షుడు " ఇతడు చేసిన మేలు మరచినవాడు. వీడిని నా చాయలకు తేకండి, వీడిని వెంటనే చంపి తినండి" అని సేవకులతో చెప్పాడు. ఆ మాటలు విన్న భటులు " ఈ పాపిష్ఠి శరీరాన్ని తినటానికి మేమంత నీతిలేనివారమా? ఇలాంటివి తింటే మాక పాపం అంటుకుంటుంది" అని ఇష్టపడకపోవటం వల్ల విరూపాక్షుడు " తింటే తినండి లేకపోతే మానెయ్యండి. ఏం చేసినా సరే. ఈ కృతఘ్నుడిని నా ఎదుటికి ఎందుకు తెచ్చారు" అని రాజు అనగానే ఆ రాక్షసులు మధువ్రజం వెలుపలికి తీసికొని వెళ్లి అతడి శరీరాన్ని చిన్న చిన్న కండలుగా కోసిన గాయాల నుండి రక్తం చిందుతూ ఉండగా పడదోశారు. అంతలో ఆ పాపి శరీరాన్ని తినటానికి నకనకలాడుతున్న కడుపుల కుక్కలమంద వచ్చిపడింది. అంత ఆకలితోనూ అవి ఆ పాపాత్ముడి శరీరాని ముట్టకుండానే వెనక్కి తిరిగి వెళ్లిపోయాయి.

విరూపాక్షుడు విలవిల ఏడుస్తూ నాడీజంఘుడి డొక్కను తెప్పించాడు. స్నేహితులతో కలిసి, తాను గౌరవంగా తలకొరివి పెట్టాడు.



అపుడు దేవేంద్రుడువచ్చాడు. ఇంద్రుడిని విరూపాక్షుడు రాజధర్ముడిని తిరిగి బ్రతికించమని కోరాడు. దానికి ఇంద్రుడు " నీ చెలికాడు నాడీజంఘుడు బ్రహ్మకూ స్నేహితుడనినీకింత వరకూ తెలియదా? అతడి గురించి ఏడవటం ఎందుకు? అతడు ప్రతినిత్యమూ తన దగ్గరకు రావాలని బ్రహ్మ కోరుకుంటాడు. కాబట్టి తరచూ రానందుకు బ్రహ్మ విచారించేవాడు. అతడికి ఇలాంటి దశ పట్టిందంటే అతడి స్నేహితుడవటం వలనే నీ స్నేహితుడవటం వలన నీవు ఈ కొంగకు తలకొరివి పెట్టావు. అది చాలా మంచి పని కదా! అలా దహన సంస్కారం ముగించిన నీవు ఇలా వచ్చావో లేదో ఆ వెంటనే ఆ చితిమంట దగ్గరలో ఒక ఆవు తన దూడకు ఎంతో ప్రేమగా పాలిస్తుండగా చిన్న పాలచేపు రాగానే దూడ నోటి నుండి నురగ తుంపర జారిపడింది. అది సుడిగాలికి ఎగిరి చితి మీద పడింది. ఆ నురగ పడిందో లేదో నాడీజంఘుడు తిరిగి బ్రతికాడు. మునుపటి మాదిరిగానే అదే రూపంతో వస్తూ ఉన్నాడు. ఇలా జరిగిందీ అంటే అది ఆ బ్రహ్మ దేవుడి లోకాతీతమైన దయామహిమే!" అని ఇంద్రుడు చెప్పగానే కొంగలరాజు రానేవచ్చాడు. అతడి రాకకు విరూపాక్షుడు మరింత సంతోషించాడు. అంతకు మునుపే ఇంద్రుడు బ్రహ్మ మాట ప్రకారం ఆ బ్రాహ్మణుడిని తాళ్లతో కట్టించాడు. ఆ రాజధర్ముడు బ్రాహ్మణుడికి తనవలన కలిగిన దురవస్థకు తట్టుకోలేకపోయాడు. అతడిని విడిపించమని ఇంద్రుడిని వరం అడిగాడు. ఈ వరం ఇవ్వటంలో బ్రహ్మదేవుడి దయ ఉన్నదని ఇంద్రుడు దివ్యజ్ఞానంతో తెలిసికొన్నాడు. వెంటనే బ్రాహ్మణుడిని విడిచిపెట్టి కొంగ కోరిక తీర్చాడు. రాక్షసరాజు ఆజ్ఞతో బ్రాహ్మణ ధనాన్ని తెచ్చినవారు తిరిగి అతడికి ముద్రశుద్ధిగా ముట్టజెప్పారు. నాడీజంఘుడిని కీర్తిస్తూ ఆ బ్రాహ్మణుడు ధనం మూటను మోసుకుంటూ వెనక్కి తిరిగి చూస్తూ తత్తరపడుతూ వెళ్లాడు. ఇంద్రుడు, విరూపాక్షుడు, నాడీజంఘుడు ఎవరి స్థానాలకి వారు చేరుకున్నారు.

ఈ కథ చెప్పి భీష్ముడు ధర్మరాజుతో " బ్రాహ్మణుడిని చంపినవాడికైనా పాపనిష్కృతి ఉంటుంది కానీ చేసిన మేలు మరచినవాడికి మాత్రం పాపవిముక్తి ఉండదు. నిజానికి ఆలోచిస్తే స్నేహితుడికి కీడు తలపెట్టడం, చేసిన మేలు మరచిపోవటం కన్నా మించిన మహాపాపం. ఈ రెండు రకాలవారు మన మంచి కోరుకునేవారైనా సరే వైరంపెట్టుకొని వారిని వదులుకోవటం మంచిది. స్నేహితుడు ఇహపర సౌఖ్యాలు రెండూ సమకూర్చగలడు. అందుకే మంచివారితో స్నేహం చేయాలి" అని బోధించాడు.

★★★

వాల్ పోస్టర్

## కొత్త సినిమా –కధా కమీషు







# “కాంతారా – 1 ”

‘కాంతార’తో నటుడిగా జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు రిషబ్ శెట్టి. ఇప్పుడీ విజయవంతమైన చిత్రానికి ప్రీక్వెల్గా ‘కాంతార చాప్టర్ 1’ను (Kantara: Chapter 1) సిద్ధం చేసి.. దసరా బరిలో నిలిపారు. మరి ప్రీక్వెల్తో సినీప్రియులకు ఎలాంటి కథను రుచి చూపించాడు? అది వెండితెరపై ఎలాంటి అనుభూతిని అందించింది? ‘కాంతార’ హిట్ మ్యాజిక్ను మళ్లీ పునరావృతం చేసిందా?

8వ శతాబ్దంలో కదంబుల రాజ్య పాలనలో జరిగే కథ ఇది. ఆ రాజ్యంలో ఓ దిక్కున ఉన్న అటవీ ప్రాంతంలోని దైవిక భూమి కాంతార. అందులోని ఈశ్వరుడి పూదోటకు.. అక్కడున్న మార్మిక బావికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. అందుకే ఆ మహిమాన్వితమైన ప్రాంతంపై దుష్టశక్తుల కన్నుపడకుండా.. తమ రాజ్యంలోకి బయట వాళ్లెవరూ అడుగు పెట్టకుండా జాగ్రత్తగా కాపాడుతుంటుంది కాంతారా గిరిజన తెగ. మిరియాలు, యాలకులు, దాల్చిన చెక్క లాంటి సుగంధ ద్రవ్యాల్ని పండిస్తూ జీవనం సాగించే ఆ తెగకు.. అక్కడున్న బావిలో ఓ బిడ్డ దొరుకుతాడు. అతన్ని దైవ ప్రసాదంగా భావించి.. అతనికి బెర్మే (రిషబ్ శెట్టి) అనే పేరు పెట్టి పెంచి పెద్ద చేస్తారు. ఓసారి తమ రాజ్యంలోకి అడుగు పెట్టడానికి ప్రయత్నించిన భాంగ్రా యువరాజు కులశేఖర (గుల్షన్ దేవయ్య).. అతని సైనిక మూకకు తగిన బుద్ధి చెప్తాడు బెర్మే. ఆ ఘటన తర్వాత తమ సుగంధ

ద్రవ్యాలతో ఎలా విదేశీ వర్తకం చేస్తున్నారో.. గిరిజనుల్ని దీంతో తమ తెగను బాగు కోసం.. వెట్టి నుంచి వాళ్లను విముక్తి చేయడం కోసం ఓ నిర్ణయం తీసుకుంటాడు. భాంగ్రా రాజును ఎదిరించి సొంతంగా వ్యాపారం చేసేందుకు సిద్ధమవుతాడు. మరి ఆ తర్వాత ఏమైంది? బెర్మే తీసుకున్న నిర్ణయం కాంతార గిరిజన తెగకు ముప్పుగా ఎందుకు మారింది? భాంగ్రా రాజు రాజశేఖర్ (జయరామ్) ఆయన కుమార్తె కనకావతికి (రుక్మిణి వసంత్) ఈ కథలో ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఈశ్వరుడి పూదోటలో ఉన్న దైవ రహస్యం ఏంటి? అన్నది చిత్ర కథ. 'కాంతార' సినిమాలో హీరో.. అతని తండ్రి ఎక్కడైతే మాయమవుతారో సరిగ్గా అక్కడి నుంచే 'కాంతార చాప్టర్ 1' కథ ప్రారంభమవుతుంది. అసలు ఆ కాంతార ప్రాంతం ఏంటి? అందులోని ఈశ్వరుడి పూదోట.. దానిలో ఉన్న మార్మిక బావి వెనకున్న దైవిక రహస్యాలేంటి? పంజుర్లి, గులిగ తదితర దైవిక గణాల వెనకున్న కథేంటి? తదితర మూలాల్ని అన్వేషిస్తూ ఈ ప్రీక్వెల్ కథ సాగుతుంది. ఈ సినిమా కోసం రిషబ్ సృష్టించుకున్న కొత్త ప్రపంచం .సినిమా తొలి 20నిమిషాల్లో కాంతార గిరిజన తెగల జీవితాల్ని, రాజు అణచివేతల్ని ఆసక్తికరంగా పరిచయం చేశారు. వీటిలో ఈశ్వరుడి పూదోటలోని బావి నేపథ్యంగా వచ్చే సీక్వెన్స్.. అక్కడ పరిచయమయ్యే ఈశ్వర గణాల కథ థ్రిల్ పంచుతుంది. హీరో రాజును ఎదిరించి సుగంధ ద్రవ్యాల వ్యాపారానికి సిద్ధపడటం కథను మలుపు తిప్పుతుంది. ఇక ఇంటర్వెల్కు ముందొచ్చే టైగర్ సీక్వెన్స్... కడపటి దిక్కు అసురజాతితో హీరో చేసే యాక్షన్ సీక్వెన్స్ రోమాంచితంగా ఉంటాయి. ప్రథమార్ధం అక్కడక్కడా నెమ్మదిగా సాగిన అనుభూతి కలిగినా.. ద్వితీయార్ధంలో కథ చకచకా పరుగులు పెడుతుంది. కాంతార గిరిజన తెగను అంతమొందించేందుకు భాంగ్రా యువరాజు కులశేఖర సిద్ధమవ్వడం.. ఈశ్వర పూదోటలో అడుగు పెట్టి అతడు చేసే విధ్వంసం.. ఆ పోరులో తన జాతిని కాపాడుకునేందుకు రిషబ్ చేసే యుద్ధం.. గులిగలా మారి చేసే రుద్ర తాండవం... ప్రేక్షకుల్ని ఓ ట్రాన్స్లోకి తీసుకెళ్లిపోతుంది. ఇక ఇక్కడి వరకు సినిమా అంతా ఒకెత్తెతే.. ప్రీక్లైమాక్స్ నుంచి శుభం కార్డు వరకు సాగే చిత్రమంతా మరోకెత్తు. కనకావతి పాత్రలోని మరో కోణం బయటకు వచ్చాక కథలో సంఘర్షణ రెట్టింపవుతుంది. ముఖ్యంగా ప్రీక్లైమాక్స్లో హీరో గతాన్ని.. కాంతారలోని దైవిక బావిలో ఉన్న సంబంధాన్ని చాలా థ్రిల్లింగ్గా చూపించారు. అక్కడి నుంచి క్లైమాక్స్ వరకు అంతా ఈశ్వర సాక్షాత్కారమే. పతాక ఘట్టాల్లో చండికలా రిషబ్ విజృంభించే తీరు రొమాంచితంగానే ఉంటుంది. 'కాంతార: చాప్టర్ 2'కి లీడ్ ఇస్తూ సినిమాని ముగించిన తీరు సంతృప్తినిస్తుంది.






# “ది గేమ్ ”

కావ్య రాజారామ్ (శ్రద్ధా శ్రీనాథ్) గేమ్ డెవలపర్. తన సంస్థలోనే పనిచేస్తున్న అనూప్ (సంతోష్ ప్రతాప్)ను ప్రేమించి పెళ్లి చేసుకుంటుంది. సామాజిక మాధ్యమాల వేదికగా ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే కావ్య తరచూ ట్రోల్స్‌కు గురవుతూ ఉంటుంది. 'గ్లాస్ సీలింగ్ ' పేరుతో ఆమె డిజైన్ చేసిన గేమ్‌కు అవార్డు కూడా లభిస్తుంది. అవార్డు అందుకున్న రోజు రాత్రి స్నేహితురాలిని కలుద్దామని వెళ్లిన కావ్యపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేస్తారు. తీవ్ర గాయాలపాలైన ఆమె దగ్గరి నుంచి పర్సు, ఫోన్, అవార్డును తీసుకొని వెళ్లిపోతారు. దీంతో ఇన్స్పెక్టర్ భానుమతి (చాందిని) కేసును విచారించడం మొదలు పెడుతుంది. పోలీసులకు సమాంతరంగా తన ఆఫీస్ లోని టెక్ టీమ్ సాయంతో కావ్య కూడా తనపై దాడి చేసి వారి గురించి ఆరా తీస్తుంటుంది. ఇంతకీ ఆమెపై దాడి చేసింది ఎవరు? అనూప్ తయారుచేసిన గేమ్‌లోని పాత్రకు సంబంధించి మాస్క్ ధరించి దాడి చేయడానికి కారణం ఏంటి? దీని వెనుకున్న వ్యక్తుల్ని ఎలా కనిపెట్టారు? అన్నది చిత్ర కథ.

సాంకేతికత ఎంతో అభివృద్ధి చెందిందని, దానివల్ల ఎన్నో ప్రయోజనాలు పొందుతున్నామని అందరం భావిస్తున్నాం. కానీ, అదేస్థాయిలో దానిని దుర్వినియోగం చేసే వాళ్లు పుట్టుకొస్తున్నారు. సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకూ అందరి ఫొటోలు మార్ఫింగ్ చేయడం, వాళ్ల వ్యక్తిగత వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచడం, ఏఐ ద్వారా వారి వీడియోలను అసభ్యంగా సృష్టించి పోస్ట్ చేయడం ఇలా నిత్యం వార్తలు చదువుతూనే ఉన్నాం. తమ స్వార్థ ప్రయోజనాల కోసం టెక్నాలజీని ఉపయోగించి సమాజంలో

జరుగుతున్న దారుణాలను ఆసక్తికరంగా అలరించేలా 'ది గేమ్' సిరీసు ఆవిష్కరించాడు దర్శకుడు. గాయాలతో సముద్రం ఒడ్డున కావ్య పడి ఉండటంతో సిరీస్ ను మొదలుపెట్టి, ఆ తర్వాత ఆమె నేపథ్యం, ఆఫీస్ వ్యవహారాలు, ఉద్యోగ జీవితంలో సగటు మహిళలు ఎదుర్కొంటున్న అవహేళనలు ఇలా చాలా విషయాలను స్పృశిస్తూ ముందుకుతీసుకెళ్లాడు. కావ్యపై దాడి జరిగిన తర్వాత కథ మరింత ఆసక్తికరంగా మారుతుంది. ఒకవైపు పోలీసులు, మరోవైపు కావ్య కేసు విచారణ చేస్తుండటం, కథలోని ప్రధాన పాత్రలపై అనుమానం కలిగిలా స్క్రీన్ప్లేను డిజైన్ చేసుకున్న విధానం బాగుంది. (The Game You Never Play Alone review) టీనేజ్లో యువత చేసే తప్పులు, వీడియో చాటింగ్లు ఇలా నేటి డిజిటల్ వరల్డ్లో జరుగుతున్న అన్ని విషయాలను ఈ సిరీస్లో ప్రస్తావించారు. కావ్యపై దాడి తరహాలోనే మరో మహిళ పైనా దాడి జరగడంతో కథ మరో మలుపు తీసుకుంటుంది. చివరి రెండు ఎపిసోడ్లను మలిచిన తీరు అలరిస్తుంది. అయితే, కావ్య, ఆమె ఆఫీస్ ఇలా పరిమితి లొకేషన్స్లోనే సిరీస్ నడుస్తుండటంతో కథ అక్కడక్కడే తిరుగుతున్న భావన కలుగుతుంది. ఎపిసోడ్స్ పరంగా నిడివి తక్కువ ఉన్నా, కొన్ని సన్నివేశాలను సాగదీశారేమో అనిపిస్తుంది.

★★★

సీరియల్





# పడిలేచిన కెరటం

యశోదా కైలాష్

మహీ ఇంటర్ లో చాలా మంచి మార్కులు తెచ్చుకుంది. కాలేజ్ లో ఫస్ట్ రేంక్ స్టూడెంట్ గా, తెలంగాణా స్టేట్ మొత్తానికి రెండవ రేంక్ సంపాదించింది. కాలేజ్ యాజమాన్యం, మీడియా మహిమను ఎంతగానో ప్రశంసించాయి. ఏమిటీ మీ ఆశయం, భవిష్యత్ లో ఏమి కావాలనుకుంటారు అని అడిగితే, ఐ.ఏ.ఎస్ ఆఫీసర్ అంటూ తొణకకుండా జవాబిచ్చింది.

తపస్వి కూతురును చూస్తూ ఒకోసారి భలే ఆశ్చర్యపోతుంది. ఏదో ఆకతాయిగా, తెలిసీ తెలియకుండా మాట్లాడుతుందేమో అనుకుంటుంది, కానీ ఎంతో పరిణితి చెందిన అమ్మాయిలా, ఆత్మవిశ్వాసమే తన ఊపిరి అన్నట్లుగా ఉంటుంది. తండ్రి అందాన్ని పుణికి పుచ్చుకుంది. కాని అతని స్వభావమైతే రాలేదు. ఆ విషయంలో తను చాలా అదృష్టవంతురాలిని అనుకుంటుంది తను. శ్రీకాంత్ ఎంత అందగాడో, మనసు మాత్రం విషపూరితమే. మహీ పైకి ఎంతో చలాకీగా, అల్లరి అమ్మాయిలా కనిపిస్తుంది. కానీ చదువు విషయంలో నిజంగా రాక్షసే. ఒక్కోసారి రాత్రి అంతా అలా చదువుతూనే

ఉంటుంది. దేవుడు ఒక వైపు దురదృష్టాన్ని ఇచ్చి మరో వైపు మహీ రూపంలో అదృష్టాన్ని ప్రసాదించాడు. తనకు జీవితంలో ఏ ఆశయాలూ, కోరికలూ లేవు. ఒక్క మహీ భవిష్యత్ తప్పించితే. అది బాగా చదువుకుని తన కాళ్లమీద తాను నిలబడాలి ముందు. ప్రతీ స్త్రీకి చదువెంత ముఖ్యమో తననే ఒక ఉదాహరణగా తీసుకోవచ్చు. తనకు ఉద్యోగం లేకపోతే ఈనాడు ఏ స్తితిలో ఉండేదో. తన ఉద్యోగమే తన ఆత్మవిశ్వాసం.

మహీ డిగ్రీ న్యూ ఢిల్లీ లో చదువుతానని మొండికేస్తోంది. అక్కడ బి.ఏ (ఆనర్స్), పొలిటికల్ సైన్స్ మెయిన్ సబ్జక్ట్ గా చదువుతానని, ఎమ్.ఏ కూడా అక్కడే చదవవచ్చని చెబుతోంది. అక్కడే చదువుతే, ఐ.ఏ.ఎస్ పరీక్షకు కోచింగ్ తీసుకోడానికి వీలుగా ఉంటుందని తల్లికి నచ్చచెపుతోంది.

తనకి మహీని అంతదూరం పంపడం ఇష్టం లేదు. దాన్ని విడిచి క్షణమైనా ఉండలేదు. వినయ్ ని మహీ కు నచ్చ చెప్పమని చెప్పింది. అతను నవ్వేస్తూ"పిన్నీ ఇప్పటి అమ్మాయిలు విదేశాలకే ఒంటరిగా వెడుతుంటే భయపడతావెందుకు? ఐ.ఏ.ఎస్ టార్గట్ గా పెట్టుకుంది అది. దానికి సంబంధించిన మంచి మంచి కోచింగ్ సెంటర్స్ అక్కడే ఉన్నాయి, పంపించేయి పిన్నీ, దాన్నాపకంటూ", తనకే సలహా ఇచ్చాడు. పైగా బయట ఉంటే అన్నీ తెలుస్తాయంటూ మరీ చెప్పాడు. బావ కూడా పంపించమనే సలహా ఇచ్చాడు. అవసరమైతే కను కూడా వస్తానన్నాడు.

"వద్దులే బావా, మేము వెళ్లగలములే, నా స్నేహితురాలు ఒకరు ఢిల్లీ లో ఉంది, తను సహాయం చేస్తానందంటూ, శెలవు పెట్టుకుని మహీను తీసుకుని ఫ్లైట్ లో ఢిల్లీ వెళ్లి దాన్ని కాలేజ్ లో ఎడ్మిట్ చేసింది. తన ఫ్రెండ్ సునీత సహాయంతో గరల్స్ హాస్టల్ లో ఎకామ్ డేషన్ కూడా దొరికే సరికి మహీ ఆనందం పట్టలేకుండా ఉంది. లేడీ శ్రీరామ్ కాలేజ్ లో చదవాలన్న తన కోరిక తీరుతున్నందుకు మురిసిపోతోంది.

"ఏమే మహీ, నన్ను విడిచిపెట్టి ఇక్కడ చదువుకోవడం నీకు బెంగగా లేదా అని అడిగితే "బెంగ కన్నా నేను బాగా చదువుకోవడం ముఖ్యం అనుకుంటున్నాను అమ్మా!" అయినా రోజులు ఎంతలో గడుస్తాయి చెప్పు?" డిగ్రీ, పీజీ, ఆ తరువాత ఐ.ఏ.ఎస్ మాత్రమే నా కళ్లముందు ప్రస్తుతం తిరుగుతున్నాయి. నా గురించి బెంగపడకమ్మా, శెలవులకు వస్తూనే ఉంటానుగా అంటూ తల్లి బుగ్గలమీద ముద్దు పెట్టుకుంది. దాని ఆప్యాయతకు కంట్లో

తడి చేరింది. అనేక జాగ్రత్తలు చెపుతూ దాన్ని వదిలి హైద్రాబాద్ ఫ్లైట్ ఎక్కేసింది.

ఇంటికొంచ్చిదన్న మాటేగానీ, మహీ లేని ఇల్లు బోసిపోతోంది. ఏమీ తోచడం లేదు. వినయ్ అమెరికా పై చదువులకు వెళ్ళే సన్నహాలతో బిజీ గా ఉన్నాడు. మొదట యూ.ఎస్ వెళ్లనన్నవాడు ఏమి బుద్ధి పుట్టిందోగానీ వెళ్లాలని నిశ్చయించుకున్నాడు. బావ తొందరలో రిటైర్ అవుతున్నాడు. వినయ్ హైద్రాబాద్ లో ఉంటాడేమో, తాముకూడా హైద్రాబాద్ వచ్చేద్దామనుకున్నారు ముందు. ఆ తరువాత వాడు అక్కడలేకపోతే మేమెందుకు ఇక్కడనుండి కదలడం అనుకుంటూ ఆ ఆలోచనను వాయిదా వేసుకున్నారు. మహీ లేదు కాబట్టి, నీవు కూడా ఇక్కడ బ్రాంచ్ కి ప్రయత్నించి ఇక్కడకు వచ్చేయచ్చు కదా, ఒంటరిగా అక్కడ ఉండడం ఎందుకంటూ అక్క మానస పదే పదే తనకు ఫోన్ చేస్తోంది.

ఉన్న ఫళంగా ఇప్పుడు ట్రాన్స్ ఫర్స్ అవడం లేదు. అక్కడ బ్రాంచ్ మేనేజర్ ఎవరైనా హైద్రాబాద్ కి ట్రాన్స్ ఫర్ కి దరఖాస్తు చేసుకుంటే, తనకు అవకాశం ఉండచ్చేమోకానీ, లేకపోతే కష్టం. వంటావిడ శాంతమ్మగారు ఉన్నారు కదా అక్కా, ఫరవాలేదులే అంటూ అక్కకు సర్ది చెప్పింది.

వంటావిడ శాంతమ్మగారి వయస్సు ఏభై సంవత్సరాలు. ఆరోగ్యంగా ఉంటుంది. ఏ అనారోగ్య సమస్యా లేదు ఆవిడకు. భర్త చిన్న తనంలోనే చనిపోవడంతో, ఎవరో దూరపు బంధువులు చేరదీసారు కొంతకాలం. కేవలం చాకిరీకి మాత్రమే అంకితమైపోయింది వారింట్లో. తన మిత్రురాలు సరస్వతి సలహా మీద తను బయటకు వచ్చేసి ఒక చిన్న ఇల్లు అద్దెకు తీసుకుని కాకినాడలోనే ఎవరైనా పిలిస్తే, పెళ్లిళ్లకూ పబ్బాలకూ వెడుతూ వంటలు చేసిపెట్టేది. కొందరు తమ ఇంటికి పిలుపించుకుని వంటలు చేయించుకునేవారు. ఒక్కోరోజు ఎవరినుండీ పిలుపొచ్చేది కాదు. ఎవరైనా శాశ్వతంగా తనని వంట పనికి పెట్టుకుంటే నెల అయ్యేసరికి ఒక స్థిరమైన ఆదాయం వస్తుందని అనుకునేది. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి లో, మానసమ్మ తనను వెతుక్కుంటూ వచ్చింది.

"హైద్రాబాద్ లో ఉంటున్న మా చెల్లెలికి పర్మెనెంట్ గా ఒక వంటమనిషి కావాలి, తను చేసుకోలేదు, మీకు మంచి జీతం ఇస్తుందని చెపితే", పోనీలే ఎక్కడైతే ఏముందీ, పైగా

నెలకు ఇరవై వైలంటే మాటలా అనుకుంటూ వెంటనే ఒప్పేసుకుంది. తపస్వి దగ్గర ఎంతో నమ్మకంగా ఉంటూ, ఆమె అభిమానాన్ని చూరగొంది. తపస్వి ఇంట్లోనే ఒక చిన్న గది ఆమెకు కేటాయించింది. తపస్వికి తోడుగా ఉంటోంది. ఆవిడ వచ్చినప్పటినుండీ తపస్వికి ఎంతో హాయిగా ఉంది. ఇంటికి ఒక పెద్ద దిక్కుగా తనను కనిపెట్టుకుంటూ ఉంటోంది. తన వ్యక్తి గత విషయాల గురించి ఏమీ అడగకుండా తన పని తాను చేసుకుంటూ పోతుంది.

ఆరోజు తీరిగ్గా సోఫాలో కూర్చుని కాఫీ తాగుతున్నప్పుడు, తపస్వికి కాస్త దూరంలో కూర్చుని గోంగూర వలుస్తున్న శాంతమ్మగారివైపు చూస్తూ "ఏమండీ శాంతమ్మగారూ మీకెవరూ హైద్రాబాద్ లో బంధువులు గానీ, స్నేహితులుగానీ లేరా?" ఉంటే చెప్పండి, మన డ్రైవర్ కి చెపుతాను, కారులో వెళ్లి వద్దురుగానంటూ ఎంతో అభిమానంగా చెప్పింది.

"అయ్యో తల్లీ, బంధువులా అంటూ" విరక్తిగా నవ్వింది. మా వారు చనిపోయిన తరువాత నన్ను పలుకరించే వారే లేకపోయారు. మా దూరపు బంధువులొకరు నన్ను చూడడానికి వచ్చి, జాలిపడి నన్ను తనతో తీసుకెళ్లారు. ఏదో వాళ్లింట్లో చిన్నా చితకా పని చేస్తుండేదాన్ని. నేను పనిమంతురాలిని కావడంతో చివరకు ఆ ఇంట్లో చాలాకాలం వంటమనిషిగా అయిపోయాను. కానీ గౌరవంగానే చూసేవారు. ఆ సమయంలో అలా ఆదరించేవారు అరుదే కదమ్మా.

అదే సమయంలో నా స్నేహితురాలు సరస్వతి నాకు ధైర్యాన్ని, ప్రోత్సాహాన్నిచ్చి, నా పక్కన నిలబడడంతో నేను ఆ ఇంటినుండి బయటపడి, స్వతంత్రంగా జీవించడం మొదలు పెట్టాను. నా స్నేహితురాలికి ఒక్కతే కూతురు. కూతురు బహు తెలివైనది. బి.ఎస్.సి చదివింది. హైద్రాబాద్ లో ఆమె బంధువులెవరో కూతురికి ఉద్యోగం చూపిస్తామని పిలిస్తే కూతురిని పంపింది. అనుకున్నట్లుగా కూతురికి ఉద్యోగం దొరికింది. మా సరస్వతి ని ఒంటరిగా ఉండొద్దని దానికూతురు దాన్ని హైద్రాబాద్ పిలిపించేసుకుంది. అక్కడెక్కడో సనత్ నగర్ లో ఠాగూర్ కాన్వెంట్ స్కూల్ వీధిలో ఉంటున్నారని దాని ఆడపడుచు కాకినాడలో నాకు కనబడినప్పుడు చెప్పింది. ఏదో కంప్యూటర్ ఆఫీస్ లో చేస్తోందిట ఆ పిల్ల. హైద్రాబాద్ లో అన్నీ దూరమే కదమ్మా, ఇదెంత దూరముంటుందో.

అయినా రెండు సంవత్సరాలనాటి మాట. ఇప్పుడు అక్కడే ఉందో మరెక్కడికైనా మారారో?"

"వెడితే అన్నీ తెలుస్తాయి శాంతమ్మగారూ. ఈ ఆదివారం నేనూ వస్తాను మీతో. వాళ్లను కలుద్దాం, సరేనా!"

"అయ్యో అంతకంటేనా తల్లీ!" నాకున్న ఒకే ఒక ఆత్మీయురాలు సరస్వతి. అదే గుర్తుకొస్తుంది ఎప్పుడూ.

"మరి నాతో ఒక్కమాట చెప్పద్దా శాంతమ్మగారూ?" "అయ్యో తల్లీ, ఎంత మాట!" పొద్దుట పనికి వెళ్లి తోటకూర కాడలా వేళ్లాడుతూ వస్తావు. కాలు నొప్పి అంటూ బాధపడతావు. నాకు ఉండడానికి చక్కని నీడనిచ్చి, మంచి జీతం ఇస్తున్నారు. ఇంకా ఇవన్నీ కూడా అడగడం సబబా అనుకుంటాను."

"మీరెప్పుడూ అలా అనుకోకండి. నాకు తల్లిలాంటివారు. ఏదికావాలన్నా మొహమాటపడకండి, సరేనా?"

సరేనంటూ తలూపింది. తపస్వి మంచితనానికి ఆమె కళ్లు తడి అయ్యాయి. "భగవంతుడా, ఈ అమ్మాయిని పదికాలాలపాటు చల్లగా చూడంటూ"మనసులో దేవుడ్ని ప్రార్థించుకుంది. సావిత్రమ్మకి ఇచ్చే ప్రతీ నెలా జీతంలోంచి కొంత తీసి ఆమె పేరు మీద బేంక్ లో డిపాజిట్ చేస్తోంది తపస్వి. పెద్ద వయస్సు వచ్చేసరికి డబ్బు అవసరం చాలా ఉంటుదని.

అనుకున్నట్లుగా ఇద్దరూ కారులో బయలదేరారు ఆ ఆదివారం సరస్వతమ్మను కలవాలని.

ఇల్లు తొందరగానే దొరికింది. కాన్వెంట్ స్కూల్ వీధిలోకి రాగానే, డ్రైవర్ దిగి అక్కడ ఎవరో ఒకావిడ కనిపిస్తే సరస్వతమ్మ పేరు, ఆమె కూతురు హరిణి పేరు చెప్పేసరికి అదిగో ఆ కనిపించే ఆ బ్లూకలర్ ఇల్లని చెప్పింది. పొందికగా కట్టిన ఆ చిన్న ఇంట్లో ఒక పోర్షన్ లో అద్దెకుంటున్న సరస్వతమ్మ, శాంతమ్మను చూడగానే అప్రభితురాలై, ప్రేమగా హృదయానికి హత్తుకుంది. లోపలికి రమ్మనమని ఆహ్వానించింది. తన పక్కనే ఉన్న తపస్విని పరిచయం చేస్తూ వివరాలు చెప్పేసరికి సరస్వతి తపస్వికి నమస్కారం చేస్తుంటే తపస్వి ఆపేసింది." నమస్కారాలు ఎందుకమ్మా అంటూ. హరిణిని తపస్వికి పరిచయం చేసింది. అందంగా మెరుపుతీగలా ఉన్న హరిణి తపస్విని ఎంతగానో ఆకర్షించింది. మాదాపూర్ లో ఒక సాఫ్ట్ వేర్ కంపెనీలో పనిచేస్తున్నానని, ఈ మధ్యనే ఎమ్.బి.ఏ కూడా పూర్తి చేసానని చెప్పింది. జాబ్ చేస్తూ కూడా కష్టపడి ఎమ్.బి.ఏ చదివిన హరిణి నిరాడంబరతకు, తెలివితేటలకు


ముచ్చటపడింది తను.

కొంతమందికి ఐశ్వర్యాన్ని ఇవ్వకపోయినా, అపారమైన తెలివితేటలను ఆత్మస్థైర్యాన్ని ప్రసాదిస్తాడు భగవంతుడు. ఆ రెండింటితో వాళ్లు అంచెలంచెలుగా ఎదుగుతూ శిఖరాగ్రాన చేరుతారు. ఆకోవకే వస్తుంది హరిణననిపించింది.

ఒక గంటసేపు అవీ ఇవీ మాట్లాడుకున్నాకా, హరిణిచ్చిన కమ్మని కాఫీ తాగి బయలదేరారు. మీరూ, హరిణీకూడా వస్తుండండంటూ పదే పదే చెప్పింది తపస్వి. తపస్వి మంచితనానికి సరస్వతమ్మ పులకించిపోయింది. మనుషులలో దేవతలుంటారు అంటారు. బహుశా వాళ్లు తపస్వి లాంటి వారే అయ్యుంటారని మనసులో తలబోసింది. తపస్వి, శాంతమ్మ శెలవు తీసుకుని అక్కడనుండి బయలదేరారు.

రోజులు యాంత్రికంగా గడచిపోతున్నాయి.

(ఇంకా ఉంది )








# పరిష్కారం

ఈదర శ్రీనివాస రెడ్డి

నా జీవితంలో కోర్టు మెట్లు ఎక్కడం అదే మొదటి సారి .పుట్టి బుద్దెరిగినాక కనీసం పోలీసు స్టేషన్ మొహం కూడా చుసి ఎరగను.అలాంటి నేను, నాకు ఏ మాత్రం సంబంధం లేని ఓ కేసు విషయమై కోర్టులో హాజరవ్వాల్సి వచ్చింది.


“సార్ , కోర్టు కాంప్లెక్సుకు  వచ్చేశాం “కారు డ్రైవర్ మాటలతో ఈ లోకానికి వచ్చిన నేను, కారు డోర్ తీసుకుని కిందకి దిగి చుట్టూ చూసాను. నాకు ఎక్కడా కోర్టు కాంప్లెక్సు కనపడలా

‘ఎక్కడ కాంప్లెక్సు “అని నా వెనకే దిగిన క్లర్కు ప్రసాదుని అడిగాను

“అదిగో సార్… అంటు ఎదురుగా వున్నఓ పాతబడిన బంగ్లాను చూపించాడు.

ఆ బంగ్లా చూసి ఆశ్చర్యపోయాను. అప్పటి దాక సినిమాల్లో తప్ప, బయట ఎక్కడా నేను కోర్టు ముఖం చూసి ఎరగను. కోర్టు అంటే  ఓ పెద్ద రాజభవనం దాని ముందు ఓ 20, 50 మెట్లు, మెట్ల పై లాయర్లు పోలీసులు. ఓ పెద్ద పోలీసు వాహనం ఎదురుగా.. అందులోనుంచి సంకెళ్ళతో కరుడు కట్టిన నేరస్థులు దిగటం....అదే ఊహలా వున్నాను. సినిమా కోర్టుకి , నిజమైన కోర్టుకి నిజానికి అబద్ధానికి ఉన్నంత  తేడా వునట్టు అనిపించింది

చిన్నగా ఇద్దరం కోర్టు ఆవరణలోకి అడగు పెట్టాం. అక్కడఉన్న చెట్ల కింద అరుగులపై



కొంత మంది లాయర్లు, చిన్నపాటి చెక్కబల్లలు వేసుకుని పని చేస్తున్నారు. తమ కక్షిదారులతో చెట్టుకింద మంతానాలు చేస్తున్నారని అందుకే కాబోలు చెట్టుకింద ప్లీడర్లు అనేది

మరో పక్క ఓ చిన్నసైజు కాంటిన్. జిరాక్సు షాపు లాంటివి వున్నాయి. అక్కడ కూడా కొంత మంది లాయర్లు, తమ క్లైంట్లతో బాతాఖాని కొడుతున్నారు.

తేరిపార చూస్తే , కోర్టు ఆవరణ మొత్తం ఓ చిన్నసైజు మార్కెట్లా కనిపించింది.

ఆ పాత బంగ్లాలోనే సివిల్ కోర్టులు, సెషన్స్ కోర్టులు, ఎసిబి కోర్టు ఇలా గదికో కోర్టు చొప్పున ఓ నాలుగు కార్టులున్నాయి అక్కడ.

ఏ కోర్టు కెళ్లాలి అని మీమాంసలో పడి కోర్టు వరండాలోనే నిలిచి పోయిన మాకు, సింధు ఎదురొచ్చింది నవ్వుతూ ఎదురొచ్చింది.

ఇంకోసారి అయితే నవ్వుతూ పలకరించే వాడినే. కాని అనవవసరంగా నన్ను కోర్టు మెట్లు ఎక్కించినందుకు తనమీద చాలా కోపంగా వుంది. అందుకే, సంస్కారం కాదు అని తెలిసినా ఆకోపంలో మొఖం తిప్పేసుకున్నాను

క్లర్క ప్రసాదు మాత్రం నవ్వుతూ, 'ఎక్కడికి రావాలి మేడమ్.." అంటు పలకరించాడు.

నావాలకం చూసి మొఖం చిన్న బుచ్చుకుందో ఏమో, తలదించుకుని "ఇటు సార్. అంటూ తను ముందు నడుస్తూ మాకు దారి చూపింది.

★★

' సార్... " అనే పిలుపు వినపడటం తో అటు కేసి చూసాను.

లాయర్ ముకుందం .. నన్ను గుర్తు పట్టి .. నాకేసి వస్తున్నాడు.

ముకుందాన్ని చూడగానే ఎక్కడ లేని నీరసం వచ్చింది. ఎందుకంటే ముకుందం నోరు చాలా పెద్దది పైపెచ్చు మా వీధి లోనే వుంటు న్నాడు. ఇంకేముంది వున్నవి లేనివి కల్పించి అడిగిన వాళ్ళకి అడగని వాళ్ళకి, నేను కోర్టు కొచ్చిన విషయం కథలు కథలుగా చెబుతాడు. ఇప్పుడేమిటి చెయ్యటం అని అలోచనలో పడ్డాను.

"ముకుందం దగ్గరకు వచ్చి, ఏమిటి ఇలా వచ్చారు ఏదన్నా కేసా ,' అయినా మీలాంటి వాళ్ళు కోర్టు గుమ్మం తొక్కరే' అని గతంలో నేనన్న మాటలే నాకు అప్పచెప్పాడు.

అతని మాటలకు చిరాకు వచ్చినా. పైకి మాత్రం నవ్వుతూ, "ఏమి లేదండి. కాలేజిలో చిన్న ఫంక్షన్ ..జడ్జిగారిని గెస్టగా పిలుద్దామని వచ్చాను' అంటు అప్పటికప్పుడు ఓఅబద్ధం కల్పించి చెప్పాను. .

ప్రసాద్ నావంక అయోమయంగా చూస్తూ నిలబడ్డాడు



"ఏ జడ్జి సార్...
రంగారావుగారా?..
లేక మన్మధరావుగారా
... నేనుతీసుకు
వెళ్తా .. " అంటూ
సమాయుత్తమయ్యాడు.

"ఇప్పుడేమిటి చెయ్యడం..
అన్నట్టు ప్రసాదు నావంక
చూసాడు

నేను జవాబు చెప్పేలోపే..

"సార్ ముకుందం
గారు ... " అంటా
ఎవరోక్లయిరబ్
పిలవటంతో

"ఇప్పుడే వస్తాను సార్.. "
అంటా అటుగా వెళ్ళాడు.

హమ్మయ్య ఓ గండం
గడిచింది అని మనసులో
అనుకుని, గట్టిగా ఊపిరి
పీల్చుకుంటు ముందుకు
అడుగు వేశాను.

సింధు వెనకాలే కోర్టు
హాలుకు చేరుకున్నాము.
కోర్టు హాలు బయట
ఓ యాభై ఏళ్ళ ఆవిడ,
బహుశా సింధు తల్లి
అనుకుంటా... రెండు
చేతులు జోడించి... 'మీరే
కాపాడాలి బాబు "అంటు
వేడుకుంటుంది

ఆమె పరిస్థితి నాకు
అర్ధమయ్యింది , ఏంజవాబు
చెప్పాలో అర్ధం కాలేదు ఆ
నిమిషాన

మౌనంగా కోర్టు వెల్లోకి
వెళ్ళబోయాను.

"ఇంకా జడ్జి గారు రాలేదు
సార్..." అనే మటలు
వినపడటంతో వెనక్కి తిరిగి
చూసాను

ఎదురుగా భాస్కర్ తండ్రి ...

'ఆయన ప్రాధేయ పడబట్టే
ఇంత దూరం రావాల్సి
వచ్చింది " అని మనసులో
అనుకుంటు అక్కడే వున
చెక్క బల్లపై కూలబదడ్డాను

ప్రసాదు వచ్చి నాపక్కనే
నిలబడ్డాడు. కూర్చో మనుట్టు
సైగ చేసాను, సీగ్గు పడుతూ
బల్ల ఆ చివరన కూర్చునాడు

ఇంతలో , " పల్లి ,పల్లి
టైం పాస్ పల్లి ." అంటూ
భూజానికి ఓ బుట్టవేసుకుని
ఎదురుగా వచ్చి నిలబడ్డాడు
ఓకుర్రాడు కొనమన్నట్టు

ఇదేమిటి బస్టాండ్లోలా, ఇలా
అన్నీ అమ్మతున్నారు కోర్టు
హాలు ముందు ఏమాత్రం
జంకు బొంకు లేకుండా
అని అనుకుంటు వుండగా,
ప్రసాదు రెండు పాకెట్ల
పల్లీలు కొని ఒకటి నా
చేతికిచ్చాడు.


అప్రయత్నంగా దాన్ని
అందుకుని, నోట్లో పల్లీలు
వేసుకుంటూ, ఆ అవరణ
మొత్తాన్ని ఒకారి తెరిపార
చూసాను.

దూరంగా ఒకతను
మాసిన గడ్డంతో, నిరాశ
నిస్పృహలతో స్తంభానికి
ఆనుకుని నిలబడి మావంకే
చూస్తున్నాడు, పక్కనే అతని
భార్య, చంటి పిల్లాడిని
ఎత్తుకుని నిలబడి వుంది.

నాచూపులు అర్ధం
చేసుకున్నాడో ఏమో

"భాస్కర్ సార్, అతని
భార్య పిల్లాడు..." అంటూ
గొణిగాడు ప్రసాదు చెవిలో

తెలుసన్నట్లు తల ఊపాను



" వాళ్ళ నాన్న కుడా వచ్చాడు " ప్రసాద్ మళ్ళి గొణిగాడు

చూసాను ఇందాక .అంటూ కళ్ళు మూసుకున్నా

★★★★

" మీ ఐ కమిసే సార్ ... "అనే పిలుపుతో సీరియస్గా రాసుకుంటున్న నేను తల ఎత్తి చూసాను

ఎదురుగా భాస్కర్

'రా భాస్కర్ రా కూర్చో " అన్నాను రాస్తున్న పుస్తకాన్ని మూస్తూ

'ఏంటి సార్ పిలిచారట... ' ఏమితెలియనట్టు అడిగాడు

"చూడు భాస్కర్ నీ పర్సనల్ విషయాల్లోకి వెళ్ళటం నా ఏమాత్రం ఇష్టం లేదు. కాని తప్పడం లేదు . మీవల్ల కాలేజికి చెడ్డ పేరు వస్తోంది " అంటూ సున్నితంగా అతను చేస్తోంది తప్పు అని తెలియ చెప్పాను

ఒక్కక్షణం మౌనంగా వుండి, ఏమనుకున్నాడో ఏమో

"అంత తప్పు నేనేమి చేసాను సార్..." అన్నాడు కాస్త గట్టిగా

"చూడు భాస్కర్ గట్టిగా మాట్లాడినంత మాత్రాన తప్పులు, ఒప్పె పోవు . అన్నీ తెలుసుకునే నీతో ఓపికగా మాట్లాడుతున్నా"అన్నాను

"ఏం తెలుసుకున్నారు సార్..." కాస్త వెటకారంగా అన్నాడు నావంక చూస్తూ

ఇక లాభం లేదని,సంస్కారం అడ్డు వస్తున్నా నోరు తెరిచాను

" నువ్వు సింధు షికార్లకి, సినిమాలకు బండి మీద తిరగటం, హోటల్సకి వెళ్ళటం... డిపార్టు మెంటులో ఇక ఇకలు పకపకలు ...."కాలేజి లో సగం మందికి తెలుసు

" ఓ అదా అయినా అందులో తప్పేముంది సార్. అయినా ఓ ఆడా మగా కలిసి తిరిగితే ఇంకా అదేనా సార్ .. పెద్దవారు మీరు కూడా .. " అంటూ ఆగాడు

'అతని అవకాశవాద మాటలు వింటుంటే చాలా చిరాకు వచ్చింది. ఇటువంటి విషయాలు అడగ కూడదు. అనుకుంటానే చూస్తూ చూస్తు కాలేజికి చెడ్డ పేరు రావటం ఇష్టంలేక అడిగాను.

అ అమ్మాయిది మా ఇంటి దగ్గరే, అప్పుడప్పుడు లిఫ్ట్ ఇవ్వమంటే ఇస్తునాను

'భాస్కర్ నీ అంత తెలివి తేటలు నాకు లేవు . కాని పెద్ద వాడిగా ఒకటి చెపుతున్నాను . నీకు ఇప్పటికే పెళ్లై పిల్లలు ఉన్నారు . ఇటువంటి పనుల వల్ల నీ జీవితం రోడ్డున పడకుండా చూసుకో... ఇంతకంటే నేను మాట్లాడను .. ఇంతకంటే చెప్పేది కుడా ఏమి లేదు' అంటూ వెళ్ళ మన్నట్టు సైగ చేశాను.

తానేదా యుద్ధంలో గెలిచినట్లు, సన్నగా నవ్వు కుంటూ వెను తిరిగాడు

ఆనవ్వు చూసి జాలిపడటం

తప్పు చేయగలి గిది
ఏమిలేక మౌనంగా వుండి
పోయాను

★★★

విచారణ
మొదలవ్వబోతందని
కోర్టు హాల్లోకి జడ్జిగారు
వస్తున్నారని బంట్రోతు
అరవటంతో అందరం
లోపలికి వెళ్ళాం.

జడ్జి గారు సింహాసనం
మీద రాజులా పెద్ద
కుర్చీలో , అటు ఇటు
బోనుల్లో నిందుతులు
ఎదురుగా.. బెంచీల మీద
లాయర్లు, పోలీసులు
సినిమాల్లో చూపించినట్టే
వుంటుందని లోపల నేను
ఊహించుకున్న దానికి
భిన్నంగా వుంది.

చాలా ఇరుకు గది అది.
జడ్జి గారు మాత్రం ఓగట్టు
మీద ఏర్పాటు చేసిన పెద్ద
కుర్చీలో కూర్చున్నారు.
చుట్టు ఎర్రటి గుడ్డకట్టి
వుంది . ఎదురుగా
ఒకతను బహుసా క్లర్క్
అనుకుంటా, ఓటేబుల్
మీద కంప్యూటర్
పెట్టుకుని కూర్చుని వున్నాడు.

విరిగిన ఓ రెండు పాతచెక్క
కుర్చీలు అటు ఇటు
నిలబెట్టివున్నాయి. కాద్దిగా
పక్కనే ఓ రెండు బెంచీలు వేసి
వున్నాయి .

కేసుకు సంబంధించిన
ఇద్దరు లాయర్లు , ఓపోలీసు
కానిస్టేబుల్ లోపలి కొచ్చి
బెంచీల మీద కూర్చున్నారు,

మిగిలిన వాళందరూ వెనుక
గోడ వారగా నిలబడ్డారు.

నాకు ఏమి చెయ్యంలో పాలు
పోలా. చిన్న గా వెళ్ళి లాయర్ల
పక్కన కూర్చోబోయాను

“అక్కడి కెళ్ళి నిలబడు.. “
అన్నాడు కానిస్టేబుల్

ఒక్క సారిగా అమాటకు
నామనసు చివుక్కుమంది

“కాలేజి ప్రిన్సిపాల్
గారండి… “ అన్నాడు
ప్రసాదు పక్క కొచ్చి
నిలబడుతూ

అయితే ఏంటి అన్నట్టు
చూసాడు కానిస్టేబులు


“పర్లేదు కూర్చోండి..
“అన్నాడు కోర్టు క్లర్క్

“హమ్మయ్య..ప్రసాదు ని
తీసుకు రావటం వాళ్ళ
ఇటువంటి ఉపయోగం
కుడా ఉంటుందని ఇప్పుడే
తెలిసింది …అందుకే
కాబోలు రాజులు
ఎక్కడికెళ్ళిన వెంట ఓ
వందమందితో వెళ్ళేది
‘అనుకుంటూ వాళ్ళ పక్కన
కూర్చున్నా

లేకపోతే ఛండాలంగా నేను
కూడా ఓనేరస్తుడిలా వాళ్ళ
పక్కన …. నాకే సిగ్గేసింది
తల్చుకుంటు ఉంటె

ఓ అయిదు నిమిషాల
తరువాత జడ్జిగారు
రావటంతో అందరం
లేచి నిలబడ్డాము. ఆయన
కూర్చున్న తరువాత, క్లర్క్
సైగ చెయ్యటంతో, మళ్ళీ
అందరూ కూర్చున్నారు.
భాస్కర్ అతని భార్య, సింధు
ఆమె తల్లి దండ్రులు మాత్రం
జడ్జి గారికి ఎదురుగా
వున్న గోడ వారగా నిలబడి
ఆయనకి రెండు చేతులెత్తి
నమస్కారం చేసారు

జడ్జి గారు “ప్రొసీడ్



"అనడంతో

క్లర్క్ పైకి లేచి కేస్ నెంబరు చదివాడు, భాస్కర్ వర్సెస్ సింధు

భాస్కర్ , సింధు ఇద్దరు జడ్జి గారికి నమస్కారం చేసారు వచ్చాము అన్నట్టు

వాళ్ళను చూస్తే నాకు జాలి వేసింది .నలుగురికి పాఠాలు చెప్పాల్సిన వాళ్ళు , వయసులో ఉన్నాము కదా అని ఎవరి మాట వినక పోతే ఇలాగె ఉంటుంది అని మనసులో అనుకుంటూ ఉండగా

"సాక్షులు వచ్చారా.. "అంటూ అడిగారు జడ్జి గారు

"వచ్చారు సార్. ప్రిన్సిపాల్ గారు... 'అంటూ క్లర్క పిలవటంతో చిన్నగా లేచి ముందు కెళ్ళాను.

ఎక్కడ నిలబడాలో అర్థంకాక క్లర్కు వంక చూసాను

పక్కన విరిగి పోయిన కుర్చీ ఎదురుగా నిలబడ మనట్టు సైగ చేసాడు

వెళ్ళి కుర్చీ ఎదురుగా నిలబడ్డాను ....

జడ్జి గారి సైగతో ఓ లాయర్ నాదగ్గరకొచ్చి "వీళ్ళిద్దరూ పెళ్ళి చేసుకున్న విషయం మీకు తెలుసా" అంటూ అడిగాడు.

బహుశా సింధు తరుపు లాయర్ అయి వుంటాడనుకుంటూ

"తెలియదు ."అంటు జువాబిచ్చాను.

"మీకు తెలుసు. తెలిసి అబద్ధమాడుతున్నారు.." అంటూ గట్టిగా ప్రశ్నించాడు.

"నిజంగా తెలిదండి... " అన్నాను

" మీకు తెలుసు ... 'అంటూ ఏదో చెప్పబోయాడు

లాయర్ గారు, ప్రిన్సిపాల్ గారు తెలీదంటుంటే . మీకు తెలుసు..మీకు తెలుసు .. అంటూ ఎందుకు సాగతీస్తారు ,నెక్స్ట అడగండి.. "అన్నారు కాస్త విసుగ్గా

అక్టోబర్ నాలుగున వీళ్లిద్దరూ కాలేజిలో వున్నారా? ' అంటూ అడిగాడు లాయర్

" వున్నారండి.. " అన్నాను పొడి పొడిగా

"ఎలా చెప్పగలరు .. అంత మంది స్టాఫ్ లో వీళ్ళని ఎలా గుర్తుపెట్టుకోగలిగారు.. ' మళ్ళీ ప్రశ్నించాడు

"ఎటెండెన్స్ రిజిష్టర్ చూసి. " అన్నాను నింపాదిగా

జడిగారు ఎటిండెన్స్ రిజిస్టరు ఏది అన్నట్టు క్లర్కు వంక చూసాడు.

అప్పటికే ప్రసాదు అందించిన ఎటండెన్స్ రిజిష్టరును క్లర్కు జడ్జి గారి ఎదురుగా వుంచారు.

జడ్జి గారు రిజిష్టరును అయి ఇటూ తిప్పి పరిశీలనగా చూసి, ముందుకు తోశారు

లయర్ని చూడమన్నట్టు

లాయర్ దాన్ని చేతిలోకి తీసుకుని ఓసారి పరిశీలించి

"యువర్ ఆనర్ ఇది



ఖచ్చితంగా మానోప్లేటడ్ అని చెప్పగలను. ఈ సంతకాలన్నీ ఒక్కరే చేసినట్టు వున్నాయి ''అంటూ వాదించాడు

"చుడండి మీ వాదనకు కూడా ఒక అర్థం వుండాలి... ఎటండెన్స్ రిజిష్టరు మానిప్లేటు చెయ్యల్సిన అవసరం ఆయనకే ముంది" జడ్జి గారి ప్రశ్నతో లాయర్ నీళ్ళు నమలాడు.

మళ్ళీ ఏదో ఆలోచించుకుని 'కాలేజిలో వీళ్ళిద్దరూ చనువుగా వుండే వాళ్ళా?"

" లేదండి "

"అంత ఖచ్చితంగా ఎలా చెప్ప గలరు? "మళ్ళీ అనుమానంగా అడిగాడు.

"ఇద్దరూ వేరు వేరు డిపార్టుమెంటులు .. కలేసే అవకాశం చాలా తక్కువ.. ఎవరి వర్క్ వాళ్ళకే సరిపోతుంది "

పరిపా

"పోనే కాలేజీ బయట కలిసి తిరిగే వాళ్ళా? "

"అది నాకెలా తెలుస్తుంది" .

'అంటూ కాస్త అసహనంగా జవాబిచ్చాను

ఆ మాటతో "ఎందుకండి సంబంధంలేని ప్రశ్నలతో ప్రిన్సిపాల్ గారిని విసిగిస్తారు' జడ్జి గారు విసుక్కున్నాడు

ఏమనుకున్నాడో ఏమో. 'ఓవర్ యువర్ ఆనర్ " అంటు వెళ్లి తన సీట్లో కూర్చున్నాడు

"ఎస్ క్రాస్ ఎగ్జామినేషన్.. అంటూ జడ్జి గారు అడిగారు.

"నో సార్. "అంటూ ఇంకో లాయర్, బహుశా భాస్కర్ తరుపు అనుకుంటా, లేచి జవాబిచ్చాడు

జడ్జి గారు ఓ నిమిషం క్లర్క్ తో ఏదో మాట్లాడి.

" కేసు వచ్చేనెల పదిహేనుకు వాయిదా వేస్తున్నాం "అంటూ చెప్పి లేచి వెళ్ళి పోయారు "

" నాకు ఎక్కడ లేని నీరసం వచ్చింది. నా పరిస్థితి గమనించిన ప్రసాదు, క్లర్క్ దగ్గర కెళ్ళి

"సారు, మళ్ళీ రావాలా అండి "అంటూ అడిగాడు

"అవసరం లేదండి.. "అంటా క్లర్క్ జవాబిచ్చాడు.

బతుకు జీవుడా అనుకుంటూ కోర్టు 'హాల్లో నుంచి బయట పడ్డాము

బయటకు వచ్చేటప్పుడు భాస్కరని, సింధు ని ఒక సారి పరికించి చూసాను

భాస్కర కళ్ళల్లో కృతజ్ఞతా భావం కదలాడతుండటం స్పష్టంగా కనపడింది. సింధు కళ్ళు మాత్రం ఎర్రగా మండుతూ కనపడ్డాయి.

★★★

కారులో కూర్చున్న తరువాత, ప్రసాదు నెమ్మదిగా "సార్' మిమ్మల్ని ఓ మాట అడగొచ్చా అన్నాడు' ప్రసాదు ఏమడుగుతాడో నాకు తెలుసు. నిజానికి అక్టోబర్ నాలుగున భాస్కర్, సింధు ఇద్దరూ కాలేజికి రాలేదు. ఎటండెన్స్ రిజిష్టరులో వాళ్ళ సంతకాలు నేనే చేసాను.

కోర్టులో వచ్చినట్టు అబద్ధం ఆడాను. అదే ప్రసాదు అడగబోయేది అని తెలుసు, అందుకే నేనే

'వాళ్ళు రాక పోయినా సంతకాలు ఎందుకు నేనే చేసాను .. అనేగా నీ ప్రశ్న " ప్రసాదు వంక చూసాను. అవునన్నట్టు తల ఊపాడు ప్రసాదు

" కాలేజీలో భాస్కర్ తో నేను మాట్లాడిన తరువాత, ఆడపిల్లను నేను పిలిచి మాట్లాడటం ఎందుకని, నిన్ను మాట్లాడమన్నా... గుర్తుందా అంటు అడిగాను.

' ఆ ఎందుకు గుర్తులేదు, వుందిసార్ . నేను పిలిచి మాట్లాడితే, ఇది మీకనవవసర విషయం. మైండ్ యువర్ బిజినెస్.. "అని నాకే వార్నింగ్ ఇచ్చింది

'అవును కదా?... ఆతరువాత ఒక రోజు నాతో నువ్వే చెప్పావు, సింధూ భాస్కర్ తో సినిమాలకి షికార్లకి తిరుగుతూ అతని చేత చీరలు, నగలు కొనిపిస్తూ అతన్ని అప్పుల పాలు చేస్తోందని

"అవును సార్ భాస్కర్ అప్పుకోసం నా దగ్గరకు కూడా వచ్చాడు, విషయం ఏమిటని ఆరా తీస్తే ఇది అని తెలిసింది "తను చెప్పింది నిజమన్నట్టు ఆధారం చూపించాడు

"అవును కదా ,కోర్టు కేసు విషయమై భాస్మర్ తండ్రి నాదగ్గర కొచ్చాడు గుర్తుందా? అని అడిగాను "వాచ్చారు కదా సార్" అంటూ తల ఊపాడు

'ఆయన ఏం చెప్పాడో తెలుసా నిజానికి వెళ్ళిద్దరికీ పెళ్ళి కాలా. ఆ రోజు వాళ్ళిద్దరూ కూడబలుక్కని, అరకు వెళ్ళారు ఎంజాయ్ చెద్దామని .తనని పెళ్ళి పెళ్ళి చేసుకోమని సింధు గొడవ చేసింది . దానికి భాస్కర్ కాదన్నాడు. అయితే ఓ పాతిక లక్షల రూపాయలు ఇవ్వమన్నది. దానికి భాస్మర కాదన్నాడు. అందుకే కోర్టుకెక్కింది" జరిగింది చెప్పాను

'అయితే ఇదంతా డబ్బు కోసమా చేసింది...'ప్రసాదు ఆశ్చర్య పోతూ అడిగాడు

'అవును. భాస్కరని పెళ్ళి చేసుకోమని అడిగితే, ఎటూ కాదంటాడని తెలుసు, డబ్బును పరిహారంగా భాస్కర్ దగ్గర కొట్టేసి బిచాణా ఎత్తి వెద్దామని అనుకున్నారు తల్లీ కూతుళ్ళు"

"కాని భాస్కరది కూడా తప్పే కదా సార్, పెళ్లైన వాడు ఓ ఆడ పిల్ల జీవితంతో అటలాడకూడదు కదా?" నేను భాస్కరని వెనుకేసుకొస్తున్నానని ప్రసాదు అపోహ పడ్డాడు.

'ఇద్దరిదీ తప్పే ప్రసాద్. ఒకరినొకరు దోచుకుందామని చూసారు. ఈ ప్రపంచమే అంత, తమ దగ్గర వున్న దానితో తృప్తి పడక ఎదుటి వాడి దగ్గరది దోచుకోవాలనే తాపత్రయం.. చక్కని కాపురం వున్నా తృప్తి పడక సింధూ అందాన్ని దోచుకుందామని భాస్కర్ చూస్తె, భాస్కర్ దగ్గరున్న

డబ్బును దోచుకోవాలని సింధు చూసింది. దొంగలిద్దరూ కొంత వరకు సఫలీకృతులయ్యరు "

"అవును సార్ , మీరు ముందుగానే చెప్పారు ఇద్దరికీ వద్దని ..కాని ఇంతదాకా తెచ్చుకున్నారు"

"ఏం చేస్తాం.. కొంత మందికి దెబ్బ తగిలితేకాని విషయం అర్థంకాదు. కాని ఆదెబ్బ కుటుంబం లోని వాళ్లకు తగులుతుందని ఆలోచించలేక పోతున్నారు. భాస్కర్ చేసిన పని వల్ల అతని తల్లి దండ్రులు, భార్య అందరూ కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. రేపు నలుగురిలో తలెత్తుకుని తిరగ గలరా? రేపు సింధూకి కూడా పెళ్లవుతుందా? ఇది వీళ్ళ ఇద్దరి కథ మాత్రమె కాదు. నేడు చాల మంది యువత క్షణికమైన కొరికల కోసం తమ విలువైన జీవితాలు పాడు చేసుకుంటు న్నారు. ఇది అందరి కథ "

" అవును సార్. ఈ కథ ఇక్కడితో ఆగిపోతే బాగుండు... "అన్నాడు ప్రసాద్

'అంటే ప్రసాదు.. "
అర్థంకాక అడిగాను

'ఏమి లేదు సార్. రేపు భాస్కరిది తప్పని తేలితే శిక్ష పడుతుంది. పాపం అతని భార్య పిల్లాడు తల్లిదండ్రులు ..!"


'అంతదాకా రాదనే అనుకుంటు అనుకుంటున్నా..." అంటూ కళ్ళు మూసుకున్నా ప్రశాంతంగా. ఎందుకంటే వీళ్ళ గురించి ముందే జడ్డి గారితో మాట్లాడా. ఆయన చెప్పినట్లే నేను చేశాను .

జడ్జి మన్మథరావు నేను క్లాస్ మేట్స్ అన్న విషయం ఎవ్వరికీ తెలియదు.

భాస్కర్ చేసిన తప్పుకు నిజానికి సింధుని పెళ్ళి చేసుకోవాలి, కాని ఆపరిష్కారం వల్ల ఎవ్వరికీ సుఖం వుండదు. పైపెచ్చు భాస్కర్ భార్య ఏ అఘాయిత్యమో చేసుకునే అవకాశం కూడా లేకపోలేదు. ఒకవేళ అలా కాక పోయినా సింధూ భాస్కర్కి రెండో భార్యగా జీవితాంతం బతకాలి. ఎటూ సింధూకి కావలిసింది డబ్బే కాబట్టి, భాస్కర్ చేత ఓపది లక్షలు ఇప్పించి కేసు కొట్టేస్తే, సింధూ కూడా వేరే ఒకతన్ని పెళ్ళి చేసుకుని కొత్త జీవితం ప్రారంభించ వచ్చు. నేను మన్మ థరావు కలిసి ఆలోచించే ఈ నిర్ణయాని వేచ్చాము

ఇంతకంటే మంచి పరిష్కారం వుంటే వెంటనే తెలియ చేయండి..కోర్టు తీర్పు వచ్చేలోపు .

★★★



# ధర్మ సందేహాలు



సహస్ర వ్యాస కవి

ఆలయంలోకి ప్రవేశించే ముందు మీరు గంట మోగించడానికి గల కారణాలు ఇక్కడ ఉన్నాయి.గుడి గంట మిమ్మల్ని మరింత అప్రమత్తం చేసి మీ ఏకాగ్రతను మెరుగుపరుస్తుందని మీకు తెలుసా?

మీరు ఏదైనా ఆలయాన్ని సందర్శించినప్పుడల్లా, ప్రధాన విగ్రహం ఉంచబడిన లోపలి గర్భగుడిలోకి (గర్భగుడి లేదా గర్భ గృహ లేదా గర్భాలయం) ప్రవేశించే ముందు గంటను మోగిస్తారు. గంట లేదా 'ఘంట' కూడా ఏదైనా హిందూ పూజలో ఒక అనివార్యమైన భాగం. కానీ మీరు ఆలయంలోకి ప్రవేశించిన ప్రతిసారీ గంటను ఎందుకు మోగించాలో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఆగమ శాస్త్రం ప్రకారం, గంట శబ్దం దుష్ట శక్తులను దూరంగా ఉంచుతుంది మరియు గంట మోగడం దేవునికి ఆహ్లాదకరంగా ఉంటుంది. గంట శబ్దం దేవతను ప్రార్థనలను అంగీకరించమని ఆహ్వానిస్తుందని కూడా చాలామంది నమ్ముతారు. దేవాలయాలలోని గంటలు కాడ్మియం, జింక్, నికెల్, క్రోమియం మరియు మాంగనీస్ వంటి లోహాలతో తయారు చేయబడ్డాయి, ఇవి ఒక ప్రత్యేకమైన ధ్వనిని ఉత్పత్తి చేస్తాయి, ఇది మీ మెదడు యొక్క ఎడమ మరియు కుడి వైపు సమతుల్యతకు తీసుకువస్తుంది. మీరు గంట మోగించిన క్షణం, ఒక పదునైన శబ్దం ఉత్పత్తి అవుతుంది, దీని ప్రతిధ్వని కనీసం 10 సెకన్ల పాటు ఉంటుంది. ప్రతిధ్వని యొక్క వ్యవధి మీ శరీరంలోని ఏడు వైద్యం కేంద్రాలను సక్రియం చేయడానికి సరిపోతుంది. శబ్దం మీ మనస్సు నుండి అన్ని ఆలోచనలను క్లియర్ చేస్తుంది, తద్వారా మీరు మునుపటి కంటే ఎక్కువ గ్రహణశీలత ఉన్న స్థితిలోకి ఎల్లప్పుడూ ప్రవేశిస్తారు. ఉంగరం మీ మనస్సును క్లియర్ చేస్తుంది, మీ ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది మరియు మిమ్మల్ని మరింత అప్రమత్తంగా చేస్తుంది. దీని ఫలితంగా మన మెదడు అన్ని ప్రతికూల ఆలోచనల నుండి ఖాళీ అవుతుంది. మీరు ఆలయంలోకి నడిచే ముందు, ఆలయ గంట మోగడం వలన మీ చురుకుదనం ఏకాగ్రత గరిష్ట స్థాయిలో ఉంటుంది. మీ ఆందోళన చెందుతున్న మనస్సును ప్రశాంతపరుస్తుంది.




# పిల్లల సైన్స్ కథలు ..




చిన్నప్పుడే తండ్రిని కోల్పోయాడు... ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు ఆపేసి పనిలో చేరాడు... ఇరవై ఏళ్ల వయసులో తిరిగి చదువు మొదలెట్టి శాస్త్రవేత్త అయ్యాడు... గడ్డురోగాల నుంచి ప్రాణాలు కాపాడే మందు కనిపెట్టి మహోపకారం చేశాడు... వెయ్యేళ్ల కాలంలోనే అతి గొప్ప ఆవిష్కరణగా, కోట్లాది మంది ప్రాణాలకు రక్షణగా గుర్తింపు పొందింది 'పెన్సిలిన్'. తొలి యాంటీ బయోటిక్‌గా పేరొందిన ఆ మందును కనిపెట్టిన శాస్త్రవేత్తే అలగ్జాండర్ ఫ్లెమింగ్. వేరే ప్రయోగం చేస్తుండగా జరిగిన చిన్న పొరపాటు వల్ల ఇది బయటపడడం విశేషం. పెన్సిలిన్ వల్ల క్షయ, న్యూమోనియా, టైఫాయిడ్ లాంటి ఎన్నో ప్రాణాంతక వ్యాధుల నుంచి మానవాళికి రక్షణ కలుగుతోంది. దీన్ని కనిపెట్టినందుకు ఫ్లెమింగ్ 1945లో నోబెల్ బహుమతిని పొందారు.స్కాట్లాండ్‌లో 1881 ఆగస్టు 6న ఓ రైతు కుటుంబంలో ఎనిమిది సంతానంలో చివరివాడిగా పుట్టిన ఫ్లెమింగ్, ఏడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయాడు. అమ్మ పొలం పనులు చేస్తుంటే అక్కడి బడిలోచదివిన అతడు, ఆపై లండన్‌లో ఉండే పెద్దన్నయ్య దగ్గరకు వెళ్లి హైస్కూల్లో చేరాడు. అయితే ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు మధ్యలోనే ఆపేసి షిప్పింగ్ కంపెనీలో గుమాస్తాగా చేరాల్సి వచ్చింది. అనుకోకుండా ఆస్తి కలిసి రావడంతో తిరిగి ఇరవయ్యేళ్ల వయసులో చదువును కొనసాగించడం ప్రపంచానికెంతో మేలు చేకూర్చింది. సెయింట్ మేరీస్ కాలేజీలో వైద్యవిద్యలో చేరి చురుగ్గా చదువుతూనే రైఫిల్ షూటింగ్, ఈత, వాటర్‌పోలో క్రీడల్లో బహుమతులు పొందుతూ ఉండేవాడు. డిగ్రీ పొందాక పరిశోధనల్లో నిమగ్నమయ్యాడు.

మొదటి ప్రపంచ యుద్ధం మొదలవడంతో సైనికులకు చికిత్సలు చేసే బృందానికి నాయకత్వం

# పిల్లల సైన్స్ కధలు ..




వహించాడు. గాయాలకు సూక్ష్మజీవుల వల్ల ఇన్ఫెక్షన్ సోకి చాలా మంది సైనికులు చనిపోవడాన్ని గమనించిన ఫ్లెమింగ్, యుద్ధానంతరం బ్యాక్టీరియాపై పరిశోధనలు చేయసాగాడు. వాటిలో భాగంగా 'స్టెఫైలో కోకి' (Staphylo cocci) సూక్ష్మజీవులపై పరిశోధన చేస్తుండగా ఓ రోజున చిన్న పొరపాటు జరిగింది. ఆ బ్యాక్టీరియా ఉన్న పాత్రలను బల్లపై పెట్టి మర్చిపోయి ఇంటికి వెళ్లిపోయాడు. ఆ మర్నాడు వచ్చి చూస్తే బయటి వాతావరణం ప్రభావం వల్ల ఓ పాత్రలో నీలిరంగులో బూజులాంటి తెట్టు (ఫంగస్) కట్టి ఉండడం గమనించాడు. చిత్రంగా ఆ బూజు ఆశించినంత మేరా పాత్రలో సూక్ష్మజీవులు నాశనమై కనిపించాయి. అంటే ఆ బూజులో సూక్ష్మజీవులను చంపే పదార్థమేదో ఉందన్నమాట! దాంతో ఫ్లెమింగ్ దానిపై పరిశోధనలు చేసి చిన్న కుంచెలాగా ఉండే పదార్థాన్ని వేరుచేయగలిగాడు. లాటిన్‌లో పెన్సిలియమ్ అంటే చిన్న కుంచె అనే అర్థం ఉండడంతో దానికి 'పెన్సిలిన్' అని పేరు పెట్టాడు. దాన్ని 1928లో కనిపెట్టగా, మరిన్ని పరిశోధనలు చేసి ఓ మందుగా మార్చి వాడుకలోకి తీసుకు రావడానికి 17 సంవత్సరాలు పట్టింది. దీంతో యాంటీబయాటిక్ యుగానికి నాంది పలికినట్టయింది.

అలెగ్జాండర్ ఫ్లెమింగ్ స్కాటిష్ జీవశాస్త్రవేత్త మరియు వైద్య రసాయన శాస్త్రవేత్త (ఫార్మకాలజిస్ట్) . ఈయన కనిపెట్టిన "ఎంజైము లైసోజైము(1923 ) , అంటి బయోటిక్ ' పెన్సిలిన్(1928 ) ' ముఖ్యమైనవి . నోబెల్ ప్రైజ్ (1945) వచ్చినది .ఈయన . తండ్రి " హుగ్ ఫ్లెమింగ్ , తల్లి – గ్రేసీ స్టిర్లింగ్ మోర్టన్ , ఈయన మూడవ సంతానము . మొత్తము సవతి తల్లి పిల్లల తో కలిపి ఏడుగురు తోబుట్టువులు .వైద్యశాస్త్రంలో అద్భుతమైన యాంటీబయాటిక్ మందుగా పేరుపొందిన పెన్సిలిన్ పేరు చెప్పగానే అలెగ్జాండర్ ఫ్లెమింగ్ దాన్ని కనిపెట్టినట్టు గుర్తొస్తాడు. 1945లో వైద్యశాస్త్రానికి నోబెల్ బహుమానం ఈ పెన్సిలిన్ కనుగొన్నందుకు ఫ్లెమింగ్ తో పాటు హోవార్డ్ ఫ్లోరె, ఎర్నెస్ట్ చెయిన్ అనే మరో ఇద్దరు శాస్త్రవేత్తలకు కూడా ఇచ్చారు.

★★★★

# తాతయ్య కథలు ..





## భయం

ఒక రోజు ఒక గొర్రెలోడికి అనుకోకుండా ఒక పంది దొరికింది.


గొర్రెలోడు వెంటనే ఆ పందిని పట్టడానికి ప్రయత్నం మొదలెట్టాడు. పందికి చాలా భయమేసింది. అది కేకలు పెడుతూ అటూ ఇటూ పరిగెత్తింది. నానా గోల పెట్టింది.

ఎలాగో కష్ట పడి గొర్రెలోడు దాన్ని పట్టుకుని భుజం మీద వేసుకుని వేళ్ళ సాగాడు. అప్పు డైనా పంది గోల పెట్టడం ఆపిందా? లేదు. దాన్ని మానాన్ని అది వదలకుండా మహా గోల పెడుతూనే వుంది. భుజం మీద ఊరికే ఉండకుండా మెలికలు తిరుగుతూ కిందకి దుంకి పారిపోవాలని ప్రయత్నం చేస్తూనే ఉంది.

అలా గోల గోల పెడుతున్న పందిని చూసి గొర్రెలోడి వెనకున్న గొర్రెలన్నీ నవ్వడం మొదలెట్టాయి. వాటిల్లో ఒక గొర్రె పందితో ఇలా అంది: “ఎందుకు అంత గోల పెడుతున్నావు? యెంత సిల్లీ గా కనిపిస్తున్నావో తెలుసా? ఈ గొర్రెలోడు మమ్మల్ని కూడా ఇలా పట్టుకుని నడుస్తాడు. కానీ మేము ఎప్పుడు ఇలా గోల గోల పెట్టము. మర్యాదగా చెప్పిన మాట వింటాము”

వెనకున్న గొర్రెలన్నీ ఏదో ఎప్పుడు భయమంటే ఏంటో తెలీనట్టు మొహాలు పెట్టి తల ఊపుతున్నాయి.

దానికి పంది ఇలా జవాబు చెప్పింది. “మిమ్మల్ని గొర్రె లోడు జాగ్రత్త గా చూసుకుంటాడు. మీకు స్నానం చేయించి, మేతకు తీసుకువెళ్లి, మిగతా జంతువుల నుంచి కాపాడి కంటికి రెప్పలా చూసుకుంటాడు. అందుకే మీకు అతనంటే భయం లేదు. కానీ నన్నేమి చేస్తాడో తెలీదు కదా? నన్ను వొందుకు తింటాడో, ఊళ్ళో అమ్మేస్తాడో ఏమిటో? నా భయం నాకు ఉంటుంది కదా!” నిజమే. ఏ అపాయం లేనప్పుడు ధైర్యంగా, సాహస మంతుల లా ఉండడం చాలా సులువు. ఆపద వచ్చినప్పుడు భయమంటే ఏంటో తెలుస్తుంది. అందుకే భయపడుతున్న వాళ్లని చూసి నవ్వకూడదు. వాళ్ళ కష్టం అర్ధం చేసుకోవాలి.





1
2
3
4
5
6
7
8
9
10
11
12







దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి



తేడాలు కనిపెట్టండి



తప్పులు కనిపెట్టండి



బొమ్మకు రంగులు వెయ్యండి





# రాశి ఫలాలు


## ఈ నెల మీ అదృష్టం....




పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఈ సమయం శుభప్రదంగా ఉంటుంది. మీ ఆరోగ్యం ఏదో ఒక కారణం వల్ల క్షీణిస్తుంటే, అది మెరుగుపడుతుంది. మీ కెరీర్, వ్యాపారంలో కొన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ, మీరు కోరుకున్న విజయాన్ని సాధిస్తారు. పనిలో ఇతరులతో విభేదాలు పెట్టుకోవడం కంటే కలిసి పనిచేయడం మంచిది. మీ స్నేహితులు ఏదైనా క్లిష్ట పరిస్థితిలో మీకు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. వ్యాపారంలో పాల్గొన్న వారు నెల మధ్యలో ఆర్థిక లావాదేవీలలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మీరు భాగస్వామ్యంలో ఉంటే, విషయాలను పరిష్కరించుకుని ముందుకు సాగడం మంచిది. సంతోషకరమైన వైవాహిక జీవితాన్ని కొనసాగించడానికి, మీ జీవిత భాగస్వామి భావాలను విస్మరించవద్దు. కాలానుగుణ వ్యాధుల పట్ల జాగ్రత్తగా




. చాలా రంగాల్లో అదృష్టం కలిసొస్తుంది. ఈ నెల ప్రారంభంలో మీరు సుదీర్ఘ లేదా స్వల్ప దూర ప్రయాణం చేయవలసి రావొచ్చు. ఇది మీ కెరీర్, వ్యాపారానికి పురోగతిని తెస్తుంది. ఈ సమయంలో మీ జీవితంలో చాలా కాలంగా ఉన్న అడ్డంకులు తొలగిపోతాయి. కెరీర్ పరంగా మంచి పురోగతిని సాధిస్తారు. మీ లక్ష్యాలను సాధించడంలో సీనియర్లు, జూనియర్లు ఇద్దరి నుండి మీకు పూర్తి మద్దతు లభిస్తుంది. వ్యాపారవేత్తలు కోరుకున్న లాభాలను పొందుతారు. ఉద్యోగులకు అదనపు ఆదాయ వనరులు లభిస్తాయి. కష్టపడి పనిచేయడం ద్వారా మాత్రమే వారు కోరుకున్న విజయాన్ని సాధిస్తారు. ఈ కాలంలో మీ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నెల మధ్యలో మీ వ్యాపారాన్ని విస్తరించడానికి అద్భుతమైన అవకాశాలొస్తాయి. మీ భాగస్వామితో మీ సంబంధం బలపడుతుంది. మీ వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది.





ఈ కాలంలో మీకు అనేక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రభావవంతమైన వ్యక్తి ద్వారా పూర్వీకుల ఆస్తిని సంపాదించడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మీరు భూమి, భవనాలు, వాహనాలు, ఇతర విలువైన ఆస్తులను పొందే అవకాశం ఉంది. కుటుంబ సభ్యుల మధ్య పరస్పర ప్రేమ, సామరస్యం ఉంటుంది. మరోవైపు నెల మధ్యలో కొన్ని సవాళ్లు ఎదురవుతాయి. ఈ కాలంలో ఊహించని ప్రధాన ఖర్చులు తలెత్తొచ్చు. ఈ సమయంలో, మీ కెరీర్, వ్యాపారంలో కావలసిన విజయాన్ని సాధించడానికి మీరు అదనపు కృషి చేయాల్సి ఉంటుంది. మీ తోబుట్టువుల నుండి సకాలంలో సహాయం లేదా మద్దతు లభించకపోతే మీరు బాధపడవచ్చు. మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మీ దినచర్య, ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించండి.




నెల ప్రారంభంలో మీరు అనేక శుభవార్తలు వింటారు. వ్యాపారులు తాము కోరుకున్న లాభాలను పొందుతారు. కెరీర్ పరంగా మంచి పురోగతి సాధిస్తారు. అయితే నెల మధ్యలో అకస్మాత్తుగా ఖర్చులు పెరగొచ్చు. భూమి, ఆస్తి వివాదాల కారణంగా మీరు కోర్టుకు వెళ్లాల్సి రావొచ్చు. ఇలాంటి సమయంలో ఓపికగా ఉండాలి. ఈ కాలంలో మీరు డబ్బులు అప్పుగా తీసుకోవాల్సి రావొచ్చు. మీ ఆరోగ్యం విషయంలో కొంత ఇబ్బంది ఉంటుంది. ఈ సమయంలో, మీరు కొన్ని విషయాలపై కుటుంబ సభ్యులతో విభేదాలు కలిగి ఉండొచ్చు. మీ వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామి ఆరోగ్యం గురించి కొంత ఆందోళన చెందుతారు.

# రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం....






ఈ కాలంలో మీరు ఆశించిన ఫలితాలను పొందే అవకాశం ఉంది. ఈ నెలలో మీరు చేసే ప్రయత్నాలన్నింట్లో మంచి విజయం సాధిస్తారు. కెరీర్ పరంగా మంచి పురోగతి సాధిస్తారు. ఈ కాలంలో మీరు ఒక ప్రత్యేక వ్యక్తిని కలుతస్తారు. రాజకీయాల్లో ఉండే వ్యక్తులకు పెద్ద పదవి లభిస్తుంది. నెల మధ్యలో మీరు ఒక ముఖ్యమైన కుటుంబ నిర్ణయం తీసుకోవచ్చు. . ఈ కాలంలో పెండింగులో ఉన్న కోర్టు కేసుల్లో మీకు అనుకూలంగా తీర్పు రావొచ్చు. ఈ కాలంలో తొందరపాటులో నిర్ణయం తీసుకోకండి. మీ కోపాన్ని కొంట్రోల్ చేసుకోవాలి. మీ వాహనాన్ని జాగ్రత్తగా డ్రైవ్ చేయాలి. మీ ప్రేమ జీవితంలో సంతోషంగా ఉంటుంది. మీ వైవాహిక జీవితం ఆనందంగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామితో సంతోషకరమైన క్షణాలు గడపడానికి మీకు అనేక అవకాశాలు లభిస్తాయి.





నెల ప్రారంభంలో, మీకు అదృష్టం కలిసొస్తుంది. పెండింగ్ పనులను పూర్తి చేయడంలో విజయం సాధిస్తారు. పనిలో మీ ఉన్నతాధికారులు మీ పనిని ప్రశంసిస్తారు. అయితే, నెల మధ్యలో మీరు పనికి సంబంధించిన పెద్ద సమస్యను ఎదుర్కోవచ్చు. స్నేహితులు దీనిని అధిగమించడంలో చాలా సహాయపడతారు. ఘర్షణ కంటే సంభాషణ ద్వారా ఏవైనా సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించాలి. నెలాఖరులో, మీరు అదనపు పని సంబంధిత బాధ్యతలను ఎదుర్కోవచ్చు. ఇది మీ పనిభారాన్ని పెంచుతుంది. అంతేకాదు మీ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. శారీరక, మానసిక అలసట కొనసాగుతుంది. ఈనెల ప్రేమ సంబంధాల పరంగా ఆనందంతో నిండి ఉంటుంది. మీ కుటుంబం మీ ప్రేమను కూడా ఆమోదించే అవకాశం ఉంది. మీ తల్లిదండ్రుల ఆశీర్వాదాలు మీకు లభిస్తాయి. మీ వైవాహిక జీవితం ఆనందంగా ఉంటుంది.




. నెల ప్రారంభంలో దసరా, దీపావళి కారణంగా మీ పనులన్నీ కారణంగా సకాలంలో పనులు పూర్తి చేస్తారు. ఈ సమయంలో మీరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఉద్యోగులకు కార్యాలయంలో వాతావరణం సానుకూలంగా ఉంటుంది. వ్యాపారవేత్తలు కోరుకున్న లాభాలను పొందుతారు. మీకు బంధువుల నుంచి మద్దతు లభిస్తుంది. ఉద్యోగులు సీనియర్లు, జూనియర్లతో కలిసి పని చేయడమే కాదు మంచి విజయం సాధిస్తారు. ప్రేమ జీవితంలో ఈ నెల మీకు శుభప్రదంగా ఉంటుంది. మీ వైవాహిక జీవితంలో సంతోషంగా ఉంటుంది. మీ జీవిత భాగస్వామితో సంతోషకరమైన క్షణాలను ఆస్వాదిస్తారు.




మీరు అనుకున్న పనులు సకాలంలో పూర్తవుతాయి. ఇది మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. వ్యాపారవేత్తలు తమ డబ్బును ఊహించని విధంగా డబ్బును పొందుతారు. గతంలో ఒక ప్రాజెక్ట్‌లో పెట్టిన పెట్టుబడులు గణనీయమైన లాభాలను తెస్తాయి. ఈ సమయంలో మీ కుటుంబం నుండి అపారమైన మద్దతు లభిస్తుంది. మీరు కూడబెట్టిన సంపద పెరుగుతుంది. నిరుద్యోగులు ఉద్యోగం కోసం వెతుకుతుంటే, మీకు మంచి అవకాశాలు లభిస్తాయి. నెల మధ్యలో మీ ఇంట్లో మతపరమైన లేదా శుభ కార్యక్రమాలు జరుగుతాయి. మీ ఇంట్లో సంతోషకరమైన వాతావరణం ఏర్పడుతుంది. వ్యాపారంలో పాల్గొన్న వారు కోరుకున్న లాభాలు లేదా విస్తరణను సాధించడానికి ఈ కాలంలో కష్టపడి పనిచేయాల్సి ఉంటుంది. ఈ సమయంలో మీ పోటీదారుల నుండి గట్టి పోటీని ఎదుర్కోవాల్సి ఉంటుంది. మీ ప్రేమ సంబంధాలు సాధారణంగానే ఉంటాయి. మీ భాగస్వామితో మీ సంబంధం సంతోషంగా ఉంటుంది.




# రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం...




వ్యాపారులకు మంచి లాభాలొచ్చే అవకాశం ఉంది. ఉద్యోగులు ప్రభావవంతమైన వ్యక్తి సహాయంతో, మీరు ఒక పెద్ద ప్రాజెక్ట్‌లో పని చేసే అవకాశం ఉంటుంది. ఈ కాలంలో, అనుకున్న పనులను సమయానికి పూర్తి చేయడం వల్ల మీలో సానుకూల శక్తి పెరుగుతుంది. వ్యాపారవేత్తలు ఈ కాలంలో కొంత దూరం ప్రయాణించాల్సి రావొచ్చు. ఈ సమయంలో, మీ ఆహారం, ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. మీ లక్ష్యాలను ముందుగానే సాధించగలరు. ఈ సమయంలో ఉద్యోగంలో ఉన్నవారు ఉన్నత పదవిని లేదా కోరుకున్న పదోన్నతిని పొందొచ్చు. అక్టోబర్‌లో ధనుస్సు రాశి వారు తమ సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి మరిన్ని ప్రత్యేక ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. మీ జీవిత భాగస్వామి ఆరోగ్యం గురించి ఆందోళన చెందొచ్చు. మీ కుటుంబ జీవితంలో సంతోషంగా ఉంటుంది.




మీరు కోరుకున్న విజయం సాధించాలంటే చాలా కష్టపడాలి. ఉద్యోగులకు రెండో వారంలో అదనపు బాధ్యతలు పెరిగే అవకాశం ఉంది. ఈ సమయంలో మీరు అవాంఛిత ప్రదేశాలకు ప్రయాణం చేయాల్సి రావొచ్చు. వ్యాపారులకు ప్రతికూల ఫలితాలొచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆర్థిక పరమైన విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. మీరు ఏదైనా పెట్టుబడి పెట్టాలనుకుంటే అందుకు సమయం అనుకూలంగా లేదు. మీ పిల్లల నుంచి కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. ప్రేమ లేదా వైవాహిక జీవితంలో నిజాయితీగా ఉండాలి. లేదంటే అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి.




వ్యాపారులకు ఊహించిన విధంగా లాభాలొచ్చే అవకాశాలున్నాయి. కెరీర్ పరంగా పురోగతి లభిస్తుంది. ఉద్యోగులు కార్యాలయంలో ప్రమోషన్ గురించి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరంగా మెరుగైన ప్రయోజనాలు కలగనున్నాయి. వ్యాపారులు కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. మీ కుటుంబ సభ్యులతో వివాదాలు ఉండొచ్చు. దీంతో మీరు నిరాశ చెందుతారు. మరోవైపు విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించేందుకు మరింత కష్టపడాలి. అక్టోబర్ నెల చివర్లో మీ ప్రేమ జీవితంలో సంతోషంగా ఉంటుంది. అవివాహితులకు మంచి వివాహ సంబంధాలు వచ్చే అవకాశం ఉంది. మీ ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.




వ్యాపారులకు సానుకూల ఫలితాలు రానున్నాయి. అక్టోబర్ మధ్యలో ఆస్తి వివాదాలు ప్రత్యేక వ్యక్తి సాయంతో పరిష్కరించుకుంటారు. భూమి లేదా భవనాలను కొనడానికి లేదా అమ్మాలనే కోరికలు నెరవేరొచ్చు. ఉద్యోగులకు కొత్త ఆదాయ వనరులు లభిస్తాయి. కుటుంబంలో శుభ లేదా మతపరమైన కార్యక్రమం జరగొచ్చు. ఈ కాలంలో సుదూర లేదా స్వల్ప-దూర ప్రయాణం కూడా సాధ్యమే. సేవకులు మీకు అదనపు ఆదాయ వనరుగా మారతారు. నెల రెండో భాగంలో, మీ కెరీర్ లేదా వ్యాపారానికి సంబంధించిన కొన్ని అడ్డంకులు అకస్మాత్తుగా తలెత్తొచ్చు. మీ ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాలానుగుణ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ప్రేమ సంబంధాల పరంగా అక్టోబర్ నెల మీకు అదృష్టాన్ని తీసుకొస్తుంది. మీ భాగస్వామితో అపార్థాలు పరిష్కరించబడతాయి. మీ వైవాహిక జీవితం సంతోషంగా ఉంటుంది. మీ ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .

www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.

**రూ. 25 /-** రూపాయలు


సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**


ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక

రూ.200 విలువచేసే పుస్తకాలను

ఉచితంగా పంపబడును




చందా కట్టదలచిన వారు కింది

నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే

చెయ్యండి

7 8 9 3 1 1 1 9 8 5

చందా కట్టిన వారికి ప్రతి నెల

flip బుక్ పాస్ వర్డ్ తో

పంపబడును

